04-12Pg1exHMNWJQE:Layout 1 1/1/02 6:21 AM Page 1

వనిత
నవ నారీలోకానికి వెలుగురేఖ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-12-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 304, పేజీలు : 16 వెల : 6.50

**12 రాష్ట్రాల్లో బిజెపి, మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్**
5లో

**సిఎం పదవికి అశోక్ గెహ్లాట్ రాజీనామా**

# తెలంగాణ 'హస్త'గతం

## 64 సీట్లతో అధికారంలోకి కాంగ్రెస్

## బిఆర్ఎస్ 39 స్థానాలకే పరిమితం

## బిజెపి-8, ఎంఐఎం-7, సిపిఐ-1

### పిసిసి చీఫ్ రేవంత్ కొడంగల్‌లో భారీ ఆధిక్యతతో విజయం

### భట్టి విక్రమార్క, ఉత్తమ్, కోమటిరెడ్డి సోదరులు, సీతక్క, మరికొందరు సీనియర్ నేతలు గెలుపు



ఆదివారం ర్యాలీగా గాంధీభవన్‌కు వస్తున్న తెలంగాణ పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు 3:** తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ పతాకం తొలిసారి రెపరెపలాడింది. ఉద్యమ పార్టీ బిఆర్ఎస్‌ను ఓడించి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ మెరుపు వ్యూహంతో ఇక్కడ అధికారాన్ని హస్తగతం చేసుకుంది. 119 స్థానాల్లో (సర్కార్ ఏర్పాటుకు 60 సీట్లు అవసరం)64 సీట్లు సాధించి మ్యాజిక్ ఫిగర్‌ను దాటింది. ఇప్పటి వరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ 39 స్థానాలను సాధించింది. బిజెపి 8స్థానాలను సాధించి సామర్థ్యాన్ని నిరూపించుకుంది. ఎంఐఎం ఎప్పటిలానే 7 స్థానాలు సాధించింది. చాలా రోజుల తర్వాత కమ్యూనిస్టు పార్టీ అసెంబ్లీలో అడుగు పెట్టనుంది. ఈసారి కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న ఒక్క స్థానంలో సిపిఐ గెలుపు సాధించింది. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 32,532 మెజారిటీతో గెలిచారు. సిఎల్పీ నేత భట్టి విక్రమార్క 35 వేల 452పైగా మెజారిటీతో గెలిచారు. కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 54వేల 332మెజారిటీతో గెలిపారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు 31వేల 380 మెజారిటీతో గెలిచారు. సీతక్క 33వేల 700 మెజారిటీతో గెలిచారు.తెలంగాణ 'హస్త' గతమైంది. తెలంగాణలో ప్రజల నాడిని తెలుసుకోవడంలో కాంగ్రెస్ విజయవంతమైంది. గతంలో ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు,దళితులకు మూడెకరాల భూమి వంటి కీలక హామీల అమలుపై ప్రజలు పెదవి విరుస్తున్న సమయంలో హస్తం పార్టీ సరికొత్త వాగ్దానాలతో ప్రజల ముందుకు వచ్చింది. ఈ విషయంలో కర్ణాటకంలో విజయవంతమైన ఫార్ములానేతెలంగాణలో పునరావృతం చేసింది. అన్ని వర్గాలను ఆకట్టుకునేలా ≫2

**గవర్నర్‌కు రాజీనామా లేఖ పంపిన కెసిఆర్** 2లో



తుఫాన్ ప్రభావంతో సముద్రం తీరంలో ఈదురుగాలులతో కల్లోలదృశ్యం

# బలపడుతున్న మిచౌంగ్ తుపాను

## అధికారులు అప్రమత్తం

### మచిలీపట్నం వద్ద తుపాను తీరందాటే అవకాశం

### 144 రైళ్లు నాలుగు రోజులు రద్దు

**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్రవాయుగుండం ఆదివారానికి తుఫాన్(మిచౌంగ్)గా బలపడుతుందని వాతావరణశాఖ స్పష్టం చేసింది.ఇది ప్రస్తుతం పశ్చిమ వాయవ్యదిశగా గంటకు 17 కిలో మీటర్ల వేగంతో కదులుతుంది. వాయుగండం తుఫానుగా మారాక పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో మరింత శక్తిని పుంజుకునే అవకాశముంది.ఈ తుఫాను పుదుచ్చేరికి 440 కిలో మీటర్లు, చెన్నయికి 420 కిలో మీటర్లు, నెల్లూరుకు 520 కిలో మీటర్లు,బాపట్లకు 620 కిలో మీటర్లు,మచిలీ పట్టణానికి 620 కిలో మీటర్లు దూరంలో కేంద్రీకృతమై ఉంది.ఈ రోజు రాత్రికి తుఫాను మారే అవకాశాలు బలీయంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది.4వ తేదికి అంటే సోమవారానికి ఇది దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు తీర ప్రాంతాలకు విస్తరించనుంది. తరువాత దక్షిణాంధ్ర తీర ప్రాంతానికి సమాంతరంగా ప్రయాణిస్తూ మంగళవారం ఉదయం బాపట్ల- మచిలీపట్టణం మధ్య తీరం దాటేందుకు అవకాశాలు ఉన్నట్లు వాతావరణశాఖ ఇప్పటి పరిస్థితిని బట్టి ≫2

# సర్కారీ బడుల్లో చదువుతోపాటు పౌష్టికాహారం



### ప్రత్యేక యాప్ ద్వారా టీచర్లకు పునశ్చరణ సదుపాయం

### ప్రమాణాలతో కూడిన విద్య ప్రభుత్వ లక్ష్యం: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతోపాటు, పౌష్టికాహారం అందిస్తున్నామని సిఎం జగన్ పునరుద్ఘాటించారు. విద్యార్థి ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న అన్ని అంశాలపై క్షేత్రస్థాయి నుంచి కలెక్టర్లు వరకు పర్యవేక్షణ ఉండాలన్నారు. పూర్వప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీలతో సహా అన్ని స్థాయిల విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల పూర్తి దృష్టి పెట్టాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్యతోపాటుగా నాణ్యమైన ఆహారాన్ని, ఆరోగ్యాన్ని అందించాలన్నది ప్రభుత్వం లక్ష్యమన్నారు. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతోనే విద్యారంగంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని వచ్చామని స్పష్టం చేసారు. ప్రభుత్వం తీసుకుని వస్తున్న ప్రతి సంస్కరణలోను ఉపాధ్యాయుల భాగస్వామ్యం తప్పని సరిగా ఉండాలన్నారు.ఆర్థిక కారణాల వలనే ఉన్నత విద్యను అందుకోలేక పోయాననే మాట ఏ విద్యార్థి నోట రాకూడదన్నారు. ఇంగ్లీషు మాధ్యమం అమలులోకి వచ్చిన నేపథ్యంలో ప్రత్యేక యాప్ ద్వారా ఉపాధ్యాయులకు పునశ్చరణకు అవకాశం కల్పించామన్నారు.ఈ విధానం మంచి ఫలితాలను సాధించడం జరిగిందన్నారు. తద్వారా ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. బోధనాంశాలకు సంబంధించి ఉపాధ్యాయ విద్యార్థులు శిక్షణలో నూతనంశాలు ఉండాలన్నారు.ఈ సంస్థలకు అవసరమైన ప్రాథమిక వసతులను అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. టీచర్లకు జరుగుతున్న శిక్షణ తదితరంశాలపై తనకు వచ్చే సమావేశంలో నివేదికలు అందించాలన్నారు. విద్యాసంస్కరణలు, మౌలికంగా చేపడుతున్న మార్పులకు సంబంధించి ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు అవసరమన్నారు. వారుఇచ్చే ప్రతి సలహా, సూచనలు, మార్గదర్శకాలను కీలకంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులతో నిత్యం ఇంటారాక్ట్ అయ్యేది ఉపాధ్యాయులన్నారు. వారికి అన్ని అంశాలపై అవగాహన ఉంటుందన్నారు,వారిని సమన్వయ పర్చుకుంటునే నూతన విద్యా విధానం అమలులో ముందుకు వెళ్ళాలన్నారు. స్కూళ్ళో సదుపాయాలపై ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే వెంటనే కాల్ చేసే విధంగా ఒక నెంబరు పెట్టాలన్నారు.

ప్రతి స్కూల్లో అందరికి కనిపించే విధంగా ఈ నెంబరును ప్రదర్శించాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ప్రతి పాఠశాల్లోను అందరికి కన్పించే విధంగా నెంబరును పెట్టాలన్నారు.ఈ కాల్‌సెంటరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. తద్వారావచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అందుకు అనుగుణంగ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంగ్లీషు బోధనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేయాలన్నారు.ఇంగ్లీషు ఉచ్చారణ,భాష, వ్యాకరణాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.దీని కోసం పాఠ్య ప్రణాళికపై దృష్టి పెట్టాలన్నారు.

పిల్లలకు ఇది వరకే డిక్షనరీలు ఇచ్చామని,వాటిని వినియోగించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు విద్యార్థులతో మూడుఇంగ్లీషు పదాలపై అర్థవంతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈపదాల ఉచ్చరణతోపాటుగా విద్యార్థులకు ఏయే సందర్భంలో వీటిని ఉపయోగించాలో, ఉపయోగించ ≫2

### ఉప్పాడ - కాకినాడ బీచ్ రోడ్డు రాకపోకలకు బ్రేక్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబరు 3, ప్రభాతవార్త :** బంగాళా ఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా సముద్ర కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. దీంతో మండలంలోని తీర ప్రాంతం, మత్స్యకారుల గృహాలు కోతకు గురవుతున్నాయి. ఉవ్వెత్తిన ఎగసిపడే అలల కారణంగా తీరంలో లభించే బంగారం కోసం మత్స్యకారులు వెతుకుతున్నారు. తుఫాను కారణంగా ఉప్పాడ-కాకినాడ బీచ్ రోడ్‌లో రాకపోకలను పోలీసులు నిలిపివేశారు.

# ఆహార ధాన్యాలకు గట్టి రక్షణ

## వ్యవసాయ ఉత్పత్తులను సురక్షిత ప్రదేశాల్లో నిల్వచేయండి

### తుపాను ప్రభావిత ప్రాంతాలపై సిఎం జగన్ సమీక్ష

**విజయవాడ,డిసెంబరు3, ప్రభాతవార్త ప్రతినిధి:** మీచౌంగ్ తుఫాను దృష్ట్యా ధాన్యంకు నష్టంలేకుండా,ఎక్కడికక్కడ ప్రత్యేక గిడ్డంగుల్లో, మిల్లుల్లో భద్ర పరిచే చర్యలు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. బంగాళాఖాతంలో నెలకొన్న తీవ్రవాయుగుండం తుఫానుగా మారుతున్నట్లు వాతావరణశాఖ ఇచ్చిన సూచనలను అధికారులు సీరియస్ తీసుకో వాలన్నారు.ధాన్యంతో పాటు ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకొవాలన్నారు.తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బాధిత ప్రజలను పునారావాస కేంద్రాలకు చేర్చాలన్నారు. అక్కడ వారికి ఆహారం, పాలు, వైద్యం అందుబాటులో ఉంచాలన్నారు.విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగితే ప్రత్యామ్నయ ఏర్పాటు చేయాలన్నారు.తుఫాను సహాయక చర్యల విషయంలో అధికారులు పూర్తిస్థాయి అప్రమత్తంగాఉండాలని తుఫాను పరిస్థితులపై అధికారులనుంచి ఆదివారం వరుసగా రెండవ రోజున వర్చువల్ విధానంలో సమాచారం సిఎం జగన్ తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన తుఫాను సహాయక చర్యల్లో లోటుపాటులు ఉండకూడదన్నారు.తీర ప్రాంతాలతో పాటు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రకృతివిపత్తుల రక్షణ దళాలు, ఇతర సహాయక సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.ఈ నెల4వ తేదిన ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, మచిలీపట్టణం మధ్య తీరం దాటే అవకాశం మీచౌంగ్ తుఫానుకు ఉన్నట్లు,అది ఉత్తర దిశగా ప్రయాణించే అవకాశం ఉందని అధికారులు సిఎం జగన్‌కు సమాచారం అందించారు.

సహాయ పునరావాస కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభావిత జిల్లాల కలెక్టర్లు సర్వసన్నద్ధంగా ఉండాలన్నారు. కరెంటు, రవాణా వ్యవస్థలకు అంతరాయాలు ఏర్ప డితే వెంటనే వాటిని పునరుద్ధరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్తు సరఫరా పరిస్థితులు, అంతరాయాలకు సంబంధించి రెడ్ అలెర్ట్ చేస్తున్నట్లు ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిఎం జగన్‌కు వివరించారు. తుఫాను ప్రభావం అధికంగా ఉన్న తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య శిబిరాలను కుడా ఏర్పాటుచేసుకోవాలన్నారు. సిఎం ఆదేశాల మేరకు 8 జిల్లాలకు ముందస్తుగా ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.తిరుపతి జిల్లాకు రూ.రెండు కోట్లు,ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా, పశ్చిమగోదావరి,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ,కాకినాడ జిల్లాలకు రూ.1కోటి చొప్పున నిధులు విడుదల చేసారు.ఇక తుఫాను ప్రభావిత అంశాలపై తనకు అప్డేట్ సమాచారం పంపించాలని అధికారులను ఆదేశించారు.

### తెలంగాణ డిజిపి అంజనీ కుమార్‌పై

# సస్పెన్షన్ వేటు

### అదనపు డిజిలు సంజయ్ జైన్, మహేష్ భగవత్‌లకు నోటీసులు, ఇన్‌ఛార్జి డిజిపిగా రవి గుప్తా

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన వేళ ఆదివారం నాడు పోలీసు శాఖకు ఎన్నికల కమిషన్ పెద్ద ఝలక్ ఇచ్చింది. ఎన్నికల కోడ్ అమల్లో వుండగా పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డిని ఆయన ఇంటికి వెళ్లి కలిసినందుకు డిజిపి అంజనీ కుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు. డిజిపిపై సస్పెన్షన్ వెంటనే అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. ఆదివారం సాయంత్రం వెలువడిన ఈ ఆదేశాలు పోలీసు శాఖలో తీవ్ర కలకలం రేపాయి. ఓవైపు రాష్ట్రంలో కొత్త సర్కారు ఏర్పాటుకు సంబంధించి భద్రతాపరమైన ఏర్పాట్లలో డిజిపి అంజనీ కుమార్ ఆధ్వర్యంలో ఉన్నతాధికారులు నిమగ్న మై వున్న తరుణంలో ఎన్నికల కమిషన్ డిజిపిని సస్పెండ్ చేస్తూ జారీచేసిన ఆదేశాలు ఉన్నతాధికారులను షాక్‌కు గురిచేశాయి.

రాష్ట్ర చరిత్రలో ఎన్నికల సంఘం పోలీ సు శాఖకు బాస్‌గా వున్న డిజిపిని సస్పెండ్ చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాగా డిజిపిని సస్పెండ్ చేసిన ఎన్నికల సంఘం ఇదే సమయంలో డిజిపితో పాటు రేవంత్ రెడ్డిని కలిసిన శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్‌లకు తాఖీదులు జారీ చేసింది. దీనిపై వెంటనే వివరణ ఇవ్వాలని ఆదేశించింది.


రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు పలువురు పోలీసు అధికారులను ఎన్నికల సంఘం బదిలీ చేయడం, కొందరి ని సస్పెండ్ చేయడం తెలిసిందే. ఇక ఉన్న పళంగా విధుల నుంచి తప్పించిన వారిలో నాటి సిటీ కొత్వాల్ ఆనంద్ వున్నారు.

ఆయనతో పాటు పలు జిల్లాల ఎస్పిలు, కమిషనర్లువున్నారు. ఇలా బదిలీఅయినవారిలో ఆనంద్‌కు ఇప్పటి వరకు పోస్టింగ్ లభించలేదు. ఇక పోలింగ్‌కు ఒక్క రోజు ముందు హైదరాబాద్‌లోని సెంట్రల్ జోన్ డిసిపి వెంకటేశ్వర్లు నాయక్‌తో పాటు చిక్కడపల్లి ఎసిపి యాదగిరి, ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జహంగీర్ యాదవ్‌లను ఎన్నికల సంఘం సస్పెండ్ చేయడం సంచలనం రేపింది. ≫2

# మూడు రాష్ట్రాల్లో బిజెపి హవా

### ● ఎంపిలో పట్టు నిలుపుకున్న బిజెపి ● రాజస్థాన్, చత్తీస్‌గఢ్ కాషాయపూరితం

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ఐదురాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మిజోరమ్ మినహాయించి నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఓట్లలెక్కింపులో కాషాయ పార్టీ తన పట్టును పెంచుకుంది. కాంగ్రెస్ పట్టులో ఉన్న రాజస్థాన్‌ను తిరిగి గెలుచుకోగలిగింది. అదేవిధంగా మధ్యభారత్‌లోని మధ్యప్రదేశ్‌లో ఐదో సారి ముఖ్యమంత్రిగా శివరాజ్‌సింగ్ చౌహాన్ పగ్గాలు చేపట్టనున్నారు. మొత్తం నాలుగు రాష్ట్రాల్లో ఒక్క తెలంగాణ మినహా మిగిలిన మూడు రాష్ట్రాల్లోను భారతీయ జనతాపార్టీ అభ్యర్థులే గెలుపొందారు. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో కాంగ్రెస్ పార్టీ ఓటమికి అంతర్గత కలహాలేనని స్పష్టంగా తెలుస్తోంది.రాజస్థాన్‌లోముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్‌కు సొంతపార్టీలోనే నిరసన సెగలు పెరిగాయి. డిప్యూటిగా పని చేసిన సచిన్‌పైలట్‌తో ఉన్న విభేదాలు ముదిరిపాకానపడటంతో అవికాస్తా ఎన్నికలపై ప్రభావంచూపించాయి. అదేవిధంగా ఛత్తీస్‌గఢ్‌లో సిఎం భూపేష్ భాగెల్ తనదైనశైలిలోనెట్టుకొచ్చారు. అక్కడకూడా తన డిప్యూటి సిఎం సింగ్‌దేవ్‌తో ఉన్న అంతర్గత విభేదాలు ఈ ఎన్నికల్లో బయటపడినట్లు తెలుస్తోంది. మొత్తం నాలుగు రాష్ట్రాల్లోను వచ్చిన ఎన్నికల ఫలితాలను చూస్తే తెలంగాణలో కాంగ్రెస్ తన జోరును చూపిస్తే, బిజెపి మాత్రం తన పట్టుకోసం విఫలయత్నంచేసింది. మద్యప్రదేశ్‌లో మొత్తం 163 స్థానాలు బిజెపికిరాగా కాంగ్రెస్ పార్టీకి 66



వచ్చాయి. బిఎస్‌పికి అసలు లేనేలేవు. ఇతరులు ఒకస్థానంలో నిలిచారు. అలాగే రాజస్థాన్‌లో మొత్తం 199 స్థానాలకుగాను బిజెపికి 115 స్థానాలు లభించి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాంగ్రెస్ పార్టీకి 70స్థానాలు రాగా బిఎస్‌పికి రెండుస్థానాలు వచానచయి. ఇతరులు 12స్థానాల్లో గెలిచారు. ఇక ఛత్తీస్‌ఘర్‌లో మొత్తం 90స్థానాలకు జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీకి 54స్థానాలు దక్కాయి.కాంగ్రెస్‌పార్టీకి 35స్థానాలురాగా బిఎస్‌పి అభ్యర్థికూడా ఒకరు గెలిచారు. రాజస్థాన్‌లో ప్రభుత్వ వ్యతిరేకతకంటే ఎక్కువగా అంతర్గత కుమ్ములాటలే పార్టీకి చేటుతెచ్చాయి.

## వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోనూ కాంగ్రెస్ విజయం: గిడుగు

**విజయవాడ, డిసెంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడంతో ఏపి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయవాడ ఆంధ్రరత్న భవన్లో సంబరాలు చేసుకున్నాయి. ఆదివారం ఏపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు శ్రేణులు భారీ ఎత్తున విజయోత్స వాలు జరుపుకుని బాణాసంచాకాల్చారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ కర్ణాటకలో ప్రదర్శించిన సమన్వయం సమైక్యతను తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆదర్శంగా తీసుకుని పార్టీ గెలుపుకు కృషి చేశారని వారిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో తాము ఏపిలో 2024 ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరపద్మశ్రీ, జంగా గౌతం, విజయవాడ పార్టీ అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు, ఏపిసిసి నేత షేక్ కాజా మొహిదిన్, మహిళా నేత కుషిద, తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం సింహాచలంలో చంద్రబాబు

## దుష్టపాలన పోవాలి ధర్మరక్షణ జరగాలి

### అప్పన్న సన్నిధిలో చంద్రబాబు

**సింహాచలం, డిసెంబరు 3,ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదివారం శ్రీ వరహాలక్ష్మి నృసింహస్వామి వారిని సతీసమేతంగా దర్శించుకోన్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ట్రస్టుబోర్డు చైర్మన్ పూసపాటి అశోక్‌గజపతిరాజు, ఇఒ శ్రీనివాసమూర్తి స్వాగతం పలికారు. నాదస్వర వాయిద్యాలు ,వేదపండితులు మంత్రోచ్ఛరణల నడుమ ధ్వజస్తంభం నుంచి పూర్ణ కలశకు నమస్కారం చేసుకోని చంద్రబాబునాయుడు దంపతుల ఆలయంలో కి ప్రవేశించారు.కప్పస్థంబం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం అర్చకులు చంద్రబాబు దంపతుల పేరున అష్టోత్తర శతనామర్చన చేశారు. శిరస్సుకు పట్టు వస్త్రంతో పరివేష్టం చుట్టారు. గోదా దేవి సన్నిధిలోమంగళహారతలు ఇచ్చారు. అనంతరం పండితులు అర్చకులు వేదాశీ ≫2

04-12Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:24 AM Page 1





తొలి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ జయంతి సందర్భంగా పాట్నాలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు

# బలపడుతున్న మిచౌంగ్ తుపాను

≫ అంచనా వేస్తోంది. తుపాను మచిలీపట్టణం సమీపంలో తీరం దాటేందుకు అవకాశం ఉన్నా, మళ్లీ సముద్రంలోనే దిశ మార్చుకునే అవకాశం లేకపోలేదని వాతావరణ శాఖ అనుమానిస్తుంది.తుఫాను ప్రభావంతో నేటి నుంచి నాలుగురోజుల పాటు కోస్తాంధ్ర,రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వివరించింది. గంటకు 75 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశాలు ఉన్నాయి.తుఫాను తీరాన్ని దాటే సమయంలో గంటకు 80-90,గరిష్ఠంగా 100కిలో మీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయి.ఈ నెల ఆరవ తేది వరకు కోస్తాంధ్ర,రాయలసీమలో మోస్తరు వానలు కురిసే అవకాశాలున్నట్లు అధికారులు చెబుతున్నారు.ఇప్పటికే తిరుపతి,కోనసీమ జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వానలు కురుస్తున్నాయి.

తుఫాను హెచ్చరిక నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ అప్రమత్తమైంది.విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో స్టేట్ ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసారు.తుఫాను ప్రభావిత జిల్లా కలెక్టర్లు,ఆయా రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసారు.బాపట్ల జిల్లా నిజాంపట్టణం హార్బర్‌లో 1వ నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు పోర్టు కన్జర్వేటర్ మోకా వెంకటరామారావు తెలిపారు. మిచౌంగ్ తుఫాను ప్రభావంతో కోస్తా ప్రాంతాల్లో ముప్పుపొంచి ఉండటంతో రైల్వే అధికారులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు.రైళ్ల కార్యకలాపాలు,ట్రాక్ పటిష్టత,ప్రయాణికుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలను వేగవంతంగా చేయాలని డీఆర్ఎం నరేంద్ర ఏ పాటిల్ అధికారులను ఆదేశించారు.ఆదివారం నుంచి ఈ నెల 6వ తేది వరకు ఎపి,తమిళనాడు రాష్ట్రాల మీదుగా నడిచే 144 ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేసారు.అన్ని ముఖ్యమైన రైల్వే స్టేషన్లు హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేసారు.



ఆదివారం కాంగ్రెస్ ఘనవిజయం సాధించడంతో హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌వద్ద పార్టీ కార్యకర్తల కోలాహలం

# పౌష్టికాహారం

≫ కూడదో తెలపాలన్నారు. నూతన విద్యావిధానానికి అనుగుణంగా స్కూళ్ల మ్యాపింగ్ చేయాలన్నారు. మన రాష్ట్రంలో 1092 పాఠశాలలకు సిబిఎస్ఇ అఫిలియేషన్ ఇవ్వడం ఒక చరిత్రాత్మకాంశంగా సిఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు.టీచర్లకు శిక్షణ ఇస్తున్న డైట్ సంస్థల సమర్థత పెంచాలన్నారు. గోరుముద్ద (మధ్యాహ్న భోజనం) పథకంపై జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖాధికారులు నిత్యపర్యవేక్షణ కలిగి ఉండాలన్నారు. అవసరమైతే వారు ఆయా పాఠశాలలకు ఆకస్మికంగా వెళ్లి విద్యార్థుల మధ్య కూర్చుని భోజనం చేయాలన్నారు,.రాష్ట్రంలో నూతన విద్యావిధానం అమలు,శాటిలైట్ ఫౌండేషనల్ స్కూళ్లు, ఫౌండేషన్ స్కూళ్లు,ఫౌ ండేషనల్ ప్లస్ స్కూళ్లు, హైస్కూళ్లు, హైస్కూళ్లు ప్లస్ తదితర పాఠశాలలపై సిఎం జగన్ బుధవారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటుగా,పేద విద్యార్థులు సృజనాత్మక, నైపుణ్య భివృద్ధి రంగాల్లో రాణించే దిశగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.పూర్వ ప్రాథమిక విద్యాలయం నుండే చిన్నారులు నేటి సామాజిక పరిస్థితులకు అనుగుణంగా విజ్ఞానాన్ని కలిగించే దిశలో తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా ఉపాధ్యాయులను నియమించడం జరుగుతుందన్నారు.నూతన విద్యా విధానాన్ని రాష్ట్రంలో మూడు దశలుగా అమలు చేస్తామన్నారు.ఇందులో2022-23,2023-24 విద్యాసంవత్సరాలను ప్రామాణికంగా తీసుకుని పూర్తి స్థాయిలో నూతన విద్యావిధానాన్ని అమలు చేస్తామన్నారు.మొత్తంగా నూతన విద్యావిధానంలో విద్యాసంస్థల విలీనం ప్రక్రియలో 9.5లక్షల మంది విద్యార్థులకు నూతన విద్యావిధాన ప్రయోజనం నడుస్తున్న విద్యాసంవత్సరంలోనే అందుబాటులోకి వచ్చిందన్నారు.

# తెలంగాణ 'హస్త'గతం

≫ ఇచ్చిన ఆరు వాగ్దానాలను అమలు చేస్తామని ప్రజలను మెప్పించడంలో విజయం సాధించింది. వీటిల్లో మహిళలకు ప్రతినెలా 2.500... రూ.500కే వంట గ్యాస్... ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం ముఖ్యమైనవి. రైతు భరోసా పెంపుతో పాటు... కౌలు రైతులకు భూమిలేని నిరుపేదలకు రూ.12వేలు ప్రకటించారు. గతంలో తమకు రైతు బంధు అందేది కాదని అసంతృప్తితో ఉన్న ఈ వర్గాలను కాంగ్రెస్ ఇచ్చిన హామీ అకట్టుకుంది.దీనికి తోడు ఏకకాలంలో రూ.2లక్షలు రైతు రుణమాఫీ చేస్తామని కీలక హామీ ఇచ్చింది. ఇక చేయూత పింఛన్లు రూ.4000కు పెంపు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10లక్షల వైద్యం, గృహజ్యోతిలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పథకం, రూ.5లక్షల విలువైన విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూళ్ల ఏర్పాటు వంటివి యువత నుంచి సాధారణ ప్రజల వరకూ పలువురిని ఆకట్టుకొన్నాయి.

తెలంగాణ ఉద్యమానికి మూలం నీళ్లు, నిధులు, నియామకాలు, ఎంతో ప్రాముఖ్యం ఉన్న నియామకాల అంశంలో బిఆర్ఎస్ ప్రభుత్వం భారీ విఫలమైందనే విమర్శలు వెల్లువెత్తాయి. తాము అధికారంలోకి వచ్చాక ఏడాదిలో రెండు లక్షల పోస్టులు భర్తీ చేస్తామని... గ్రూప్ 1,2,3,4 నియామక ప్రక్రియల వివరాలను తేదీలతో సహా ప్రకటించింది. అభ్యర్థుల ఎంపికలోనే సగం విజయం దాగి ఉంటుంది. ఈ విషయాన్ని బిఆర్ఎస్ మరిస్తే... కాంగ్రెస్ మాత్రం తూ.చ. తప్పకుండా పాటించింది. తెలంగాణలో పలువురు బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఉందని సర్వేలు ఘోషిస్తున్నాయి. కానీ, వీరిని తప్పించి కొత్తవారికి అవకాశం ఇస్తే అంతర్గత కుమ్ములాటలకు బీజం పడుతుందని ఆ పార్టీ అధినాయకత్వం భావించింది. ఈ వ్యతిరేకతను కెసిఆర్ చరిష్మా అధిగమిస్తుందనుకొంది. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందుగానే దాదాపు 115 మంది సిట్టింగ్‌లకు టికెట్లను ఖరారు చేశారు. మరోవైపు కాంగ్రెస్ మాత్రం అభ్యర్థుల ఎంపికలో చాలా జాగ్రత్తలు తీసుకొంది. అన్ని రకాల సర్వేలు పరిగణలోకి తీసుకొని... పలు దశల్లో అభ్యర్థుల పేర్లను వడగొట్టి ఢిల్లీలో తుది జాబితాను ఖరారు చేయడం ఇప్పుడు ఫలితాన్ని ఇచ్చింది. రేవంత్‌రెడ్డి సహా ఎవరూ తామే ముఖ్యమంత్రి అభ్యర్థి అని చెప్పి వివాదాలకు కారణం కాలేదు. పద్దతి ప్రకారమే నాయకుడి ఎంపిక ఉంటుందని సీనియర్లతో కూడా చెప్పించగలిగారు. ఈ పరిణామం పార్టీ ఐకమత్యాన్ని బలంగా తెలియజేసింది. ఈ క్రమంలోనే బిఆర్ఎస్‌కు బలమైన ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌ను ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో రేవంత్‌రెడ్డి విజయం సాధించారనే చెప్పాలి. ఇది తాడే పేడో తేల్చుకోవాల్సి న సమయమని.. సర్వశక్తులు ఒడ్డి పోరాడాలని పార్టీ నాయకులు కార్యకర్తలకు సమాయత్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను అడిగి... ఒప్పించగలిగారు. మొత్తంగా ఈసారి అసెంబ్లీలోకి కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం,సిపిఐ(ఐదు)పార్టీలు అడుగు పెట్టనున్నాయి.

# గవర్నర్‌కు రాజీనామా సమర్పించిన కెసిఆర్

## కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకు ఆపధర్మ సింగా కొనసాగాలని సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, డిసెంబర్3:** తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్‌కు అవసరమైన మేజిక్ ఫిగర్‌ను సాధించడంతో మూడోసారి అధికారంలోకి రావాలన్న బిఆర్ఎస్ ఆశలు ఆవిరైపోయాయి. మంత్రులు కూడా బిఆర్ఎస్ ఓటమిని అంగీకరించారు. మరో వైపు ఎన్నికల్లో ఓటమి నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవికి కెసిఆర్ రాజీనామా చేశారు. దీనికి సంబంధించి తన రాజీనామా లేఖను తన ఓస్డీతో లేఖను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు పంపినట్లు సమాచారం.

ఆ తర్వాత తన సొంతవాహనంలో ఫామ్ హౌజ్‌కు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. కెసిఆర్ రాజీనామాను గవర్నర్ ఆమోదించినప్పటికీ కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకు ఆపధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆమె సూచించినట్లు సమాచారం.

# సస్పెన్షన్ వేటు

≫ **ఇంఛార్జి డిజిగా రవి గుప్తా బాధ్యతల స్వీకరణ**

ఇదిలావుండగా రాష్ట్ర ఇంఛార్జి డిజిపిగా విజిలెన్స్, ఎసిబి విభాగాల డిజిగా వున్న రవి గుప్తా ఆదివారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు డిజిపిగా వున్న అంజనీ కుమార్‌ను ఎన్నికల ప్రధాన కమిషనర్ వికాస్ రాజ్ సస్పెండ్ చేయడం తెలిసిందే. ఆదివారం సాయంత్రం డిజిపిగా వున్న అంజనీ కుమార్‌ను ఎన్నికల ప్రధాన కమిషనర్ సస్పెండ్ చేయడం సంచలనంరేపగా ఆయన స్థానంలో సీనియర్లుగా వున్న వారి పేర్లను సూచించాలని ఎన్నికలసంఘం రాష్ట్ర సర్కారును కోరింది. ఎన్నిక ల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర సర్కా రు 1990 బ్యాచ్‌కుచెందిన విజిలెన్స్, ఎసిబి విభాగాల డిజి రవి గుప్తా, 1991 బ్యాచ్‌కు చెందిన పోలీసు హౌసింగ్ బోర్డు ఎండి రాజీవ్ రతన్, 1992 బ్యాచ్‌కు చెందిన హోం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్‌ల పేర్లను సూచిస్తూ ఎన్నికల సంఘానికి సిఫార్సు చేసింది. వీరిలో అందరికంటే సీనియర్‌గా వున్న రవిగుప్తాను నియమించాలని ఎన్నికల సంఘం సూచించడంతో ఆ మేరకు చీఫ్ సెక్రటరీ శాంతికుమారి వెంటనే ఆదేశాలుజారీచేశారు. ఇంఛార్జి డిజిపిగా నియమిస్తూ ప్రభుత్వంనుంచి ఆదేశాలురాగానే రవిగుప్తా డిజిపి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర సర్కారు కొత్త డిజిపిని ఎంపిక చేసే వరకు రవి గుప్తా ఇంఛార్జి డిజిపిగా వుంటారు.

# 20 యేళ్ల క్రితం కూడా ఇదే జరిగింది : జైరాం రమేష్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ 20 యేళ్ల క్రితం కూడా ఇదే జరిగినట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ గుర్తుచేసుకున్నారు. అప్పట్లో కేవలం ఢిల్లీలో మాత్రమే గెలిచామని తెలిపారు. కానీ కొన్ని నెలల్లో జరిగిన 2004 లోక్‌సభ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా నిలిచి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈసారి కూడా అదే జరుగుతుందని ధీమా వ్యక్తంచేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలకు దృఢ సంకల్పంతో సన్నద్ధమవుతామని తెలిపారు. ఫలితాలు లోక్‌సభ ఎన్నికలపై ఉండబోవనే అభిప్రాయం కాంగ్రెస్ పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు.

# ధర్మరక్షణ జరగాలి

≫ ర్వాదం చేసి స్వామివారిని చిత్రపటం ,ప్రసాదాలను అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లడుతూ ముందుగా వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని,శనివారము దుర్గమ్మను దర్శించుకోని ధర్మసంస్థాపన, న్యాయ పరిరక్షణ జరగాలి. అమ్మ వారిని కోరుకున్నాను అని, ఆదివారము వరహాలక్ష్మినృసింహ స్వామివారిని దర్శించుకుని దృష్టపాలన పోవాలి అని, ప్రజలు ఇబ్బందులు తోలగాలి అని, ప్రజాసేవ చేయడానికి నాకు శక్తి ఇవ్వమని కోరుకున్నారు అని అన్నారు. చంద్రబాబునాయుడు వెంట ఎమ్మెల్యే గంటా. శ్రీనివాసరావు, మాజి మంత్రి అయ్యన్నపాత్రుడు ,శైలజానాథ్ ,కళావెంకటరావు, పతివాడ. నారాయణస్వామి, బండారు.సత్యనారాయణ, ప్రదీప్ చంద్రదేవ్, 98వార్డు కార్పోరేటర్ పి.వి. నరసింహం, విశాఖపార్లమెంటరి ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, కోరాడ. రాజుబాబు, స్థానిక నాయకులు తదతరులు పాల్గొన్నారు.

## SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:03/12/23

DAY - SINGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 592264
2nd Prize Rs.7000/- 61372
3rd Prize Rs.3500/-
11013 12534 15194 16991 38488
48032 64810 65059 67230 86585
4th Prize Rs.200/-
0218 2838 4345 4369 6709 7512 7703
8039 9160 9237
5th Prize Rs.100/-
1008 3487 4363 4822 4973 5186 5402
6046 6519 8806
6th Prize Rs.50/-
0062 1266 2936 4696 6008 6988 8928
0302 1697 3320 4733 6019 7036 9155
0484 1866 3432 4781 6067 7395 9361
0576 1918 3536 4905 6101 7481 9546
0620 1959 3564 5049 6108 7719 9547
0640 1992 3582 5110 6146 7773 9656
0687 2081 3606 5115 6355 7782 9769
0690 2170 3833 5480 6451 8037 9842
0854 2274 4065 5646 6550 8091 9858
0859 2317 4079 5676 6626 8156 9900
0880 2551 4213 5716 6631 8212
1000 2563 4321 5759 6657 8234
1040 2623 4324 5868 6721 8331
1095 2695 4355 5903 6908 8373
1243 2890 4489 5938 6964 8852

DAY - KUIL SERIES Dr No:215
1st Prize Rs.100000/- 247150
2nd Prize Rs.7000/- 83730
3rd Prize Rs.3500/-
01574 15300 18775 21121 47480
48583 64280 65940 74474 92113
4th Prize Rs.200/-
0683 4084 4092 5262 6080 7648 8081
8244 9079 9749
5th Prize Rs.100/-
1438 2093 3016 3043 3288 4397 5385
7662 7929 9329
6th Prize Rs.50/-
0139 1535 3004 4807 6271 7365 8947
0140 1664 3214 4868 6298 7421 8971
0392 1692 3316 4942 6313 7457 9094
0394 1787 3382 4984 6395 7760 9135
0616 1808 3427 5053 6478 7779 9380
0619 1836 3504 5250 6573 7842 9478
0791 1970 3581 5449 6693 7900 9623
0970 1991 3651 5460 6731 7935 9631
1007 2344 3740 5789 6736 8069 9644
1056 2484 3911 5961 6954 8074 9863
1147 2574 3930 5998 7017 8130
1262 2604 4077 6011 7033 8435
1319 2819 4133 6102 7108 8465
1346 2885 4432 6204 7277 8603
1431 2952 4602 6268 7350 8766

## ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:03/12/23

DAY - ROSA SERIES Dr No:215
1st Prize Rs.100000/- 982521
2nd Prize Rs.7000/- 90084
3rd Prize Rs.3500/-
18653 29215 44862 68150 68964
73595 80160 85217 92677 98595
4th Prize Rs.200/-
0211 0868 1713 2165 3890 3961 6235
6556 6623 7326
5th Prize Rs.100/-
0479 0841 1167 2574 3679 6671 7179
8233 8236 9478
6th Prize Rs.50/-
0163 1910 3582 4802 6358 7782 9393
0284 1919 3677 4841 6551 7875 9450
1003 1968 3706 4900 6582 7901 9632
1149 1974 3708 5007 6709 7910 9634
1175 2197 3741 5046 6724 7955 9680
1559 2524 3807 5074 6959 8015 9697
1666 2530 3812 5098 6962 8133 9761
1689 2550 3833 5171 7135 8388 9834
1709 2576 3883 5296 7219 8405 9842
1819 2626 4001 5459 7243 8940 9990
1829 2896 4107 5607 7457 8942
1830 2916 4166 5959 7555 8994
1854 3062 4321 5998 7558 9216
1906 3246 4399 6253 7723 9258
1907 3296 4701 6254 7772 9282

DAY - DEAR SERIES Dr No:215
1st Prize Rs.100000/- 757208
2nd Prize Rs.7000/- 60534
3rd Prize Rs.3500/-
10218 27364 30733 35315 46541
57461 57844 72232 77076 81515
4th Prize Rs.200/-
0242 3037 3160 3360 5159 5858 6487
8199 8363 9411
5th Prize Rs.100/-
0810 0835 1991 2640 3171 5104 6920
7958 8228 9096
6th Prize Rs.50/-
0001 1406 2869 4620 6188 7460 8684
0022 1428 2904 4705 6225 7598 8719
0043 1613 2968 4711 6266 7765 8755
0060 1736 2988 4745 6323 7802 9329
0118 1828 3042 4867 6324 8018 9420
0388 1972 3183 4919 6350 8066 9610
0693 2015 3196 5127 6391 8143 9735
0726 2060 3241 5139 6449 8221 9771
0765 2129 3297 5149 6535 8247 9781
0800 2136 3557 5267 6553 8344 9844
1067 2609 3842 5439 6837 8382
1101 2615 4022 5539 7034 8465
1172 2618 4325 5892 7118 8617
1266 2744 4407 6152 7290 8644
1303 2780 4411 6173 7380 8654

## THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:03/12/23

DAY - THANGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 162785
2nd Prize Rs.7000/- 57077
3rd Prize Rs.3500/-
21802 23200 40217 41945 50376
58197 58437 58792 62353 95175
4th Prize Rs.200/-
1123 2834 3487 4370 5864 7444 8040
8164 9341 9800
5th Prize Rs.100/-
0001 0159 0191 1514 3056 5531 6664
7941 9546 9869
6th Prize Rs.50/-
0014 1161 3185 5018 6522 7435 8862
0174 1218 3277 5120 6542 7526 8924
0180 1517 3282 5228 6590 7567 8994
0279 1915 3297 5388 6598 7733 9000
0505 1993 3369 5461 6718 7773 9156
0539 2048 3422 5517 6760 7857 9366
0547 2070 3443 5841 6778 8367 9450
0583 2156 3614 5926 6803 8426 9796
0826 2261 4049 5927 6882 8480 9873
1008 2629 4072 5966 6943 8499 9989
1020 2812 4208 6189 7133 8535
1033 2869 4273 6221 7184 8601
1112 2907 4365 6234 7209 8665
1118 3004 4572 6245 7338 8812
1125 3061 4942 6393 7368 8844

DAY - VAIRAM SERIES Dr No:74
1st Prize Rs.50000/- 719892
2nd Prize Rs.7000/- 42197
3rd Prize Rs.3500/-
02462 29722 33275 37121 49615
53003 70516 80797 90591 93085
4th Prize Rs.200/-
0807 1820 2764 5167 5229 5761 6402
6969 7441 7716
5th Prize Rs.100/-
1849 1986 3877 5088 5097 5403 6608
7667 8698 8905
6th Prize Rs.50/-
0287 1776 3203 4497 6352 8490 9354
0373 1874 3294 4533 6363 8645 9431
0494 2035 3344 4668 6466 8820 9483
0499 2161 3456 4855 7333 8890 9533
0746 2221 3658 5193 7347 8937 9653
1180 2406 3669 5289 7567 8969 9744
1322 2427 3809 5392 7603 8973 9755
1333 2458 4046 5409 7757 8976 9897
1398 2521 4069 5498 7772 9019 9906
1406 2531 4073 5508 7803 9037 9938
1425 2546 4183 5539 7924 9100
1474 2684 4243 5645 7932 9115
1486 3095 4356 5978 8174 9155
1488 3119 4445 6109 8415 9239
1613 3145 4462 6168 8445 9243

## NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:03/12/23

DAY - NALLANERAM SERIES Dr No:215
1st Prize Rs.50000/- 428677
2nd Prize Rs.7000/- 38058
3rd Prize Rs.3500/-
01438 32364 55985 66463 76037
76488 77165 80459 91149 95266
4th Prize Rs.200/-
0242 0263 1139 1710 2873 4755 4906
6442 6858 8907
5th Prize Rs.100/-
2720 3487 3997 5188 6594 7511 7670
7933 8849 9476
6th Prize Rs.50/-
0033 1976 3620 5485 6730 7829 9258
0060 2242 3664 5627 6842 7830 9263
0110 2581 3716 5670 6854 8074 9317
0320 2627 4181 5732 6952 8155 9530
0811 2722 4610 5850 6959 8490 9592
0922 2771 4686 5872 7000 8517 9654
0959 2820 4697 6035 7144 8671 9730
1148 2848 4727 6102 7158 8683 9785
1152 2872 4928 6172 7446 8687 9897
1316 2925 4954 6180 7535 8711 9988
1416 3237 5128 6306 7563 8767
1602 3258 5155 6356 7596 8825
1615 3338 5191 6401 7739 9054
1764 3394 5354 6422 7794 9110
1814 3444 5408 6541 7820 9174

DAY - MANI SERIES Dr No:74
1st Prize Rs.50000/- 657935
2nd Prize Rs.7000/- 31354
3rd Prize Rs.3500/-
03954 10470 13244 24842 42902
53677 73905 84709 85194 98936
4th Prize Rs.200/-
0888 3878 5288 7204 7647 8012 8075
8571 9135 9911
5th Prize Rs.100/-
0929 1931 4133 5634 6113 7573 7698
8747 9001 9085
6th Prize Rs.50/-
0039 1464 3075 5160 6372 7710 8890
0048 1491 3232 5175 6456 7716 8914
0069 1528 3272 5180 6460 7752 9073
0073 1718 3630 5223 6838 7775 9196
0138 1822 3672 5426 6880 7846 9553
0266 1830 3675 5452 6883 7905 9568
0432 1893 3741 5466 6987 7997 9606
0479 2058 3910 5604 7045 8047 9625
0512 2115 3937 5964 7131 8185 9836
0586 2299 3992 5971 7133 8233 9962
0605 2730 4385 6153 7356 8293
0819 2749 4545 6207 7385 8335
1155 2919 4552 6219 7437 8407
1176 2967 4855 6253 7674 8533
1245 3026 5067 6344 7706 8634

## KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:03/12/23

DAY - KUMARAN SERIES Dr No:215
1st Prize Rs.50000/- 364703
2nd Prize Rs.7000/- 55950
3rd Prize Rs.3500/-
02587 30411 67968 71418 71959
76517 77273 90259 92776 94973
4th Prize Rs.200/-
1742 1945 3006 4052 6533 6550 7792
8835 8888 9361
5th Prize Rs.100/-
0242 1365 2352 3418 4133 6357 6433
6470 8354 9996
6th Prize Rs.50/-
0073 1741 3610 5459 6729 7960 9302
0205 1892 3622 5480 6868 8021 9488
0394 1906 3632 5517 6984 8054 9553
0401 2126 3732 5521 7087 8335 9581
0493 2147 3785 5570 7134 8506 9624
0707 2149 4537 5576 7151 8536 9682
0842 2359 4652 5590 7462 8570 9924
1064 2475 4663 5806 7513 8654 9952
1079 2535 4682 5934 7661 8844 9973
1219 2545 4716 6199 7669 8865 9990
1287 2605 4788 6299 7701 8894
1458 2936 4867 6363 7730 9063
1523 3101 4964 6424 7762 9085
1575 3212 5010 6572 7766 9233
1694 3216 5215 6618 7934 9237

DAY - VISHNU SERIES Dr No:215
1st Prize Rs.50000/- 878449
2nd Prize Rs.7000/- 85709
3rd Prize Rs.3500/-
10586 13811 18029 24632 61820
63565 73278 80583 87326 97915
4th Prize Rs.200/-
0622 1381 2957 4091 4107 4125 4966
7113 8180 9235
5th Prize Rs.100/-
0018 0371 1207 1526 1544 3158 3529
5704 5707 7980
6th Prize Rs.50/-
0240 1262 2699 4288 5749 7064 8272
0370 1338 2827 4380 5832 7128 8367
0401 1339 2886 4426 5848 7206 8371
0500 1562 2959 4439 5940 7286 8443
0595 1577 3045 4602 6105 7287 8972
0690 1657 3324 4607 6261 7295 9503
0779 1663 3362 4681 6303 7381 9822
0862 1880 3404 4941 6432 7400 9826
0938 1947 3643 5096 6600 7598 9959
0972 2276 3680 5488 6707 7680 9980
1014 2355 3729 5489 6732 7701
1170 2387 3755 5529 6797 7794
1187 2444 4033 5537 6928 7821
1206 2506 4034 5632 6947 7931
1254 2689 4280 5681 7017 8164

## SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:03/12/23

SWARNALAXMI SERIES Dr No:215
1st Prize Rs.50000/- 735317
2nd Prize Rs.7000/- 68686
3rd Prize Rs.3500/-
13942 24606 35879 46644 57426
68114 79676 81266 92245 93418
4th Prize Rs.200/-
1086 1233 1903 2024 3931 6809 7430
8136 9084 9259
5th Prize Rs.100/-
0065 0700 2240 5933 5973 6166 7046
7387 8491 9950
6th Prize Rs.50/-
0142 1590 2989 4261 5532 7009 8700
0154 1846 2993 4285 5556 7131 8843
0179 2038 2997 4367 5595 7235 9109
0252 2047 3087 4410 5732 7301 9187
0317 2050 3128 4447 5811 7361 9303
0349 2065 3207 4523 5900 7446 9435
0401 2155 3221 4684 5909 7482 9511
0570 2282 3249 4815 6097 7558 9542
0592 2394 3435 4833 6253 7745 9750
0656 2481 3541 4870 6256 7908 9755
0677 2557 3672 4949 6316 7916
0871 2743 3830 5047 6756 7967
1115 2810 3871 5098 6876 8314
1221 2887 4043 5118 6987 8668
1510 2958 4129 5390 6991 8695

DAY - LION SERIES Dr No:74
1st Prize Rs.50000/- 178246
2nd Prize Rs.7000/- 91243
3rd Prize Rs.3500/-
12243 23566 34336 45413 45882
56480 67652 78677 89885 91904
4th Prize Rs.200/-
0500 0586 2981 3572 3842 4023 4937
8039 9612 9652
5th Prize Rs.100/-
0309 2019 2650 2697 3765 5679 6179
7308 8001 8812
6th Prize Rs.50/-
0019 2772 4562 5785 6900 7648 9025
0060 2898 4612 5967 6935 7767 9036
0296 2949 4641 5977 6981 7969 9100
0396 3001 4671 6007 7034 7990 9346
0405 3056 4719 6068 7078 8238 9511
0474 3235 4921 6114 7123 8250 9582
0492 3439 5007 6126 7170 8271 9621
0604 3531 5238 6162 7231 8348 9803
0605 3661 5292 6168 7313 8553 9833
0837 4316 5294 6209 7415 8634 9900
1471 4343 5313 6261 7481 8667
1739 4365 5487 6323 7505 8712
1897 4377 5488 6451 7531 8811
2078 4443 5540 6688 7610 8856
2103 4557 5546 6710 7636 8934

# యేళ్లుగా సాగుతున్న 'పరంపర' సంప్రదాయానికే కట్టుబడిన రాజస్థాన్!

**జైపూర్, డిసెంబర్ 3:** రాజస్థాన్ ఎన్నికల పరంగా సాగుతున్న సంప్రదాయాన్ని మార్చి చరిత్ర తిరగరాయాలనుకున్న కాంగ్రెస్ మళ్లీ అధికారాన్ని చేజిక్కించుకోలేకపోయింది. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో బిజెపి అనూహ్యంగా ఆధిక్యం చూపింది. కాంగ్రెస్ నమ్ముకున్న గ్యారంటీ హామీ గేమ్ కంటే బిజెపి స్ట్రాటజీనే గెలిచిందన్నట్లుగా ఓట్ల ఆధిక్యం చూపిస్తోంది. రాజస్థాన్ కాంగ్రెస్ సాగించిన పాలనపై విమర్శలు కురిపిస్తూ అవి ప్రజల్లోకి వెళ్లే దిశగా చేసిన ప్రచార స్ట్రాటజీ ఫలించింది. ఈ ఎన్నికల్లో మహిళల అంశమే కీలక పాత్ర పోషించిందని అన్నారు ముఖ్యమంత్రి అభ్యర్థి దియా కుమారి. బిజెపి రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో మహిళలకే పెద్ద పీట వేస్తూ లడో ప్రోత్సా హన్ యోజన కింద ఆడపిల్ల పుట్టినప్పుడు రూ.2 లక్షల పొదుపు బాండ్, లక్షపతి దీదీ పథకం కింద దాదాపు ఆరు లక్షల మంది గ్రామీణ మహిళలకు నైపుణ్య శిక్షణ, 12వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన ప్రతిభావంతులైన బాలికలకు స్కూటర్లు, కేజి నుంచి ఉచిత విద్య కల్పిస్తామని కూడా బిజెపి వాగ్దానం చేసిన సంగతి తెలిసిందే. ఇక బిజెపి నుంచి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే ప్రశ్నకు అధిష్టానం నిర్ణయానికే వదిలేశామని చెప్పారు. కాగా, రాజస్థాన్‌లో మూడు దశాబ్దాలుగా ఒకసారి కాంగ్రెస్ మరోసారి బిజెపి అంటూనే సాగినప్పటికీ 2018లో ఏ పార్టీకి మెజారిటీ రాకుండా ఆశ్చర్యపరిచింది. దాదాపు 200 మంది సభ్యులుండే సభలో 101 మందికి ఒక్కటి తక్కువ ఉన్న కాంగ్రెస్, మాయావతి బహుజన్ సమాజ్ పార్టీ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

# సైద్ధాంతిక యుద్ధం కొనసాగుతుంది : రాహుల్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** సైద్ధాంతిక యుద్ధం కొనసాగుతుందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలిపారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమిపై ఆయన స్పందించారు. ప్రజల ఆదేశాన్ని వినయంగా అంగీకరించాం. సైద్ధాంతిక యుద్ధం కొనసాగుతుంది అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

అలాగే కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించిన తెలంగాణ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజా తెలంగాణ చేసా _మన్న హామీనితప్పకుండా నెరవేరుస్తామని అన్నారు. కాగా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లో బిజెపి విసయం సాధించింది. రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లో అధికారాన్ని కాంగ్రెస్ కోల్పోయింది. అయితే తెలంగాణలో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. మిజోరంలో సోమవారం ఓట్ల లెక్కింపు జరగనున్నది.

# మరో 12గంటల్లో తుపానుగా మారనున్న వాయుగుండం..

## ఆ జిల్లాల్లో అతి భారీ వర్షాల హెచ్చరిక

## కంట్రోల్ రూమ్ నెం.ను 1070, 112, 18004250101

**విశాఖపట్నం, డిసెంబరు 3, ప్రభాతవార్త:** ఐఎండీ అంచనాల ప్రకారం నైరుతి బంగాళాఖాతంలోని తీవ్రవాయిగుండం పశ్చిమ వాయువ్య దిశగా పయనిస్తూ ఇవాళ తుఫానుగా బలపడనుందిని అంచనా ఇది రేపటికి తెల్లవారుజామునకు దక్షిణ కోస్తా ఉత్తర తమిళనాడు తీరాలకు చురుకుంటుందని ఆ తర్వాత దక్షిణకోస్తా తీరానికి సమాంతరంగా పయనిస్తూ మంగళవారం మధ్యాహ్నము నెల్లూరు మచిలీపట్నం, మధ్య తీరం దాటే అవకాశం ఉంది దీని ప్రభావంతో ఇవాల్టి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఇవాల్టి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. రేపు దక్షిణ కోస్తాలో చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం పడే ఉందన్నారు. సోమ, మంగళ వారాల్లో అక్కడక్కడ భారీ నుంచి తీవ్రభారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. రాయలసీమ లో మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలకు పడతా యన్నారు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తుల సంస్థ వెల్లడించింది ఇవాళ తీరం వెంబడి గంటకు 55-75కిమీ రేపు సాయంత్రం నుంచి గంటకు 80-100కిమీ వేగంతో గాలులు వీస్తాయన్నారు. మత్స్యకారులు బుధవారం వరకు వేటకు వెళ్ళరాదన్నారు. రైతులు వ్యవసాయపనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**రాగల 4రోజుల వాతావరణ సమాచారం:**

ఆదివారం వాతావరణ నివేదిక శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం విశాఖ అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి కృష్ణా, నెల్లూరు తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. పార్వతీపురం మన్యం అల్లూరి సీతారామ రాజు, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో చాలాచోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది అని తెలిపారు.

## వారం - వర్జ్యం

**తేది : 04-12-2023, సోమవారం**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, కార్తీకమాసం, దక్షిణాయనం, శరదృతువు, బహుళపక్షం**
సప్తమి రా.9.59, మఖ రా.12.35
వ.రా.11.05-12.53,
దు.ము.12.19-1.04, 2) మ.2.33-3.16
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** క్రమశిక్షణ లేని అత్యంత సన్నిహితుల వల్ల ఇబ్బందులు వస్తాయి. రహస్య ఋణం చేస్తారు.

**వృషభం :** మనో నిగ్రహంతో, కఠినమైన క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని గాడిలో పెట్టగలుగుతారు.

**మిథునం :** మోకాళ్ళ నొప్పులు, వెన్నునొప్పి మొదలైన కీళ్ళ రోగాలు ఇబ్బంది పెట్టవచ్చు.

**కర్కాటకం :** ఆధ్యాత్మికంగాను, వ్యాపార పరంగాను మనసుకు తోచినట్లు చేస్తారు. ధనలాభం,

**సింహం :** ప్రతి విషయానికీ ఆందోళన పడడం, భయపడడం మానుకుంటారు. వస్తులాభం,

**కన్య :** అమ్మకాలు, కొనుగోలుకు సంబంధించిన వ్యవహారాలు ముడి పడతాయి. దైవదర్శనం.

**తుల :** విదేశీ సంబంధిత విషయ వ్యవహారాలు రెండవ ప్రయత్నంలో ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలు.

**వృశ్చికం :** సంతాన పురోగతికి మీరు చేసే కృషి సక్రమమైన ఫలితాలనిస్తుంది. వాహన యోగం.

**ధనుస్సు :** ఆర్థికంగా పెట్టుబడి పెట్టి లాభాలు గడించడానికి మంచి అవకాశం వస్తుంది. ధనలాభం.

**మకరం :** రాజకీయ రంగంలో మీ ద్వారా సహాయం పొందిన వారు, కీలక సమయంలో తప్పుకుంటారు.

**కుంభం :** కుటుంబ సభ్యులను పట్టించుకోకుండా పొదుపు చేస్తారు. ఆర్థిక పురోగతిని సాధిస్తారు.

**మీనం :** జీవితంలో నెరవేరవనుకున్న కొన్ని ముఖ్యకార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# శ్రీకాళహస్తిలో భారీ వర్షం

## కాళంగి రిజర్వాయర్ గేట్లు ఎత్తివేత

## గోడకూలి చిన్నారి మృతి



కాళంగి రిజర్వాయర్ గేట్లు నీటి విడుదల, గోడకూలి మృతిచెందిన చిన్నారి

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 3 ప్రభాతవార్త** తుఫాను ప్రభావంతో గత వారం రోజులుగా రోజులుగా కురుస్తున్న వర్షానికి శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలంలోని వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో సహా పలుదళిత, గిరిజనవాడలు నీటితో నిండిపోయాయి. ఎక్కడ చూసినా రోడ్లపై నీటిప్రవాహం కనపడుతూ పంటపొలాలు చెరువులను తలపిస్తున్నాయి. డిసెంబర్ నెల సాధారణ వర్షపాతం తొట్టంబేడు మండలంలో 176.0 ఉండగా శ్రీకాళహస్తి మండలంలో డిసెంబర్ నెల సాధారణ వర్షపాతం 174.0 మి.మీ ఉండగా వర్షపాతం నమోదు కాలేదు. అయితే శనివారం సాయంత్రం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలో భారీ వర్షం కురవడంతో శ్రీకాళహస్తి పట్టణంలో శనివారం సాయంత్రం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6గంటల వరకు 128.6 మి.మీ, తొట్టంబేడు మండలంలో 121.4మి.మీ వర్షపాతం నమోదైంది. మండలంలో మద్యాహ్నం 2గంటల వరకు 39.6 మి.మీ వర్షపాతం నమోదైంది. రెండు రోజుల పాటు కురిసిన వర్షాలకు గ్రామాల్లో ప్రజల జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఓవైపు స్వర్ణమ్మకు నీరు నెమ్మదిగా చేరుతోంది. మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో అందరు అప్రమత్తం అవు తున్నారు. వర్షాలు ఎక్కువైతే ఓవైపు లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లు నీటిలో ముగిపోవడంతో పాటు తొట్టంబేడు మండలంలోని చిట్టత్తూరు పంచాయతీ కొత్తకండ్రిగ గ్రామంలో రోడ్డుపైనే నీటిప్రవాహం రావడంతో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇండ్లలోకి నీరు చేరడంతో వారు బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. ఇక బోనుపల్లికి వెళ్లే మార్గంలో ఉన్న ఏరు పొంగి ప్రవహించడంతో బోనుపల్లి, కంచనపల్లి, అంజూరు, శ్రీకృష్ణాపురం గ్రామాలకు రాకపోకలు స్తంభిస్తాయి. ఇక అన్నదాతల వేసిన వరినాట్లు, మరోవైపు వరినార్లు నీట మునిగిపోయాయి. ఇప్పటికే అన్నదాతలు వేసిన వరినాట్లకు తెల్లతెగుళ్ళు సోకడంతో తీవ్రంగా నష్టపోయారు. ఇక పలు గ్రామాల్లో అన్నదాతలు వేసిన వరినార్లు, పైర్లు నీటితో నిండిపోయాయి. ఇక దళితవాడల్లో రోడ్లు బురదమయంగా మారడంతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు.

కాళంగి రిజర్వాయర్ ఆరు గేట్లు ఎత్తివేత..

తిరుపతి జిల్లా కెవిబిపురం మండలంలోని కాళంగి రిజర్వాయర్‌లో నీటిమట్టం పెరుగుతుండడంతో ముందస్తు చర్యల్లో భాగంగా రిజర్వాయర్‌కి చెందిన మినీ గేట్లులో ఆరు గేట్లు ఐదు అడుగుల ఎత్తున ఎత్తి దిగువకు 4200క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు.కాళంగి రిజర్వాయర్ 0.24టిఎంసిలు నిండగా ప్రస్తుతం 0.130టిఎంసిలు కెపాసిటీ ఉంది. ఏర్పేడు మండలంలో గోడకూలి చిన్నారి మృతి.. తుఫాను ప్రభావం నేపథ్యంలో శనివారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు దళితవాడల్లో పూరిగుడిసెల్లో నివాసం ఉంటున్న ఇండ్లు పూర్తిగా నానిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కూలిపనిచేసుకుని పొట్టనింపుకునేవారికి రెక్కాడితే కాని డొక్కాని జీవనాలు గడుపుతున్నారు. ఈనేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలంలోని చిందేపల్లి ఎస్టీ కాలనీలో నివాసం ఉంటునన శ్రీను, కావేరి దంపతులుకు ముగ్గురు పిల్లలు. వీరిలో యశ్వంత్(4) ఇంటిలో ఆడుకుంటుండగా వారు నివాసం ఉంటున్న పూరిగుడిసె వర్షాలకు నానిపోయి గోడ కూలి చిన్నారిపై మట్టిపెళ్ళలు పడడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోయాడు. తల్లిదండ్రులు, బంధువులు మట్టిపెళ్ళలు తొలగించి చిన్నారిని ఆస్పత్రికి తీసుకెళ్ళేలోపు మృతిచెందాడు. చిన్నారి తలపై బలమైన గాయకం కావడం వల్లే మృతిచెందినట్లు తెలిసింది. చిందేపల్లి ఎస్టీకాలనీలో సుమారు 14 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వీరందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలిరావాల్సిందిగా రెవెన్యూ అధికారులు, సర్పంచ్ పెంచలయ్య తెలిపినా వారు రాకపోవడంతోనే ప్రమాదం జరిగిందని తెలిపారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ సంబరాలు

**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాలో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంతో ఏపీలో ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవాలు జరిపారు. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మిఠాయిలు పంచారు. ఈ విజయం రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీల విజయంగా పీసీసీ నేతలు అభివర్ణించారు.పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు ఈ విజయంలో ఏపీలో కాంగ్రెస్ క్యాడరుకు మంచి ఉత్సహాన్నిస్తుంది.ఎన్నికల నాటికి తమ పార్టీ నిర్ణయాత్మకంగా రూపొందుతుందన్నారు.నార్త్‌లోని మూడు రాష్ట్రాల్లోను అన్ని ప్రలోభాలను,కుట్రలను.అవకతవకలను తట్టుకుని తమ పార్టీ మంచి ఫలితాలు సాధించిందన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రజలకు అందించిన విజయం సోనియాగాంధీ పుట్టిన రోజు కానుకగానే వారు అభివర్ణించారు. శ్రీకాకుళం, విశాఖ,మచిలీపట్టణం,.గుంటూరునగరాల్లో పట్టణాల్లో కాంగ్రెస్ సంబరాలు జరిపింది.

# ప్రధాని మోడీ అభివృద్ధికి ఎన్నికల ఫలితాలు నిదర్శనం

**తిరుపతి,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనలో అమల వుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథం ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాలు బిజెపిని గెలిపించాయని తిరుపతిలో బిజెపి నాయకులు విశ్వాసం వెలిబుచ్చారు.

మూడురాష్ట్రాల్లో ప్రజలు మోదీపై విశ్వాసంతో బిజెపికి పట్టం కట్టారని ఆయన పాలనకు సంపూర్ణమద్ధతు తెలియ జేస్తు న్నారని, రానున్న సాధారణ ఎన్నికల్లో అన్ని రాష్ట్రాల్లో బిజెపి అఖండవిజయం సాధిస్తుందన్నారు.

# తిరుమల సమాచారం

## వైభవోత్సవమండపంలో వేడుకగా కార్తీక స్నపనతిరుమంజనం



**తిరుమల,డిసెంబర్ 3 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో పవిత్రమైన కార్తీకమాసంలో వనభోజనాలు పురస్కరించుకుని ఆదివారం ఉదయం వైభవోత్సవమండపంలో శ్రీదేవిభూదేవిసమేత మలయప్పకు స్నపనతిరుమంజనం జరిపించారు. ఆలయానికి సమీపంలోని ఈ మండపం వద్దకు ఉదయం ఆలయంనుండి ఉభయదేవేరులతో మలయప్పస్వామిని ఊరేగింపుగా మంగళవాయిద్యాల నడుమ తీసుకువచ్చారు. అక్కడ వేదికపై వేంచేపుచేసి ఆలయ అర్చకులు, వేదపండితులు వేదమంత్రాల నడుమ...పాలు,పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరిజలంతో కలగలిపిన సుగంధద్రవ్యాలతో స్నపనం నిర్వహించారు. స్వామివారిని స్పృశించే అవకాశం చందనం, పూలమాలలకు దక్కింది. టిటిడి వేదపారాయణదారులు పారాయణం చేస్తుండగా ఆలయ అర్చకులు స్నపనతిరుమంజనం జరిపించారు. సాధారణంగా కార్తీకమాస వనభోజనాలు పార్వేటమండపంలో నిర్వహించడం ఆనవాయితీ. అయితే తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తుండటంతో వైభవోత్సవమండపంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులు వేణు గోపాలదీక్షితులు, ఆలయ పేష్కార్ శ్రీహరి,పోటు పేష్కార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# వెంకన్న ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలి



**తిరుమల,డిసెంబర్ 3 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామి వారిని ప్రార్థించినట్లుసినీనటుడు వేణు, దర్శకుడు సురేంద్రరెడ్డి, తెలంగాణా ఎమ్మెల్యే అభ్యర్థి సుభాష్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం వీళ్ళు వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేద పండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తడపై మిచౌంగ్ తుపాను భీభత్సం

**తడ, డిసెంబర్ 3 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా తడ ప్రాంతంలో మిచౌంగ్ తుపాను ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. పులికాట్ సరస్సు తీరప్రాంత గ్రామాలు ఎక్కువగా ఉన్న కారణంగా మండలంలో వరద ముంచుకొస్తోంది. గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేని భారీ వర్షాలతో పాటు ఆదివారం తుపాను గాలులు వీచడం వల్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పారిశ్రామికవాడల చుట్టుపక్కల జలంతో పంట పొలాలు నిండి కనిపిస్తున్నాయి. దీనికితోడు పలు పల్లె రోడ్లు ధ్వంసం కావడంతో సహాయ కార్యక్రమాల కోసం వెళ్లే సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఇక్కడి ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు తడ మండలంలోని తీరప్రాంతాల పరిస్థితిని తెలుసుకుంటున్నారు. అధికారులు కూడా ఏమాత్రం ఏమరపాటు లేకుండా పల్లె జనాలను సచివాలయ సిబ్బంది ద్వారా అప్రమత్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పులికాట్ జాలర్ల కుప్పాలు ఇప్పటికే వర్షంతో తడిసిముద్దయ్యాయి. పులికాట్‌లో వేట వద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేయడంతో మత్స్యకారులంతా ఇళ్ల వద్దనే ఉంటున్నారు. ఇరకం, వేనాడు దీవులలో తుపాను నష్టం ఎదుర్కొనేందుకు అక్కడ ప్రత్యేక సిబ్బందిని నియమించారు. పులికాట్‌లో పడవ ప్రయాణాలు కూడా మరో మూడురోజుల పాటు వద్దని అధికారులు తేల్చిచెప్పారు.



# 'బంగారం మాయం'పై కొనసాగుతున్న దర్యాప్తు

## ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్‌కుమార్

**శ్రీకాకుళం, డిసెంబర్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లా ఎస్‌బిఐ గార శాఖలో కుదువ పెట్టిన బంగారం మాయమైన సంఘటనపై ఎస్‌బిఐ ఉన్నతాధికారులు స్పందించారు. ఈ మేరకు విశాఖపట్నంలోని ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేస్తూ వివరణ ఇచ్చారు. ఈ సంఘటనపై లోతుగా దర్యాప్తు జరుగుతోందని,దీనికి సంబంధించి ఇప్పటికే ఖాతాదారులకు సరైన సమాచారం ఇచ్చామని ఆయన తెలిపారు. ఖాతాదారుల ప్రయోజనాలను బ్యాంకు చూసుకుంటుందని, ఖాతాదారులు ఇబ్బంది పడకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.మాయమైన 86 బ్యాగులలో ఇప్పటికే 26 బ్యాగులు రికవరీ అయ్యాయని, వాటిలోని వస్తువులన్నీ సక్రమంగానే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. మిగిలిన బ్యాగుల రికవరీ ప్రక్రియ కూడా సరైన సమయంలో జరుగుతుందని పేర్కొన్నారు. ఈ 60 బ్యాగులు మినహా గార శాఖలో తాకట్టు పెట్టిన మిగిలిన బంగారమంతా సురక్షితంగా ఉందని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. బంగారు రుణాలు తిరిగి చెల్లించే వారందరికీ వారి వస్తువులను డెలివరీ చేస్తామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. ఏ కస్టమరుకూ నష్టం జరగదని స్పష్టం చేశారు.

# కీలక పదవులు రెడ్లకు - విలువ లేని పదవులు బిసీలకా?

## డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా బిసి సెల్ కార్యదర్శిగంగాధరరావు



అంబాజీపేటలో టీడీపీ రూపొందించిన బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న బీసీ నాయకులు

**అంబాజీపేట,డిసెంబరు 3, ప్రభాతవార్త** బీసీలకు పార్టీలోనూ.ప్రభుత్వంలోనూ అగ్రబాగం కల్పించామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం,బీసీలను వర్గాల వారీగా విడదీసి కుర్చీలు,విలువలు లేని పదవులు కేటాయించి,ప్రాధాన్యత కలిగిన కీలక పదవులు రెడ్లకు కేటాయించి బీసీల వెన్ను విరుస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు బీసీలు సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి బొంతు గంగాధరరావు, శట్టిబలిజ సాధికార జిల్లా కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణలు అన్నారు.వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాయాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ రూపొందించిన బుక్‌లెట్‌ను ఆదివారం విడుదల చేసారు.అంబాజీపేటలో వెంకట్రాజు ఆయిల్ మిల్ ఆవరణలో నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అద్యక్షులు మట్టపర్తి రాజేశ్వరరావు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి బీసీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 2019లో ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం టీడీపీకి చందిన బీసీ నాయకులపై అక్రమ కేసులు పట్టి వేధించడమే కాకుండా, ఆస్తులను ధ్వంసం చేసి బీసీలను అణగద్రొక్కాలని చూసిందని ఆరపించారు.బీసీ కులాలలో విబిన్న కుల వృత్తులు, చేతి వృత్తుల పనివారు ఉన్నారని,తెలుగుదేశం ప్రభుత్వంలో ఆదరణ పథకం ద్వారా పనిముట్లను, కార్పోరేషన్‌ల ద్వారా ఆర్థిక బరోసాను అందించేదని, వైసీపీ ప్రభుత్వంలో కుల వృత్తులను నీరుగార్చి,కార్పోరేషన్‌లను లటకెక్కించిందని విమర్శించారు.రాష్ట్ర రాజకీయాలలో బీసీల ఉనికి లేకుండా చేయాలని వైసీపీ ప్రయత్నిస్తోందని,దీనిలో బాగంగా బీసీలకు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 24కు తగ్గించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులను దూరం చేసిందన్నారు.రూ.75,760 కోట్ల బీసీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్ళించి, ఆదరణ లాంటి 30 సంక్షేమ పథకాలను బీసీకు దూరం చేసిందన్నారు.రాజకీయంగా,వ్యక్తిగతంగా బీసీలకు అణగద్రొక్కుతున్న వైసీపీని రాబోయే ఎన్నికల్లో సాగనంపేందుకు బీసీలు సిద్ధం కావాలని,టీడీపీ, జనసేన పార్టీలు ఉమ్మడిగా ఏర్పాటు చేసే ప్రభుత్వం బీసీలు కీలకం కావాలని పిలుపునిచ్చారు.

ఆ కార్యక్రమంలో గూడాల ఫణి, సంసాని పద్దిరాజు,పెంద్ర రమేష్,పితాని కేశవ,కేతా అర్జునరావు, కాగితాపల్లి సాయిబాబు, దైవపు నందయ్య,దొమ్మేటి రామారావు,అందే సుబ్రహ్మణ్యం, శేరు శ్రీను,మట్టపర్తి రామకృష్ణ, యనమదల రాజబాబు, యడ్లపల్లి తుక్కియ్య, ఉప్పలగుప్తం సురేష్,మట్టపర్తి అచ్చుత్,యాగన రాము,మట్టపర్తి శ్రీనివాస్,మట్టా నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో సూర్యారాధన

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 3, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ ను రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ సతీ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు అనంతరం శ్రీ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయంలో అర్చకస్వాములు లోకంసంక్షేమంగా వుండాలని ప్రార్థిస్తూ సహస్ర లింగార్చనను ఆదివారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు. ఆదివారం సందర్భంగా దుర్గమ్మ ఆలయంలో అర్చకులు సూర్యారాధనను నిర్వహించారు. ఆదిత్య హృదయం, అరుణ పారాయణలు పఠిస్తూ సూర్యనమస్కారాలు చేశారు. పూజల అనంతరం స్వామివారికి ధూప, దీప నివేదనలను సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.



# కాంగ్రెస్‌పార్టీ ప్రజల విశ్వాసాన్ని చూరగొంది

## దొరలపాలనకు మంగళంపాడారు

**తిరుపతి,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం గట్టి ప్రజాపాలన సాగించేందుకు అవకాశం ఇచ్చారని, దొరలపాలనకు మంగళం పాడారని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణా ఎన్నికల్లో రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్‌రెడ్డి చాంపియన్‌లుగా నిలిచి నాయకులను, కార్యకర్తలను ఒకేతాటిపైకి తీసుకవచ్చి కాంగ్రెస్‌ను విజయపథంలో నడిపించడం శుభపరిణామమన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందన్న నమ్మకంతో తెలంగాణా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అభినందనలు తెలిపారు. అధికారం అశాశ్వతమని, ప్రజలకు అందుబాటులో ఉండి చేసే మంచిపనులు శాశ్వతమని నిరూపణఅయిందన్నారు.

# కురుస్తున్న వర్షం - శివభక్తుల తిప్పలు

## - భారీ వర్షంలోను రాహుకేతు పూజలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 3 ప్రభాతవార్త** భక్తి శ్రద్దలతో భోళాశంకరుని దర్శనానికి వస్తే ఇక్కడ వర్షాలేమిటని భక్తులు వాపోతున్నారు. మిచెంగ్ తుఫానుతో ముసార పట్టుకుంది.అయినా లెక్క చేయక భక్తులు తరలి వస్తున్నారు. ఆదివారం ఉదయం నుంచి ఆలయంలో భక్తులు ఓ మోస్తరుగా ఉన్నారు.ఇటు తమిళనాడు, అటు కర్నాటకల నుంచి భారీ ఎత్తున భక్తులు తరలి వస్తున్నారు. రోజులతో సంబంధం లేకుండా తండోపతండాలుగా భక్తులు కదలి వస్తున్నారు.ఆలయంలోని పలు చోట్ల పైకప్పు లీకేజి అవుతుండటంతో భక్తులు జారుతున్నారు. పారిశుద్ధ్యం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నప్పటికి చినుకు పడితే జారుతుంది. రాహుకేతు దోష నివారణ పూజల్ని మృత్యుంజయ ఆలయం వద్ద పాతాళగంగ ఎదురుగా నిర్వహిస్తున్నారు.అక్కడ ప్రతి స్థంభం మీద నుంచి నీరు కారుతుంది.దాంతో ఆ స్థంభాలకు ఆనుకునే భక్తుల దుస్తులు తడిపి ముద్దయ్యాయి.ఇక ఆలయంలో ఎక్కడ కాలుమోపిన జారుడు బండలా జారుతుంది.ఆలయంలో ఎక్కడ బడితే అక్కడ ఫైబర్ పందిళ్ళు వేయించారు.కానీ వాటి వల్ల వర్షాకాలం భక్తులకు ఏ మాత్రం ప్రయోజనం చేకూర్చుటం లేదు. వర్షపు నీరు కారుతుండటంతో పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఆలయంలోని అమ్మవారి ఆలయం వద్దపై నుంచి వర్షపునీరు కురవడంతో పాటు, పలు చోట్ల వర్షపునీరు వస్తుండడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

**పరిశీలనలు,ప్రతిపాదనలే తప్ప...**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో లీకేజీలకు సంబంధించి ఏ పార్టీ అధికారంలో ఉన్నా పరిశీలనలు, ప్రతిపాదనలు తప్ప ఆచరణకు నోచుకోవటం లేదు. ప్రస్తుత పాలకులు లీకేజిల అరెస్టుకు సంబందించి ఐఐటి నిపుణులను రంగంలో దించారు. అయితే వారు గతంలో కప్పు వేసిన శ్లాబు తీసివేయాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితిపై పాలకులు అందోళన చెందుతున్నారు. ఓవైపు చైర్మెన్,మరో వైపు శాసనసభ్యుడు, ఇంకొక వైపుతిరుపతి పార్లమెంటు సభ్యులు లీకేజిల అరెస్టుకు సతమతమౌతున్నారు. కానీ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు మారింది.

**ఇంజనీరింగ్ విభాగం చొరవ అవసరం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇంజనీరింగ్ విభాగం పని తీరు సర్వత్రా విమర్శలకు అవకాశం కల్గిస్తుంది. గత కొంత కాలంగా ఆలయ పై భాగం మరమ్మత్తులకు సంబంధించి పరిశీలనలకే పరిమితం అవుతుంది. ప్రతి సారి మరమ్మత్తుల పేరుటో లక్షలకు లక్షలు వెచ్చిస్తున్నారు కానీ సమస్య పరిష్కారం కావటం లేదు ఆలయం పై భాగాగం నుంచి నీరు కారుతుంది. వర్షాకాలం ఆలయంలో అడుగుపెట్టె పరిస్థితి లేదు.ఎక్కడ బడితే అక్కడ జారుడు బండలా మారింది. ఈ ఆలయ మరమ్మత్తులకు సంబంధించి వేల సంవత్సరాల నాటి పైభాగాన్ని కొంత తొలగించి ప్లాస్టింగ్ చేయటానికి సాహసించారు. ఒక సారి హైదరాబాదు మరో సారి.బెంగుళూరు నుంచి నిపుణుల్ని రప్పించి మరమ్మత్తులు చేపట్టారు. ప్రయోగాత్మకంగా కొంత భాగాన్ని మరమ్మత్తులు చేశారు. ఇది విజయవంతం అయ్యిందని ఇంజనీరింగ్ విభాగం ప్రకటించారు.

# రైల్వే సివిల్, నిర్మాణ విభాగాలకు ఉత్తమ ప్రతిభా పురస్కారాలు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 3 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లో రైల్వే శాఖ గత ఆర్థిక సంవత్సరంలో నిర్ణీత గడువులో పూర్తి చేసిన వివిధ భారీ ప్రాజెక్టులకు గుర్తింపుగా జాతీయ స్థాయిలో దక్షిణ మధ్య రైల్వే రెండు కీలక విభాగాలకు ఉత్తమ జాతీయ ఉత్తమ ప్రతిభ పురస్కారాలను కైవసం చేసుకుంది. న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదానంలో ఈ నెల 15న, జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, రైల్వే శాఖ సహాయ మంత్రులు రావుసాహెబ్ దాన్వే, దర్శన జర్దోష్‌లు వీటిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణకుమార్ జైన్, ప్రిన్సిపాల్ చీఫ్ ఇంజినీర్ కె.రామకృష్ణ, నిర్మాణాల విభాగం ముఖ్య పరిపాలన అధికారి నీరజ్ అగర్వాల్‌లకు అందజేస్తారు. సివిల్ ఇంజినీరింగ్ షీల్డ్ రంగంలో (దక్షిణ మధ్య రైల్వే, ఉత్తర రైల్వేతో సంయుక్తంగా రెండు ఆల్ ఇండియా పెర్ఫార్మెన్స్ ఎఫిషియెన్సీ షీల్డ్స్‌ను కైవసం చేసుకున్నందున 50:50 నిష్పత్తి ప్రాతిపదికన ఈ షీల్డును ఈ రెండు జోన్‌లు పంచుకోవాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే కీలకమైన రెండు విభాగాలలో జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ సామర్థ్యాలను కనబరిచి ఈ పురస్కారాలను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా జీఎం జైన్ మాట్లాడుతూ.. ఈ పురస్కారాలు తమ తమ సిబ్బందికి వృత్తిపట్ల గల నిబద్ధతను, బాధ్యతలను పెంచామని చెబుతూ ఆయన తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. వీటిని పొందడంలో నిబద్ధతతో, చిత్తశుద్ధితో అహర్నిశలు శ్రమించిన, అధికారులు, సిబ్బంది, కార్మిక వర్గాన్ని ఆయన అభినందించారు. జోన్ వ్యాప్తంగా పనితీరును మరింతగా పెంపొందించేందుకు మరింత బాధ్యతగా, నిబద్ధత సేవలు అందించాలని ఆయన సిబ్బందిని కోరారు. బృందానికి సూచించారు. సివిల్ ఇంజినీరింగ్, కన్‌స్ట్రక్షన్ షీల్డ్‌ను దక్షిణ మధ్య రైల్వే జోన్ మాత్రమే కైవసం చేసుకుంది. తమ జోన్ రైల్వే నెట్‌వర్క్‌కు అదనంగా మౌలిక సదుపాయాలకు అధిక ప్రాముఖ్యత నిచ్చిందని వాస్తవానికి, గత ఆర్థిక సంవత్సరంలో తమ జోన్ 2022-23లో రైల్వే నెట్‌వర్క్‌కు 383 కిమీలను అదనంగా జోడించడం ద్వారా కొత్తి సవాళ్లను సాధించిందన్నారు. ఇందులో 50 కిలోమీటర్ల వేర నూతన రైలు మార్గాలు, మరో 151 కిలోమీటర్ల డబుల్ లైన్, 182 కిలోమీటర్ల మేర మూడో రైల్వే లైన్‌లు ఉన్నాయి. ముఖ్యంగా, చివరి మైలు కనెక్టివిటికి ఊతం ఇవ్వడం ద్వారా భద్రాచలం-సత్తుపల్లి కొత్త లైన్, దేవరకద్ర-కృష్ణా కొత్తలైన్, గుత్తి-ధర్మవరం డబుల్ లైన్, విజయవాడ-గుడిబండ-భీమవరం-నర్సాపూర్ వంటి అనేక ముఖ్యమైన ప్రాజెక్టులు పూర్తిగా పూర్తయ్యాయి. గుడిబండ-మచిలీపట్నం, నిడదవోలు-భీమవరం డబుల్ లైన్ మొదలైనవి. రైల్ల రాకపోకల నిర్వహణలో భద్రతను మరింతగా మెరుగుపర్చడంతోపాటు దక్షిణ మధ్య రైల్వే అనేక కార్యక్రమాలు చేపట్టింది.


**FINKURVE FINANCIAL SERVICES LIMITED**

Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

Finkurve Financial Services LTD., through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd., వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ : 07.12.2023 వ సమయం 10 గంటలకు Augmont Gold For All, #22-10-18/3 , 1st floor Tatvarthi Vari Street , Opp. IDBI Bank, Bhimavaram- 534201 West Godavari (A.P) వద్ద జరుగుతుంది అని ఇందువమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

BHIMAVARAM FINCARE : BHIM-63346, BHIM-36149

For More Details, Contact:
VEERA BHADRARAO, Mobile : 8106610946

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)



**FINKURVE FINANCIAL SERVICES LIMITED**

Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

Finkurve Financial Services LTD., through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd., వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ : 07.12.2023 వ సమయం 10 గంటలకు Door No. 12-60-6, First Floor, Upstair Manikanta Jewellers, B.C Road, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh - 530026. వద్ద జరుగుతుంది అని ఇందువమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

DWARAKANAGAR VIZAG : DWAR-46251. MANDATPETA : MAND-84452, MAND-99992, MAND-96619, MAND-33982, MAND-22018, MAND-42757, MAND-12730, MAND-03540, MAND-24197, MAND-98841,MAND-31097. NARASANNAPETA VIZAG : NARA-89826, NARA-68828. RAJAHMUNDRY DOOR STEP : RAJA-26901. SRIKAKULAM VIZAG : SRIK-64420, SRIK-49132, SRIK-81063, SRIK-64467, SRIK-31073, SRIK-92578, SRIK-52482, SRIK-75535, SRIK-87262, SRIK-38263, SRIK-99295, SRIK-07058, SRIK-30326. VIZAG : VIZA-26301, VIZA-14220, VIZA-26301, VIZA-77314, VIZA-95079, VIZA-15083, VIZA-85607, VIZA-51678, VIZA-30959, VIZA-55355, VIZA-03195, VIZA-39571, VIZA-50681, VIZA-82126, VIZA-26968, VIZA-00131, VIZA-73114, VIZA-05342, VIZA-08523.

For More Details, Please Contact:
VEERA BHADRARAO, Mobile : 8106610946

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

వార్త

మంచి మాటలకు అధిక యోగ్యత, స్వల్ప వ్యయం ఉంటుంది.

-జార్జి హెర్బర్ట్

# హెచ్చరిస్తున్న వైట్‌లంగ్ సిండ్రోమ్

వైద్యశాస్త్రపరంగా పరిశోధనలు ఎంతో పెరిగాయి. మరెన్నో విస్తృత స్థాయిలో పరిశీలనలు సర్వేలుచేసి ప్రపంచ వ్యాప్తంగా అరుదైన వ్యాధులకు సైతం పరిష్కారాలు చూపించాయి. వాటిలో ఇటీవలికాలంలో ప్రపంచాన్ని భయపెట్టిన కరోనా మహమ్మారి ఒకటి. ఛాతిరుగ్మతలకు సంబంధించి ఇన్‌ఫ్లుయేంజా వైరస్ దీనినే స్వైన్‌ఫ్లూ అని కూడా నామకరణంచేసారు. ఆనాడు ఈవైరస్ ప్రపంచదేశాలను భయపెట్టింది. ముఖ్యంగా భారత్‌లోను ఈ వైరస్ కారణంగా అనేకమంది చనిపోయారు. ఇందుకోసం ఓసాల్టామావీర్ అనే వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తెచ్చారు. వీటికి జనరిక్ వెర్షన్లు కూడా వచ్చాయి. ఈ వైరస్ అదుపులోకి వచ్చిందనుకుంటున్న తరుణంలోనే చైనా పుణ్యమా అని మనకు కరోనాసోకింది.. వూహాన్ ల్యాబ్‌నుంచే ఈ వైరస్ వ్యాప్తి చెందిందని, బయోవార్ సృష్టించేందుకే చైనా ఈ వైరస్‌ను తెచ్చిందని ప్రపంచ దేశాల ఆరోపణల నడుమ చైనా పాలకులు ఒకదశలో వణికిన సంగతి కూడా మనందరికీ గుర్తుండే ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా 60 కోట్లమందికి పైగా ఈ వైరస్‌సోకి అందరినీ ఆసుపత్రి పాలుచేసింది. ప్రతి పదిలక్షల జనాభాలో 100 నుంచి వెయ్యికి తగ్గని కేసులు నమోదయ్యాయి. ఆసుపత్రుల్లో ఖాళీలు లేక బయటనే రోగులకు చికిత్సలుచేసిన సందర్భాలున్నాయి. కొన్ని సందర్భాల్లో అయితే ఆసుపత్రులకు రావద్దని పడకలు లేవని ఆసుపత్రులుచేసిన ప్రకటనలు ఇప్పటికీ మనం మరిచిపోలేం. కరోనానుంచి బయటపడుతున్నామనుకుంటున్న తరుణంలోనే ఆఫ్రికాదేశాలనుంచి జికావైరస్‌ను మోసుకొచ్చాం. ఇపుడు తాజాగా వైట్‌లంగ్ వైరస్ సిండ్రోమ్ వచ్చిపడింది. ఎక్కువగా యూరోప్ దేశాల్లోనే ఈ వైరస్ బయటపడింది. నెదర్లాండ్స్, ఆస్ట్రియా వంటి యూరోప్ దేశాలతోపాటు అమెరికాలోని ఒహాయొఓ దేశాల్లో కూడా ఈ వైరస్ ఎక్కువ కనిపిస్తోంది. యాంటీ బయాటిక్‌లకు సైతం లొంగని విధంగా ఈ వైరస్ సోకుతున్నదని, ముఖ్యంగా మూడునుంచి ఎనిమిదేళ్లలోపు చిన్నారులకే ఈవైరస్ ముప్పు ఎక్కువని అమెరికా అంటువ్యాధుల విభాగం ఇప్పటికే హెచ్చరికలుచేసింది. స్కానింగ్ తీసిన సమయంలో తెల్లటి మచ్చలు కనిపిస్తుండటంతో ఈ బ్యాక్టీరియా నిమోనియాకు వైట్‌లంగ్ సిండ్రోమ్ అన్న పేరుపెట్టారు. చైనాలో తొంగిచూసిన ఈ వైరస్ ఇపుడు అమెరికాతోపాటు శీతల దేశాలు అధికంగా ఉన్న ఐరోపా ఖండానికి సైతం విస్తరించింది. జలుబు, తుమ్ములు, నోటి నుంచి వచ్చే తుంపర్లు, జ్వరం, మనిషిలో అసహనం పెరిగిపోవడం వంటివి ఇక్కడ కనిపిస్తాయి. ఇవన్నీ సహజసిద్ధమైన రుగ్మతలేనని పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రపంచ ఆరోగ్యసంస్థ, ఎన్సీడిసీ వంటిసంస్థలు బుజ్జగిస్తున్నా ప్రజల్లో నమ్మకం కలగడంలేదు. అందుకు తగినట్లుగానే అమెరికాలోని ఒహాయో, నెదర్లాండ్స్ ఇతర చిన్న దేశాల్లో ఈ వైరస్ కేసులు చిన్నపిల్లల్లోనే ఎక్కువ కనిపిస్తున్నాయి. ఒక్క ఓహియోలోనే 150 కేసులవరకూ నమోదు అయ్యాయి. కరోనా తరహాలోనే జాగ్రత్తలుకూడా సూచిస్తున్నారు. ఈ శ్వాసకోస రుగ్మతలకు సంబంధించిన ఈ కొత్త వైరస్‌కు కారణం కరోనా ఆంక్షలను సడలించడమేనని చెపుతున్నారు. ఆంక్షలు సడలించిన వెంటనేమాస్క్‌లు తీసివేయడం, జనసమూహాల్లో సంచారం, తరచూ చేతులు శుభ్రంచేసుకోకపోవడం వంటివే ఈ వైరస్‌కు మూలం అని చెపుతున్నారు. మైకోప్లాస్మాన్యుమోనియే అనే బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ ముందు చిన్న పిల్లల్లోనే ఎక్కువ వ్యాప్తిచెందుతుంది. ఈ ఏడాది మే నెలనుంచి ఈ వైరస్ అత్యంత ఉధృతంగా విస్తరిస్తున్నప్పటికీ ప్రజల్లో అంతగా అవగాహన పెరగలేదు. వీటన్నింటికీ ప్రధాన కేంద్రంచైనా అనే వినిపిస్తోంది. ఇటీవలి కాలంలోప్రపంచానికి కొత్త వైరస్‌లు చైనా నుంచే పరిచయం అవుతున్నాయనడంలో కూడా ఎలాంటి అనుమానం లేదు. ఊపిరితిత్తులను నిర్వీర్యంచేసి తెల్లటి మచ్చలతో నిత్యం సతమతం అయ్యే విధంగా మనిషిని క్షీణింపచేస్తుంది. మందులకు సైతం అంత సత్వరమే స్పందించదని చెపుతున్న ఈవైరస్‌ను ముట్టడించకపోతే మానవాళికి మరో మహమ్మారి ముప్పు పొంచి ఉందనిచెప్పడంలో ఎలాంటి సందేహంలేదు. పరిశోధనల్లో ఈ వైరస్ కొత్తరకం కానేకాదని, బహుళ వైరస్‌లు చుట్టుముట్టిన నేపథ్యంలో వస్తున్న కొత్త బ్యాక్టీరియల్ నిమోనియా అని చెప్పుకొస్తున్నారు. చాలవరకూ ఈ కేసులు హోంక్వారంటైన్ ద్వారానే తగ్గిపోతాయని చెపుతున్నారు. మైకోప్లాస్మా నిమోనియా, స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, అడెనోవైరస్ వంటివి వ్యాప్తిచెందిన కేసుల్లో ఈ కొత్త తరహా మ్యూకస్‌ను కూడా గుర్తించినట్లు అమెరికా సిడిసి వంటి కేంద్రాలు పేర్కొంటున్నాయి. కొత్తవైరస్ కాదని, ఉపకారకం కూడా కానేకాదని చెపుతున్నా కొవిడ్ తెచ్చిన ఆరోగ్యప్రళయంతో ప్రపంచ దేశాల ప్రజలు భయపడిపోతున్నారు. గతంలో వ్యాప్తిచెందిన వివిధ వైరస్‌ల కలయిక మాత్రమేనని చైనా కొట్టివేస్తోంది. కొవిడ్‌ఆంక్షలు తొలగింపు, ఇన్‌ఫ్లుయేంజా, రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్, సార్స్ కోవ్-2 వంటి వైరస్‌ల కలయిక వల్లనే వస్తోందని, ప్రత్యేకించి తీవ్రస్థాయి చలికాలం కావడం వల్లకూడా ఈవైరస్ పెరుగుతుందని, ఆందోళన వద్దని చెపుతున్నా ప్రత్యేకించి యూరోప్ దేశాల్లో ఈ వైరస్ విలయం ఎటువైపు మళ్లుతుందో, ఎంతటి ప్రళయం సృష్టిస్తుందోనని భీతిల్లిపోతున్నారు. ఇలాంటి ప్రాణాంతక సిండ్రోమ్‌లను కట్టడిచేయాలంటే ఏ ఒక్క సంస్థ, వ్యక్తి వల్ల సాధ్యం కాదు. సమిష్టిగా ఉమ్మడి కార్యాచరణ అవసరం. కరోనాకట్టడికి అగ్రరాజ్యాలన్నీ ఏకమైఎలా కృషి చేసాయో అదే తరహా కృషిజరగాలి. ప్రభుత్వాలు ముందే మేలుకోకుంటే మానవాళికి భవిష్యత్తులో మరో ముప్పు తప్పదని ఈ వైట్‌లంగ్ సిండ్రోమ్ హెచ్చరిస్తోంది.



ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం. ఈ రెండింటి మధ్య ఎగిరిపడే ప్రహసనమే మానవుడు.

బాలగంగాధర్ తిలక్



మాట్లాడటం కంటే అధికంగా వినాలని, అధికంగా చూడాలని భగవంతుడు మనకు రెండుకళ్లు, రెండు చెవులు ఇచ్చి, నోరు మాత్రం ఒకటే ఇచ్చాడు.

సోక్రటీస్

# ప్రజావాక్కు



## శాశ్వత షెడ్లను నిర్మించాలి

హైదరాబాద్ మహానగరంలో బోయినపల్లి కూరగాయల మార్కెట్ దేశంలోనే అత్యంత పెద్దదిగా ఉన్నది. ఈ మార్కెట్‌కు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి కూరగాయలు ప్రతిరోజూ వస్తుంటాయి. ఈ మార్కెట్‌కు ఆనుకొని పక్కనే ఉన్న దాదాపు వంద మంది వ్యాపారులు కొంత స్థలాల్లో తాత్కాలిక షెడ్లు నిర్మించుకొని చిల్లరగా కూరగాయల క్రయవిక్రయాలు నిర్వహిస్తుంటారు. ఇవన్నీ కూడా ఒక క్రమపద్ధతిలో నిర్వహించడం లేదు. కొందరు వ్యాపారస్తులు గద్దెలనుఎత్తుగా నిర్మించుకొన్నారు. మరికొందరు గద్దెలను తక్కువఎత్తులో నిర్మించుకొని కూరగాయల వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఒక దుకాణం ముందుకు మరొక దుకాణం వెనుకకు సరైన క్రమపద్ధతిలో లేకపోవడం వలన కొనుగోలుదారులకు అమ్మకం దారులకు చాలా ఇబ్బంది కలుగుతున్నది. ఇంతేకాక ప్రతిరోజు ఉదయం పక్కనే ఉన్న పెద్ద మార్కెట్ నుండి ఈ షెడ్లకు ట్రాలీల సైకిల్ రిక్షాల ద్వారా కూరగాయాలు సరఫరా చేస్తుంటారు. ఇరుక్కురోడ్డు ఉండడం వల్ల అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

-డి. రాంచందర్‌రావు, పాతబోయినపల్లి

## జీతాలు సకాలంలో చెల్లించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పదమూడు లక్షలమంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లకు సకాలంలో జీతాలు, పెన్షన్లు అందక నెలసరి జీతాల కోసం, పెన్షన్ల కోసం రోజుల తరబడి ప్రతినెల ఎదురు చూడవలసి వస్తోంది. దీంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు వారి నెలసరి వాయిదాలు చెల్లించలేక బ్యాంకులకు పెనాల్టీలు చెల్లించవలసి వస్తోంది. గత నాలుగు సంవత్సరాలుగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు ప్రతినెలజీతాల కోసం ఎదురుచూడడం నెలసరి వాయిదాలు చెల్లించలేక బ్యాంకులకు పెనాల్టీ కట్టడం సాధారణ ప్రక్రియ అయిపోయింది. ఈ పరిస్థితులు ఎప్పుడు మారుతాయా అని అందరూ ఎదురుచూస్తున్నారు.

-వి.సురేష్, నెల్లూరుజిల్లా

## నినాదంగానే మిగిలిన నిరుద్యోగం

పేదరికం నిరుద్యోగం పరస్పర ప్రభావిత అంశాలు. పేదరికం, నిరుద్యోగానికి దారితీస్తే నిరుద్యోగం పేదరికాన్ని విస్తృత పరుస్తుంది. నిరుద్యోగ సమస్య సామాజిక సమస్యగా పరిణమించింది. నిరుద్యోగ యువత సామాజిక అశాంతికి దారితీయడం శోచనీయం. దేశ యువత నిరాశ నిస్పృహల్లో చిక్కుకొని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు యువతకు ఉపాధి కల్పించే మార్గాలు అన్వేషించాలి.

-ఎన్. కనకయ్య, హైదరాబాద్

## ధరల పట్ల అప్రమత్తత అవసరం

దేశీయంగా పంచదార ధరలు పెరుగుతుండడం పట్ల ప్రభుత్వం అప్రమత్తం కావాలి. అతివృష్టి, అనావృష్టిల కారణంగా ఇసారి చెరకు ఉత్పత్తి తగ్గిందని, ఈ ప్రభావం రాబోయే రోజులలో పంచదార ధరలపై గణనీయంగా పడుతుందని క్రిసిల్ రిపోర్టు ప్రకటించింది. ఇప్పటికే కిలో ఒక్కింటికి గత రెండు నెలలో 10-15శాతం దాకా ధరలు పెరిగాయి. అదను చూసుకొని కొందరు దళారులు పంచదార అక్రమ నిల్వలకు పాల్పడుతూ సరఫరా తగ్గినప్పుడు ధరలు పెంచే యోచనలో ఉన్నారు. ఇటీవల బియ్యం, గోధుమలు, టమోటా, ఉల్లి పంటల విషయంలో ఇదే జరిగింది. కాబట్టి ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి పంచదార ధరలకు రెక్కలు రాకుండా జాగ్రత్త పడాలి. ఇప్పటి నుండే పంచదార ఎగుమతులను నిషేధిస్తే దేశీయంగా కొరత ఏర్పడదు. అంతేకాకుండా కల్తీ పంచదార తయారీదారులపై కూడా ప్రభుత్వం కొరడా ఝుళిపించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ప్రజాధనం వృధా!

రాష్ట్ర రాజధానిలో ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనం వృధా తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రాజధాని విశాఖ అంటారు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటుచేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటి ఉపయోగం ఉండదు. నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలనసాగిస్తున్నారు. ప్రజావేదిక కూలగొట్టారు. కనీసం అవ్వర్థాలను కూడా తొలగించలేదు. పాలకుల విధ్వంసాన్ని రాష్ట్ర ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

## చేనేతకు పూర్వవైభవం కల్పించాలి

ఒకనాటి మన జాతిపిత మహాత్ముడి పిలుపుతో అప్పటి ప్రజానీకంఖాదీ ధరించడాన్ని ఒకహుందాగా, రాజసంగా భావించడమే కాక అది అంచెలంచెల దేశభక్తికి ఒక చిహ్నంగా భావించేవారు. కానీ కాలక్రమేణా అనేక రకాల ఫ్యాషన్ దుస్తులు రంగప్రవేశం చేయడంతో ఖాదీబట్టలకు ఉన్నప్రాధాన్యత క్రమక్రమంగా తగ్గుతూ వచ్చింది. దీంతో ఒక్కసారిగా చేనేత కార్మికుల జీవితాలు అస్తవ్యస్తంగా తయారై చివరకు వారి ఉనికే ప్రశ్నార్థకంగా మారే దౌర్భాగ్య పరిస్థితి దాపురించింది.

-బి. మధు, నంద్యాలజిల్లా


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యారంగంలో కృత్రిమ మేధ పాత్ర

**ఇప్పటికే కొన్ని కార్పొరేట్ పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు తమ సంస్థలలో బోధనలో అడ్మినిస్ట్రేషన్‌లో కృత్రిమ మేధస్సును విజయవంతంగా అమలు చేస్తున్నాయి. కరోనా తర్వాత భారత ప్రభుత్వం సైతం డిజిటల్ విద్యకు ప్రాముఖ్యత ఇస్తున్నది. అందులో భాగంగా స్వయం ప్రభ, నేషనల్ డిజిటల్ లైబ్రరీ సాంకేతిక ఆధారిత అభ్యసన, ఇతర డిజిటల్ బోధన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. యూజిసి కూడా కృత్రిమ మేధస్సును ఉన్నత విద్యతో అనుసంధానం చేయడంపై దృష్టి పెట్టింది.**

డాక్టర్ కోలావాలం రామ్ కిశోర్

దేశాభివృద్ధికి దోహదపడే ప్రకృతి సిద్ధమైన భౌతిక వనరులతోపాటు మానవ వనరుల లభ్యత కూడా కీలకమైనది. ప్రస్తుతం ప్రపంచ దేశాలతో పోలిస్తే మనదేశంలో అరుదైన యువశక్తి విలువైన వనరుగా మనకు లభించింది. ఆ యువతను అన్నివిధాల సమర్థవంతంగా తీర్చిదిద్దే శక్తి నాణ్యమైన విద్యారంగానికి మాత్రమే ఉంది. గడిచిన దశాబ్దకాలం లో మనదేశ యువతను కూడా ప్రపంచవ్యాప్తంగా శాస్త్ర, సాంకేతిక రంగాలలో వస్తున్న పరిణామాలకు తగినట్టు తీర్చిదిద్దే అవశ్యకత ఏర్పడింది. దీనికోసం నూతన విద్యావిధానం 2020పెద్దపీట వేసింది. ఇటీవల కాలంలో శాస్త్రసాంకేతిక విజ్ఞాన రంగంలోకి 'కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) అనేది వేగంగా దూసుకొస్తుంది. గడిచిన రెండేళ్లలో దీన్ని ఇతర రంగాలతోపాటు విద్యారంగంలోకూడా ఉపయోగిస్తున్నారు. సాధారణభాషలో సామాన్యులకు అర్థం అయ్యేలా చెప్పాలంటే కృత్రిమ మేధస్సు అనేది ఒక రకమైన కంప్యూటర్ బ్రేయిన్ కలిగిన మర మనిషిగా చెప్పుకోవాలి. ఎలాగైతే వ్యక్తులు బయట ప్రపంచాన్ని చూసి అనేక విషయాలను స్వయంగా నేర్చుకుంటారో అదే తరహాలో కంప్యూటర్ కూడా తనకుతానుగా అనేక భాషలను విషయాలను వేగంగా నేర్చుకొని, స్వయంగా ఆలోచించి పని చేయగలగడాన్నే కృత్రిమ మేధ అంటున్నారు. ఇప్పటివరకు మనకు తెలిసింది ఏమిటంటే కంప్యూటర్‌కు ప్రోగ్రామర్ ప్రోగ్రామ్‌ను క్రియేట్ చేసి ఇస్తే దాన్ని మాత్రమే అది సమర్థవంతంగా ఎగ్జిక్యూట్ చేస్తుంది. కానీ ఇప్పుడు కృత్రిమమేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)అనేది అలాంటిది మాత్రమే కాదు. ఒక పనిని రిపీటెడ్‌గా చేయడం ద్వారా అన్ని ఇంకా మెరుగైన విధంగా, మంచిగా చేసేందుకు అది స్వయంగా ఆలోచిస్తుంది. తన తప్పులను తానే సరిచేసుకుంటూ ఆపనిని మరింత సమర్థవంతంగా ఎలా పని చేయాలో అదేస్వయంగా నిర్ణయాలను తీసుకుని అమలు చేసింది. వ్యక్తి మెదడు మాదిరిగానే కృత్రిమ మేధస్సు కూడా స్వయంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకొని పనిచేసే యంత్రం. వ్యక్తి మెదడులో కొన్ని లక్షల న్యూ రాలతో సంబంధం కలిగి ఉన్నట్లు అది కూడా ప్రపంచ నెట్‌వర్క్‌తో కనెక్ట్ అయి ఉంటుంది. ఒక్కమాటలో చెప్పాలి అంటే అది 'మనిషిలాగా ఆలోచించి పనిచేయగలిగిన ఒక యంత్రం. దీన్ని మొదట 1956వ సంవత్సరంలో జాయిన్ మెకార్తి అనే అమె రికన్ శాస్త్రవేత్త రూపొందించాడు. ఇటీవల అమెరికా, చైనా, జపాన్, ఇజ్రాయెల్ మొదలైన దేశాలలో బాగా విస్తరిస్తుంది. ఈ రంగంలో గూగుల్, మైక్రోసాఫ్ట్, యక్స్ మొదలైన సంస్థలు అనేక పరిశోధనలు చేస్తూలోపాలు సవరించుకుంటూ ఒక దానితో మరొకటి పోటీపడుతూ ముందంజలో దూసుకుపోతున్నాయి. గ్లోబల్ ఎ.ఐ నివేదిక 2023 ప్రకారం ప్రపంచ దేశాలలో కృత్రిమ మేధ సాంకేతికత నైపుణ్యఅభివృద్ధిలో ఇండియా ప్రథమ స్థానంలో ఉండగా అమెరికా, జర్మనీలు తర్వాతస్థానాల్లో ఉన్నాయి. 2025 నాటికి మన దేశంలో మేధస్సు మార్కెట్ విలువ సుమారు 7.8 బిలియన్ డాలర్లకు చేరుతుందని మార్కెట్ నిపుణులు అంచనా వేశారు. కృత్రిమ మేధస్సును మనదేశంలో ఆరోగ్యం, వ్యవసాయం, సైబర్ సెక్యూరిటీ, ఎలక్ట్రానిక్ మీడియా, ఆటోమొబైల్స్, ఈ కామర్స్, బ్యాంకింగ్ భారీ పారిశ్రామిక రంగాలవంటి రంగాల్లో ఎక్కువగా వాడుతున్నారు. ఇటీవల విద్యారంగంలో బోధన, అభ్యాసన రంగంలో ఎ.ఐ సాంకేతికతను జోడించడం



కీలకమైన పరిణామం. విద్యారంగంలో విషయం (సబ్జెక్ట్), ఉపాధ్యాయుడు, విద్యార్థిమధ్య ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. కనుక విద్యారంగం లో (ఎ.ఐ)కితావులేదు అని ఇటీవల కొందరు సంప్రదాయ వాదుల నుండి భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. కానీ ఆ వాదనలో ఎంతమాత్రం పసలేదు. హేతుబద్ధత లేదు. 'అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేం' అలాగే ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలలో వేగంగా విస్తరిస్తున్న కృత్రిమ మేధ అనే సాంకేతిక విజ్ఞానవిప్లవాన్ని అడ్డుకోవడం ఎవరితరంకూడా కాదు. పైగా వాంఛనీయం అంతకన్నా కాదు. దీనిద్వారా విద్యార్థికి అనేక ప్రయోజనాలున్నాయి. చిన్నతనం నుంచి సాంకేతికతను అభివృద్ధి పరుచుకుంటూ వస్తున్నటువంటి నేటి తరానికి కృత్రిమ మేధస్సు ద్వారా అభ్యసించడం మరింత సులువు అవుతుంది. విద్యార్థికి ఈ పరిజ్ఞానం ద్వారా పర్సనల్ లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్, అడాప్టీవ్ లర్నింగ్ ఎక్సపీరియన్స్ పొందుతాడు. విద్యార్థులలో లెర్నింగ్ క్యూరియాసిటీని పెంచుతుంది. 'ఎ.ఐ' ద్వారా నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇస్తుంది. ఈ అర్టిఫీ షియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో ఒకే సమయంలో అనేకమంది విద్యార్థుల ఆలోచన శైలిని, అభ్యాసనా రీతులను, ప్రతిభావిశేషాలను అంచనా వేయడానికి టీచర్‌కు తోడ్పడుతుంది. విద్యార్థుల అభ్యాసనా ప్రక్రియలను గ్రాఫ్లు, చార్టులు మల్టీ డైమెన్షన్లలో రూపొందించడానికి అధ్యాపకుడికి ఉపకరిస్తుంది. రియల్ టైం ఫీడ్బ్యాక్ పరిజ్ఞానం ద్వారా ఇది సాధ్యపడుతుంది. అంతేకాకుండా వివిధరకాల విద్యాసంబంధ సమస్యలపై కచ్చితమైన నిర్ణయాలు తీసుకోవడానికి అధ్యాపకుడికి, స్కూల్ మేనేజ్‌మెంట్‌కు కూడా తోడ్పడుతుంది. తక్కువ సమయంలో తక్కువఖర్చుతో, తక్కువ శ్రమతో అనేక విషయాలపై అవగాహన పెరుగుతుంది. పరిశోధనా రంగంలో రీసర్చ్ స్కాలర్లకు బాగా ఉపయోగపడుతుంది. విషయసేకరణ, సమస్యల విశ్లేషణ దోహదం చేస్తుంది. పరిశోధనా సమయం కలిసివస్తుంది. కృత్రిమ మేధస్సుతో కూడుకున్న కొన్ని సాంకేతికతలను ఇప్పటికే కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు విరివిగా ఉపయోగించుకుంటున్నాయి. వాటిల్లో ముఖ్యమైనవి చాట్‌బాట్, వర్చువల్‌రియాల్టీ మొదలైనవి కృత్రిమ మేధస్సు అధ్యాపకునికి, విద్యార్థికి, పరిశోధకులకు కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా విద్యార్థుల అభ్యాసనా సమస్యలను, రీతులను మూల్యాంకనం చేయడం, గ్రేడింగ్‌చేయడంలో, విద్యార్థుల ఫీడ్‌బ్యాక్‌ను అంచనా వేయడం వంటి విషయాలను సులభతరం చేస్తుంది. విద్యార్థి అభ్యసనా తీరును గమనించి తన బోధనను మెరుగుపరచుకోవడానికి అధ్యా పకునికి ఈ పరిజ్ఞానం చాలా కీలకమైనది. లెర్నింగ్ మేనేజ్‌మెంట్‌సిస్టం ద్వారా పాఠశాల నిర్వాహణలో అన్ని విభాగాలనూ ఆన్‌లైన్‌కార్యకలాపాల ద్వారా తక్కువ సమయంలో సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చు. తల్లిదండ్రులకు వేలమంది విద్యార్థుల పురోగతిని తెలియచేయడం, వివిధ విద్యాసంబంధిత నివేదికలను రూపొందించడం వంటివి వేగంగా కచ్చిత ఫలితాలతో రూపొందించవచ్చు. విద్యార్థులలో అధ్యాపకులలో గల కవులు, కళాకారులు, చిత్రలేఖకులకు మొదలైనవారి క్రియేటివిటీకి ఈ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ బాగా తోడ్పడుతుంది. బిగ్ డేటా లోతైన విశ్లేషణకు, గణిత సమస్య పరిష్కారానికి, గణాంకాల సంక్లిష్టతల పరిష్కారాలకు, అంతరిక్ష, పరిశోధనలకు, రక్షణరంగాలకు వివిధ పరిశ్రమలలో లోపరహిత నాణ్యమైన వస్తుఉత్పత్తికి ఎ.ఐ. విరివిగా ఉపయో గపడుతుంది. ముఖ్యంగా విద్యారంగంలో కీలకమైన బోధన, అభ్యాసన, మూల్యాంకన, పరిశోధనా రంగాలలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రోబోటిక్స్‌సాంకేతికత ప్రస్తుత తరానికి అనివార్యం. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇద్దరికి నేర్చుకునేందుకు రోబోలు అద్భుతమైన వనరులుగా ఉపయోగపడతాయి. ●

# శబ్దకాలుష్యం జీవమనుగడకు ప్రమాదం

దుంగ జయరాం

ప్రపంచ ఆరోగ్య సంస్థ జీవులకు ప్రమాదం కలిగించే ఎటువంటి శబ్దాన్నయినా శబ్దకాలుష్యం అంటారని, 65 డెసిబెల్స్ కంటే ఎక్కువ శబ్దాన్ని శబ్దకాలుష్యంగా పరిగణించాలని తెలిపింది. శబ్దం తీవ్రతను డెసిబెల్స్ అనే ప్రమాణాలతో కొలుస్తారు. డబ్ల్యుహెచ్ఓ ఈ శబ్దతీవ్రత నివాస ప్రాంతాలలో 55 డిబి వరకు ట్రాఫిక్లలో 70 డిబి వరకుఉండొచ్చని తెలిపింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ కాలుష్యం పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యానికి ముప్పును కలిగించడమే కాక వారి విద్యాభ్యాసంపైనా, ప్రవర్తనపైనా ప్రతికూల ప్రభావాలను చూపుతుందని, బిగ్గర శబ్దం మానవులలో శాశ్వత వినికిడి లోపాన్ని, అల్జీమర్స్, అధిక రక్తపోటు, హృదయ సంబంధ వ్యాధులు, జీర్ణకోశ వ్యాధులు, ఒత్తిడి, చిరాకు, కోపం వంటి మానసికమైన సమస్యలు కలుగచేస్తాయని తెలిపింది. దీనివలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉంది. ఎక్కువ శబ్దాలు కలిగించే కారకాల చుట్టుపక్కల పరిసరాలలో వివిధ రకాల పనులు చేసేవారు ఏకాగ్రతను కోల్పోవడం వలన చేసేపనిలో నాణ్యత తగ్గుతుందని, పాఠశాలలో విద్యార్థులు చదువుపై దృష్టిపెట్టలేరని, రాత్రివేళల్లో జనావాసాలలో ప్రజలకు నిద్రాభంగం కలుగునని, పెద్ద శబ్దానికి గురికావడం వల్ల అధికరక్తపోటు, గుండెజబ్బులు, నిద్ర భంగం, ఒత్తిడి వంటివి కలుగుతాయని, ఈ కాలుష్యం ప్రజలలో ఎనిమిది శాతం మందికి గుండెపోటు, రెండు శాతం మందికి రక్తపోటు కలిగిస్తాయని, శబ్ద తీవ్రత ఒక డెసిబెల్ పెరిగితే గుండె, మెదడు వ్యాధుల ప్రభావాన్ని 0.17 నుండి 0.66 శాతం పెంచుతుందని అంతర్జాతీయ అధ్యయనాలు తెలుపుతున్నాయి. జంతువులు ఆహార అన్వేషణ కొరకు, తోటి జాతులను ఆకర్షించడం కోసం, ప్రమాదం ఎదురైనప్పుడు జంతువులు రకరకాల శబ్దాలు చేస్తాయి. శబ్ద కాలుష్యం ఇటువంటి పనులకు అంతరాయం కలిగిస్తుంది. ఇది వాటి మనుగడ మీద ప్రభావితం చేసి జీవవైవిధ్యాన్ని దెబ్బతీస్తుంది. సముద్రాలలో నావికా సోనార్ పరికరాలు 235 డిబి వరకు ఉండడం వలన తిమింగలాలకు హాని కలిగిస్తుంది. భూకంప సర్వేలు, చమురు లేదా గ్యాస్ నిక్షేపాల కోసం వెతుకుతున్న ఓడలు, చమురు లేదా గ్యాస్ నిక్షేపాల కోసం వెతుకుతున్న ఓడలు, సముద్ర జంతువుల చెవులను దెబ్బతీస్తున్నాయి. రవాణా వాహనాలైన బైకులు, కార్లు, బస్సులు, లారీలు, ట్రాక్టర్లు మన పరిసరాల్లో ఉండే గాడ్జెట్‌లు, గృహోపకరణాలు, సంగీత వాయిద్యాలు, లౌడ్‌స్పీకర్ పారిశ్రామిక ప్రాంతాలలో యంత్రాల వలన కలిగే అధిక తీవ్రత శబ్దాలు, డి.జె స్పీకర్లు నుండి తీవ్రమైన శబ్దం, బుల్లెట్ బైక్‌ల నుండి వచ్చే శబ్దం, జనరేటర్లు, మైనింగ్, భవననిర్మాణాలు, బాణాసంచాలు, రైళ్లు, విమానాల నుండి వచ్చే శబ్దాలు ఈ కాలుష్యానికి కారకాలుగా నిలుస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం యు.ఎన్.ఈ.పి విడుదల చేసిన ఫ్రాంటియర్ 2022 నివేదిక దక్షిణాసియాలో 13శబ్దకాలుష్య నగరాలను గుర్తించింది. ఇందులో ఐదు నగరాలు మనదేశంలోనే ఉన్నాయి. మనదేశంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మొరదాబాద్ అత్యధికంగా 114 డిబిలతో మొదటిస్థానంలో, కోల్‌కతా 89 డిబి, ఆసన్సోల్ 89డిబి, జైపూర్ 84 డిబి, ఢిల్లీ 83 డిబిలతో తరువాత నాలుగుస్థానాల్లో ఉన్నాయి. ముందుగా డి.జె బాక్సు వినియోగించేవారిపై చర్యలు తీసుకోవాలి. వాహనాలలో అధిక తీవ్రత కలిగిన హార్మోన్లు, ఆటోలు, ట్రాక్టర్లలో లౌడ్ స్పీకర్ల వినియోగం నిషేధించాలి. బోధనాసంస్థలు, ఆస్పత్రులు మొదలైన బహిరంగ ప్రదేశాల్లో హారన్ మోగించడాన్ని నిషేధించాలి. వాణిజ్య, ఆస్పత్రి, పారిశ్రామిక భవనాలలో, తగినంత ధ్వని నిరోధక వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. సంగీత వాయిద్యాల ధ్వనిని కావాల్సిన పరిమితులకు నియంత్రించాలి. దట్టమైన చెట్లు శబ్దకాలుష్య నివారణలో ఉపయోగపడతాయి. కావున వీటినిరోడ్లు, పరిశ్రమల ఆవరణంలో పెంచాలి. అటవీ, పర్వత, మైనింగ్ ప్రాంతాల్లో పేలుడు పదార్థాలను ఉపయోగించరాదు. చట్టాలను అతిక్రమించినవారిపై కఠినచర్యలుతీసుకోవాలి. ప్రజలు సామాజిక బాధ్యతతో శబ్ద కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రయత్నం చేపట్టాలి. ●

# పాలమూరు ప్రాజెక్టులో లక్ష్మీదేవిపల్లికి అన్యాయం చేయొద్దు!

మన్నారం నాగరాజు

కాలం మనకు గొప్పఅవకాశాన్ని ఇచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని సీమాంధ్ర పెట్టుబడిదారుల పాలనలో మగ్గిపోతున్న మన తెలంగాణ నేల విముక్తి కోసం పోరాడే అవకాశం పొందాం. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం. కృష్ణా నదిలో అందుబాటులో ఉన్న 811 టిఎంసిల జలాల్లో తెలంగాణకు 69శాతం దక్కాలి. కానీ అనాలోచితంగా చేసిన సంతకంతో 37శాతం అంటే 299 టిఎంసిలు మాత్రమే పొందగలిగాం. ఎపి 63 శాతం అంటే 512 టిఎంసిలు దక్కించుకుంది. మరోవైపు 299 టిఎంసిలను కూడా ఈ తొమ్మిదేళ్లలో ఏ సంవత్సరం పూర్తిగా వినియోగించుకోలేకపోయాం. అదే ఎపిలో నీటి వినియోగం కేటాయింపు మించి 647 టిఎంసిలుగా ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుతో పోలిస్తే పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధుల కేటాయింపులోనూ వివక్ష స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ ప్రాజెక్టు నీటి లిఫ్టింగ్ సామర్థ్యాన్ని కూడా రెండు టిఎంసిల నుంచి ఒక టిఎంసికి తగ్గించారు. ప్రాజెక్టులో 1,2 పంపులను మాత్రమే పూర్తి చేశారు. నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ నివారణకు చేపట్టిన డిండి ప్రాజెక్టుది సైతం ఇదే పరిస్థితి. తుమ్మిళ్ల, గట్టు, తదితర ఎత్తిపోతల పథకాలు పూర్తి చేయడంపై కూడా శ్రద్ధ చూపలేదు. ఆర్డీఎస్‌ను పూర్తిగా వినియోగానికి తేలేదు. కల్వకుర్తి ప్రాజెక్టు కింద ఆయకట్టుకు నీళ్లు ఇవ్వకుండా చెరువులు, కుంటలు, ఇతర రిజర్వాయర్లకు నీటిని వదిలి నీళ్లు చూపిస్తూ జనాన్ని భ్రమల్లో ముంచుతున్నారు. ఎస్‌ఎల్ బిసి టన్నెల్ పనులు ఎక్కడివక్కడే ఉన్నాయి. తెలంగాణ రాకముందు చేపట్టిన కల్వకుర్తి (40 టిఎంసిలు), ఎస్‌ఎల్‌బిసి (40 టిఎంసిలు), నెట్టెంపాడు (25 టిఎంసిలు) ప్రాజెక్టులు పూర్తిచేయడంలో వినియోగించుకోలేకపోయింది. పాలమూరు-రంగారెడ్డి (90 టిఎంసిలు) డిండి (30 టిఎంసిలు) ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా పనులు చేయకపోయింది. పోతిరెడ్డిపాడు, ఇతర ప్రాజెక్టుల ద్వారా కేటాయించిన నీటిని మించి బేసిన్ ఆవల ఉన్న రాయలసీమకు అక్రమంగా తరలించుకునే ప్రయత్నంలో ఉందిఎపి. రాయలసీమలో 364 టిఎంసిల స్టోరేజీతో పలు రిజర్వాయర్లను నిర్మించుకుంది. పోతిరెడ్డిపాడు విస్తరణ (14 గేట్ల నుంచి 24 గేట్లుకు 40వేల నుండి 80వేల క్యూసెక్‌కు) రాయలసీమ లిఫ్ట్ (రోజుకు 3.0 టిఎంసిలు) ద్వారా రోజుకు 1100 టిఇఎంసిల కృష్ణాజలాలను తరలించే ప్రణాళికలు వేగంగా అమలవుతున్నాయి. ఈ తొమ్మిదేళ్లలో మన రాష్ట్రంలో కృష్ణానది ఒడ్డునున్న అన్ని ప్రాజెక్టులు కలిపి కూడా రోజుకు ఒక్క టిఎంసి మించి నీటిని తరలించే ఏర్పాట్లు చేసుకోలేదు. నీటి వినియోగంలో తెలంగాణ ఎంత వెనుకబడి ఉందో దీన్ని పరిశీలిస్తే అర్థమవుతుంది. ఇదే నిర్లక్ష్యం కొనసాగితే దక్షిణ తెలంగాణ త్వరలోనే ఎడారిగా మారే ప్రమాదం ఉంది. హైదరాబాద్ తాగునీటికి కూడా నీటి కొరత ఏర్పడే ముప్పు ఉంది.

షాద్‌నగర్ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతున్నది. ఈ ప్రాజెక్టు 2015 జూన్ 11న మహబూబ్‌నగర్ జిల్లా బూత్పూర్ మండలం కరివెన గ్రామంలో శంకుస్థాపన జరిగింది. ప్రాజెక్టును పూర్తిస్థాయిలో రీ-డిజైన్‌చేసిన సంగతి తెలిసిందే. జూరాలముందు భాగం నుంచి కాకుండా శ్రీశైలం ప్రాజెక్టు ముందుభాగం నుంచి నీటిని ఎత్తిపోయడానికి (లిఫ్ట్) చేయడానికి ఉద్దేశించారు. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు ముందుభాగంలో రేగుమానుగడ్డ వద్ద కల్వకుర్తి ఎత్తిపోతల పథకప్రాంతానికి ఉత్తరం వైపున పాలమూరు ఎత్తిపోతలకు సర్కారు శ్రీకారం చుట్టిన విషయమూ విదితమే. అక్కడి నుంచే కొయిల్ సాగర్‌కు మూడు టిఎంసిల నీళ్లు ఇవ్వాలి. జూరాలకు మొదట పంచెదిన్నెలపాడు లిఫ్ట్ ద్వారా కొయిల్‌సాగర్‌కు నీళ్లు ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించారు. దీంతో ఈలిఫ్ట్ మూలంగా ఏడులక్షల నుంచి 12.30 లక్షల ఎకరాలకు ఆయకట్టు పెరిగిందని అధికారిక అంచనా. మహబూబ్‌నగర్‌లో 4,13,167ఎకరాలు, వికారాబాద్‌లో 3,22,375, నాగర్‌కర్నూల్‌లో 1,00,014, రంగారెడ్డిలో 3,63,900, నల్గొండలో 30వేలు, వనపర్తిలో 44వేలఎకరాలు ఉంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం 26,851 ఎకరాల భూమిని సేకరించాలి. ఇందులో పట్టాభూమి 21375 ఎకరాలకు గాను 15,571 ఎకరాలు, ప్రభుత్వ భూమి 5,475 ఎకరాలకు 4,646 ఎకరాలను సేకరించారు. అధికారిక లెక్కల ప్రకారం ఇప్పటివరకు 40వేల కోట్లు ఖర్చుపెట్టారు. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) ప్రకారం రూ. 49,595 కోట్ల నిధులు అవసరమని ప్రభుత్వ లెక్క. గత 2019 మార్చి నాటికి రూ.4,872 కోట్లు ఖర్చయింది. 2020-21లో రూ.800 కోట్లు వ్యయంచేశారు. మొత్తం ఇప్పటి దాకా రూ.5,672కోట్లు వ్యయంచేశారు. 2021-22లో రూ.960 కోట్లుఇచ్చారు. కాగా ఈ ప్రాజెక్టు నిర్మాణం సాధ్యంకాదని అంటున్న వారు లేకపోలేదు. కాగా ప్రస్తుతం ఖర్చు రూ.60వేల కోట్లఅంచనా వ్యయం ఎక్కువ కావడంతోపాటు 2,800 మెగావాట్ల విద్యుత్ అవసరమని చెబుతున్నారు. మొదటి ప్రాజెక్టును రీడిజైన్‌తో 165 అడుగులఎత్తుకు అదనంగా నీటిని తోడాల్సివస్తున్నది. 75 మీటర్లు ఉండాల్సిన ఆయ కట్టుకాలువ 103కిలోమీటర్ల దూరం పెరిగింది. పైగా శ్రీశైలంలో 840 అడుగుల నీరు ఉన్నప్పుడే ఈ పథకంతో ఉపయోగం. ప్రస్తుతం శ్రీశైలం నుంచి అన్ని అవసరాలకు గాను రోజుకు ఎనిమిది టిఎంసిలు వాడుకుంటున్నారు. యేడాదిలోరెండు, మూడు నెలలు మాత్రమే ఈ పథకానికి నీటిలభ్యత ఉంటుంది. శ్రీశైలం రిజర్వాయర్‌కు నీరు రావడానికి జూరాలద్వారానే సాధ్యం. అక్కడి నుంచి 70నుంచి 80 టిఎంసిల నీటిని తోడడానికి అవకాశాలున్నా యి. ఈ ప్రాజెక్టు చిన్నదేకానీ ఎగువ నుంచి నీరు వస్తుంది. పైగా వరదలు వచ్చినప్పుడు జూరాల ద్వారా ఇతర ప్రాజెక్టులనూ నింపు కోవచ్చు. అంచనావ్యయం కూడారూ. 40వేల కోట్లల్లో రూ. 10వేల కోట్లు తగ్గుతుంది కూడా. గతంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను రీ-డిజైన్ చేయడం మూలనా రాష్ట్ర ప్రజలపై వేలకోట్లు అదనపు భారంపడే అవకాశముందని సాగునీటి రంగ నిపుణులు చెబుతున్నారు. సాంకేతిక విషయాలు పట్టించుకోకుండా ప్రభుత్వాలు ఏ విధంగా కావాలని కోరితే ఆ విధంగా ఇంజినీర్లు డిపిఆర్లను తయారు చేయడం మూలంగా నష్టం జరుగుతున్నది. వ్యాప్‌కోస్ ఇచ్చిన నివేదికే ఇందుకు సాక్ష్యం. ఆ రిపోర్టుల్లో శాస్త్రీయత లేదని ప్రస్తుత ప్రభుత్వం వాదిస్తున్నది. కానీ దీనిపై సాగునీటిరంగ నిపుణులతో ఎటువంటి ప్రజాభిప్రాయ సేకరణ ప్రభుత్వం చేపట్టలేదు. బడ్జెట్‌లో కేటాయింపులే గాక ఆయా సంస్థల ద్వారా ప్రాజెక్టుల కోసంతెచ్చిన అప్పును లెక్కవేస్తే రూ.80వేలకోట్లు. మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ పథకాల కింద కాలువల పనులను చేపట్టకపోవడం, ప్రాజెక్టులను పూర్తిచేయకపోవడం మూలంగా జిల్లా ప్రజలకు సాగునీరు ఇస్తామన్న ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయి. నిర్మాణంలోనున్న ప్రాజెక్టుల కాలాన్ని పొడిగించకుండా నిర్దిష్ట సమయంలోగా పూర్తిచేసి రైతులు, ప్రభుత్వానికి ఆదాయం రాబట్టాల్సి ఉంది. 2003లో కృష్ణామిగులు జలాల పంపిణీ కోసం బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ నియమించిన సంగతి తెలిసిందే. 2010లో ఆ ట్రిబ్యునల్ మధ్యంతర తీర్పును వెలువరించింది. ఇది న్యాయసమ్మతంగా లేదని అప్పుడే తెలంగాణ ప్రభుత్వం చెప్పింది. 2010లో ఎపి సుప్రీంకోర్టుకు వెళ్లింది. 2014లో తెలంగాణ ఆవిర్భావం జరిగింది. తెలుగు రాష్ట్రాల మధ్య సమస్యలు పరిష్కారం కావాల్సి ఉంది. సుప్రీంకోర్టులో కేసు ఉపసంహరించుకుంటే సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన కేంద్రం, ఆ సంగతిని విస్మరిస్తున్నది. కృష్ణాజలాల పంపిణీ కోసం కొత్త ట్రిబ్యునల్ నూ ఏర్పాటు చేయలేదు. ఇది పునర్విభజన చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. ఈ ప్రాజెక్టు లక్ష్యం 12.50 లక్షల ఎకరాలకు ఆయకట్టుగా స్థిరీకరించడం అనివార్యం. నిజాం నియంతృత్వ కబంధ హస్తాల నుంచి బయటపడ్డ తర్వాత హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు షాద్‌నగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అటువంటి నియోజకవర్గానికి అన్యాయం జరుగుతుంటే అందరూ మౌనంగా తిలకించడం కడుశోచనీయం. ఈ నియోజకవర్గంలోని షార్మా కంపెనీల నుంచివెలువడే కాలుష్యంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. దానికితోడు ఈనీటి విషయంలోనూ అన్యాయం జరిగితే వారి ఇబ్బందులు అరణ్యరోదన అవ్వాల్సిందేనా? గత ప్రభుత్వాలు రూపొందించిన ప్రాణహిత, చేవెళ్ల, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులు పూర్తయితే షాద్‌నగర్ నియోజకవర్గం సస్యశ్యామలంగా మారేది. ఇప్పటికైనా వచ్చే ప్రభుత్వాలు షాద్‌నగర్ ప్రజలు, రైతాంగం కోసం ఈ ప్రాజెక్టు పనులు అక్కడ కూడా చేపట్టాలి. ●

04-12Pg5:Layout 1 1/1/02 5:44 AM Page 1



# 12 రాష్ట్రాల్లో బిజెపి, మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్



## బలం పెంచుకుంటున్న కాషాయదళం
## అంతఃకలహాలతో కాంగ్రెస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ఓట్లలెక్కింపు జరిగిన నాలుగు రాష్ట్రాల్లో మూడింట బిజెపి జెండా ఎగురవేసింది. దీనితో పార్టీ ఇపుడు దేశంలోని 12 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నట్లు తేలింది. అలాగే కాంగ్రెస్ రెండో అతిపెద్ద జాతీయ పార్టీ ఇపుడు కేవలం మూడురాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉన్నట్లయింది. రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్ ఓటమి తర్వాత పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల సంఖ్య మూడుకు పడిపోయింది ఇక ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీ,పంజాబ్ రాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉంది. జాతీయ పార్టీల్లో ఇపుడు ఆమ్ ఆద్మీపార్టీ మూడో పార్టీ అనే చెప్పాలి. బిజెపి కేంద్రంతోపాటు ఉత్తరాఖండ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, గుజరాత్, గోవా, అస్సాం, త్రిపుర, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. ఇపుడు మధ్య ప్రదేశ్,రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్‌లలో కూడా అధికారానికి వస్తోంది. దీనితో మొత్తం 12 రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉన్నట్లయింది. బిజెపి సొంతంగా 12 రాష్ట్రాల్లో ఉంటే కొన్ని ప్రభుత్వాల్లో మిత్రపక్షంగా కూడా ఉంది. మహారాష్ట్ర, మేఘాలయ, నాగాలాండ్, సిక్కిం రాష్ట్రాల్లో అధికారంలో మిత్రపక్షంగా వ్యవహరిస్తోంది.

ఇపుడు కాంగ్రెస్ పార్టీపరంగా చూస్తే కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణల్లో అధికార పగ్గాలు చేపట్టింది. తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌ను ఓడించి అధికారం చేపట్టింది. అలాగే బీహార్, జార్ఖండ్, తమిళనాడులోని డిఎంకె ప్రభుత్వాల్లో అధికార మిత్రపక్షంగాకూడా వనయవహరిస్తోంది. అయితే ప్రభుత్వంలో చేరలేదు. ఆమ్ ఆదీనమపార్టీపరంగాచూస్తే రెండు రానరష్టాల్లో అధికారంలో ఉండటంతో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా వచ్చింది. కాంగ్రెస్ వాటా క్షీణించింది. ఉత్తర భారతంలో అతిపెద్దప్రతిపక్ష పార్టీగా వస్తోందని ఆప్ నేత జాస్మిన్‌షా ప్రకటించారు. భారత్‌లో ప్రస్తుతం ఆరుజాతీయ పార్టీలున్నాయి. బిజెపి, కాంగ్రెస్, బిఎస్పీ, సిపిఐఎం, ఎనపిపి, ఆప్ పార్టీలుమాత్రమే ఉన్నాయి. 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లు ఎన్నికలకు వస్తాయి.

జమ్ముకాశ్మీర్‌కు సైతం ఎన్నికలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈసారి ఎన్నికల్లో అనేక మంది లోక్‌సభ ఎంపిలు కూడా పోటీచేయడంతో ఇపుడు లోక్‌సభ పరంగా వారి స్థానాలుకూడా ఖాళీ అవుతాయి. అయితే వచ్చే ఏడాదే సార్వత్రిక ఎన్నికలు జరగనున్నందున ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉండదని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి.



## హిందీబెల్ట్‌లో ఓటమి
# ఇండియా కూటమిపై ప్రభావం

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** దేశంలోని హిందీబెల్ట్‌లో కాంగ్రెస్‌పార్టీ ఓటమి ఇండియాకూటమిపై ప్రభావం చూపిస్తుందని పరిశీలకుల అంచనా. దీనితో కూటమిలో పార్టీ స్థితిగతులను పార్టీహోదాను మరోసారి ప్రభావితంచేస్తుంది. చివరినిమిషం వరకూ ఛత్తీస్‌ఘర్, రాజస్థాన్‌లు చేజిక్కించుకోగలమని భావించింది. మధ్యప్రదేశ్‌లో కూడా ఈసారి ఎలాగైనా గెలుస్తామని భావించింది. అయితే బిజెపిని వెన్నంటినడిచింది. ఫలితాల్లో మూడింట్లోను బిజెపి దూసుకుపోయింది. కేవలం తెలంగాణలో మాత్రమే పార్టీ విజయం సాధించి కొంత పేరునిలబెట్టింది. కూటమిలోని బెంగాల్ టిఎంసి అప్పుడే కాంగ్రెస్‌పై విమర్శలు ఎక్కుపెట్టింది.

టిఎంసి ప్రతినిధి కునాల్‌ఘోష్ మాట్లాడుతూ ఇది బిజెపి విజయం అనడానికి వీలులేదని, కాంగ్రెస్ పార్టీ వైఫల్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జమీందారి మనస్తత్వంనుంచి బయటకు రావాలని ఇతర సీనియర్ నాయకులు మమతా బెనర్జీ వంటి వారి అభిప్రాయాలు గౌరవించాల్సి ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ ఓటమి, ఇండియా కూటమి ఓటమి కానేకాదని జనతాదళ్ సీనియర్ నాయకుడు కెసి త్యాగిఅన్నారు. కాంగ్రెస్ పార్టీ బిజెపికి పోటీ కాదన్నారు. పార్టీ తనకున్న సమస్యలనుంచి ముందు బైటపడాలన్నారు. ఈనెల 6వ తేదీ నిర్వహించనున్న సమావేశంలోనే పార్టీ వైఫల్యాలపై చర్చించాల్సి ఉంటుందన్నారు. పంటలన్నీ ఎండిపోయిన తర్వాత వర్షాలు వచ్చి ఉపయోగం ఏముంటుందని త్యాగిఅన్నారు.

ఎన్సీపి నేత శరద్ పవార్ మాట్లాడుతూ ఈ తీర్పు ఇండియా కూట మిపై ఎలాంటి ప్రభావం ఉండదని అన్నారు. పార్టీ అధ్యక్షుడు ఖర్గేను కలుసుకుంటున్నామని, క్షేత్ర స్థాయి వాస్తవాలపై చర్చిస్తామని అన్నారు. సమావేశం తర్వాతనే మాట్లాడతామన్నారు. రాహుల్ నిర్వహించిన భారత్‌జోడో యాత్రకు తెలంగాణలో మంచి ఫలితాలు వచ్చాయన్నారు.

హిందీ బెల్ట్‌లో ఓటమిపైపార్టీ పునరాలోచన చేసుకోవాల్సి ఉంటుంది. కులగణన నిర్వహించాలన్న కూటమి డిమాండ్ కొంతమేర దెబ్బతీసిందనే చెప్పాలి. దీనివల్ల ఈపార్టీలు దళిత, గిరిజన వ్యతిరేకులన్న భావనను తీసుకువచ్చేందుకు బిజెపి కృషిచేసిందన్నారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్‌లలోని ఫలితాలు ఇందుకు నిదర్శనం అన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా ఉన్న మధ్యప్రదేశ్‌లో బిజెపి తన స్థానాన్ని మెరుగుపరుచుకుందని కాంగ్రెస్ సీనియర్లు చెపుతున్నారు.

## ఓటమి తాత్కాలికమే!
### అన్నీ పరిష్కరిస్తాం.. మళ్లీ పగ్గాలుచేపడతాం: ఖర్గే

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ఓట్లలెక్కింపు జరిగిన నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక రాష్ట్రంలో అధికార పగ్గాలుచేపడుతుంటే ఇప్పటికే అధికారంలో ఉన్న రెండు రాష్ట్రాలను చేజార్చుకుంది. రాజస్థాన్ పరంగా సిఎం అశోక్‌గెహ్లోత్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్‌పార్టీ ఓటమికి అంతర్గత కుమ్ములాటలేనని చెప్పాలి. అదేవిధంగా ఛత్తీస్‌ఘర్ కూడ అదేపరిస్థితి రాష్ట్రంలో భూపేష్ భాగెల్‌కు డిప్యూటిసిఎం సింగ్‌దేవ్‌నుంచి ఎప్పుడూ తలనొప్పులే ఎదురయ్యాయి. ఇక మధ్యప్రదేశ్ పరంగా చూస్తే బిజెపి ఐదోసారి పాలనపగ్గాలు చేపడుతోంది. కాంగ్రెస్‌నుంచే అధికారాన్ని కైవసం చేసుకున్న మధ్యప్రదేశ్‌లో ఈసారి కష్టపడినా హస్తం పార్టీకి అవకాశం రాలేదు. ఇక తెలంగాణలో అయితే పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ పునరాగమనం చేసింది. పార్టీ ఓటమి ఫలితాలపై రాహుల్ గాంధీ స్పందించారు. ఈమూడు రాష్ట్రాల్లో మా పార్టీ పనితీరు నిరాశకలిగించిందని, అయితే అన్ని సమస్యలను పరిష్కరించుకుని పార్టీని మరోసారి పటిష్ఠంచేసుకుంటూ ఈమూడు రాష్ట్రాల్లో మళ్లీ అధికారంలోకి రాగలమని ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే తన సోషల్‌మీడియా ఖాతాలో ట్వీట్‌చేసారు.

## ఇప్పటికైనా మారండి.. లేదంటే
# ప్రజలే బుద్ధిచెబుతారు



**బిజెపి కేడర్‌తో జరిగిన సమావేశంలోప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,డిసెంబరు 3:** ఇప్పటికయినా మీ పద్ధతులు మార్చుకోండి లేదంటే ప్రజలు మీకు బుద్ధిచెపుతారు అని మోడీ విపక్షాలకు వార్నింగ్ ఇచ్చారు. మూడు రాష్ట్రాల్లో బిజెపి గణనీయమైన విజయం సాధించిన అనంతరం బిజెపి కేంద్రకార్యాలయంలో పార్టీకేడర్‌ను ఉద్దేశించి మోడీ మాట్లాడుతూ విజయానికి కారకులైన ప్రతి ఒక్కరినీ అభినందించారు. అంతేకాకుండా ఇదే వేదికపైనుంచి విపక్షాలను హెచ్చరించారు. నేటి విజయం ఒక చరిత్రాత్మకమైనదని, అనూహ్యమైనదని సబ్‌కా సాథ్, సబ్‌కావికాస్ భావన అందరిలోను వచ్చిందని అన్నారు. భారత్ అభివృద్ధి నినాదం ప్రజల్లోకి వెళ్లిందని అన్నారు. నేటి మూడు రాష్ట్రాల విజయం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయానికి పునాదులు వేసిందని మోడీ అన్నారు. అణగారిన వర్గాల వాణి ఇపుడు స్వేచ్ఛగా వినిపిస్తుందని, నిజాయితీ, సుపరిపాలన గెలిచిందని మోడీ అన్నారు. నేటి విజయంతోనే ప్రజలు అవినీతి, బుజ్జగింపు, వంశపారంపర్య రాజకీయాలపట్ల ఏహ్యాభావంతో ఉన్నట్లు రుజువుచేసా యన్నారు. ఆదివారంనాటిఫలితాలు కాంగ్రెస్ పార్టీకి, కూటమికి ఒక గుణపాఠం వంటివని అవినీతి వ్యతిరేక ప్రచారానికి భారీ మద్దతు లభించిందని, అవినీతి నేతలతో జతకట్టి ఎవరైతే వెళుతున్నారో వారందరికీ ఓటర్లు స్పష్టమైన హెచ్చరికలు జారీచేసారని ఎద్దేవాచేసారు. అలాగే దేశవ్యాప్త కులగణనపైనా మోడీ మండిపడ్డారు. 2024 ఎన్నికలకోసం మాత్రమే ఈ నినాదంతెచ్చారని, కులం ప్రాతిపదికన దేశాన్ని చీల్చేకుట్రలు చేసారన్నారు. నాకు కేవలం నాలుగే కులాలున్నాయని, మహిళ, యువత, రైతులు, నిరుపేదలు ఇవే తనముందున్న కులాలని చెపుతూ వచ్చానని ఇప్పటికీ కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్; ఛత్తీస‌ఘర్ ప్రజలు బిజెపిపట్ల అభిమానం చూపించారని, తెలంగాణలో కూడా ప్రజలు బిజెపికి మరింతగా మద్దతు పలికారని అన్నారు. అలాగే తెలంగాణతో పార్టీకి తనకు ఉన్న అనుబంధం పటిష్టమైనదని, ఎవ్వరూ విడదీయరానిదని అన్నారు. బిజెపి ఈ రాష్ట్రంలో ప్రజలకోసం మరింతగా పనిచేస్తుందని అన్నారు. తెలంగాణ సోదర సోదరీమణులు బిజెపికి గడచిన కొంతకాలంగా మద్దతునిస్తున్నారని,ఈ ఎన్నికల్లో ఆ మద్దతు మరింత పెరిగిందని ఇలాగే కొనసాగుతుందని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజలకోసం మరింతగా కృషిచేస్తామని ఆయన సోషల్‌మీడియాలో సందేశం ఇచ్చారు.

## నా ఎత్తుపై వ్యాఖ్యలుచేసిన వారికి
# ప్రజలే జవాబు చెప్పారు
### ప్రియాంక వ్యాఖ్యలపై జ్యోతిరాదిత్య సింధియా



**భోపాల్, డిసెంబరు 3:** మధ్యప్రదేశ్‌లో బిజెపి ఐదోసారి పాలనపగ్గాలుచేపడుతుండటంపై పార్టీ శ్రేణులు సంబరాలుచేసుకుంటున్నాయి. ఈసందర్భంగా కాంగ్రెస్‌పై తిరుగుబాటుచేసి బిజెపిలోకి వచ్చికేంద్రమంత్రి అయిన గ్వాలియర్ యువరాజు జ్యోతిరాదిత్య సింధియాపై ప్రియాంక గాంధీచేసిన వ్యాఖ్యలకు సింధియా గట్టి కౌంటర్ ఇచ్చారు. సింధియాపై ఎన్నికల ప్రచారంలో ప్రియాంక మాట్లాడుతూ పొట్టివాడయిన సింధియాతో ఉత్తరప్రదేశ్‌లోకలిసి పనిచేసానని, పొట్టివాడే కానీ మరింతఅహంకారమని వాభాయ్ వాలని వ్యాఖ్యలు చేసారు. కార్యకర్తలు ఎవరయినా ఆయనవద్దకువెళ్లాలంటే ముందు మహరాజ్ అని సంభోదించాలని లేదంటే వారి సమస్యలను అసలు పట్టించుకోరని, పరిష్కారం కానేకావన్నారు.

రాజరిక సాంప్రదాయాలనే సింధియా కొనసాగిస్తున్నారని, బ్రిటిష్ పాలనలో 1857 తిరుగుబాటులో ఇదే కుటుంబం బ్రిటిష్ వారి పంచన చేరిందని ఆమె విమర్శలుచేసారు. తిరిగి అదేవిధంగా సింధియా 2020లో కమల్‌నాథ్ ప్రభుత్వంపై తిరుగుబాటుచేసి ప్రభుత్వాన్ని కూల్చారని, పార్టీకి ద్రోహంచేసారని ఆమె అన్నారు. అందుకుగాను ఆయనకు ఆపార్టీ కేంద్ర మంత్రిపదవి, రాజ్యసభ సభ్యత్వం ఇచ్చాయని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై సింధియా స్పందించారు. ముందునుంచి కూడా తాను బిజెపి గెలుస్తుందని చెపుతూనే ఉన్నానని, గ్వాలియర్ మాల్వాప్రాంతంలో ప్రజలు బిజెపికే పట్టం కట్టారని, కొందరు నా ఎత్తుపై వ్యాఖ్యలు చేసారని, ఇపుడు తమ ప్రాంతప్రజలు ఇచ్చిన తీర్పుతో గ్వాలియర్ మాల్వాప్రజలు ఎంత ఎత్తయిన వారో తెలుస్తుందని ఎద్దేవాచేసారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలువల్లనే రాష్ట్రంలో ఐదోసారి ప్రజలు శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు పట్టం కట్టారని గుర్తుచేసారు. గడచిన మూడేళ్లుగా తనను వెంటాడుతున్న అడ్డంకులన్నింటినీ అధిగమించానని ఇక రాష్ట్రంలో బిజెపి జనరంజక పాలన అందించగలదని అన్నారు.

## 6న ఇండియా కూటమి
# కీలక భేటీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌సహా మూడు రాష్ట్రాల్లో బిజెపి ఆధిక్యంలో ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 6న ఇండియా కూటమి భాగస్వాములతో అత్యవసరంగా సమావేశాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చింది. ద్రవిడ మున్నేట్ర కజగం, తృణమూల్ కాంగ్రెస్‌తో సహా కూటమి భాగస్వాములకు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే సమాచారాన్ని అందజేశారు. ప్రస్తుతం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి పెద్ద రాష్ట్రాల్లో బిజెపి ఘనవిజయం సాధించడంతో ఇండియా కూటమి తదుపరి కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాల గురించి చర్చించనున్నట్లు సమాచారం. దేశంలో బిజెపిని ఓడించడమే ధ్యేయంగా కాంగ్రెస్ నేతృత్వంలో ఇండియా కూటమి పేరుతో ప్రతి పక్షాలన్నీ ఏకమైన విషయం విదితమే. బీహార్ సిఎం నితీష్‌కుమార్ అధ్యక్షతన పాట్నాలో మొదట భేటీ అయ్యారు. తర్వాత బెంగళూరులో జరిగిన సమావేశంలో ఇండియా కూటమిగా నామకరణం చేశారు.

# ఆ శాపమే కాంగ్రెస్‌ను ముంచేసింది
## కాంగ్రెస్ ఎంపి సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ఎన్నికల ఫలితాల తొలి ట్రెండ్ ప్రకారం బిజెపి ఆధిక్యం కొనసాగుతోంది. మూడు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ వెనుకంజలో ఉన్న నేపథ్యంలో ఆ పార్టీ ఎంపి, ప్రియాంకగాంధీ వాద్రా రాజకీయ సలహాదారు ఆచార్య ప్రమోద్ కృష్ణం కీలక వ్యాఖ్యలు చేశారు. సనాతన్‌ను వ్యతిరేకించడమే కాంగ్రెస్ పార్టీని ముంచేసిందన్నారు. గతంలో మహాత్మాగాంధీ బోధనలకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీని కార్ల్ మార్క్స్ సిద్ధాంతానికి మద్దతివ్వడం, సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడమే శాపమంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ ఓటమి కాదు. కూల్చివేస్తామని ప్రకటించిన వారికి కాంగ్రెస్ మద్దతిస్తోంది. సెక్యులరిస్ట్ మహాత్మా గాంధీని అనుకరించే కాంగ్రెస్ పార్టీ, సనాతన్‌ని వ్యతిరేకించడం శాపం అని పేర్కొన్నారు. హిందూ వ్యతిరేక మనస్తత్వం ఫలితమే ఇదని ప్రమోద్ కృష్ణం పేర్కొన్నారు. కాంగ్రెస్ మతాన్ని అగౌరవపరిచింది. సనాతన్ శాపం కారణంగా తాము ఓడిపోయాం అంటూ ట్వీట్‌లో ఇదే అభిప్రాయాన్ని ప్రకటించారు. భావాన్ని తెలియజేశాడు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మెజారిటీ మార్క్ దాటేసిన బిజెపి ప్రభుత్వ ఏర్పాటు ఖాయమంటూ బిజెపి సంబరాలు చేసుకుంటోంది.

దీంతో దశాబ్దాలుగా కొనసాగుతున్న ట్రెండ్ ఈసారి కూడా రిపీట్ అయింది. ఇప్పటిదాకా అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను కాదని బిజెపికి ప్రజలు పట్టం కట్టినట్లు కనిపిస్తోంది. 2018లో రాష్ట్రంలో కాంగ్రెస్ భారీ మెజారిటీతో విజయం సాధించి వసంధరా రాజే ప్రభుత్వాన్ని ప్రతిపక్షంలోకి నెట్టింది. అశోక్ గెహ్లోత్ సిఎంగా ప్రభుత్వం ఏర్పాటైన సంగతి తెలిసిందే. ఇప్పుడు కాంగ్రెస్‌ను ఓడించి, అధికారాన్ని తిరిగి చేజిక్కించుకోవాలని బిజెపి చూస్తోంది. బిజెపి నేత, మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే ఝల్రాపటన్ అసెంబ్లీ స్థానంలో భారీ మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థికంటే 53,193 ఓట్ల ఆధిక్యంలో విజయం సాధించారు. దీంతో తమ నేత మళ్లీ రాజస్థాన్ ముఖ్యమంత్రి కుర్చీని అధిరోహించాలని ఆమె విధేయులు కోరుకుంటున్నారు. బిజెపి ఎంపి దియా కుమారి విద్యాధర్ నగర్‌లో 71,368 ఓట్ల తేడాతో కాంగ్రెస్ సీతారాం అగర్వాల్‌పై విజయం సాధించారు. రాజకుటుంబానికి చెందిన కుమారి కూడా సిఎం రేసులో ఉన్న సంగతి తెలిసిందే. తన విజయం సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె దేశవ్యాప్తంగా మోడీ సునామీ వస్తోందని వ్యాఖ్యానించారు.

## సిఎం పదవికి గెహ్లాట్ రాజీనామా




**జైపూర్, డిసెంబరు 3:** రాజస్థాన్‌లో ఫలితాలు తారుమారుకావడం, అధికారపగ్గాలుచేపట్టే మెజార్టీ స్థానాలు బిజెపి పరం కావడంతో ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ తనపదవికి రాజీనామాచేసారు. తన రాజీనామాలేఖను గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రాను కలిసి అందచేసారు. మూడొంతులమెజార్టీతో బిజెపి అధికారపగ్గాలు చేపట్టేందుకు సిద్ధం అవుతోంది. పార్టీ ఘోరపరాజయానికి రాజస్థాన్ పార్టీలో ఉన్న అంతఃకలహాలేనని చెప్పకతప్పదు. ఇప్పటివరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగిన అశోక్ గెహ్లోత్ తన రాజీనామాలేఖను గవర్నర్ మిశ్రాకు అందచేసారు. మొత్తం 199 స్థానాలకు గాను జరిగిన ఎన్నికల్లో బిజెపి 114 స్థానాలు గెలుచుకోగా కాంగ్రెస్ పార్టీ 70 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. ఇతరులు ఏకంగా 14 స్థానాల్లో గెలిచి తమ సత్తా చూపించారు.

# లోక్‌సభ ఎన్నికలపై బిజెపి ఫోకస్



**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** హిందీ బెల్ట్‌లో మూడు రాష్ట్రాలను కైవసం చేసుకోవడం ద్వారా రానున్న సార్వత్రిక ఎన్నికలకు పార్టీ మరింత బలోపేతం అవుతున్నదన్న సంకేతాలు బిజెపి కేడర్‌లోకి బలంగా పోయాయి. నాలుగు రాష్ట్రాల్లో మూడింటిని బిజెపి గెలుచుకోగా తెలంగాణ మాత్రం కాంగ్రెస్ కైవసంచేసుకుంది. బిజెపి విజయానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాపులారిటీ, ఆయన చరిష్మాయే కీలకం అని చెప్పాలి. హిందీ హార్ట్‌లాండ్ రాష్ట్రాల్లో పార్టీకి బలమైన స్థానిక నాయకులు లేదా సిఎం అభ్యర్థులు లేరు. అయినా బిజెపి గెలిచింది. అది కేవలం మోడీ వల్లనే అని చెప్పాల్సిందే. 2019లో 225 లోక్‌సభ స్థానాలకు గాను 177 స్థానాలను బిజెపి గెలిచిన హిందీ బెల్ట్‌లో బిజెపి ఆధిపత్యం సవాలుచేయడంలో కాంగ్రెస్ విఫలం అయింది. ఈ రాష్ట్రాల్లో అధికార వ్యతిరేక సెంటిమెంట్ లేదా రైతుల నిరసనలను కాంగ్రెస్ వినియోగించుకోలేకపోయింది. ఓటర్లను సమీకరించడంలోను, అంతర్గత సమస్యలను అధిగమించడంలో బిజెపి సంస్థాగత బలం కేడర్‌బేస్ స్పష్టంగా ఉంది. ఎంపిలో జాతీయ స్థాయి నేతలను నిలపడం, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో సీఎంలను మారనచడం వంటి వ్యూహాత్మక ఎత్తుగడలను కూడా పార్టీ చేపట్టింది. రెండు దశాబ్దాలుగా పార్టీ అధికారంలో ఉన్న మధ్యప్రదేశ బిజెపికి కంచుకోటగా మారింది. 2022లో కర్ణాటక ఓటమి తర్వాత మధ్యప్రదేశ్‌లో బిజెపిపనితీరు మరింతగా మెరుగుపడి విజయం వైపు పరుగులు తీసింది. ఇపుడు అసెంబ్లీ ఎన్నికలను పరిగణనలోనికి తీసుకుంటే రాహుల్ గాంధీ దేశవ్యాప్త కులగణన పిలుపు ఇవ్వడం వల్ల ఒరిగిందేమీలేదు. ఆయన పిలుపు ఓటర్లను బిజెపి పార్టీనుంచి ప్రజలను దూరం చేయలేకపోయింది. బిజెపి తన ఒబిసిస్థావరం కాపాడుకోగలిగింది. ఎంపి, రాజస్థాన్, ఛత్తీస్‌గడ్‌లలో ఒబిసి ఆధిక్యత ఉన్న చాలా స్థానాలను గెలుచుకుంది. బిజెపి గిరిజన ప్రజల ఓట్లను కూడా పొందింది. ఈ రాష్ట్రాల్లో రిజర్వు అయిన ఎస్టీ స్థానాలను గెలుచుకుంది. రెండుదశాబ్దాల అధికారవ్యతిరేకత ఉన్నా కాంగ్రెస్ మధ్యప్రదేశ్ రాష్ట్రాన్ని తిరిగిపొందలేకపోయింది. ఛత్తీస్‌గఢ్‌లో ఒకకీలకముఖ్యమంత్రిని కోల్పోయింది..కర్ణాటక, తెలంగాణల్లో గెలవడంద్వారా కాంగ్రెస్ దక్షిణాదిలో పుంజుకుంది. దక్షిణభారతదేశంలో కాంగ్రెస్‌కు బలమైన పునాది ఉంది. అయితే ఉత్తర భారతావనిలో బిజెపి తన సత్తా చాటుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగే పునర్విభజనవంటి అంశాలపై జాతీయ చర్చలనుప్రభావితం చేయవచ్చు. మధ్యప్రదేశ్ ఎన్నికల్లో పురుషులకంటే 18.3 లక్షల ఓట్లతో మహిళా ఓటర్లు కీలకపాత్ర పోషించారు. ప్రత్యక్ష నగదు బదలీని అందించే లాడ్లీ బెహనా వంటి పథకాలకు వారు ఆకర్షితులయ్యారు. ఉత్తరభారతంలో 2014నుంచి మహిళా ఓటర్లు బిజెపికి విధేయత చూపించారు. దీనితో సాంప్రదాయ రాజకీయాల దిశను మార్చింది. కొత్త తరగతి లబ్దిదారులను సృష్టించింది. కొన్ని రాష్ట్రాల్లో ఓడినప్పటికీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి బలమైన పార్టీగా మిగిలిపోయింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ విజయంతో సంబరాలు చేసుకుంటున్నా సవాళ్లు ఎదుర్కొనక తప్పదు.

## యుద్ధం అనంతరం సరిహద్దుల్లో భద్రతా చర్యలకు ఇజ్రాయెల్ ప్రతిపాదనలు



**జెరూసలేం, డిసెంబరు 3:** భవిష్యత్తులో ఉగ్రవాదుల నుంచి తమ ప్రజలకు ఎలాంటి హాని కలుగకుండా ఉండాలని ఇజ్రాయెల్ కోరుకుంటోంది. ఇందుకోసం సరిహద్దు వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లపై తమ ప్రతిపాదనను అరబ్ దేశాలకు ఇజ్రాయెల్ తెలియజేసింది. కాల్పుల విరమణ ఒప్పందం ముగియడంతో గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. యుద్ధం ముగిసిన తర్వాత ఉగ్రవాదుల నుంచి మళ్లీ తమ ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా దాడులను నిరోధించేందుకు ఇజ్రాయెల్ ప్రణాళికలు రచిస్తోంది. అందుకోసం గాజా సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లపై తమ ప్రతిపాదనను అరబ్ దేశాలకు తెలియజేసినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఈ మేరకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సీనియర్ సలహాదారుడు మార్క్ రెగెవ్ మీడియాకు వెల్లడించారు.

అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదులు సరిహద్దును దాటుకుని ఇజ్రాయెల్‌లో ప్రవేశించి ప్రజలపై మారణహోమం జరిపిన విషయం తెలిసిందే. 'సరిహద్దులను దాటుకుని హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌లోకి చొరబడి ప్రజలను చంపారు. యుద్ధం ముగిసిన తర్వాత భవిష్యత్తులో ఉగ్రవాదులనుంచి మా ప్రజలకు ఎలాంటి ముప్పు కలగకుండా ఉండాలని కోరుకుంటున్నాం. అందుకోసం యుద్ధం ముగియగానే గాజా సరిహద్దుల నుంచి హమాస్‌ను తొలగించి.. దాడులను నిరోధించేలా ఆ ప్రాంతంలో పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టాలి. గాజా సరిహద్దులో పాలస్తీనా వైపుగా కట్టుదిట్టమైన భద్రతా బఫర్‌జోన్లను ఏర్పాటు చేయాలని ఇజ్రాయెల్ కోరుకుంటోంది. ఈ విషయంలో అరబ్ దేశాలతో భాగస్వామ్య పంచుకుంటాం' అని మార్క్ రెగెవ్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. కాల్పుల విరమణ ఒప్పందం ముగియడంతో గాజాపై మళ్లీ ఇజ్రాయెల్ దాడులను కొనసాగిస్తోంది.



# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పునరుద్ధరణ

## దళితులను అణగదొక్కుతున్న జగన్ ప్రభుత్వం

## కొత్తమూలపేట దళితగళం సమావేశంలో లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , డిసెంబర్ 3, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్‌సిపి ప్రభుత్వం దళితులకు నిలిపి వేసిన 27 ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాను పథకాలు, నిధులను యదావిధిగా అమలు చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి మండలం కొత్తమూలపేటలో లోకేష్ నిర్వహిస్తున్న యువగళం కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం దళితగళం కార్యక్రమం నిర్వహించారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా వారితోనే చర్చించారు. ప్రభుత్వం దళితులకు చేస్తున్న అన్యాయం చేస్తున్నట్లు ఆరోపించారు. రాష్ట్రంలో పలు జిల్లాల నుంచి వచ్చిన దళిత బాధితులు వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత తమ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దళితులపై అక్రమంగా పోలీస్ కేసులు బనాయిస్తున్నారని ఆయన ఎదుట వాపోయారు. విశాఖ ఎయిర్‌పోర్టులో జరిగిన కోడికత్తి దాడికి సంబంధించి శ్రీనివాస్, ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ హత్య చేశాడంటూ వీధి సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు తమకు జరిగిన అన్యాయాన్ని ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం కేసులకు సంబంధించిన సిబిఐ విచారణ చేయించి దోషులను కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. దళితులకు టిడిపి ప్రభుత్వం సమున్నత స్థానం కల్పించిందన్నారు. అందులో భాగంగానే లోక్ సభ స్పీకర్‌గా జిఎంసి బాలయోగికి, అసెంబ్లీ స్పీకర్‌గా ప్రతిభా భారతికి అత్యున్నత పదవులు ఇచ్చి గౌరవించింది తెలుగుదేశం పార్టీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జి తంగెళ్ల ఉదయ భాస్కర్, మహాసేన రాజేష్, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పలువురు టిడిపి నేతలు, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.



# మిచాంగ్ తుఫాన్‌తో కొండపై భారీ వర్షం

**తిరుమల,డిసెంబర్ 3 ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఏడుకొండలపై బలమైన వర్షం కురుస్తోంది. కురుస్తున్న వర్షాలకు కొండల్లోంచి వరదనీరు తిరుమల ఘాట్‌రోడ్లపై, జలాశయాలకు చేరుతున్నాయి. భారీ వర్షాలతో తిరుమలలో ఆలయం పరిసరాలతోబాటు మాఢవీధులు, నడకమార్గాల్లోని దుకాణాలు, షాపింగ్‌కాంప్లెక్స్ వెలుపల ఫుట్‌పాత్ దుకాణాలు పూర్తిగా ఆదివారం ఉదయం నుండి మూతబడ్డాయి. శేషాచలంఅడవిలోంచి ప్రవహిస్తున్న భారీ వరదనీరు పాపవినాశనం, గోగర్భం, ఆకాశగంగ, కుమారధార,పసుపుధార ప్రాజెక్టులకు చేరుతోంది. దీంతో జలాశయాల్లో నీటి మట్టం అమాంతం పెరుగుతోంది. మరోరోజు వరదప్రవాహం ఇలానే ఉంటే పాపవినాశనం గేట్లు తెరిచే పరిస్థితి కనిపిస్తోంది. వరదనీరు తిరుమల ఘాట్‌రోడ్లపై ఉధృతంగా ప్రవహిస్తోంది. మాల్వాడిగుండం నుండి కపిలతీర్థంకు జలప్రవాహం చేరుతోంది. అవ్వాచారికోన వద్ద కొండల్లోంచి దుముకుతున్న వరదనీరు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఉదయం నుండి పూర్తిగా పొగమంచుతో కొండను కమ్మేయడంతో విపరీతమైన చలివాతావరణం నెలకొంది. ఆలయంలోపలకు భక్తులు తడుస్తూనే వెళుతున్నారు. గదుల నుండి బయటకు రావాలంటే భక్తులు వణికిపోతున్నారు. తిరుపతి జిల్లాలోనూ భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. తిరుపతి జిల్లాలోని అన్ని మండలాల,గ్రామీణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పునరావాసకేంద్రాలు ఏర్పాటుచేసి సహాయకచర్యలు చేపడుతున్నారు. చంద్రగిరి, ఏర్పేడు, కరకంబాడి, శ్రీకాళహస్తి పరిసరాల్లోని నదుల వద్ద, జలాశయాలు వద్ద వరదనీరు ఉధృతంగా ఉండటంతో వాహనాల రాకపోకలను నియంత్రిస్తున్నారు. తిరుపతి జిల్లాలో జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ నిరంతరం జిల్లా అధికారులతోసమీక్షిస్తున్నారు. తిరుపతి జిల్లాలో తుఫాన్ సహాయకకేంద్రాలకు ,తక్షణ సహాయానికి కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేశారు. 24గంటలూ అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. తిరుపతి డివిజన్‌కు సంబంధించి 9491077012, శ్రీకాళహస్తి డివిజన్‌లో 97041 61120, గూడూరు డివిజన్ 08624252807, సూళ్ళూరుపేట డివిజన్ 9490739223 నంబర్లను ఏర్పాటుచేశారు. ఆదివారం సాయంత్రం వరకు జిల్లాలో ఎక్కడా అవాంఛనీయసంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

# చింతూరులో అర్ధరాత్రి దారుణ హత్యలు

## హత్యలకు దారితీసిన అక్రమ సంబంధం

## ఘటన స్థలాన్ని సందర్శించిన ఒయస్‌డి

**చింతూరు డిశంబర్ 01 ప్రభాతవార్త ,** చింతూరులో శనివారం అర్ధరాత్రి రాయల శ్రీకాంత్(35),ప్రియాంక(30) అనే ఇద్దరు వివాహితుల హత్య అత్యంత ధారుణంగా జరిగింది. ఈ ఇద్దరిని ప్రియాంక భర్తే హతమార్చినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ హత్యలకు అక్రమ సంబంధమే దారితీసినట్టు స్పష్టం అవుతుంది. శనివారం మారేడుమిల్లి పనిమీద వెళ్ళి వచ్చిన శ్రీకాంత్ రాత్రి 10గంటల ప్రాంతంలో ఎర్రంపేటలోని ఇంటికి చేరుకోని మరో పనిమీద బయటకు వెళ్తున్నట్టు భార్యకు చెప్పివచ్చినట్టు తెలిసింది. అయితే అక్కడి నుండి నేరుగా పండు ఇంటికి వెళ్ళి, పండు భార్య ప్రియాంకను కారులో ఎక్కించుకోని ఎర్రంపేటలో శ్రీకాంత్‌తో చనువుగా ఉండే మరో యువకుడి ఇంటికి వెళ్ళి ఆ ఇంట్లో తన ఏకాంత కార్యక్రమాన్ని కొనసాగిస్తుండగా ప్రియాంక భర్త అది పసిగట్టి బలమైన ఆయుధంతో దాడిచేయగా శ్రీకాంత్ ఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోగా ,కొన ఊపిరితో ఉన్న ప్రియాంకను పోలీసులు చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రాణాలు కోల్పోయింది. కోపంతో రగిలిపోతున్న పండు శ్రీకాంత్ కారును ధ్వంసం చేయటంతో పాటు శ్రీకాంత్ ఇంటికి వెళ్ళి భీభత్సం సృష్టించాడు. అయితే శ్రీకాంత్ ఇంటికి హత్యకు ముందు వెళ్ళి భీభత్సం సృష్టించాడా లేక హత్య తరువాత సృష్టించాడో తెలియరాలేదు. ఈ ఘటన మొత్తం రాత్రి 12 నుండి 1గం॥ మద్య చోటు చేసుకుంది. ఆదివారం ఉదయం ఒయస్‌డి మహేశ్వర్‌రెడ్డి ఘటన స్ధలాన్ని సందర్శించారు. అక్కడ నుండి ప్రియాంక ఇంటికి చేరుకోని అక్కడ ప్రియాంక అమ్మమ్మతో మాట్లాడి నేరుగా శ్రీకాంత్ ఇంటికి చేరుకోని అక్కడ పండు సృష్టించిన భీభత్సన్ని చూడటంతో పాటు శ్రీకాంత్ భార్య వద్ద వివరాలు సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యప్తు చేస్తున్నారు. నిందితుడు పరారిలో ఉన్నటు చింతూరు సిఐ గజేంద్రకుమార్, యస్.ఐ. శ్రీనివాస్ తెలిపారు.

# నేటి నుండి బ్యాంకుల సమ్మె

## బ్యాంకులవారీగా 9 తేదీ వరకూ స్ట్రైక్

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు సమ్మె తలపెట్టాయి. ఇందుకుగాను ఈ నెలలో 6 రోజుల పాటు సమ్మె చేస్తున్నట్లు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో నెల 4వ తేదీన దేశ వ్యాప్తంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ ఉద్యోగులు సమ్మె చేయనున్నారు. అలాగే ఇదే నెల 5వ తేదీన దేశ వ్యాప్తంగా బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు, డిసెంబరు 6వ తేదీన కెనరా బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు, డిసెంబరు 7వ తేదీన యూనియన్ బ్యాంక్, యూకో బ్యాంక్ ఉద్యోగులు, డిసెంబరు 8వ తేదీన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు, డిసెంబరు 9వ తేదీన దేశంలోని అన్ని ప్రైవేటు రంగ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు, ఆల్ ఇండియా స్థాయిలో బ్యాంక్‌ల్లో సమ్మె చేయనున్నారు. బ్యాంకుల్లో అవసరాలకు అనుగుణంగా తగినంత మందిని ఉద్యోగులను నియమించాలని, అలాగే రెగ్యులర్ ఉద్యోగులకు బదులుగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ సమ్మె నిర్ణయాన్ని తలపెట్టాయి. ఈ మేరకు దీనికి సంబంధించి ఆల్ ఇండియా బ్యాంకర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐబిఇఎ) నాయకులు ఒక ప్రకటన చేశారు. 2019 నుండి 2023 మధ్య కాలంలో బ్యాకింగ్ రిక్రూట్ మెంట్ చాలా తగ్గిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే బ్యాంకింగ్ అవసరాలకు అనుగుణంగా, ఖాతాదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఉద్యోగుల నియమాకం చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా శాశ్వత ఉద్యోగాలు భర్తీ చేయకుండా, అవుట్ సోర్సింగ్ విధానంలో తాత్కాలికంగా నియామకాలను చేపట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.

# 8 సెగ్మెంట్లలో బిజెపి గెలుపు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఈసారి అనూ హ్యంగా పుంజుకుంది. ఫలితాలు సింగిల్ డిజిట్‌కే పరిమితమైనప్పటికీ గతంలో కంటే ఈ సారి ఎక్కువ సీట్లను గెలుచుకోవడంతో పాటు ఓటు బ్యాంకు పెంచుకోగలిగింది. 2014లో ఐదు సీట్లు, 2018లో ఒక్కసీటుకే పరిమితమైన బిజెపి ఈ సారి ఏకంగా ఎనిమిది సీట్లను గెలుచుకుంది. పలు ప్రాంతాలలో బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు గట్టిపోటీ ఇచ్చింది. కీలకమైన నేతలను ఓడించడంలో బిజెపి అభ్యర్థులు కీలక పాత్ర పోషించారు. కామారెడ్డి అభ్యర్థి వెంకట రమణారెడ్డి ప్రత్యేకతను చాటుకున్నారు. కామారెడ్డి నియోజకవర్గం నుంచి సిఎం కెసిఆర్‌తో పాటు, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పోటీలో ఉన్నారు. వీరిద్దరిని ఓడించి గెలుపొందారు. ప్రజలు స్థానికత ఖధారంగానే వెంకటరమణారెడ్డి గెలిపించి, కీలక నేతలకు షాక్ ఇచ్చారు. అయితే రాష్ట్ర నాయకత్వం ఖశించిన స్థాయిలో సీట్లు రాలేఉ. కాకపోతే కొంత మేర మెరుగైన ఫలితాలను సాధించారని చెప్పొచ్చు. బిజెపిలో కీలక నేతలు ఓటమి పాలయ్యారు.

# తెలంగాణతో మా బంధం విడదీయరానిది

## ప్రధానమంత్రి నరేంద్రమోడీ

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి మద్దతు పలికిన ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోడి దన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ప్రధాని ట్వీట్ చేశారు. నా ప్రియమైన తెలంగాణ సోదర సోదరీమణులారా, మీరు బిజెపికి ఇచ్చిన మద్దతుకు దన్యవాదాలు. గత కొన్ని సంవత్సరాలుగా మీ మద్దతు పెరుగుతూనే ఉంది. ఈ సరళి రాబోయే కాలంలో కొనసాగుతోంది. తెలంగాణతో మా బంధం విడదీయరానిదని, ప్రజల కోసం మేము పనిచేస్తూనే ఉంటాం. ప్రతి బిజెపి కార్యకర్త చేసిన అపారకృషిని నేను అభినందిస్తున్నాను అంటూ ట్వీట్ చేశారు.

# తెలంగాణలో జనసేనకు ఘోర పరాజయం

## ఒక్కచోట కూడా దక్కని డిపాజిట్లు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో తొలిసారి పోటీ చేసిన పవన్‌కల్యాణ్ నేతృత్వంలోని జనసేనకు ఘోర పరాజయం పాలైంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ పత్తా లేకుండా పోయింది. రాష్ట్ర ఎన్నికల్లో బిజెపితో జతకట్టిన జనసేన పార్టీ ఓటర్లపై పెద్దగా ప్రభావం చూప లేదు. రాష్ట్రంలో పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ గ్లాస్ పార్టీ డిపాజిట్లు కోల్పోయింది. రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై జనసేన పార్టీ దృష్టి సారించి, ఆదిశగా బిజెపితో ఎన్నికల సీట్ల పొత్తును కుదుర్చుకుంది. ఇందులో భాగంగా కూకట్‌పల్లి తాండూరు, కొత్తగూడెం నియోజక వర్గాల్లో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ స్వయంగా ప్రచారం చేశారు. అంతేకాకుండా బిజెపి, జనసేన కూటమి తరపున రెండుపార్టీల అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం చేశారు. వరంగల్, సూర్యపేట్, కొత్తగూడెంలోలో నిర్వహించిన సభలతో పాటు, హైదరాబాద్ కూకట్‌పల్లిలో రోడ్‌షో నిర్వహించారు. అయినప్పటికీ ఆ పార్టీ కనీసం పోటీలో నిల్వలేకపోయింది. బిజెపితో పొట్టు పెట్టుకున్న జనసేన 8 స్థానాల్లో పోటీ చేసింది. ఈ అన్ని స్థానాల్లో పార్టీ అభ్య ర్థులు కనీసం డిపాజిట్లు కూడా దక్కించుకోలేక పోయారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లితోపాటు, రాష్ట్రంలోని ఖమ్మం, కొత్తగూడెం, వైరా, అశ్వారావుపేట్, కోదాడ, తాంటూరు, నాగర్ కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసేన పోటీలోకి దిగింది. ముఖ్యంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో తమ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ గెలుస్తారని జనసైనికులు నమ్మకం పెట్టుకున్నారు. అలాగే తాండూరులో శంకర్‌గౌడ్, నాగర్‌కర్నూల్‌లో లక్ష్మణ్‌గైడ్, కోదాడలో మేకల సతీష్‌రెడ్డి, ఖమ్మంలో రామకృష్ణ, వైరాలో సంపత్‌నాయక్, కొత్తగూడెంలో సురేందరరావు, అశ్వారావుపేట్‌లో ఉమాదేవి డిపాజిట్లు కోల్పోయారు.

# ఎంపిలపై తెలంగాణ ఓటర్ల విలక్షణ తీర్పు

## కాంగ్రెస్ ఎంపిలకు జై.. బిజెపి ఎంపిలకు నై

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు విలక్షణ తీర్పు ఇచ్చారు. ఈ ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసిన ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలు విజయం సాధించగా, బీజేపీ నుంచి పోటీ చేసిన ముగ్గురు ఎంపీలు ఓటమి పాలవడం విశేషం . కాంగ్రెస్ హవా నడచిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీలు రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ నుంచి, ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్‌నగర్ నుంచి ఘన విజయం సాధించారు. అలాగే, కరీంనగర్ నుంచి బీజేపీ ఎంపీ బండి సంజయ్, కోరుట్లలో ధర్మపురి అర్వింద్, బోథ్ నుంచి సోయం బాబూరావు ఓటమి చవి చూశారు, కాగా దుబ్బాక నుంచి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన మెదక్ ఎంపి కొత్త ప్రభాకరరెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్ రావు పై విజయం సాధించారు.

# గాంధీభవన్ వద్ద అంబరాన్నంటిన సంబురాలు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వెల్లి విరుస్తున్నది. కాంగ్రెస్‌కు ఓటరుల తీర్పు అనుకూలంగా రావడంతో గాంధీభవన్‌కు భారీగా కార్యకర్తలు చేరుకొని సంబురాల్లో మునిగి తేలుతున్నారు. మొదటి రౌండ్ నుంచి కార్యకర్తలు గాంధీభవన్ వద్ద బాజాభజంత్రిలతో టపాకాయలు పేల్చుతూ హడావిడి చేశారు. రౌండ్‌రౌండ్‌కు 62కి పైగా స్థానాలలో స్పష్టమైన ఆధిక్యత కనబరుస్తుండటంతో గాంధీభవన్‌కు కాంగ్రెస్ నాయకులు కూడా ఒక్కొక్కరుగా చేరుకుంటున్నారు. గాంధీభవన్‌లో కార్యకర్తల సందడి అంబరాన్ని అంటడంతో పోలీసులు గట్టి బందోబస్తూ ఏర్పాటు చేశారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గస్తీ నిర్వహించారు. మరోవైపు రేవంత్‌రెడ్డి ఇంటి వద్ద కాంగ్రెస్ శ్రేణుల నుంచి ఉత్సాహం పెల్లు బికింది. భారీ సంఖ్యలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇంటికి భారీగా కార్య కర్తలు అభిమానులు చేరుకున్నారు. రౌండ్ రౌండ్‌కు బాణసంచా పేల్చి అక్కడ సందడి నెలకొల్పినారు. తెలంగాణ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ గెలుపొందడంతో రేవంత్‌రెడ్డికి కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం రాత్రి డికె శివకుమార్ హైదరాబాద్ చేరుకున్నారు.

# ఏడు స్థానాలను కైవసం చేసుకున్న ఎంఐఎం

## ఆరోసారి శాసనసభ్యుడుగా ఎన్నికైన అక్బరుద్దీన్ ఒవైసి



ఎన్నికల్లో విజయం సాధించిన ఎంఐఎం ఎమ్మెల్యేలు పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసిని కలిసిన దృశ్యం

**హైదరాబాద్ (చార్మినార్), డిసెంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ ఏడు స్థానాలను కైసవం చేసుకుంది. తొమ్మిది స్థానాలలో పోటీ చేసిన ఎంఐఎం ఏడు స్థానాలలో విజయం సాధించింది. చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ ఆరవ సారి, మలక్‌పేట్ నియోజకవర్గం నుంచి అహ్మద్ బిన్ బలాల నాలుగువ సారి, కార్వాన్ నియోజకవర్గం నుంచి కౌసర్ మొహియుద్దీన్ మూడవ సారి ఎన్నికల్లో గెలుపొందారు. మాజీ మేయర్ మీర్‌జుల్ఫికర్ అలీ చార్మినార్ నియోజకవర్గం నుంచి మొదటి సారి, శాస్త్రిపురం డివిజన్ కార్పొరేటర్ ముబీన్ బహదూర్‌పుర నియోజకవర్గం నుంచి మొదటి సారి అదేవిధంగా మరో మాజీ మేయర్ మాజిద్ హుస్సేన్ నాంపల్లి నియోజకవర్గం నుంచి మొదటిసారి ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు.
రెండుసార్లు నాంపల్లి నుంచి విజయం సాధించిన మెహరాజ్ హుస్సేన్ ఈ సారి జరిగిన ఎన్నికల్లో ఎంబిటి అభ్యర్థిపై యాకుత్‌పుర నియోజకవర్గం నుంచి కేవలం 810 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి ఆరవ సారి ఎన్నికల్లో అక్బరుద్దీన్ ఓవైసీ తన సమీప బిఆర్ఎస్ అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డిపై 81467 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. చార్మినార్ నుంచి మాజీ మేయర్ మీర్‌జుల్ఫికర్ అలీ తన సమీప బిజెపి అభ్యర్థి మెఘూరాణిపై 22458 ఓట్ల తేడాతో గెలు పొందారు. అదే విధంగా బహదూర్‌పుర నియోజకవర్గం నుంచి మహ్మద్ ముబీన్ తన సమీప బిఆర్ఎస్ అభ్యర్థి మీర్ ఇనాయత్ అలీ బాక్రీపై 67025 ఓట్లతో ఘన విజయం సాధించారు. 2018 ఎన్నికల్లో ఎంఐఎం ఏడు స్థానాలను గెలుసుకున్న విషయం విదితమే.
కాగా పాతబస్తీలోని యాకుత్‌పుర అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఐఎం, ఎంబిటిల మధ్య ఓట్ల లెక్కింపు సమయంలో హోరాహోరీగా కొనసాగింది.
చివరకు ఎంబిటి అభ్యర్థిపై 810 ఓట్ల మెజార్టీతో ఎంఐఎం అభ్యర్థి మెహరాజ్ హుస్సేన్ విజయం సాధించారు. నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కూడ కాంగ్రెస్,ఎంఐఎం మధ్య హోరాహోరీ జరిగినప్పటికి ఎంఐఎం అభ్యర్థి మాజీద్ హుస్సేన్ కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్ ఖాన్‌పై 2540 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొత్తం మీద ఎంఐఎం తిరిగి ఏడు స్థానాలలో విజయం సాధించటంతో పాతబస్తీలోని ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు పాతబస్తీలో పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు.

# తెలంగాణ ప్రజలకు ఎఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే కృతజ్ఞతలు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించిన మూడుకోట్లకు పైగా ఉన్న ఓటర్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నా అని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జుఖర్గే తెలిపారు. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో కాంగ్రెస్‌కు ఓటువేసిన ప్రతి ఒక్కరికి థాంక్స్ చెబుతూ 'ఎక్స్' వేదికగా ట్వీట్‌చేశారు. తెలంగాణ మినహా మిగితా మూడు రాష్ట్రల్లో తమపార్టీకి వచ్చిన ఫలితాలు నిస్సందేహంగా నిరుత్సాహానికి గురిచేశాయన్నారు. మరింత ధృడ నిశ్చయంతో ఈ మూడు రాష్ట్రాలలో పునర్నిర్మించుకొనేందుకు పని చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఖర్గే గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజస్థాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంతో ఉత్సాహంగా పోరాడిందని ఖర్గే అన్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం లక్షలాది మంది కార్యకర్తలు చేసిన కృషిని ప్రశంసించారు. తాత్కాలికంగా ఎదురైన ఈ ఒడిదొడుకులను అధిగమించి ఇండియా కూటమి పార్టీలతో కలిసి వచ్చే వారితో లోక్‌సభ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సిద్ధమవుతాయని పేర్కొన్నారు.

# 19 చోట్ల 2వ స్థానంలో నిలిచిన బిజెపి నేతలు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఈ సారి అనూహ్యంగా ఎనిమిది స్థానాలను గెలుపొందింది. గతంతో పోలిస్తే మెరుగైన పలితాలు సాధించారు. 2018లో ఏడు శాతం ఓట్లు రాగా, ప్రస్తుత ఎన్నికలలో 13శాతం ఓటింగ్ శాతం పెరిగింది. పలు నియోజకవర్గాలలో కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులకు బిజెపి మంచి పోటీ ఇచ్చింది. 19 నియోజకవర్గాలలో రెండో స్థానంలో బిజెపి నిలిచింది. అంబర్‌పేట, బోథ్, చాంద్రాయణగుట్ట, చార్మినార్, దుబ్బాక, గజ్వేల్, హుజురాబాద్, కల్వకుర్తి, కరీంనగర్, కార్వాన్, కోరుట్ల, మహేశ్వరం, మంచిర్యాల, కుత్బుల్లాపూర్, రాజేంద్రనగర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, వరంగల్ ఈస్ట్, ఎల్‌బినగర్ తదితర ప్రాంతాలలో బిజెపి రెండో స్థానంలో నిలిచింది.

# ప్రజలు గెలిచి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టారు

## ఇబిసి జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజలు అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టారని ఇబిసి జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి అన్నారు. అంతా నేనే, అంతా నాకే తెలుసనే అహంకారంతో నియంత పాలన చేసిన సీఎం కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడారని పేర్కొన్నారు. ఆదివారం అసెంబ్లీ ఫలితాలు వెల్లడైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పదేళ్లలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన సీఎం కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెప్పారన్నారు. అధికారం శాశ్వతం కాదని కేసీఆర్ ఇప్పటికైనా తెలుసుకోవాలనీ, ప్రజాధనం దుర్వినియోగం చేసిన ఎవరికైనా ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదని స్పష్టం చేశారు. తాము ఇటీవల తెలంగాణవ్యాప్తంగా నిర్వహించిన జన చైతన్య యాత్రలో భాగంగా అన్ని వర్గాల ప్రజలను కలవడం జరిగిందనీ, వారంతా బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట నిధుల దోపిడీ, ధరణి పోర్టల్ పేరుతో వేలాది ఎకరాల భూములు హస్తగతం చేసుకోవడం, లక్షలాది మంది నిరుద్యోగులను పేపర్ల లీకేజీ పేరుతో రోడ్డుకు ఈడ్చడం వంటి అప్రజాస్వామిక పాలనతో అనేక ఇబ్బందులకు గురి చేశారని చెప్పారు.

# కాంగ్రెస్‌ను గెలుపునకు కారణాలనేకం

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ 65 అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్పష్టమైన మెజార్టీతో అధికారం సంపాదించింది. ప్రభు త్వం అభివృద్ధి సంక్షేమపథకాలు అమలు చేసినా బిఆర్ఎస్ అభ్యర్థుల పట్ల ప్రజలకు ఉన్న వ్యతిరేకత, కాంగ్రెస్ ప్రకటించిన ఆరుగ్యారెంటీలు గెలుపు తీరంకు నెట్టినాయి. ఎన్నికలు ముందు తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు హామీ బాగా పనిచేసింది. కాంగ్రెస్ ఆరు నెలల నుంచి క్షేత్రస్థాయిలో ఎన్నికలకు సమాయత్తం అవడానికి ప్రణాళికలు రచించింది. వరంగల్ వేదికగా రైతుడిక్లరేషన్‌తో మొదలు పెట్ట, బిసి, ముస్లింసహా తెలంగాణ సమాజంలోని పలు వర్గాల సంక్షేమం కోసం డిక్లరేషన్లు ఆవిష్కరిస్తూ అందరికి దగ్గరైనారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌తో పాటు బిఆర్ఎస్ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోవటంలో కాంగ్రెస్ సఫలం అయింది. గ్రామీణ, మునిసిపల్ పట్టణ ప్రాంతాల్లో బిఆర్ఎస్ సాంప్రదాయక ఓటు బ్యాంకును కాంగ్రెస్ తనవైపు తిప్పుకొంది. మైనార్టీ డిక్లరేషన్ చేయడంతో పాటు బిఆర్ఎస్, ఎంఐఎం, బిజెపి ఒకే తాను ముక్కలని బలంగా ముస్లిం సమాజంలోకి తీసుకెళ్లి కాంగ్రెస్ నమ్మించింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులను మార్పు చేయకపోవడం కూడా కాంగ్రెస్‌కు కలిసి వచ్చింది. మరోవైపు బిజెపి పార్టీ తమ రాష్ట్ర అధ్యక్షుడిగా బండిసంజయ్ తొలగించడం కూడా కాంగ్రెస్‌కు కలిసివచ్చింది. బండిసంజయ్ బిజెపి నాయకత్వం వహించిన కాలంలో తెలంగాణలో జరిగిన ఎన్నికలలో బిజెపి ఇద్దరు ఎమ్మెల్యేలను గెలిపించుకోగా మూడు ఉప ఎన్నికలలో కాంగ్రెస్ డిపాజిట్లు గల్లంత య్యాయి. ఇలాంటి సమయంలో బిజెపి అధ్యక్షుడిగా బండిసంజయ్‌ను పక్కకు జరిపి కిషన్‌రెడ్డి బిజెపి అధ్యక్షుడిగా చేయడంతో కాంగ్రెస్‌కు కలిసి వచ్చింది. కెసిఆర్ కారణంగానే బండిని తొలగించి కిషన్ రెడ్డిని అధ్యక్షుడుగా చేశారనే ప్రచారం ను బిఆర్ఎస్ ఎక్కడ కూడా ఆపలేదు.

బిఆర్ఎస్ ఐదేళ్ళుగా ఒక కొత్తరేషన్ కార్డులు కొత్త పింఛన్లు మంజూరు చేయలేక పోయింది. కాంగ్రెస్ ఇలాంటి అంశాలను బాగా ప్రజలవద్దకు తీసుకెళ్ళింది. ధరణి వెబ్‌సైట్‌పై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకత కూడా బిఆర్ఎస్ ఓటమికి కారణమైంది.

## సిఎం కప్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



8లో

## ఊళ్లో పెళ్లికి ... కుక్కల హడావుడి అంటే టిడిపిదే

**- రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి**



జగదాంబ, డిసెంబర్ 3, ప్రభాతవార్త

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది .. ఆ పార్టీ కార్యాలయం గాంధీభవన్ ముందు పచ్చ జెండాలతో టిడిపి ఉబలాటం ప్రదర్శించడం చూస్తే ఊళ్లో పెళ్లికి కుక్కల హడావుడి అంటే ఇదేనేమో'నని ఎంపి విజయసాయిరెడ్డి టిట్వర్‌లో పేర్కొన్నారు. ఆదివారం సోషల్ మీడియా వేదికగా ఆయన పలు అంశాలపై స్పందించారు. తెలుగుదేశం పార్టీకి ఆంధ్రాలో బిజెపి కావాలి.. తెలంగాణలో కాంగ్రెస్ గెలిస్తే చాలట అన్న తీరులో పార్టీ భావిస్తుందన్నారు. ఇదేం బానిస సిద్ధాంతం చంద్రబాబు గారూ, అంటూ చురకలంటించారు.

**-చంద్రబాబు,పురందేశ్వరి వల్ల కాంగ్రెస్,బిజెపికు ఒరిగిందేమీ లేదు**

టిడిపి అధినేత చంద్రబాబు, బిజెపి ఎపి అధ్యక్షురాలు పురంధేశ్వరి నివాసాలున్న -మిగతా 8లో





# దుష్టపాలన పోవాలి

- టిడిపి అధినేత చంద్రబాబు
- అప్పన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు
- భారీగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు





8లో

## ఓటరు నమోదులో పాల్గొన్న కెకె రాజు




8లో

## ప్రతిఒక్క దివ్యాంగుడికి ఆరోగ్య బీమా

**- విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో కలెక్టర్ డా. మల్లికార్జున్**



8లో

## బిజెపి విజయోత్సవ సంబరాలు



8లో

## మరో 12 గంటల్లో తుఫానుగా మారనున్న వాయుగుండం

**- ఆ జిల్లాల్లో అతి భారీ వర్షాల హెచ్చరిక**

**- కంట్రోల్ రూమ్ నెం.1070,112, 18004250101 ఏపీ విపత్తుల సంస్థ వెల్లడి**

విశాఖపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

ఐఎండీ అంచనాల ప్రకారం నైరుతి బంగాళాఖాతంలోని తీవ్రవాయుగుండం పశ్చిమ వాయువ్య దిశగా పయనిస్తూ ఇవాళ తుఫానుగా బలపడనుందిని అంచనా ఇది రేపటికి తెల్లవారు జామునకు దక్షిణ కోస్తా ఉత్తర తమిళనాడు తీరాలకు చురుకుంటుందని ఆ తర్వాత దక్షిణకోస్తా తీరానికి సమాంతరంగా పయనిస్తూ మంగళవారం మధ్యాహ్నము నెల్లూరు మచిలీపట్నం, మధ్య తీరం దాటే అవకాశం ఉంది దీని ప్రభావంతో ఇవాళ్టి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడే అవకాశం ఉంది. దీని ప్రభావతంతో ఇవాళ్టి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు.



రేపు దక్షిణకోస్తాలో చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం పడే ఉందన్నారు. సోమ, మంగళవారాల్లో అక్కడక్కడ భారీ నుంచి తీవ్రభారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. రాయలసీమ లో మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలకు పడతాయన్నారు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తుల సంస్థ వెల్లడించింది ఇవాళ తీరం వెంబడి గంటకు 55-75కీమీ రేపు సాయంత్రం నుంచి గంటకు 80-100కిమీ వేగంతో గాలులు వీస్తాయన్నారు. మత్స్య కారులు బుధవారం వరకు వేటకు వెళ్ళరాదన్నారు. రైతులు వ్యవసాయపనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**రాగల నాలుగు రోజుల వాతావరణ సమాచారం**

ఆదివారం వాతావరణ నివేదిక శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం విశాఖ అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి కళృష్ణా నెల్లూరు తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. పార్వతీపురం మన్యం అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది అని తెలిపారు.

## చింతూరులో దారుణ హత్యలు

**- అక్రమ సంబంధమే కారణమనే అనుమానం**




8లో

## ఓట్ల తొలగింపునకు డాక్యుమెంటేషన్ తప్పనిసరి



9లో

## అనకాపల్లి పట్టణంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ



8లో

# సిఎం కప్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

విశాఖపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

ఆంధ్రా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం సీఎం జన్మదినం సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్, మార్రిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి నిర్వహిస్తున్న స్టేట్ సీఎం కప్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు పురుషులు, మహిళలు సబ్ జూనియర్స్, జూనియర్ యూత్ అండ్ ఎలైట్ క్రీడాకారాలను జిల్లాల వారీగా ఎంపికలు విశాఖ హెచ్‌బి కాలనీ సెట్టిబలిజి స్టేట్ వద్ద జరిగింది. ముఖ్య అతిథిగా కాయల వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ తరపున సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గత రెండు సంవత్సరాలుగా అత్యంత వైభవంగా వైఎంసి వద్ద నిర్వహిస్తున్నామన్నారు. మొదటి సంవత్సరం రాష్ట్ర క్రీడాకారులతో నిర్వహించడం జరిగింది. రెండవ సంవత్సరం దేశంలో 18 రాష్ట్రాలతో క్రీడాకా రులకు ప్రోత్సహించడం జరిగింది. ఈసంవత్సరం కూడా ఉమ్మడి 13జిల్లాలో పురుషులు మహిళలు, పోటీలు నిర్వహించడం జరిగుతుంది. ఆదివారం 13 జిల్లాల నుంచి కూడా క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుంది. ఈనెల 19,20,21, సిఎం పుట్టినరోజు సందర్భంగా అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాక్సింగ్ క్రీడాకులను అందరూ ప్రోత్సహించవలసిందిగా కోరుకుంటూ కాయల వెంకటరెడ్డి మాట్లాడటం జరిగింది.

# ఓటరు నమోదులో పాల్గొన్న కెకె రాజు

విశాఖపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

ఓటరు జాబిత పరిశీలన, సవరణలు, అర్హత గల వారు కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు ఈనెల 2,3 తేదీల్లో పోలింగ్ కేంద్రాల స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాన్ని యంత్రాంగం నిర్వహించింది. ఈ మేరకు పార్టీ తరపున నయోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు శిబిరాల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు పలు వార్డులలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో మాధవదార 50వ వార్డు పార్టీ కార్యాలయం వద్ద, 51వ వార్డు కార్యాలయం వద్ద , 24వ వార్డు కార్పొరేటర్ ఐసాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో 24వ వార్డు నక్కవానిపాలెం ఎంఆర్ఓ ఆఫీసుకి ఎదురు ప్రాంతాలలో జరిగాయి.

# ప్రతి ఒక్క దివ్యాంగుడికి ఆరోగ్య బీమా

విశాఖపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

ప్రతి ఒక్క దివ్యాంగుడికి జిల్లా యంత్రాంగం అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున్ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల నుంచి ఇప్పటికే అనేక రూపాల్లో సంక్షేమ ఫలాలు అందుతున్నాయని వారందరికీ ఆరోగ్య భీమా కల్పిస్తామని ప్రకటించారు. డిసెంబర్ 3న విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉడా చిల్డ్రన్ ఏరీనాలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న కలెక్టర్‌వారిని ఉద్దేశించి మాట్లాడుతూ వారిలో మనోధైర్యం నింపే ప్రయత్నం చేశారు. జిల్లాలో సుమారు లక్ష మంది అంగవైకల్యం కలిగిన వారు ఉన్నారని వారందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఆరోగ్య బీమా కల్పిస్తామని కలెక్టర్ చెప్పారు. ఒకవేళ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ద్వారా వర్తించని వారికి జిల్లాలో స్థాపించిన సంజీవని నిధి ద్వారా సమాయం అందిస్తామని ప్రకటించారు. తల్లి తండ్రీ లేని వారికి మిషన్ వాత్సల్య ద్వారా నెలకు రూ. 4వేలు పింఛను వచ్చేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నిరామయ పథకం ద్వారా వైద్య పరమైన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. జిల్లాలో ఇప్పటికే పలు దఫాలు బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేశామని మరి కొద్ది రోజుల్లో ఇంకో 37 పోస్టులకు భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఇప్పటివరకు వివిధ స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థల సహకారంతో స్కూటీలు వివిధ పరికరాలు అందజేశామని గుర్తు చేశారు.హాలింకో సంస్థ సహకారంతో పలు నియోజకవర్గాల్లో మెడికల్ క్యాంపులు పెట్టామని భవిష్యత్తులో మిగిలిన చోట్ల పెడతామని తెలిపారు. సచివాలయాల ద్వారా అందుతున్న పలు సేవల గురించి ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు.

**పది రోజుల్లో ఓటు హక్కు**

18ఏళ్లు నిండిన విభిన్న ప్రతిభా వంతులు ఆయా సచివాలయాలు బిఎల్ఓ ల పరిధిలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ డా ఎ మల్లికార్జున సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కేవలం పది రోజుల్లో ఓటు హక్కు కల్పిస్తామని పేర్కొన్నారు.

**అందరితో పాటు హక్కులు**

వికలాంగులకు కూడా సకలాంగులతో పాటే అన్ని రకాల హక్కులు ఉంటాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సీహెచ్ వివేక్ ఆనంద శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు కలెక్టర్ సీనియర్ సివిల్ జడ్జి చేతుల మీదుగా బహుమతులు ధృవీకరణ పత్రాలు అందజేశారు. అలాగే నిరామయ పథకంలో భాగంగా పలువురికి ఆరోగ్య కార్డులు అందించారు. కార్యక్రమంలో భాగంగా అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను కలెక్టర్ పరిశీలించారు.

**అబ్బురపరిచిన సాంస్కృతిక కార్యక్రమాలు**

కార్యక్రమాల్లో భాగంగా వివిధ సంస్థలు పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అబ్బురపరిచాయి దేశభక్తిని జాతీయత భావాన్ని చాటుతూ వారు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆద్యంతం అలరించాయి. మూగ చెవిటి చిన్నారులు, అంగవైకల్యం కలిగిన పిల్లలు వివిధ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ విన్యాసాలు చేశారు. వారి ప్రతిభను మెచ్చుకుంటూ కార్యక్రమానికి విచ్చేసిన వారంతా కరతాళ ధ్వనులతో ప్రోత్సాహం అందించారు. ఈకార్యక్రమంలో విభిన్న ప్రతిభా వంతులు హిజ్రాలు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ జె మాధవి, డీఈవో ఎల్ చంద్రకళ, సర్వ శిక్ష ఏపీడి బి శ్రీనివాసరావు, పావని ఇన్స్టిట్యూట్ ప్రజ్వల్ వాని వెల్ఫేర్ ఇనిస్టిట్యూట్ నేత్ర విద్యాలయ అరుణోదయ స్పెషల్ స్కూల్ సన్‌ఫ్లవర్ స్పెషల్ స్కూల్ ప్రభుత్వ అంధుల బాలికల ఆశ్రమ పాఠశాల లెబెనియన్ సెల్ఫీ పాఠశాల శ్రేయ ఫౌండేషన్ ప్రియదర్శిని ఫౌండేషన్ విశాయ మోడల్ స్కూల్ ప్రతినిధులు, వివిధ స్వచ్ఛంధ సంస్థల నిర్వహకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి విజయోత్సవ సంబరాలు

విశాఖపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

ఛత్తీస్ ఘడ్ , రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో వెలువడిన ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసకొని విజయం సాధించిన శుభతరుణంలో దేశమంతా ఆనందోత్సహావాలు జరుపుకుంటున్నసమయంలో బీజేపీ విశాఖ పార్లమెంట జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ఆధ్వర్యంలో వైఎంసిఏ దగర విజయోత్సవ వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమానికి విచ్చేసిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీవిశ్వనాధ్ రాజు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి విష్ణుకుమార్ రాజు, బీజేపీ రాష్ట్ర కోశాధికారి ఎం.నాగేంద్ర , రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి పి కేశవకాంత్ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు డా కె. సుహాసిని ఆనంద్, బీజేపీ పార్వతీపురం జిల్లా ఇంచార్జి ఎన్ఎస్ఎస్ ప్రకాష్ రెడ్డి, బీజేపీ శ్రీకాకుళం జిల్లా ఇంచార్జి ఎన్. విజయా నందరెడ్డి, తదితరులు మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

## అనకాపల్లిలో

# బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ

విశాఖపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ శిక్షకరణ సాధికార సమితి కన్వీనర్ జక్కువ వి. గోపినాథ్‌రావు పట్నాయక్ సారథ్యంలో అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి అనకాపల్లి పట్టణంలో ని శిక్షకరణ కుటుంబ సభ్యుల ఇంటింటికి తెలుగుదేశం.. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ జిల్లా శిక్షకరణ సాధికార సమితి కన్వీనర్ బలివాడ సత్యారావు మనాపురం భాస్కరరావు, పి. శ్రీనివాసరావు, సిహెచ్ కవిత, ఒక్కి రమేష్, బి. మహేంద్రనాథ్ పట్నాయక్, బాసూరి ఉమామహేశ్వరరావు, రేగులవలస ప్రభాకర్, ఏలూరి శి, తెలుగుదేశం సభ్యులు పాల్గొన్నారు. అనకాపల్లి పార్లమెంట్ ఇంఛార్జి నాగజగదీష్ ని కలవడం జరిగింది. శాలువాతో వారిని చిరు సత్కారం చేసి మన కుటుంబ సభ్యుల వారి స్థితిగతులను వారికి వివరించడం జరిగింది. నాగజగదీష్ మాట్లాడుతూ వచ్చేది మన తెలుగుదేశం ప్రభుత్వం అని మీకు ఏ కష్టం వచ్చినా మేమంటాని ఆయన హామీ ఇచ్చారు కార్యక్రమంలో జక్కువ గోపినాథ్ పట్నాయక్, జిల్లా కన్వీనర్ శిక్షకరణ సాధికార సమితి, తదితరులు పాల్గొన్నారు.

## చింతూరులో

# అర్ధరాత్రి రెండు దారుణ హత్యలు

చింతూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త :

చింతూరులో శనివారం అర్ధరాత్రి రాయల శ్రీకాంత్(35),ప్రియాంక(30) అనే ఇద్దరు వివాహితుల హత్య అత్యంత దారుణంగా జరిగింది.ఈ ఇద్దరిని ప్రియాంక భర్తే హతమార్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ హత్యలకు అక్రమ సంబంధమే దారితీసినట్లు స్పష్టం అవుతుంది. శనివారం మారేడుమిల్లి పనిమీద వెళ్ళి వచ్చిన శ్రీకాంత్ రాత్రి 10గంటల ప్రాంతంలో ఎర్రంపేటలోని ఇంటికి చేరుకొని మరో పనిమీద బయటకు వెళ్తున్నట్లు భార్యకు చెప్పివచ్చినట్లు తెలిసింది.అయితే అక్కడి నుండి నేరుగా పండు ఇంటికి వెళ్ళి,పండు భార్య ప్రియాంకను కారులో ఎక్కించుకొని ఎర్రంపేటలో శ్రీకాంత్‌తో చనువుగా ఉండే మరో యువకుడి ఇంటికి వెళ్ళి ఆ ఇంట్లో తన ఏకాంత కార్యక్రమాన్ని కొనసాగిస్తుండగా ప్రియాంక భర్త అది పసిగట్టి బలమైన ఆయుధంతో దాడిచేయగా శ్రీకాంత్ ఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోగా ,కొన ఊపిరితో ఉన్న ప్రియాంకను పోలీసులు చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రాణాలు కోల్పోయింది.కోపంతో రగిలిపోతున్న పండు శ్రీకాంత్ కారును ధ్వంసం చేయటంతో పాటు శ్రీకాంత్ ఇంటికి వెళ్ళి భీభత్సం సృష్టించాడు.అయితే శ్రీకాంత్ ఇంటికి హత్యకు ముందు వెళ్ళి భీభత్సం సృష్టించాడా లేక హత్య తరువాత సృష్టించాడో తెలియరాలేదు.ఈ ఘటన మొత్తం రాత్రి 12 నుండి 1గం॥ మధ్య చోటు చేసుకుంది. ఆదివారం ఉదయం ఒయస్‌డి మహేశ్వర్‌రెడ్డి ఘటన స్థలాన్ని సందర్శించారు.అక్కడ నుండి ప్రియాంక ఇంటికి చేరుకొని అక్కడ ప్రియాంక అమ్మమ్మతో మాట్లాడి నేరుగా శ్రీకాంత్ ఇంటికి చేరుకొని అక్కడ పండు సృష్టించిన భీభత్సాన్ని చూడటంతో పాటు శ్రీకాంత్ భార్య వద్ద వివరాలు సేకరించారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.నిందితుడు పరారిలో ఉన్నట్లు చింతూరు సిఐ గజేంద్రకుమార్,యస్.ఐ.శ్రీనివాస్ తెలిపారు.

# దుష్టపాలన పోవాలి : చంద్రబాబు

సింహాచలం, డిసెంబర్ 3,ప్రభాతవార్త :

మాజి ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదివారము శ్రీ వరహాలక్ష్మినృసింహస్వామి వారిని సతీసమేతంగా దర్శించుకోన్నారు.ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ట్రస్టుబోర్డు చైర్మన్ పూసపాటి అశోక్‌గజపతిరాజు, ఈ.ఓ శ్రీనివాసమూర్తి స్వాగతం పలికారు. నాదస్వర వాయిద్యాలు ,వేదపండితులు మంత్రోచ్ఛరణల నడుమ ధ్వజస్థంభం నుంచి పూర్ణ కలశకు నమస్కారం చేసుకోని చంద్రబాబునాయుడు దంపతుల ఆలయంలోకి ప్రవేశించారు.కప్పస్థంబం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం అర్చకులు చంద్రబాబు దంపతుల పేరున అష్టోత్తర శతనామర్చన చేశారు. శిరస్సుకు పట్టు వస్త్రంతో పరివేష్టం చుట్టారు. గోదాదేవి సన్నిధిలో మంగళహారతలు ఇచ్చారు. అనంతరం పండితులు అర్చకులు వేదాశీర్వాదం చేసి స్వామివారిని చిత్రపటం ,ప్రసాదాలను అందజేశారు. అనంతరం విలేఖరులతో మాట్లడుతూ ముందుగా వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకుని ,శనివారము దుర్గమ్మను దర్శించుకోని ధర్మసంస్థాపన ,న్యాయ పరిరక్షణ జరగాలి. అమ్మవారిని కోరుకున్నాను అని, ఆదివారము వరహాలక్ష్మినృసింహాస్వామివారిని దర్శించుకుని దృష్టపాలన పోవాలి అని, ప్రజలు ఇబ్బందులు తోలగాలి అని, ప్రజాసేవ చేయడానికి నాకు శక్తి ఇవ్వమని కోరుకున్నానని అన్నారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, మాజీమంత్రి అయ్యన్న పాత్రుడు ,శైలజానాథ్ ,కళావెంకటరావు, పతివాడ.నారాయణస్వామి ,బండారు సత్యనారాయణ, ప్రదిప్ చంద్రదేవ్, 98వార్డు కార్పోరేటర్ పి.వి.నరసింహం ,విశాఖపార్లమెంటరి ప్రధాన కార్యదర్శి పాశర్ల.ప్రసాద్ ,కోరాడ.రాజుబాబు .స్థానిక నాయకులు, తదతరులు పాల్గొన్నారు.

# ఊళ్లో పెళ్లికి ... కుక్కల హడావుడి అంటే టిడిపిదే

7వ పేజీ తరువాయి..

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తెలంగాణ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలిచారు. వీళ్ళ సామాజిక వర్గం బలంగాఉంది చెప్పుకునే కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి స్థానాలను కూడా బిఆర్ఎస్ పార్టీ దక్కించుకుందని , మరి కాంగ్రెస్,బిజెపిలకు వీళ్ళ వల్ల ఒరిగిందేమిటని ఆయన ప్రశ్నించారు.

**-పురంధేశ్వరి ఎక్కడ పోటీచేస్తారో చెప్పగలరా?**

ఎపిలో ఎన్నికలు ఎంతో దూరం లేవని పురంధేశ్వరి ఎక్కడ పోటీచేస్తారా? చేయరా? చేస్తే ఏ నియోజకవర్గమో చెప్పగలరా అని ప్రశ్నించారు. ఆమె వద్ద జవాబు లేదని అన్నారు. టిడిపితో పొత్తు కుదిరితే మీ బావ పార్టీ టిడిపి విడిచిపెట్టే ఏదో ఒక స్థానం లో మీరు పోటీ చేస్తుండొచ్చు... కానీ...తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన చంద్రబాబు కలిసి పోటీచేద్దామన్నా మీ బిజెపి అధిష్టానం ఒప్పుకుంటుందా? అని ఆమెను ప్రశ్నించారు.

**-అధర్మమే ఆయుధంగా చంద్రబాబు ప్రయాణం**

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అధర్మమే ఆయుధంగా 40 ఏళ్ళు రాజకీయం చేసి ఇప్పుడు ధర్మాన్ని కాపాడమని దేవుడిని కోరుకోవడం ఏంటి అని ప్రశ్నించారు. టిడిపి అధినేత రాష్ట్రంలోని దేవాలయాలు తిరుగుతూ రాజకీయంగా చేసిన విమ్మలపై తన దైన శైలిలో స్పందించారు. తన పరిపాలన కాలంలోచంద్రబాబు ఆరు లక్షల కోట్లు వెనకేసుకొస్తున్నారని అన్నారు. ఇసుక నుంచి తైలం తీసినట్టు మీరు దోచుకుని వ్యవస్థ ఏదైనా మిగిలిందా? జైలుకెళ్ళి వచ్చాకా ధర్మం గుర్తుకొచ్చిందా? అని అన్నారు.

# అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

జగదాంబ,డిసెంబర్ 3,ప్రభాతవార్త

జిల్లా అధికార యంత్రాంగం రెవెన్యూ డివిజనల్అధికారి హుస్సేన్ సాహెబ్ అధ్యక్షతన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం,రెవెన్యూ, పోలీసు, విద్యాశాఖ వార్డు సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులతో సమీక్ష సమావేశం జరిగింది. ముందుగా బాల్యవివాహాలు నిలుపుదలలో ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు పాత్రపై రూపిందించిన గోడ పత్రికు ఆవిష్కరించారు.అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్‌సాహెబ్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్‌రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని జిల్లాలో బాల్య వివాహాలు నిలుపుదలకు విశేష ప్రణాళికలతో అడుగులు వేస్తుందన్నారు. దీనిలో భాగంగా ఎపిఎస్సిపిసిఆర్ ఆదేశాలు, ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయపరిచే క్రమంలో ఈ సమీక్షను చేపట్టామని బాల్యవివాహరహిత జిల్లాగా విశాఖను తీర్చిదిద్దుతామన్నారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు డా.గొండు సీతారాం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జిఒనెంబర్ 31,39లను అనుసరించి రాష్ట్రంలోని అన్ని సచివాలయాల మహిళా సంరక్షణ కార్యదర్శులకు శక్తివంతమైన అస్త్రాలను అందించిం దన్నారు.ఐసిడిఎస్ ప్రొజెక్ట్‌డైరెక్టర్ డి.వెంకటేశ్వరి మాట్లాడుతూ జిల్లాలో అంగన్‌వాడీ హెల్పర్ మొదలుకుని జిల్లాలోని మరిన్ని ప్రభుత్వ వాఖల సిబ్బంది, అధికారులను మమేకపరుస్తూ ఎక్కడా బాల్యవివాహాలు జరగకుండా అన్ని సచివాలయాల సిబ్బందికి అవగాహనా కార్యక్రమాలు చేపట్టి చట్టాన్ని సమర్థవంతంగా అమలుచేస్తామన్నారు.

# ఎపిని జాతీయ, ప్రపంచ అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యం

జగదాంబ, డిసెంబర్ 3, ప్రభాతవార్త

ఉద్యోగానికి సిద్ధంగా ఉన్న యువతను ప్రోత్సహించడానికి ఎపి స్కిల్ క్యాస్కేడింగ్ ఎకోసిష్టమ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కో ఆపరేషన్ (ఎపిఎస్ఎస్డీసి)తో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తుంది. మానవ అవసరాలను తీర్చడానికి, ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా మార్చడానికి అడుగులు పడుతున్నాయి.రాబోయే పదిహేనేళ్ళలో రాష్ట్రంలోని 20 మిలియన్లకు పైగా ప్రజలను లక్ష్యంగా చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. రాష్ట్రంలో 26 నైపుణ్యకళాశాలలు 192 హబ్‌లు, 55 ఎరిశ్రమలు ఉన్నాయన్నారు. వీరినిర్థిష్ట అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇచ్చేందుకు 'స్కిల్‌స్పోక్స్'గా ఎపిఎస్ఎస్టీడితో చేతులు కలిపాయి.నైపుణ్యఅభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ, ప్రపంచఅగ్రగామిగా నిలపడమే దీని లక్ష్యం. స్కిల్ ఇంటర్నేషనల్ చొరవలో భాగంగా ఎపిఎస్ఎస్డీసి విదేశాలలో నైపుణ్యం కలిగిన యువతకు అవకాశాలను కల్పిస్తుంది.ఎపి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖపట్నంలో పలు కార్యక్రమాలను ప్రారంభించనున్నారు.

# ఆకట్టుకున్న 'వినోదాల విందు' లఘునాటికలు

జగదాంబ, డిసెంబర్ 3, ప్రభాతవార్త



ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ నిర్వహించే ప్రతినెలా మొదటి ఆదివారం పౌరగ్రంథాలయంలో సాయంత్రం నవ్వుకుందాం రండి 'వినోదాల విందు' కార్యక్రమం జరిగింది. ముందుగా దుర్గాప్రసాద్ ప్రవచన కామెడీ జరిగింది.ఈ కార్యక్రమానికిఅతిధులుగా దాడిసత్యనారాయణ, శివప్రసాద్, నండూరి రామకృష్ణ తిలక్ పట్నాయక్, మల్యాద్రి,సన్‌మూర్తి,బాదంగీరుసాయి హాజరై నటీనటులను సత్కరించారు. ఇందులో భా గంగా లఘునాటికలను ప్రదర్శించారు. పాల్గొన్న కళాకారులు యం.వి.సుబ్రహ్మణ్యం, జబర్దస్త్ ప్రకాష్, దేవిడ్‌రాజ్,రాణి, శివజ్యోతి, రావిగోపీకృష్ణ,గోపి నాయుడు,నేహ,సీత తదితరులుపాల్గొని మంచి లఘు నాటికలతో ప్రేక్షకులను ఆనందపరిచారు.ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ కామెడీ జీవి తానికి కావాల్సిందని, దీనికి ఆదరణ ఎల్లప్పుడూ ఉంటుందని ప్రశంసించి కార్యనిర్వాహకులను అభినం దించారు.

# మైచాంగ్ తుఫాను కారణంగా పలు రైళ్ళు రద్దు

జగదాంబ,డిసెంబర్ 3,ప్రభాతవార్త

మైచాంగ్ తుఫాను కోస్తా ఆంధ్ర ప్రదేశ్‌ను తాకుతున్న దృష్ట్యా ప్రయాణికుల భద్రతకోసం ఈస్ట్‌కోస్ట్ రైల్వేలోని వాల్తేరు డివిజన్ పరిధిలోని కిందిరైళ్లు ఉద్భవించడం, ముగించడం , వెళ్ళడం రద్దుచేయబడ్డాయని వాల్తేరు రైల్వేడివిజన్ అధికారులు తెలిపారు. 1.రైలు నెంబర్ 06073 ఎంజిఆర్ చెన్నై సెంట్రల్-భువనేశ్వర్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్, 4.12.2023న ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ నుండి బయలుదేరుతుంది. 2.రైలు నెం.06074భువనేశ్వర్‌ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ 5.12.2023న భువనేశ్వర్ నుండి బయల్దేరుతుందని సీనియర్ డివిజనల్ కమ్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి తెలిపారు.

# ఓట్లను అక్రమంగా తొలగించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన సూత్రదారుడు

**- తెలుగుదేశం అధినేత చంద్రబాబుతో తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**

విశాఖసిటీ ,డిసెంబర్ 3, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన రాబోయే జన్మదినం అంటే 21వ తేదీన జైలులో జరుపుకుంటారని ఆదివారం మధ్యాహ్నం విశాఖపట్నం విమానాశ్రయంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఎందుకంటే రాష్ట్రంలో ఓట్లను అక్రమంగా వలంటీర్ల సాయంతో తొలగించిన ముఖ్యమంత్రి ప్రధాన సూత్రదారుడని రామ్ ఆరోపించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎన్నికలలో ఓడిపోతానని భయం పట్టుకుందన్నారు. ఈ నేపధ్యంలో ఎవరైతే పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారో వారిని వాలంటీర్ల సాయంతో గుర్తించి వారి ఓట్లను తొలగించాన్నారు. ఈ దుస్థితి ఒక్క విశాఖపట్నంఒనే లేదని రాష్ట్రంలోని అన్ని జిల్లాలో జరగాయని రామ్ తెలిపారు. ప్రజలను మోసానికి ద్రోహానికి గురిచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పై సెక్షన్ 124ఎ,409 ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపించాల్సిన పరిస్థితి ఏర్పాడిందన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వానికి రాజ్యాంగం , న్యాయస్థానాలపై గౌరవం లేదు ఇదిలా ఉండగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజ్యాంగం అన్నా, న్యాయస్థానాలు అన్నా ఏ మాత్రం గౌరవం లేదని ఆరోపించారు. ఒక వైపు విశాఖలో రాజధాని తరలింపు కార్యకలాపాలు చేపట్టవద్దని న్యాయస్థానం స్పష్ట చేసినా వైఎస్ జగన్ భేఖాతరు చేశారన్నారు.

# సేఫ్టీ ఆడిట్ నిర్వహించిన డిఆర్‌ఎం






జగదాంబ, డిసెంబర్ 3,ప్రభాతవార్త

డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్, ఎడిఆర్ఎంలు, సీనియర్ అధికారులతో కలిసి కొత్తవలస-కిరండోల లైన్‌టిలోని శృంగవరపుకోట సమీపంలోని లెవల్ క్రాసింగ్ గేట్‌నెం.19/10 వద్దగేట్ ఆపరేషన్‌లలో వివిధ భద్రతా నియమాలను పాటించడం, గేట్‌మ్యాన్ యొక్క యోగ్యతను తనిఖీ చేయడంకోసం డివిజనల్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించారు. డిఆర్ఎం గేట్‌మ్యాన్‌తో సంభాషించారు. సరైన డాక్యుమెంటేషన్‌ని నిర్ధారించడానికి గేట్‌వద్ద ఉన్న అన్ని రిజిస్టర్‌లను తనిఖీ చేసారు. ఓవర్‌హెడ్ ఎక్విప్‌మెంట్ (ఒహెచ్ఇ), పాయింట్‌లు, క్రాసింగ్‌లు, ట్రాక్ సర్క్యూట్‌లు తదితర వాటికి సంబంధించిన వివిధ భద్రతా అంశాల సమ్మతిని తనిఖీ చేయడానికి శృంగవరపుకోట స్టేసన్ యార్డ్‌లో భద్రతా ఆడిట్‌కూడా నిర్వహించారు. సమ్మతిని తనిఖీ చేయడానికి కెకె లైన్‌లోని శృంగవరపుకోట స్టేషన్ యార్డులో యార్డ్ లే అవుట్, ట్రాక్‌లు మరియు సిగ్నల్‌లకు సంబంధించిన వివిధ భద్రతా అంశాలను డిఆర్ఎం తనిఖీ చేసారు. భద్రతా నియమాలపై వారి అవగాహనను అంచనా వేయడానికి స్టేషన్ సిబ్బందితో సంభాషించారు.భద్రతా పద్ధతుల్లో శిక్షణ పొందారని నిర్ధారించడానికి భద్రతా గాడ్జెట్లు , పరికరాల వినియోగం గురించి అడిగి తెల్సుకున్నారు. సేఫ్టీ ఆడిట్ యొక్క నినాదం లెవల్ క్రాసింగ్‌లు, స్టేషన్ యార్డులతో సహాపేర్కొన్న ప్రదేశాలలో భద్రతా ప్రోటోకాల్‌లు, నియమాలను శ్రద్ధగా అనుసరించడం , రైల్వే కార్యకలాపాలలో భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడం అని డిఆర్ఎం తెలిపారని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి తెలిపారు.

# తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ విజయదుందుభి

**- కూనవరంలో పార్టీ శ్రేణుల హర్షం - పలువురికి అభినందనలు**

కూనవరం, డిసెంబర్ 3, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల కూనవరం మండల కాంగ్రెస్ పార్టీ , సిపిఐ పార్టీలు వేరువేరుగా విజయోత్సవాలు నిర్వహించారు. కాంగ్రెస్ విజ యం సాధించడం పట్ల మండల కాం గ్రెస్ నాయకులు శ్రీమంతుల వెంకటరమణ, నందికొండ శ్రీను, ఎస్‌కె బాషా, ఇస్మాయిల్ తదితర కాంగ్రెస్ శ్రేణులు టపాసులు పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. అలాగే కొత్తగూడెం అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థి కోనంనేని సాంబశివరావు విజయం సాధించడం పట్ల మండల సిపిఐ నాయకులు ఎండి ప్రసాద్, లంబు శ్రీను, తదితర సిపిఐ శ్రేణులు హర్షం వ్యక్త ం చేశారు. భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన డాక్టర్ చల్లం వెంకట్రావు విజయం సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. మండల వైఎస్సార్‌సిపి నాయకులు అరవ వెంకట రామారావు, ఆలూరి కోటయ్యలు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

# అమ్మవారిని దర్శించుకున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి డా.నరసింగరావు దంపతులు



పాడేరు,డిసెంబర్3,ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవా రిని పాడేరు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు ఆదివారం అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దంపతులు పేరిట ఆలయప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాన్ని అందజేసారు.ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దంప తులకు ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహచలంనాయుడు స్వాగతం పలికారు.ఈ సంద ర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు తయారు చేస్తున్న అన్న ప్రసాదాన్ని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పరిశీలించారు.వంటశాలను పరిశీలించి భక్తులకు అసౌకర్యాలు కలగకుండా కమిటీ ఏర్పాట్లు చేస్తుండాలన్నారు.అమ్మవారి దర్శానానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించేలా చర్యలు తీసుకో వాలన్నారు.ఈకార్యక్రమంలో ప్రసాదం కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు,ఉప్పల వెంకటరత్నం, శివరాత్రి శ్రీనివాస్‌కుమార్,సిద్దినాతి కొండలరావు,కారం దేముడు,ముకుందరావు పాల్గొన్నారు.

# గుజరాత్ జెయింట్స్ సదరన్ సూపర్ స్టార్స్‌పై విజయం




విశాఖసిటీ డిసెంబర్ 3, ప్రభాతవార్త

రెండో ఇన్నింగ్స్‌లో అభిషేక్ ఝున్‌జాన్‌వాలా అద్భుతంగా కొట్టడంతో గురాతక్ష జెయింట్స్ సదరన్ సూపర్ స్టార్స్ పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో క్రమశిక్షణతో కూడిన బౌలింగ్‌తో పాటు అభిషేక్ జాన్‌అన్‌వాలా 49 బంతుల్లో 81 పరుగులు చేయడంతో గుజరాత్ జెయింట్స్ సదరన్ సూపర్‌స్టార్స్‌పై ఎనిమిది బంతులు మిగిలి ఉండగానే 5 వికెట్లు తేడాలో గెలుపుపొందింది. విశాఖపట్నంలోని రాజేశరరెడ్డి ఏసీఏ వీడీసీఏ క్రికెట్ స్టేడియం ఈ విజయంతో గుజరాత జెయింట్స్ ఐదు స్థానంలో ఉన్నారు. టోర్నమెంట్ తదుపరి రౌండ్‌లో మొదటి నాలుగు జట్లు, గుజరాత్ జెయింట్స్ , మణిపాల్ టైగర్స్, అర్బన్‌రైజర్స్ హైదరాబాద్, ఇండియా క్యాపిటల్ ఇప్పటికే తమ స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాయని ఇది ధృవీకరించింది. రేసు మణిపాల్ టైగర్‌స అర్బన్ రైజర్స్ హైదరాబాద్‌ల మధ్య జరిగే చివరి లీగ్ మ్యాచ్ తర్వాత క్వాలిఫైయర్ 1, ఎలిమినేటర్ కోసం ఫిక్చర్ ప్రకటించబడుతుంది.

# కిండంగి పోలింగ్ బూత్ పరిశీలన

పాడేరు,డిసెంబర్3,ప్రభాతవార్త:

పాడేరు మండలం కిండంగి పోలింగ్ బూత్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు ఆదివారం పరిశీలించారు.కిండంగి పోలింగ్‌బూత్‌లో పురుష ఓటర్లు, మహిళా ఓటర్లు ఎంతమంది ఉన్నారో అలాగే మరణించి వారి సంఖ్య తదితర వాటిని బొర్రా నాగరాజు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బిఎల్‌ఒలు కె.పద్మ,అజిత్‌కుమార్ తో చిర్చంచి ఓటర్లు వివరాలను అడిగితెలుసుకున్నారు.



## బాబు ష్యూరిటీ... భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం



పీఎం పాలెం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని భీమిలి నియోజకవర్గ ఇంచార్జి కోరాడ రాజబాబు ఆదేశాల మేరకు 7వ వార్డ్ కార్పొరేటర్ పిల్లా మంగమ్మ ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గం, పరిధిలో 7వ వార్డ్ వాంబేకాలనీలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో 7వ వార్డు అధ్యక్షులు పిల్లా నరసింగరావు యూనిట్‌లో నాగోతి సూర్యప్రకాష్ యూనిట్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ, జె.పి రాజు ఐటిడిపి ప్రధాన కార్యదర్శి భీమిలి నియోజకవర్గం, 291 బూత్ ఇంచార్జ నాగేశ్వర రావు, 284 బూత్ ఇంచార్జి లావణ్య, 292 బూత్ ఇంచార్జి భవానీ, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## 4 నుండి వాలంటీర్ల శిక్షణ తరగతులు

హుకుంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 4 నుండి 9 వరకు నిర్వహించబడుతున్న సచివాలయల సిబ్బందితో పాటు వాలంటీర్ల శిక్షణ తరగతులకు మండలంలోని 26 గ్రామ సచివాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది, వాలంటీర్లు విధిగా హాజరుకావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం స్థానిక విలేకరులకు ప్రకటన ద్వారా తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరం, శిశు సంక్షేమ శాఖ, వెలుగు కార్యాలయలు ఉన్న ఈ మూడు సమావేశ మందిరంలో నిర్వహించనున్న శిక్షణ తరగతుల్లోని ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఒక బ్యాచ్ మధ్యాహ్నం రెండు నుండి సాయంత్రం 5 వరకు ఒక బ్యాచ్ రోజుకు రెండు బ్యాచులు చొప్పున ఈనెల 4నుండి 9 వరకు జరిగే ఈ ఆరు రోజులు జరిగే శిక్షణ తరగతుల్లో హాజరయ్యే సచివాలయాల సిబ్బందికి, వాలంటీర్లకు భోజన సౌకర్యాలు ఉంటాయని ఆయన పేర్కొ న్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించనున్న ఈ శిక్షణ తరగతుల్లో ఆయా పంచాయితీల్లో గల సచివాలయాల సిబ్బంది వాలంటీర్లు తూచా తప్పకుండా విధిగా హాజరై శిక్షణ తరగతులను విజయ వంతం చేయాలని ఆయన కోరారు. నాలుగు నుంచి తొమ్మిది వరకు జరగనున్న శిక్షణ తరగతులకు సంబంధించి పంచాయితీల సిబ్బందికి సమాచార నోటీసులను అందజేసినట్లు తెలిపారు.

## తెదేపా టికెట్ ఇస్తే గెలిచి చూపిస్తా : ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు అబ్రహం



హుకుంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త

అరకు నియోజకవర్గంలో తెదేపా పార్టీ తనకు టికెట్ ఇస్తే గెలిసి చూపిస్తా నని ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం పేర్కొన్నారు. మండలంలో మఠం పంచాయతీ మత్స్యగుండంలో అరకు నియోజకవర్గ తెదేపా నాయకులతో వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంతకు మందు పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు నియోజకవర్గంలో తనకు టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలిచి చూపిస్తానని టికెట్ రానీ పక్షంలో నైనా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. గతంలో తన తండ్రి మృతి చెందనప్పటి నుంచి పార్టీ కోసం పని చేస్తున్నానని ఎన్నో సేవ కార్యక్రమాలు చేశానని తెలిపారు. తెదేపా అధిస్తానం 2024లో తెదేపా తరుపున పార్టీ టికెట్ ఇస్తామని తండ్రి మృతి చెందిన అనంతరం హామీ ఇచ్చారని దానిని నిలబెట్టాలని కోరారు. అరకు నియోజకవర్గంలో తాను చేసిన సేవ కార్యక్రమాలకు ప్రజలు ఎమ్మెల్యే పోటీ ఉండాలని కోరుతున్నారని వారి అభిమానాన్ని కాపాడుకుంటారని తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గంలో కూలాల పేర్లు చెప్పుకోని టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారని ఆవిధంగా చూస్తే తనకు తన కూలం నుంచే కాకుండ ఇతర కూలాల నుంచి భారీ ఓటర్లు ఉన్నారని గుర్తు చేశారు. తెదేపా పార్టీలో గతం నుంచి ఉన్నావారికి టికెట్లు ఇవ్వాలని పార్టీలు మారే వారికి ఇస్తే ప్రజలు సహించరని తెలిపారు. ఏదైన పార్టీ నుంచి టికెట్ వచ్చిన రాకపోయిన ఎమ్మెల్యే పోటీలో ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు సూర్యకాంతం, నాయకులు కామేశ్వరరావు, స్వామి, వెంకట్, కే సుబ్బారావు, టి సుబ్బారావు, ఏం స్వామి, అరకు నియోజకవర్గ ఆరు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం



నర్సీపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకు ఇష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రంథాలయాధికారిణి దమయంతి ఆధ్వర్యంలో పిల్లలకు మాస్ రీడింగ్సు నిర్వహించి కథల పుస్తకాలు ఒక్కొక్కరి చేత చదివించారు. అనంతరం ఆమె గ్రంథాలయాల వల్ల కలిగే ఉపయోగాలను పిల్లలకు వివరించారు. ప్రతివారం నిర్వహిస్తున్న చిల్డ్రన్స్ క్లబ్ కార్యక్రమం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

## వివిధ ప్రతిభావంతులకు రూ.11 లక్షల రుణాలు మంజూరు



నర్సీపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా నర్సీపట్నం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ఆదివారం ప్రతిభావంతుల సంఘాల సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్బీఐ, ఏడిబి బ్రాంచ్ ఉద్యోగులు ప్రతిభావంతుల సంఘాలకు బ్యాంకు లింకేజీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఆఫీసర్ రమా మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం మూడు ప్రతిభావంతుల గ్రూపులకు రూ.11 లక్షలు అందజేసిందన్నారు.

## ఆంధ్రాలో రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే లోకేష్ యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి

### మండల టిడిపి అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు



మునగపాక, డిసెంబర్ 3 ప్రభాతవార్త

రానున్న 2024 ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరవేయడం ఖాయమని మండల టిడిపి అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం ఆదివారం ఏర్పాటు చేసిన మందు స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఇంటికి సాగనంపి రానున్న ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. దీనికి నిదర్శనం పక్కన తెలంగాణ రాష్ట్రంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వానికి ఇంటికి సాగనంపడమేనని ఆయన అన్నారు. మిత్రపక్షమైన జనసేన, తెలుగుదేశం ప్రభుత్వ కార్యకర్త నుండి నాయకుల వరకు శ్రమించి పనిచేస్తే 175 స్థానాలకు 175 క్లీన్ స్విప్ చేయడం ఖాయమని ఆయన జోశ్యం చెప్పారు. దీనితో పాటుగా లోకేష్ యువగళం పాదయాత్ర 8,9 తేదీలలో ఉంటుందని మండలంలోని టిడిపి, జనసేన కార్యకర్తలు నాయకులు హాజరై యువగళం పాదయాత్రను విజయ వంతం చేయాలని కోరారు. రాష్ట్ర బీసీసీ ప్రధాన కార్యదర్శి భీమర శెట్టి శ్రీనివాసరావు, యలమంచిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం, క్లస్టర్ ఇంచార్జ మొల్లేటి సత్యనారాయణ,కడియం అనురాధ, కొర్రపాటి వీర రాజశేఖర్,మళ్ళ రాజేష్,జనసేన నాయకులు ఆడారి శ్రీకాంత్, దొక్కా నాగభూషణం, ఉలింగల గోవింద్, ఆడారి జనార్దన్, శరగడం యోగి నాగేశ్వరరావు, మొల్లేటి నారాయణరావు, ఉస్తేల్ నాయుడు,సూరిశెట్టి శివాజీ, బొడ్డేడ వెంకటరమణ, పాలిపిని అప్పారావు,మొల్లి వెంక నాయుడు,జెర్రిపోతుల మహాలక్ష్మి నాయుడు, పొలమరశెట్టి మురళి, పోలమరశెట్టి నాగు,కాండ్రేగుల నూకప్పారావు,ఇందల రమణబాబు,ఆడారి అబ్బాయి నాయుడు,బొడ్డేడ ప్రసాద్,దాడి అప్పలనాయుడు టీడీపీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## 13న హుకుంపేటలో సామాజిక సాధికార బస్సుయాత్ర

### విజయవంతం చేయాలని కోరిన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



అరకులోయ, డిసెంబర్ 3, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే హుకుంపేట మండల కేంద్రంలో ఈనెల 12న జరగాల్సిన సామాజిక సాధికారిక బస్సుయాత్ర ఒకరోజు వాయిదా పడిందని, 13వ తేదీన జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ కోరారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ హుకుంపేట మండల కేంద్రంలో ఈనెల 13వ తేదీన జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన జడ్పిటీసిలు, ఎంపీపీలు, ఎంపిటిసిలు, సర్పంచులు, సీనియర్ నాయకులు, కన్వీనర్లు జగన్మోహన్ రెడ్డి అభిమానులు, పార్టీ నాయకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబును సింహాచలం లో కలసి శుభాకాంక్షలు తెలిపిన 51 వార్డు టీడీపి సీనియర్ లీడర్ సనపల కీర్తి, మహిళా నాయకురాలు. బి.లలిత తదితరులు పాల్గొన్నారు. (మాధవధార, ప్రభాతవార్త)

## విశాఖ ఉక్కు నిర్మాణంకోసం 23వేల ఎకరాలు

### భూమి త్యాగం చేసిన నిర్వాసితుల మహా నాయకుడు పులి భూలోకరెడ్డి : ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



గాజువాక, డిసెంబర్ 3,ప్రభాతవార్త

విశాఖ ఉక్కు నిర్మాణంకోసం 64గ్రామాలకు చెందిన 23వేల ఎకరాలు భూమిని త్యాగం చేసిన నిర్వాసితుల మహానాయకుడు స్వర్గీయ పులి భూలోకరెడ్డి అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అని అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ నిర్వాసితుల నాయకుడు కీర్తిశేషులు పులి భూలోక రెడ్డి 16వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. దివంగత నేత కుటంబ సభ్యులు పులి రమణారెడ్డి, లక్ష్మీబాయి అద్వైర్యంలో ఆదివారం పెదగంట్యాడలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక మాజీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే తిప్పల గురు మూర్తి రెడ్డిలు పాల్గొని స్వర్గీయ భూలోక రెడ్డి చిత్ర పటాలకు, విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ అగనంపూడి, వడ్లపూడి, పెదగంట్యాడ, గంగవరం ప్రాంతాల్లో అన్యాయం జరిగిన నిర్వాసితులందరికీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మ్యారేజ్ మేజర్ సన్ ఆర్ కార్డులు కల్పించి శాశ్వత ఉపాధి కల్పించిన మహనీయుడు భూలోక రెడ్డి అని అటువంటి మహనీయుని స్మరించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పేదవారికి వస్త్ర దాన కార్యక్రమం చేయడం జరిగింది. గాజువాక వైసిపి ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, 75వ వార్డు కార్పొరేటర్ లక్ష్మీబాయి, 64వ వార్డ్ కార్పొరేటర్ దల్లి గోవింద్ రెడ్డి, స్టీల్‌ప్లాంట్ కార్మిక సంఘ నాయకులు, స్థానిక పెద్దలు ప్రజలు అనేకమంది పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## మంచి నీరు సరఫరా పైపు లైన్ నిర్మాణంనకు శంకుస్థాపన



గాజువాక, డిసెంబర్3,ప్రభాతవార్త

జీవీఎంసీ 67వ వార్డ్‌లో మంచి నీరు సరఫరా పైపులైన్ నిర్మాణంనకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి విచ్చేసి రూ.20 లక్షలతో కొత్త పైపులైనుకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ పాత పైపులైను పాడయినందువలన మంచినీటికి ఇబ్బంది కలుగుతుందని ప్రజలకు అసౌకర్యం కలగకుండా కొత్త పైపులు లైన్ వేసి మంచినీరు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్పర్సన్ పల్లా చిన్న తల్లి, వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాకలో కెఎన్ఆర్ ఆధ్వర్యంలో బీజేపి విజయోత్సవ ర్యాలీ



గాజువాక, డిసెంబర్ 3,ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలులో భాగంగా మూడు రాష్టాల లో విజయం సాధించిన సందర్భంగా గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యం లో ఆదివారం పాతగాజువాక జంక్షన్‌లో విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కర్ణం రెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ అభివృద్ధి లో భాగంగా మూడు రాష్టాలలో విజయం సాధించామని అభివృద్ధికి పెద్ద పీట వేసిన ప్రజలకు ధన్యవాదాలు అన్నారు. అలాగే తెలంగాణలో ఆరు శాతంగా ఉన్న ఓటు బ్యాంకు ను 19 శాతనికి మల్లించుకున్నాము అన్నారు. నాలుగు సీట్లు నుండి ఎనిమి సీట్లు గెలిచామని అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో కూడా బీజేపీ విజయం సాధించిందని ఇందుకు నిదర్శనం దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన అభివృద్దే కారణం అన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రాలో కూడ బీజేపి కూటమి విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ సోంబాబు, జిల్లా కార్యదర్శి బోండా యల్లాజీ, రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు రోహిణి, సీనియర్ నాయకులు బాట శ్రీను, మండల అధ్యక్షులు గుటూరు శంకరావు, కిలాని ముసలయ్య, కానూరు అప్పలరాజు, నాగేశ్వరావు, పేర్ల అప్పారావు, కోసూరు తాతరావు, భువనేశ్వరి, వరలక్ష్మి, రంజిత్, కృష్ణంరాజు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉద్యోగాలు కల్పించాలి



ములగాడ. డిసెంబర్ 3,ప్రభాతవార్త

దివ్యాంగులకు ఇచ్చిన రిజర్వేషన్‌ను అమలు చేయాలని, వారికి ఉద్యోగాలను ప్రభుత్వాలు కల్పించాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం ప్రకాష్ నగర్‌లోని విఘ్నేశ్వర వెంకట సాయి దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ దివ్యాంగుల విద్యకు, వైద్యానికి, ఉపాధికి ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కుమార్ మాట్లాడుతూ వికలాంగులకు పెన్షన్ అందాలని, సాంకేతిక లోపాల పేరుతో పెన్షన్లను ఆపకూడదని అన్నారు. వెంకట రవి, ఎస్.శ్రీనివాసరావు జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవి, కొండబాబు, కుమారి అంజలి, వెంకటరమణ తదితరులు పాల్గొని మాట్లాడారు. అనారోగ్యంతో బాధపడుతున్న సంఘ సభ్యుడి సతీమణి కృష్ణవేణికి నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. అలాగే దివ్యాంగురాలైన బి.వెంకటలక్ష్మిని అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కార్యక్రమంలో సన్మానించారు. దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావును కలిసిన షిప్‌యార్డ్ గుర్తింపు యూనియన్ నాయకులు



ములగాడ, డిసెంబర్ 3,ప్రభాతవార్త

హిందూస్తాన్ షిప్ యార్డ్ గుర్తింపు యూనియన్ (ఐఎన్‌టీయూసి) నాయకులు స్థానిక 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావును ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు ఐఎన్‌టీయూసి నాయకులను అభినందిస్తూ యూనియన్‌కి ఎప్పుడు తన సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. నాగేశ్వరరావును కలిసిన వారిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్మూర్తి, గణేష్, వెంకటరమణ, అప్పలకొండ, కర్రయ్య, సురేష్, నూకరాజు,కృష్ణ, రమణ, అప్పారావు, వెంకటరావు, రాజా పాల్గొన్నారు.


## గౌరీ పరమేశ్వరుల సారీ ఊరేగింపు



గాజువాక, డిసెంబర్ 3,ప్రభాతవార్త

జీవీఎంసీ 40వ వార్డు పరిధి ఏకేసి కాలనీలో గౌరీ పరమేశ్వర మహోత్సవంలో భాగంగా ఆదివారం గౌరీ సేవ సంఘం ఆధ్వర్యంలో సారి ఊరేగింపు, అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, గౌరి సేవా సంఘం గౌర అధ్యక్షులు బుద్ధ సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా ఏకేసి కాలనీలో గౌరీ పరమేశ్వర మహోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించబడుతున్నాయని ఈ కార్తీకమాసం పురస్కరించుకొని ఈ నెల 9వ తేదీ వరకు అతి పవిత్రముగా స్థానిక గౌరీ పుత్రులతో పాటు స్థానికులు అందరూ కలిసి భక్తి శ్రద్ధలతో గౌరీ పరమేశ్వరుని కొలుస్తామని అందులో భాగంగానే సుమారు మూడు వేల మంది అన్న ప్రసాదం స్వీకరించారని, సోమవారం సాయంత్రం 6గంటలకు దీపారాధన నిర్వహిస్తున్నమని తెలిపారు. 9వ తేదీ శనివారం సాయంత్రం 6గంటల నుండి గౌరీ పరమేశ్వరుల అనుపు మహోత్సవాలు జరగనున్నాయని కభక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గౌరీ సంఘ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోమన్ క్యాథలిక్ చర్చి ఆరాధనలో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



అరకులోయ, డిసెంబర్ 3, ప్రభాతవార్త

సర్వ మతాల సమ్మేళనానికి ప్రోత్సహించే అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అరుకు నియోజకవర్గ కేంద్రం (ఎండపల్లివలస) రోమన్ క్యాథలిక్ క్రీస్తు రాజు దేవాలయం యందు జరిగిన ఆదివారపు ఆరాధనకు హాజరయ్యారు. ఆరాధన ముగింపు వరకు సన్నిధానంలో సంఘస్తులతో పాటు ఏకీభవించిన ఎమ్మెల్యే అరుకు నియోజకవర్గ ప్రజల ఆయురారోగ్యాల కోసం సంఘ కాపరి రెవషా జేసుదాస్ మైచర్ల కి ప్రార్ధన కోరారు. ఈ మేరకు సంఘ కాపరి (పాస్టర్), క్రీస్తు రాజు దేవాలయం సంఘస్తులందరూ నియోజకవర్గ ప్రజల కోసం ప్రార్థించి దీవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు బోధనలు సమాజానికి దిక్సూచి, ప్రతీ ఒక్కరు ఇతరుల పట్ల జాలి, దయ, ప్రేమ కలిగి ఉండాలన్నదే క్రీస్తు బోధనల సారాంశమన్నారు. ఆశీర్వాద ప్రార్థన అనంతరం సంఘ కాపరి మరియు సంఘ పెద్దలు కలిసి దుస్సాలువతో అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ను ఘనంగా సన్మానించారు.

## ఓటర్ నమోదు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

మాడుగుల, డిసెంబర్ 3, ప్రభాతవార్త

రెండు రోజులుగా జరుగుతున్న నూతన ఓటర్ ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని ఆదివారం మాడుగుల నియోజవర్గంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి సందర్శించి పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేస్తూ 18సం.ల నిండిన యువతి,యువకులు అందర్నీ నూతన ఓటర్లుగా చేర్పించేందుకు కృషి చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా రెండు రోజులుగా జరిగిన ఓటరు నమోదు మార్పులు చేర్పులు వివరాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీవీరత్నం,ఉప తహసిల్దార్ పి సత్యనారాయణ, ఎన్నికల సహాయకులు పూర్ణయ్య పాల్గొన్నారు

## సహకార సంఘాలకు ఆదాయ పన్ను మినహాయింపునకు కృషి చేస్తా

### ఎంపీ బీశెట్టి వెంకట సత్యవతి



మునగపాక, డిసెంబర్ 3 ప్రభాతవార్త

సహకార సంఘాలకు ఆదాయ పన్ను మినహాయింపునకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ బీశెట్టి వెంకట సత్యవతి హామీ ఇచ్చారు. 2017-18 నుంచి చేసిన వ్యాపార లావాదేవీలపై ఆదాయపన్ను కట్టాలని సహకార సంఘాలకు వచ్చిన నోటీసుల జారీ నేపథ్యంలో ఆందోళన చెందిన సహకార సంఘాల సిబ్బంది, అధ్యక్షులు, యూనియన్ సభ్యులు ఆదివారం డీసీసీబీ సీఈఓ డివిఎస్ వర్మ ఆధ్వర్యంలో ఎంపీ ని కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి సమస్యకు పరిష్కారం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా యూనియన్ అధ్యక్షులు పి.నాగభూషణం, అసోసియేట్ అధ్యక్షులు మళ్ల స్వామి, జనరల్ సెక్రెటరీ ఆర్. శివరామకృష్ణ,జిల్లా ట్రెజరర్ ఓఎన్ ఈశ్వరరావు,రాష్ట్ర యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఆర్. వెంకటరావు పాల్గొన్నారు.

## సిహెచ్ డబ్ల్యుల రిలే నిరాహార దీక్ష తాత్కాలిక విరమణ

### 8వ తేదీన ఐటీడీఏ ముట్టడికి పిలుపు



పాడేరు,డిసెంబర్3,ప్రభాతవార్త

నవంబర్ నెల 24వ తారీఖు నుంచి నేటి వరకు సిహెచ్ డబల్యులను ఆశ కార్యకర్తలుగా గుర్తిస్తూ ఆశలతో సమానంగా జీతాలు, యూనిఫామ్, మెడికల్ కిట్, మందులు వంటి సౌకర్యాలు కల్పించాలని. గత పది రోజులుగా ఐటిడిఏ ఎదురుగా రిలే నిరాహార దీక్షలు జరిగాయి. కానీ అధికారులు స్పందన నామ మాత్రంగానే వుంది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి శిబిరం వద్దకు వచ్చి ఉన్నతాధికారుల ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు కానీ, సమస్య పరిష్కారానికి భరోసా ఇవ్వలేదు అందుకు నిరసనగా దీక్షలు కొనసాగిస్తాం.. ప్రస్తుత తుఫాను కారణంగా ఆదివారం నుంచి 7వ తేది వరకు దీక్షలు తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు సిఐటియు జిల్లా కోశాధికారి మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి నాగరాజు పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారులు కనీసం సమస్య పరిష్కారానికి మార్గం చూపలేదని మండిపడ్డారు. పని చేయించుకునే ముందు ఇచ్చే జీతాల్లో వ్యత్యాసం కనీసం అధికారులకు పట్టదా అని అన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే డిసెంబర్ 8న ఐటిడిఏ ముట్టడికి సుమారు 700మంది సిహెచ్ డబ్ల్యులు వెనుకాడారని, ఆ దిశగా సిహెచ్‌డబ్ల్యులు అందరూ సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు సుందర్ రావు మాట్లాడుతూ అధికారులు ఈ 4 రోజుల్లో సమస్య పరిష్కారం దిశగా ఆలోచించకపోతే కచ్చితంగా ఎనిమిదో తారీకున ఐటీడీఏ ముట్టడించి తీవ్ర ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మన్ పడాల్ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు మంగమ్మ, కమ్యూనిటి హెల్త్ వర్కర్స్ పార్వతమ్మ, మోదకొండమ్మ, శేషు,లక్మి, లమ్మసింగి, లోతుగెడ్డ పిహెచ్‌సి కార్మికులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గిరిజన మంత్రి రాజన్న దొరకి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై వినతి



పాడేరు,డిసెంబర్3, ప్రభాతవార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర గిరిజన మంత్రి పీడిక రాజన్న దొరని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సమస్యలపై వినతి పత్రం ఆదివారం అందజేశారు. ఈ సమస్యలు పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించినట్టు సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ఉన్నతాధికారులకు చరవాణి ద్వారా వెంటనే విషయం తెలియజేశారు. డిఈఓ డిప్యూటీ డిఈఓ పోస్టులు వెంటనే పదోన్నతి కల్పించే విధంగా సంబంధిత అధికారులకు సిఫారసు చేయాలని, గిరిజన సంక్షేమ పాఠశాలలో పర్యవేక్షణ నిమిత్తం మండల విద్యాశాఖ అధికారి పోస్టులు మంజూరుకు ప్రభుత్వానికి సిఫారసు చేయాలనీ, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను కళాశాలలుగా ఉన్నతికరణ చేయాలని పలు సమస్యలు మంత్రికి దృష్టికి తీసుకు వెళ్లినట్టు వారు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి జీ శేషగిరిరావు, విశాఖ ఉమ్మడి జిల్లా (అల్లూరి సీతారామరాజు) జిల్లా అధ్యక్షులు కంబిడి నీలకంఠం, ప్రధాన కార్యదర్శి ఎం.శోభన్ బాబు, ఉపాధ్యక్షులు పి ఉపేంద్ర, ఎస్.రమణ, కోశాధికారులు ఎస్ సత్యనారాయణ, పి.జయకృష్ణ, అలాగే శ్రీకాకుళం విజయనగరం జిల్లా నాయకులు, ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ రావు, చిట్టయ్య, సుబ్బారావు, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల తొలగింపుకు డాక్యుమెంటేషన్ తప్పనిసరి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

### 18-19 సం.ల ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి

అనకాపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

ఓటర్ల తొలగింపుకు పక్కా డాక్యుమెంటేషన్ ఉంటేనే ఓటర్ల జాబితాలో తొలగింపు చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన జిల్లాలోని కే.కోటపాడు, దేవరాపల్లి, చీడికాడ, మాడుగుల మండల కేంద్రాలలో స్పెషల్ క్యాంపైన్ డే సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద జరుగుతున్న ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు, తొలగింపుల ప్రక్రియను తనిఖీ చేశారు. బిఎల్‌వో రిజిస్టర్‌లను పరిశీలించారు. గ్రామాలలో, ఓటు హక్కు పొందే 18-19సం.ల యువతీ యువకులను గుర్తించి వారి పేర్లను తప్పక నమోదు నమోదు చేయాలన్నారు. వేరొక చోటుకు నివాసం మార్చిన వారిని గురించి క్షుణ్ణంగా విచారించి, చనిపోయిన వారి విషయంలో పక్కాగా పంచనామా నిర్వహించి తొలగింపులు చేయాలన్నారు.ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే పై అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. బిఎల్ఓలు సమర్థవంతంగా పనిచేసే విధంగా పై అధికారులు వారికి దిశానిర్దేశం చేయాలన్నారు. పర్యటనలో మాడుగుల నియోజకవర్గ ఈఆర్వో తహశీల్దార్లు, డీటీలు తదితరులు పాల్గొన్నారు.

## ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

నక్కపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చిన తీనార్ల గ్రామంలో ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కందాల నాగరాజు సారధ్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. నక్కపల్లి ఎస్ఐ విభూషణరావు ముఖ్య అతిథిగా హాజరై,మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించారు. మెడికవర్ హాస్పటల్ బృందం 250 మందికి బీపి, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి,రోగులకు ఉచితం గా మందులు పంపిణీ చేశారు. ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, కందాల నాగరాజు ఆద్వర్యంలో వైద్యులను ఘనంగా సత్కరించారు. గ్రామీణాప్రాంతంలో వైద్యశిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకులను ఎస్ఐ విభూషణరావు అభి నందించారు. ప్రజలందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రముఖ వైద్యులు అనిల్ వర్మ, యువకులు ప్రసన్నకుమార్,ఆనంద్, జగదీష్,శ్రీను, సత్యం, గోవింద్,శివ,సింహచలం పాల్గొన్నారు.

## నక్కపల్లిలో కాంగ్రెస్ సంబరాలు...

నక్కపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రమైన తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయవంతం సంపూర్ణ మెజార్టీ సాధించడం పట్ల మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. జిల్లా పార్టీ మాజీ అధికార ప్రతినిధి మేడేటి శంకర్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. పిసిసి అధ్యక్షులు రుద్రరాజు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్‌ని బలోపేతం చేసేందుకు ఈ ఎన్నికలు ఎంతో దోహదపడతాయని శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ యూనియన్ అధ్యక్షులు కర్రీ నానాజీ, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రఘు, నీలి అశోక్, ముల్లేటి చిన్న ,గంగిశెట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవవరంలో కాంగ్రెస్ సంబరాలు...

నక్కపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రమైన తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయవంతం గా సంపూర్ణ మెజార్టీ సాధించడం పట్ల మండలంలోని దేవవరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు సంబరాలు చేసుకున్నారు. జిల్లా పార్టీ నాయకులు బూర్తి ఏసు ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. పిసిసి అధ్యక్షులు రుద్రరాజు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్‌ని బలోపేతం చేసేందుకు ఈ ఎన్నికలు ఎంతో దోహదపడతాయని భవిష్యత్తు తరానికి ఇదే నాందిని రేవంత్ రెడ్డి నీ స్ఫూర్తిగా తీసుకొని ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు సీనియర్ పార్టీ నాయకులందరూ కలిసికట్టుగా నడవాలని అన్నారు. పార్టీ నాయకులు ప్రసాదులు సత్యనారాయణ, గోవిందు, బంగారు అప్పారావు, ఎం. అప్పలకొండ, పైలా నరసింహారావు, ఎలమంచిలి రాజు పాల్గొన్నారు.

## తీర ప్రాంతాల్లో పర్యటించిన ఆర్డిఓ జయరాం..

నక్కపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల్లో ఉన్న సముద్ర తీర ప్రాంతాలను మీచింగ్ తుఫాను ప్రభావం బట్టి పరిస్థితులను తెలుసుకునేందుకు నర్సీపట్నం ఆర్డిఓ జయరాం ఆదివారం పర్యటించి అక్కడున్న బాధ్యులతో మాట్లాడారు. ఎస్.రాయవరం మండలం బంగారం పాలెం, రేవు పోలవరం గ్రామాలతో పాటు నక్కపల్లి మండలంలోని రాజయ్యపేట, బోయపాడు, అమలాపురం, బంగారమ్మపేట తీర ప్రాంతాలను పరిశీలించి అక్కడున్న మత్స్యకారులతో మాట్లాడారు. ఎవరు వేటకు వెళ్ళవద్దని సూచించారు. గ్రామ స్థాయిలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని తీరం దాటే అంతవరకు జాగ్రత్తగా ఉండాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులను నక్కపల్లి తాసిల్దార్ అంబేద్కర్ తెలియజేశారు. ఆయనతోపాటు మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్, సిఐ అప్పన్న, ఎస్సైలు ప్రసాదు, విభూషణరావు ఎండిఓ శ్రీనివాసరావు ,సచివాల సిబ్బంది తోపాటు పంచాయతీ కార్యదర్శులు, పివిపి రాజశేఖర్, నర్సింగరావు ,రెవెన్యూ కార్యదర్శులు ఉన్నారు.

## లోకేష్ పాదయాత్రపై ఆ గ్రామంలో ప్రత్యేక సమావేశం

నక్కపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర మండలంలో 6న జరగనున్న నేపథ్యంలో ఆ పాదయాత్రలో పాల్గొనేందుకు ఆ గ్రామం మాజీ సర్పంచ్ వెదుళ్ళ పాపారావు నాయకత్వంలో ప్రత్యేక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. గ్రామం నుంచి పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొనేందుకు తరలి వెళ్లాలని వారికి పిలుపునిచ్చారు.



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదివారం శ్రీ వరాహ నరసింహ స్వామి అప్పన్న స్వామి దర్శనానికి సతీసమేతంగా విచ్చేసిన సందర్భంగా టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు విశాఖ విమానాశ్రయంలో స్వాగతం పలికి అనంతరం చంద్రబాబు కాన్వాయ్ తో సింహాచలం చేరుకొని స్వామి వారి దర్శనం అనంతరం చంద్రబాబు ను కలుసుకొని తిరిగి విమానాశ్రయానికి చేరుకొని నాగజగదీష్ వీడ్కోలు పలికారు.

విశాఖపట్నం, ప్రభాతవార్త

## శివాలయం వద్ద భారీ అన్నసమారాధన



రాజవొమ్మంగి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లికార్జునస్వామి ఆలయం వద్ద కార్తీక మాసం సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. జెడ్డంగి గ్రామానికి చెందిన వ్యాపారి ఉపరుపల్లి నారాయణ రావు, సత్యవేణి దంపతులతో అధ్వర్యంలో అన్నదానం జరిగింది. జెడ్డంగి చుట్టుపక్కల గ్రామాలు నుండి వెయ్యి మంది అన్నదానంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఏజెన్సీ గ్రామంలో స్వయంభూ వెలసిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామివారి భక్తులు దర్శించుకున్నారు. ఆలయ పూజారి, వేదపండితులు పుల్లాభట్ల అంజనేయశర్మ (అంజిబాబు) ఆలయంలో భక్తులతో పూజలను చేయించి ఆశీర్వదించారు. అన్నదాన నిర్వహాకులు ఉపరుపల్లి నారాయణరావు, సత్యవేణి దంపతులను శివదీక్ష, భవానీ దీక్షదారు ఆశీర్వదించారు. భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి నూకాలమ్మ తల్లి ఆలయం వద్ద కార్తీకమాసం సందర్భంగా ఆలయ ప్రజాప్రతినిధులు, తాటిమాన్యిపాలెం, స్థానికుల సహకారంతో అన్నదాన కార్యక్రమం జరిగింది. భారీ ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## గడబపాలెంలో జగనే ఎందుకు సిఎం కావాలి?

కొయ్యూరు, డిసెంబర్3, ప్రభాతవార్త



ఆదివారం మండలంలోని గడబపాలెం పంచాయితీ కొత్తూరులో స్థానిక వైసిపినేతలు 'రాష్ట్రానికి మరలా జగనే సిఎంకావాలి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రస్తుత వైసిపిప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలను ప్రజలకు వివరించారు. ఈ సంక్షేమపథకాలన్నీ యథాతధిగా అమలుకావాలంటే 2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ మరలా సిఎంగా జగనన్ని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని నేతలు వివరించారు. కార్యక్రమంలో డొనూరు ఎంపిటిసి బిడిజగజేశ్వరావు, జిల్లాపెస్ట్ క్యాటిల్ మెంబరు నీలాపు సూరిబాబు, స్థానిక సర్పంచ్ ఉల్లిసర్సయ్య, మాజీ ఎంపిటిసి నేగులక్ష్మ జరావు, సీనియర్‌నేత ఉల్లిరామ్మూర్తి, సచివాల కన్వీనర్ నీలాపులక్ష్మీ, వాలంటీర్ ఉల్లిలక్ష్మమూర్తి, గృహసారధులు పాడిదేముడు, ఉల్లినాకరత్నం, గ్రామయువకులు ఉల్లిలక్ష్మయ్య, ఉల్లిపాంచ్, ఉల్లిదస్త్ర, ఉల్లిగోవింద్, సుద్దనారాయణ, సుద్దనాగులక్ష్మ, సుద్దరమణమ్మ పాల్గొన్నారు.

## తమ ఆఫరింగ్ ను మెరుగుపరుస్తున్న గోద్రెజ్ క్యాపిటల్ నిర్మాణ్

అల్లిపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

గత దశాబ్దంలో భారతదేశం లో చిన్న వ్యాపారాల కోసం రుణ లభ్యత అంతరాలను ను తగ్గించడంలో గణనీయమైన పురోగతి సాధించబడింది. భారతీయ వ్యాపారంలో 125సంవత్సరాలకు పైగా గొప్ప చరిత్ర కలిగిన గోద్రెజ్ గ్రూప్ నమ్మకం ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉంది గోద్రెజ్ క్యాపిటల్ వినియోగదారుల విశ్వాసంతో నిర్మాణ్ బిల్డింగ్ అనే సిద్ధాంతంతో ముందుకు వెళ్తున్న గోద్రెజ్ క్యాపిటల్ దాని భాగస్వామ్య నెట్ వర్క్ ను గణనీయంగా విస్తరించడం ద్వారా తన నిర్మాణ్ ప్లాట్‌ఫామ్ పై పెద్ద ఎత్తున అందనాలు పెట్టుకుంది. టీబీఎస్ బ్యాంక్ ఇండియా వీసా, అమెజాన్ ఇతర పరిశ్రమల ప్రముఖులతో భాగస్వామ్యాలు ఎం ఎస్ ఎం ఈ యాజమానులకు వృద్ధి అవకాశాలను అందించేందుకు కృషి చేస్తోంది. వ్యాపార ప్రయాణంలో విస్తృతమైన విలువ ఆధారిత సేవలు సమగ్ర మద్దతును అందిస్తూ దాని నిబద్ధతను నిరూపిస్తూ భారతదేశం రంగం డైనమిక్ ల్యాండ్‌స్కేప్ లో ఎమ్ఎస్ఎంఈ వృద్ధికి చురుగ్గా దోహదపడే దృష్టితో 13కిపైగా భాగస్వాములను చేర్చడానికి తన సహకార నమూనాను విస్తరించింది.

## సత్యదీక్ష విరమణతో యాత్రకు బయలుదేరిన దీక్షాస్వాములు



రాజవొమ్మంగి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం చికిలింత కోదండ రామాలయంలో సత్యదీక్ష స్వాములు విరమణ పూజలు జరిగాయి. సీతారాములు, సత్యనారాయణస్వామికి పూజలను చేశారు. గిరిజన అర్చకులు కొమరి సుబ్బిపాంబు, దోడి శ్రీనివాసులు సత్యదీక్ష వారికి విరమణపూజలను ఏర్పాటు చేశారు. సత్యదీక్ష చేపట్టి వారికి చికిలింతకు చెందిన కాకర రాజబాబు, నాగమణి దంపతులు, కొంత మంది సహకారంతో భోజనాలను ఏర్పాటు చేశారు. చికిలింత, లాగరాయి గ్రామాలకు చెందిన 37 మంది సత్యదీక్ష చేపట్టి తొమ్మిది రోజులు అనంతరం విరమణతో సత్యదేవ నామస్మరణతో అన్నవరం యాత్రకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో కాకర శంకరయ్య, సర్పంచ్ కొండ సూరిబాబు, మాజీ సర్పంచ్ ఆవురి సింహాచలం, జర్రా బాబూరావు, జనుమూరి చిన్నబ్బాయి మాష్టారు, జనుమూరి రాజబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్త జనం

పాడేరు,డిసెంబర్3,ప్రభాతవార్త:



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్యప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీమోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున భక్తులతో అమ్మవారి ఆలయం లోపల,బయట భక్తులతో కిటకిటలాడింది. భక్తులతో అమ్మవారి ఆలయం పోటెత్తి పోయింది.అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు బారులు తీరారు.అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని ప్రసాద కమిటీ అందజేసారు.ఉదయం నుండి మధ్యాహ్నం వరకూ అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరడంతో ఆలయం ప్రాంగణం అంతా కిక్కిరిసిపోయింది.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



ఆరిలోవ, డిసెంబర్ 3, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పరిధిలోగల తోటగరువు ఎర్రమాంబ దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ సమాచార దినపత్రిక ఎడిటర్ సూరంపూడి వీరభద్రరావు మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మ న్యూనతా భావాన్ని వదిలిన పెట్టి ఆత్మస్థైర్యంతో ముందుకు వేస్తే సాధించలేదని ఏమీ లేదన్నారు. దివ్యాంగులంటానే భావన ప్రక్కన పెట్టి ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రపంచంలో ఎంతో మంది దివ్యాంగులు ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పోటీ చేసిన గంటి రవికుమార్ గారి పిలుపు మేరకు భోజన సదుపాయం కల్పించారు. ఆల్మైటి అసోసియేషన్ గోపి దివ్యాంగులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేటీమీన్ మూర్తి , డాక్టర్ బీటీకే రాజు, గోపాల కృష్ణ, దివ్యాంగుల సేవ సంఘం అధ్యక్షులు ఉమ్మి రామారావు, రఘునాథ్ పండా, మోహన్, తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీడర్ అంబులెన్సు ఉండాల్సిందే!

### 12 గ్రామాల గిరిజనులకు అందుబాటులో వైద్యం?

కొయ్యూరు, డిసెంబర్3, ప్రభాతవార్త



మండలంలోని అతిమారుమూల య. బీడిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని మఠంభీమవరం కేంద్రంగా ఫీడర్అంబులెన్సు ఏర్పాటుచేస్తే 12 గ్రామాల గిరిజనుల వైద్యానికి సౌకర్యవంతంగా ఉంటుందని స్థానికగిరిజనులు అభిప్రాయపడుతున్నారు. మఠంభీమవరం పంచాయితీపరిధిలోని బిలకులపాలెం, కొమ్మునూరు, మఠంభీమవరం, పోతవరం, బీడికొట, ఉదుత, వాలుగూడెం తదితర 12గ్రామాల ప్రస్తుతం సుమారంలో ఉన్న యు.బీడిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోకే ఉన్నప్పటికీ వైద్యసదుపాయాల కోసం మాత్రం కొన్ని దగ్గరలోనున్న గుర్తేడు పిహెచ్‌సీపై ఆధారపడుతున్నారు. అయితే అత్యవసర సమయాల్లో ఈ గుర్తేడు పిహెచ్‌సీకి వెళ్లెందుకు కూడా రవాణాసౌకర్యం లేక ఈ గ్రామాల గిరిజనులు తీవ్రఅసౌకర్యం చవిచూస్తున్నారు. అయితే ఈ 12గ్రామాలకు కేంద్రస్థలంగా ఉన్న మఠంభీమవరంలో ఫీడర్అంబులెన్సు సౌకర్యం కల్పిస్తే, ఈ 12గ్రామాల గిరిజనులకు అత్యవసర వైద్యసౌకర్యం అందుబాటులోకి వస్తుందని గిరిజనులు అభిప్రాయపడుతున్నారు. జిల్లాకలెక్టర్, ఐటిడిఎపిఒ,డిఎంహెచ్ఒ వంటి ఉన్నతాధికారులు స్పందించి ఫీడర్అంబులెన్సు సౌకర్యం కల్పించాలని 12గ్రామాల గిరిజనులు కోరుతున్నారు.

## అక్కడ'ఎలక్షన్'..ఇక్కడ టెన్షన్..టెన్షన్!

### టీడీపీ 'కాంగ్రెస్' వర్సెస్ వైసిపి'బిఆర్ఎస్'గా భావన - టీవిలకు అతుక్కుపోయిన జనం-టీడిపి సంబరాలు



కొయ్యూరు, డిసెంబర్3, ప్రభాతవార్త

తెలంగాణాలో ఎలక్షన్ అయితే ఆంధ్రాలో టెన్షన్ వాతావరణం కనిపించింది. ఇక్కడ టిడిపి మద్దతుదారులంతా అక్కడ కాంగ్రెస్ గెలుపు కోసం, ఇక్కడ వైసిపి మద్దతు దారులంతా అక్కడ బిఆర్ఎస్ గెలుపు కోసం ఆరాటపడటం కనిపించింది. ఈమేరకు ఆదివారం రాజకీయ అభిమానులంతా టివిలకు అతుక్కుపోయి తెలంగాణా ఎన్నికల ఫలితాలను ఉదయం నుండి ఫలితం నిర్ధారణ అయ్యేంతవరకు తీవ్ర ఉత్కంఠతో ఆసక్తితో తిలకించారు. మండలంలో ప్రతీగ్రామంలో దాదాపు ఇదే వాతావరణం చోటుచేసుకుంది. తెలంగాణాలో కాంగ్రెస్ విజయంపట్ల ఇక్కడ టిడిపినేతలు కొందరు హర్షం వ్యక్తంచేస్తూ సంబరాలు జరుపుకున్నారు. దీనికి భిన్నంగా బిఆర్ఎస్ ఓడిపోవడంతో స్థానిక వైసిపిమద్దతుదారులు నిరాశకు లోనైనట్టు కనిపించింది. కొయ్యూరులో టిడిపినేతలు మేడిబోయినచిన్నా, సర్పంచ్ మాకాడబాలరాజు, వాసంరాంబాబు, నల్లబ్బాయి, అనిశెట్టినాగేశ్వర్రావు తదితరులు తెలంగాణా కాంగ్రెస్ గెలుపుపై బాణా సంచా కాల్చి హడావుడి చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తెలంగాణాలో అధికారపార్టీని ప్రజలు ఓడించినట్టే, రానున్న సార్వత్రిక ఎన్నికల్లోనూ రాష్ట్రంలో వైసిపిని ప్రజలు గద్దెదించనున్నారని టిడిపినేతలు అభివర్ణించారు. ఇదిలా ఉండగా ఇక్కడ వైసిపిని అభిమానించే కొంతమంది కాంగ్రెస్ వీరా భిమానులు మాత్రం ఇందుకుభిన్నంగా తెలంగాణాలో కాంగ్రెస్ గెలుపువట్ల సంతోషం వ్యక్తంచేయడం కనిపించింది.

## కంటి వైద్యశిబిరంలో 122 మందికి సేవలు

రాజవొమ్మంగి, డిసెంబరు 3, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామ దుర్గాదేవి ఆలయం వద్ద ఆదివారం సర్పంచ్ చీడి శివ అద్యక్షతన కాకినాడ అంజు కంటి ఆసుపత్రివారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యశిబిరానికి వచ్చిన 122 మందికి కంటి వైద్యపరీక్షలను చేసి, 20 మందికి కంటి ఆపురేషన్ అవసరమని గుర్తించారు. 20 మందికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో ఆపురేషన్ చేయడం జరుగుతుందని డా.తేజ వెల్లడించారు. అంజు ఆసుపత్రి డా.తేజ, వైద్యసిబ్బందిని సర్పంచ్ శివ, వైసిపి నేతలు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్, వైసిపి జిల్లా బిసి సెల్ అద్యక్షులు అధికారి సత్యనా రాయణ, సొసైటీ డైరక్టర్ కనిగిరి రాజబాబు, మంతెన ముసలయ్య, వార్డుమెంబర్లు తోలాటి నాగేశ్వరరావు, పాశెం దుర్గ బాబు, కలవలపల్లి రాంబాబు, డా.లత, డా.రూహి, ఆసుపత్రి సీనియర్ మేనేజర్ స్వామి వందనం, సీనియర్ మార్కెటింగ్ ఎగ్జిగ్యూటివ్ సూర్యనారా యణ, ఆప్తాలమిక్ అసిస్టెంట్లు సుల్తాన్, నాగేంద్ర, టెక్నీషియన్ కన్నా శ్రీనివాస్, సురేష్, రబ్బానీ, చక్రధర్ పాల్గొన్నారు.

## తెలంగాణా ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఘన విజయంపై అరకుపార్లమెంట్ అధికారప్రతినిధి కిముడుదేవి హర్షం



పాడేరు,డిసెంబర్3 పభాతవార్త:

తెలంగాణా రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి కిముడు దేవి హర్షం వ్యక్తం చేసారు.తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ విజయానికి శ్రమించిన పార్టీ నాయకులు,కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.తెలంగాణా రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు వచ్చాయని కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరగనుందని అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మేనిఫెస్టోను అమలు చేస్తూ ప్రజలకు సుపరిపాలన అందివ్వనుందన్నారు,.కాంగ్రెస్ పార్టీకి పట్టవగట్టిన తెలంగాణ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలను కిముదు దేవి తెలియజేసారు.ఆంధ్రరాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రానుందని ఆదిశగా పార్టీ శ్రేణులు శ్రమించాలని ఆమె పిలుపు నిచ్చారు. తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం సోనియాగాంధీ, ఖర్గే,రాఘుల్‌గాంధీ,ప్రియాంక గాంధీ తో పాటు తెలంగాణా పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి,పార్టీ సీనియర్లు కృషి ఎంతో ఉందన్నారు.తెలంగాణా రాష్ట్రంలో కొత్తగా ఏర్పడనున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అలాగే కాంగ్రెస్ శ్రేణులకు ప్రత్యేక అభినందనలు అధికార ప్రతినిధి కిముదు దేవి తెలియజేసారు.

## కార్పొరేటర్ చేతులు మీదుగా నూతన పెన్షన్ అందజేత



ఆరిలోవ, డిసెంబర్ 3, ప్రభాతవార్త

తలసీమియా వ్యాధితో బాధపడుతున్న సిరిపురపు అనుపమ అనే మహిళకు వైఎస్సాఆర్ ప్రభుత్వం నుండి నూతన పెన్షన్ మంజూరు అయింది. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ కెల్ల సునీతసత్యనారాయణ చేతుల మీదుగా ఆదివారం నూతన పెన్షన్ పదివేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, పార్టీ నాయకులు బేత దుర్గారావు, పిల్లి వీర్రాజు, పోలారావు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన డబ్బిరు కుమారస్వామి



విశాఖపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

తెలంగాణ కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని తెలంగానలో జరిగిన ఎన్నికల్లో భ్యారీ మెజార్టీతో గెలిచిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గ పదవి బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో రేవంత్‌రెడ్డిని కలిసి ఆదివారం జాతీయ బీసీ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు డబ్బిరు రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పుష్పగుచ్ఛంని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎం, అనంతరం బీసీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో పలువురు బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పవన్‌సాయి ట్రస్టు ఆధ్వర్యంలో వికలాంగులకు వైద్యసేవలు



విశాఖపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

పవన్‌సాయి ఆసుపత్రి పవన్‌సాయి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం అచ్చుతాపురంలో గల ఇచ్చా ఫౌండేషన్ ఆశ్రమం లో ప్రపంచ వికాలంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్‌సాయి చారిటబుల్ ట్రస్టు అధినేత పి రామారావు సూచనల మేరకు ప్రత్యేకంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడమే కాకుండా రోగులకు స్థానిక ప్రజలకు ఇచ్చా ఫౌండేషన్ లో ఉండే వృద్ధాలకు దివ్యం గుల కు మందుల కిట్లతో పాటు నిత్యావసర సరుకులను కూడా పంపిణీ చేశామని ఆసుపత్రి కార్పొరేట్ రిలేషన్స్ హెడ్ హుమే రా షేక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వచ్చే రోగులకు తమ పవన్ సాయి ఆసుపత్రిలో ఉచిత వైద్యసేవలదిస్తామన్నారు. తాజాగా అచ్యుతాపురంలో ఆసుపత్రిని ఏర్పాటు చేశామన్నారు. దివ్యంగుల ను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఇచ్చా ఫౌండేషన్ దివ్యంగుల సంఘంతో కలిసి ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు ఘనస్వాగతం



విశాఖసిటీ డిసెంబర్ 3, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు కు ఆపార్టీ నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. చంద్రబాబుకు బెయిల్ మంజూరు అయిన తరువాత ముందుగా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శినం చేసుకుని తరువాత విజయవాడ కనకదుర్గామ్మ ఆలయంకు చేరుకొని అమ్మవారి దర్శినం చేసుకున్నారు. తరువాత ఆదివారం సింహాచలం దర్శినం చేసుకోవాలని ఆయన విశాఖ చేరుకున్నారు. వీటికోసం మధ్యాహ్నం విశాఖ విమానాశ్రయం కు చేరుకున్నారు. అక్కడ ఆపార్టీనాయకులు కార్యకర్తలు ఆయనకు భారీగా స్వాగతం పలికారు. చంద్రబాబును స్వాగతం పలికేందుకు వచ్చిన కార్యకర్తలకు పోలీసులు విమాశ్రయంలో పలకి రాకుండా నిలువదల చేసారు. అయినా చంద్రబాబు ను చూసేందుకు కార్యకర్తలు ప్రజలు అభిమానులు పోట్టేత్తారు రోడ్డుపై వెళ్ళుతున్నాసమయంలో బస్సు లలోనుండి , రోడ్డుపై వెళ్ళేవారు బిల్లింగులపై కి వెళ్ళి చంద్రబాబుకు అభివాదం చేసారు.

## 85వ వార్డులో ఓటర్ నమోదు శిబిరం ఏర్పాటు చేసిన గవర సోమశేఖర్‌రావు



విశాఖపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధ్యక్షులు కొణెదల పవన్ కళ్యాణ్ ఆశయ సాధన లో భాగంగా జివిఎం సి 85వ వార్డు పరిధిలో జనసేన పార్టీ తరపున ఓటర్ నమోదు కార్యక్ర మం పెదమడక మినీ జగదాంబ జంక్షన్ వద్ద జెర్రిపో తుల రమణ ఆధ్వర్యంలో జనసైనికులు స్వచ్ఛంధంగా శిబిరాన్ని ఏర్పాటు చేసి ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టారు. జనసేన పార్టీ గాజువాక నియోజకవర్గం సీనియర్ నాయకులు , జివిఎమ్ సి 85వ వార్డు ఇంచార్జి గవర సోమశేఖర్‌రావు ఈ శిబిరాన్ని సందర్శించి ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన వారికి అబినం దనలు తెలియజేయడం జరి గింది. కార్యక్రమంలో జనసేన నాయకులు గంటల రామారావు పి వసంత్ కుమార్ బుద్ధి రెడ్డి అప్పారావు, కోటా శ్రీధర్ రాయి రమ ణ, లక్కరాజు సన్యాసి రావు, పప్పల అరుణ్ కు మార్, రవితేజ, విం దుల నరసిం గరావు గొట్టియాడ శ్రీను, దుల్లా ఈశ్వ రరావు, అప్పల రాజు, జాజుల శ్రీను, మా దాసు రామకృష్ణ పిల్లా ప్రసాద్ , ఎం తేజ , ఇతర జనసైనికులు పాల్గొన్నారు.

## క్లైయిమ్ సెటిల్‌మెంట్లలో అగ్రస్థానం పొందిన ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్

జగదాంబ, డిసెంబర్ 3, ప్రభాతవార్త

2024 ఆర్థిక సంవత్సరం క్యూ2లో క్లైమ్‌సెటిల్‌మెంట్లలో అగ్రస్థానంలో ఉన్న ఐసిఐసిఐ ప్రుడెన్సియల్ ఇనూ్సరెన్స్ క్లైయిమ్‌సెటిల్మెంట్ న్పిత్తి98.4శాతం ఉంది. 2024 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో కంపెనీ 97.9 శాతం అత్యుత్తమ క్లైయిమ్‌సెటిల్‌మెంట్ నిష్పత్తిని కలిగి ఉంది. కస్టమర్‌లు , ఎరి కుటుంబాలకుచేసిన వాగ్ధానాలను నెరవేర్చడంలోదాని నిబద్ధతను కలిగి ఉంది. కస్టమేర్‌లు, ఎరి కుటుంబాలకు రచేసిన వాగ్ధానాలను నెరవేర్చడంలో దాని నిబ్దతను ఇది వెల్లడి చేస్తుంది. గణంకపరంగా, 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ క్లైయిమ్ సెటిల్‌మెంట్‌నిష్పత్తి 98.7శాతం , నిజమైన డెత్‌క్లైయయిమ్‌ను సెటిల్‌చేయడానికి సగటున 1.2 రోజులు పట్టింది.

## నేడు ఘంటసాల 101వ జయంతి సభ

### -హాజరుకానున్న సినీ, కళా, రాజకీయ ప్రముఖులు

జగదాంబ, డిసెంబర్ 3,ప్రభాతవార్త

ఘంటసాల స్పోర్ట్స్ అండ్‌కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాన గంధర్వుడు పద్మశ్రీ ఘంటసాల 101వ జయంతిని పురస్కరించుకుని బీచ్‌రోడ్డులో ఐలవ్ వైజాగ్ వద్ద గల ఘంటసాల విగ్రహం ప్రాంగణంలో ఈనెల 4వ తేదీ ఉదయం 9.30 గంటలకు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్టు సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు తెలిపారు. కార్యక్రమంలో పలువురు సినీ, కళా, రాజకీయ ప్రముఖులు హాజరై ఘంటసాల విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించనున్నారని, ఘంటసాల అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెన్నాతిరుమలరావు తెలిపారు.

## టాటా ఏఐఏ ఫార్చ్యూన్ గ్యారెంటీ రిటైర్‌మెంట్ రెడీనెస్ ప్లాన్

విశాఖపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

టాటా ఏఐఏ ఫార్చ్యూన్ గ్యారెంటీ రిటైర్‌మెంట్ రెడీ ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఇది టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ హామీనిచ్చే ప్రయోజనాలు ఆకట్టుకునే ఫీచర్‌లతో జీవితాన్ని పూర్తిగా స్వీకరించగలరని నిర్ధారిస్తుందన్నారు. టాటాఏ ఐ ఏ ఫార్చ్యూన్ గ్యారెంటీ రిటైర్మెంట్ రెడీ ప్రధాన మూడు ప్లాన్‌ల నుండి పెన్షన్ ప్లస్ ప్రతి ఎంపిక వేర్వేర్ అవసరాలను అందిస్తుందన్నారు. వెసి ్టంగ్పఐ 6శాతం హామీతో కూడిన జోడింపును రిటైర్మెంట్ కార్పస్‌ను పెంచండి వెస్టింగ్ అడిషన్ పాలసీ వ్యవధి ముగింపులో ఒకేసారి వెసి ్టంగ్ అడిషన్‌ను పొందండి. ప్లాన్ మొత్తం ప్రయోజనాలను మరింత మెరుగుపరుస్తుంది. ప్రీమియం చెల్లింపు సౌలభ్యం సింగిల్, లిమిటెడ్ లేదా రెగ్యులర్ ప్రీమియం చెల్లింపు నిభంధనలను ఎంచుకోవడం ద్వారా మీ ఆర్థిక ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్లాన్‌ను రూపొందించండి. ప్రత్యేక తగ్గింపులు ఉన్నాయని చెప్పారు.


VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, **Rohit Ganesh** (Old Name) S/o Dundeeswara Rao Karumoju, D.No: 43-9-189/11, Kolagatla Arcade, Railway New Colony, Visakhapatnam-530016. I have changed my name as **Rohit Ganesh Karumoju** (New Name). Hereafter my name is known as **Rohit Ganesh Karumoju.**

(Ro.No.38721)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసలిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**బ్యాంక్ ఆఫ్ బరోడా** (Bank of Baroda)

ఆశీలమెట్ట బ్రాంచ్:

ప్లాట్ నెం. 103, డి.నెం. 47-7-41, 4వ లేన్, ద్వారకానగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 0891-2754240, 2703643, ఇ-మెయిల్: asilme@bankborada.com

**స్వాధీనతా ప్రకటన**

(స్థిరాస్తి వివరములు)

ఇందుమూలముగా, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆశీలమెట్ట బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని రూల్ 3తో చదివే సదరు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తం తేది. **08-08-2023** నాటికి **రూ. 30,30,647/-** (అక్షరాల ముప్పయి లక్షల ముప్పై వేల ఆరువందల నలభై ఏడు రూపాలు మాత్రమే) (తేది. 31-07-2023) + భవిష్య వడ్డీ + ఇతర ఛార్జీలు ఏమైనా ఉన్నచో నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత : **శ్రీ బోడి మధుసూధన్ కుమార్,** 53-41-34, కె.ఆర్.ఎం., కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013 సహ ఋణగ్రహీత : **బోడి నాగమణి,** 53-41-34, కె.ఆర్.ఎం., కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత మరియు సాదారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు చట్టము నందలి రూల్ 8తో చదివే సదరు సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచి దిగువ వివరించిన ఆస్తిని తేది. 01-12-2023 న స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన తేది. 31-07-2023 నాటికి రూ. 30,30,647/- (అక్షరాల ముప్పయి లక్షల ముప్పై వేల ఆరువందల నలభై ఏడు రూపాలు మాత్రమే) తేది. (31-07-2023) నాటికి + భవిష్య వడ్డీ + ఇతర ఛార్జీలు ఏమైనా ఉన్నచో తిరిగి చెల్లించే వరకు బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆశీలమెట్ట బ్రాంచ్, విశాఖపట్నం వారి చార్జీకి లోబడి ఉంటాయి.

**స్థిరాస్తి వివరములు**

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పోరేషన్ లిమిటెడ్, మధురవాడ సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలోని పరదేశిపాలెం గ్రామంలోని సర్వే నెం.9 లోని భాగం ప్రకారం 40 చ॥గ॥ లేదా 33.445 చ॥మీ॥ విస్తీర్ణంలోని యొక్క అవిభక్త మరియు పేర్కొనబడని వాటా (విభజించబడని) మొత్తం 6025 చ.గ. విస్తీర్ణంలో ప్లాట్‌నెం. 108 మొదటి అంతస్తు తో కలిపి 1100 చ.అ. (సాధారణ ప్రాంతాలతో సహా) షెడ్యూలు ఖాళీ రిజిష్టర్డ్ స్థలం. హద్దులు : బి.సురేష్ రెడ్డి గారి లే-అవుట్, దక్షిణం : శాంతి అరవింద్ చిత్ర (భగీరధ అపార్ట్‌మెంట్ వారి భూమి, పడమర : రాజశేఖర్ గారి లే-అవుట్, ఉత్తరం : 100 అడుగుల రోడ్

మొదటి అంతస్తు ఫ్లాట్ నెం. 108కు హద్దులు : తూర్పు : ఖాళీ స్థలం, దక్షిణం : సెట్‌బ్యాక్ ఖాళీస్థలం, పడమర : ఖాళీ స్థలం, ఉత్తరం : కామన్ కారిడార్.

విశాఖపట్నం
తేది. 02-12-2023

సం/- అశ్వత్ నారాయణ
అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్



**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (यूनियन बैंक ऑफ इंडिया)

వాల్తేర్ బ్రాంచ్-06331, కురుపాం టవర్స్ దగ్గర, వాల్తేరు రోడ్డు, విశాఖపట్నం-530017. ఫోన్: 0891-2546826, ఇ-మెయిల్: UBIN0806331@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :

(1) M/s. **మహిత అగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, చిరునామా-1: రిజిష్టర్డు ఆఫీసు:** M/s. మహితా అగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం 50-121-20/1(12), ఫ్లాట్ నెం. 2, 1వ అంతస్తు, టిఎస్ నెం. 9/4, శేషు టవర్స్, బాలయ్య శాస్త్రి లే-అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-500013. **ఫ్యాక్టరీ చిరునామా:** M/s. **మహిత అగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,** ఫ్లాట్ నెం. 147, డి.నెం. 1-88-26, సెక్టార్-4, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం-530017. **(2). శ్రీ యార్లగడ్డ బాబు రాజేంద్ర ప్రసాద్** (మేనేజింగ్ డైరెక్టర్ మరియు మరణించిన కొలెట్రాల్ సెక్యూరిటీ యజమాని లేటు శ్రీమతి యార్లగడ్డ అరుణకుమారి యొక్క చట్టపర వారసులు (భర్త), రెసిడెన్షియల్ చిరునామా: డి.నెం 50-121-20/1(12), ఫ్లాట్ నెం. 2, 1వ అంతస్తు, టిఎస్ నెం. 9/4, శేషు టవర్స్, బాలయ్య శాస్త్రి లే-అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-500013. **ఫ్యాక్టరీ చిరునామా:** M/s. **మహిత అగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,** ఫ్లాట్ నెం. 147, డి.నెం. 1-88-26, సెక్టార్-4, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం. **(3). శ్రీ యంపల్ల శ్రీనివాసరెడ్డి** (కంపెనీ డైరెక్టర్), రెసిడెన్షియల్ చిరునామా: ఫిల్మర్స్, 2 3 18 17, గ్రౌండ్ ఫ్లోర్, తులసీనగర్ కాలనీ గొల్నాక, అంబర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500013, **ఫ్యాక్టరీ చిరునామా:** M/s. **మహిత అగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,** ఫ్లాట్ నెం. 147, డి.నెం. 1-88-26, సెక్టార్-4, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం. **(4) శ్రీ యార్లగడ్డ శ్రీధర్** (హామీదారు మరియు మరణించిన కొలెట్రాల్ సెక్యూరిటీ యజమాని లేటు శ్రీమతి యార్లగడ్డ అరుణకుమారి యొక్క చట్టపర వారసులు (కుమారుడు), తండ్రి: శ్రీ వై. బాబు రాజేంద్ర ప్రసాద్, రెసిడెన్షియల్ చిరునామా: ఫ్లాట్ నెం. ఎ 607, 6వ అంతస్తు, అపర్ణ టవర్స్, కొండాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500011. **ఫ్యాక్టరీ చిరునామా:** M/s. **మహిత అగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,** ఫ్లాట్ నెం. 147, డి.నెం. 1-88-26, సెక్టార్-4, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం.

డియర్ సర్ / మేడమ్

**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున **వాల్తేర్ బ్రాంచ్** లోని M/s. **మహిత అగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్** అనే పేరు గల లోన్‌ఖాతా తేది **28.10.2023**న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 28.10.2023 నాటికి క్రింద చూపిన విధముగా **రూ. 32,92,005.87 పై. (ముప్పై రెండు లక్షల తొంభై రెండు వేల ఐదు రూపాయలు మరియు ఎనభై ఏడు పైసలు)** మరియు ఛార్జీలు కలిపి మొత్తం బకాయి పడి ఉన్నది.

| లోన్ / రుణం స్వభావం | లిమిట్ (లక్షలలో) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| SOD | రూ. 33,00,000.00 | రూ. 32,92,005.87 పై. |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ. 32,92,005.87 పై. (ముప్పై రెండు లక్షల తొంభై రెండు వేల ఐదు రూపాయలు మరియు ఎనభై ఏడు పైసలు)** మరియు తేది 29.10.2023 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు: (ద్వారకానగర్ ఎస్ఆర్ఓ, డాక్యుమెంట్ నెం. 1505/2000 తేది. 10.08.2000, శ్రీమతి యార్లగడ్డ అరుణకుమారి పేరునగల ఆస్తి)** విశాఖపట్నం, బాలయ్యశాస్త్రి లే-అవుట్, సీతమ్మధార, అల్లిపురం గ్రామం, పాత టి.ఎస్.నెం.18, క్రొత్త టి.ఎస్.నెం.9/4, వార్డు నెం.30, ఫ్లాట్ నెం.20 లోని 800 చ॥గ॥లు లేదా 668.90 చ॥మీ॥లు విస్తీర్ణము గల స్థలంలో అవిభాజ్యపు 50 చ॥గ॥లు లేదా 41.80 చ॥మీ॥ వాటాతో "శేషు టవర్స్", 1వ అంతస్తులోని 980 చ॥అ॥ ప్లింత్‌ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో కారు పార్కింగ్ 100 చ॥అ॥ కలిగిన **ఫ్లాట్ నెం.2** శ్రీమతి యార్లగడ్డ అరుణకుమారి పేరునగలదు. అపార్ట్‌మెంట్ హద్దులు: తూర్పు: 40 అ॥ రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం. 18, పడమర: ఫ్లాట్ నెం. 19, ఉత్తరం: ఫ్లాట్ నెం. 17. 1వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 02కు హద్దులు: తూర్పు: 1వ అంతస్తులోని ఫ్లాట్ నెం.1, దక్షిణం: ఖాళీ స్థలం, పడమర: ఖాళీ స్థలం, ఉత్తరం: 1వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 3. కారు పార్కింగ్ హద్దులు: తూర్పు: కారు పార్కింగ్ నెం.1, దక్షిణం: ఖాళీ స్థలం, పడమర: మెట్లు, ఉత్తరం: దారి.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.

2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.

3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా సూచించడమైనది.

**తేది : 10.11.2023, స్థలం: విశాఖపట్నం** — **సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

# పొడవుగా కనిపించాలా !



ఎంతందమైన దుస్తులు ధరించినా.. పొట్టిగా కనిపిస్తున్నామని బాధపడిపోతున్నారా? మీ కోసం ఈ సూచనలు చెబుతున్నారు ఫ్యాషన్ నిపుణులు..

- అసలు ఎత్తుకంటే కాస్త పొడవుగా కనిపించేలా చేయడం భ్రమే అయినా.. ఎదుటివారి కళ్లను ఏమార్చగలిగే శక్తి దుస్తులకు ఉంది. షార్ట్ టాప్‌లు, పలాజో ప్యాంట్‌లూ, సింగిల్‌పీస్ లాంగ్‌గౌన్‌లూ, షరారాలు వంటివి పొడవుగా కనిపించేల చేస్తాయి.
- స్ట్రెయిట్ కట్ కుర్తీలూ, ఏ లైన్ టాప్‌లూ వంటివీ మీ శరీరాకృతిని చక్కఆ కనిపించేలా చేస్తాయి. పెద్దపెద్ద ప్రింట్లు మీరు ఎత్తు తక్కువగా కనిపించేఆ చేస్తాయి.
- . చాలావరకూ పట్టు రకాలు బ్రొకేడ్, జరీ హంగులూ, బారీ బార్డర్లతో ఆడంబరంగా కనిపిస్తాయి. వీటిని కట్టుకుంటే మనమూ కాస్త బొద్దుగా కనిపిస్తాం. ఎత్తు తక్కువున్నట్లు అనిపిస్తాం. అందుకే వీటికి బదులు రాసిల్క్, బెనారస్, జార్జెట్, షిఫాన్, క్రేప్ విస్కోస్, లైక్రా మిక్స్‌డ్ కాటన్ వంటి ఫ్యాబ్రిక్ రకాలను ఎంచుకోండి. వీటిల్లో సన్నగానే కాదు.. పొడవుగానూ కనిపిస్తారు. ❑


# ఐదేళ్లొచ్చేదాకా పిల్లల్ని జాగ్రత్తగా..



పిల్లల పెంపకంలో మొదటి అయిదు సంవత్సరాలు ఎంతో కీలకం. ఈ సమయంలోనే వారిలో అనేక కీలక మార్పులు చోటు చేసుకుంటుంటాయి. అందుకే అయిదేళ్లొచ్చేదాకా పిల్లల్ని చాలా జాగ్రత్తగా చూసుకోవాలనంటారు. పెద్దవాళ్లు. ఈ సమయంలో వారిలో జరిగే ప్రతి మార్పును గమనిస్తూ ఉండాలి. ఏదైనా సందేహం వస్తే వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలి. ఈ క్రమంలో గమనిస్తూ ఉండాలి. ఏదైనా సందేహం వస్తే వెంటనే సంప్రదిం చాలి. ఈ క్రమంలో డాక్టర్ వద్దకు వెళ్లినప్పుడు పిల్లల గురించిఏ విషయాలు అడగాలో తెలుసుందామా.. ఏడాది లోపు...



- చిన్నారికి పాలు ఎంతసేపు పట్టాలి? పాలు ఇచ్చేటప్పుడు గ్యాప్ ఎంత ఉండాలి? పీడింగ్ విషయంలో ఏదైనా నియమాలు పాటించాలా.
- బేబీ సరిపడినంత సేపు నిద్రపోతోందని తెలుసుకోవడం ఎలా?
- డైపర్లను వాడచ్చా? ఒక వేళ వాటిని ఉపయోగిస్తే ఎన్ని గంటలకోసరారి మారి మార్చాలి.
- పాపాయికి విటమిన్ డి పరిపడినంత అందుతోందని ఎలా తెలుసుకోవాలి? ఇందుకోసం సప్లిమెంట్లను ఉపయోగించచ్చా?
- బేబీకి స్నానం చేయించే విషయంలో



ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

- చిన్నారి అదేపనిగా ఏడుస్తుంటే ప్యాసిఫయర్లు వాడచ్చా?
- వయసుని బట్టి ఏయే వ్యాక్సిన్లు వేయించాలి?
- పాప ఎత్తు, బరువు, ఎదుగుదల సాధారణంగానే ఉందా?
- సిరప్‌లు వేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.
- ఎన్నిరోజులకు ఒకసారి డాక్టర్ చెకప్ అవసరమవుతుంది.

**1-4 ఏళ్ల లోపు వారికి...**

- పాప/బాబు ఎదుగుదల సాధారణంగానే ఉందా?
- పాటీ ట్రైనింగ్ ఇవ్వడానికి ప్రత్యేక పద్ధతులు ఏవైనా ఉన్నాయా? ఈ క్రమంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.
- సాధారణంగా పిల్లలకు మాటలు ఎప్పుడు వస్తుంటాయి? ఈ విషయంలో గమనించాల్సిన అంశాలేమిటి?
- వయసుకు తగ్గ బరువు ఉందా?
- . ఈ సమయంలో వారిలో వచ్చే కీలక మార్పులు ఏంటి? అవి సాధారణంగానే ఉన్నాయని తెలుసుకోవడం ఎలా?
- ఇప్పటినుంచే వారికి క్రమశిక్షణ అలవాటు చేయాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
- ఒకవేళ పాప/బాబుకి ఆటిజం వంటి సమస్యలు ఉంటే తెలుసుకోవడం ఎలా? వాటి లక్షణాలు ఎలా ఉంటాయి. వీటితో పాటు ఇతర సందేహాలు ఏవైనా ఉంటే వాటిని పేపర్‌పై రాసుకోవడం మంచిది. తద్వారా డాక్టర్ వద్దకు వెళ్లినప్పుడు మర్చిపోయే అవకాశం ఉండదు. ❑

# ఆ ఊరి తలరాత మార్చింది..




**ఆ తండా ఒకప్పుడు నాటుసారా తయారీకి ప్రసిద్ధి. ఇక ఆ ఊళ్లోని బడి తాగుబోతులు, పేకాటరాయుళ్లకు అడ్డా. ఇద్దరు పిల్లలుండే ఆ బడి మూతబడేదే! కానీ అలా జరగలేదు. ఆ ఊరి తలరాత మారింది. పొరుగు జిల్లాల పిల్లలు కూడా ఆ బడికి రావాలని తపనపడుతున్నారు. పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తున్నారు. ఈ మార్పంతా ఓ టీచరమ్మవల్ల సాధ్యమైంది. ఆమే కర్నూలుకి చెందిన కల్యాణి కుమారి. గూర్చి తెలుసుకుందాం...**

పిల్లలతో కళకళలాడే బడినీ, వాళ్ల జీవితాల్లో మార్పునీ చూడాలన్న నా కల. దీన్ని నెరవేర్చుకోవడానికి చాలా సమయమే పట్టింది. అదెలా సాధ్యమైందో చెబుతా. మాది కర్నూలు జిల్లా అలూరు. అమ్మ లక్ష్మీదేవి, నాన్న నెట్టేకల్. నేను మూడో సంతానం. నాన్న హెల్త్ అసిస్టెంట్. ఆదోనిలో బీఎస్సీ, బిఇడి చేశా. పెళ్లయ్యాక మావారు రమేష్ ప్రోత్సాహంతో డిఎస్సీ రాశా. 2010లో హొళగుంద మండలంలోని నాగరకన్వి ప్రాథమిక పాఠశాలలో టీచర్‌గా నా మొదటి పోస్టింగ్. తర్వాత పత్తికొండకు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న జీవరాళ్లమల తండా (జెఎం తండా)లోని ఎంపిపి స్కూల్లో 2017లో చేరా. ఆరువందల జనాభా ఉండే ఆ తంగా పరిస్థితులు మొదట్లో నాకేమాత్రం కొరుకుడు పడలేదు. హాజరు పట్టికలో 14 మంది పిల్లలు ఉండే ఇద్దరే బడికొచ్చేవారు. ఎలాగూ స్కూల్ మూతపడుతుందని వాళ్లని కూడా వాళ్ల అమ్మానాన్నలు వేరే స్కూల్లో చేర్పించడానికి సిద్ధమయ్యారు. నేను వెళ్లేటప్పటికి బడంతా ముళ్ల చెట్లూ, పిచ్చిమొక్కలతో ఉంది. కొంతమంది అక్కడే తాగి పడిపోయేవారు. కొందరు జూదం ఆడేవారు. ఆ పరిస్థితిలో మార్పు తీసుకురావాలి. మావారి సాయంతో మొక్కలు, చెట్లు తీసేసి శుభ్రం చేసుకున్నా. మండల విద్యాశాఖాధికారితో కలిసి ఇంటింటికీ తిరిగి పిల్లల్ని బడికి పంపమని అడిగాను. ఎవరూ స్పందించలేదు. ఒకరిద్దరు మాత్రం..ఫీజులు కట్టేశాం, మధ్యలో పిల్లలను మాన్పించలేం అన్నారు. దాంతో ఆ ఇద్దరు పిల్లల కోసమే అయినా సమయానికి పాఠశాలకు వెళ్లేదాన్ని. వాళ్లతోపాటు నేలపై కూర్చుని పాఠాలు చెప్పేదాన్ని. చార్టులపై బొమ్మలు వేసుకొచ్చి అర్థమయ్యేలా చెప్పేదాన్ని. ఇంకా ఆసక్తి పెంచడానికి ల్యాప్‌టాప్‌లో వీడియోలు చూపించేదాన్ని. ఉదయం ప్రార్థన, సాయంత్రం ఆటలు అన్నీ క్రమం తప్పకుండా ఉండేవి. ఇది గమనించిన గ్రామస్థుల్లో బడిపై నమ్మకం పెరిగింది. తర్వాత ఏడాదికి పిల్లల సంఖ్య పదికి చేరింది. నాలో ధైర్యం కూడా పెరిగింది. మా బడి పిల్లలు బాగా చదవడంతో మిగతా తల్లిదండ్రులు చర్చించుకున్నారు. డబ్బులు వృథా చేసుకుని ప్రయివేటు పాఠశాలలకు ఎందుకు పంపాలనుకున్నారు. ఆ మరుసటి



సంవత్సరానికి 35 మంది అయ్యారు. 2020లో ఈ సంఖ్య 55కు చేరింది. వీళ్లకి వాళ్ల పాఠాలతోపాటు గురుకుల, నవోదయ పాఠశాలల ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించేలా శిక్షణ ఇచ్చా. మా పిల్లల్లో గతేడాది ఐదుగురు, ఈ ఏడాది పదిమందీ గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించారు. బనవాసి అనే అమ్మాయి నవోదయకు ఎంపికయ్యింది. పిల్లలకు నైతిక విలువలు బోధించటం, వ్యక్తిగత శుభ్రతను నేర్పటం బాధ్యతగా భావించా. 'దీర్ఘాయుష్మాన్‌భవ' పేరుతో పిల్లల పుట్టినరోజులు జరిపేదాన్ని. అంగన్‌వాడీ బడికి దోమతెరలు, పంకాలు ఇవ్వటం, పేద పిల్లలకు పుస్తకాలు కొన్విటం చేసేదాన్ని. ఇవన్నీ చూశాక పిల్లల్లోనే కాదు పెద్దల్లోనూ మార్పు వచ్చింది. పాఠశాల పరిసరాల్లోనేకాదు ఊళ్లో కూడా తాగడం మానేశారు. పేకాట ఆడటం లేదు. బడిని గౌరవించడం మొదలుపెట్టారు. ఒక టీచర్‌గా ఇంతకంటే సంతృప్తి పడే విషయం ఏముంటుంది. ఒకప్పుడు నాటు సారాకు పేరొందిన జెఎం తండా.. ఇప్పుడు చదువులకు నిలయమైంది. ఈ గ్రామం నుంచి ఒక్కరంటే ఒక్కరు కూడా ప్రయివేటు పాఠశాలలకు వెళ్లకపోగా అనంతపురం జిల్లాకు చెందిన ముగ్గురు చిన్నారులు.. తమ బంధువుల ఇళ్లలో ఉంటూ ఇక్కడే చదువుకున్నారు. కల్యాణి సేవలను మెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం గతేడాది ప్రతిభా పురస్కారాన్నీ, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డునీ అందించింది. ఇతర పురస్కారాలూ ఎన్నో అందుకున్నారు. ❑


# అందమైన షాండిలియర్ లోలాకులు








షాండిలియర్లు.. ఇంటికి వెలుగులతోపాటు ప్రత్యేక అందాన్నీ తెస్తాయి. వాటి స్ఫూర్తితో తయారైనవే ఈ షాండిలియర్ లోలాకులు. పేరేకాదు.. చూడటానికీ వాటి రూపంలోనే ఉండి. మగువల అందాన్ని మరింత పెంచేస్తున్నాయి. అందుకే యువతా వాటిపై మనసు పారేసుకుంటోంది. ముత్యాలు, క్రిస్టల్స్, సీజెడ్, వజ్రాలు, పూసలు, రంగురాళ్లను పొదుపుకొని చూడగానే మన మనసు దోచేలా భలే ముచ్చటగా ఉన్నాయి కదూ! నచ్చితే ఓసారి ప్రయతి ఏనంచేయండి మరి.











# సకాలంలో నిర్ణయం..

ఆఫీస్‌లో ఉద్యోగుల ఎంపికలో కొంత మంది మహిళలు చేసే తాత్సారంతో సంస్థకు ఇబ్బంది కలుగుతూ ఉంటుంది. ఇలా నిర్ణయం తీసుకోవడానికి గంటలూ, రోజులు వెచ్చిస్తే, అది స్థాయిని తగ్గించడమే కాదు, ఉద్యోగానికే ప్రమాదం కలిగిస్తుందంటున్నారు నిపుణులు.

**ఉద్యోగ బాధ్యతలు** నిర్వర్తించేటప్పుడు వేసే ప్రతి అడుగూ అప్రమత్తంగా ఉండాలి. అంతే వేగంగానూ.. అడుగులేయాలి. ఎక్కువ సమయాన్ని వృథా కానివ్వకుండా విలువైన నిర్ణయాన్ని అందించాలి.అప్పుడే సామర్థ్యం ఉన్న ఉద్యోగిగా పేరు పొందొచ్చు. విధుల్లోనూ నిరూపించుకోవచ్చు. ఉద్యోగులను ఎంపిక చేసే మేజర్ స్థాయిలో మీరున్నప్పుడు అర్హతతోపాటు నైపుణ్యాలున్న వారిని తేలికగా గుర్తించి వారిని చేర్చుకోవడంలో ఆలస్యం చేయకూడదు. వేగంగా ఆలోచిస్తూ, అవతలి వారి సామర్థ్యాలను వెంటనే గుర్తించగలిగేలా ఉంటేనే మీవల్ల సంస్థకు ప్రయోజనమెక్కువ.

**ఆలోచనలో...** సమయానికి తగినట్లుగా, విశ్లేషణాత్మకంగా అలాగే వ్యూహాత్మకంగా ఆలోచించడం నేర్చుకోవాలి. కొత్తగా చేపట్టే ప్రాజెక్టును తీసుకోవాలా వద్దా అనే అధికారం మీకిచ్చినప్పుడు వీలైనంత త్వరగా నిర్ణయం చెప్పగలగాలి.

ఆ అంశంపై కూలంకషంగా పరిశోధన చేస్తే పూర్తి అవగాహన పొందొచర్చు. దీంతో ధైర్యంగా ముందడుగు వేయొచ్చు. అలాగే బృందంతో కలిసి ఆలోచించడం మంచిది. ఎందుకంటే ఈ ప్రాజెక్టును వాళ్లతోనే కలిసి చేయాల్సి ఉంటుంది. అందుకే వారేం చెబుతున్నారో వినాలి. మీ అభిప్రాయమే కాకుండా, కొన్ని చోట్ల సహచరుల అభిప్రాయాల్నీ, ఆలోచనల్నీ తీసుకుంటూ ఉండాలి. ఏదైనా అంశంపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సినప్పుడు గడువుని నిర్దేశించుకోవాలి. దాని ప్రకారం ఓ ప్రణాళిక వేసుకోవాలి. సంస్థకు సంబంధించి బయట నుంచి ఏదైనా ఆర్డరు తీసుకోవాల్సినప్పుడు దాని వల్ల ప్రయోజనాలు ఎక్కువా, తక్కువా అని వేగంగా తెలుసుకోవాలి. లేదంటే ఆ తర్వాత ఆర్డరు దొరకకపోవచ్చు. దీనివల్ల సంస్థకు నష్టం రావొచ్చు. ఇటు వంటప్పుడు ఆ ఆర్డరు ఎంతవరకు ఉపయోగపడుతుందో గుర్తింగలగాలి. దీనికి నిపుణులతో చర్చించాలి. మీ బృందంతో మాట్లాడి, మీ

# వేడుకల్లో ప్రత్యేకంగా..

పండగనగానే కొంచెం స్పెషల్‌గా కనిపించాలనుకోవడం సహజం. రోజూ కంటే మరింత అందంగా మెరిసిపోవాలనుకుంటాం. అందులోనూ దసరా అంటే దుర్గా పూజ, దాండియా.. ఫ్రెండ్స్ బంధువులతో ఒక్కటే హడావిడి! మరి, ఈ పండగ వేళ ప్రత్యేకంగా కనిపించడానికి ఉపయోగించే కొన్ని చిట్కాలు ..

**ముచ్చటైన మోము కోసం..**



అందం విషయంలో తొలి ప్రాధాన్యం ముఖానిదే! ఈ క్రమంలోనే ముఖం,కళ్లు, పెదాలు.. కళగా ఉంటేనే ముఖ సౌందర్యం ఇనుమడిస్తుంది. అందుకోసం ఈ చిట్కాలు పాటిస్తే సరి.

- చివరి నిమిషంలో అందంగా కనడాలన్న ఆలోచనతో కనుబొమ్మలు సరిచేయడం, ముఖంపై గల అవాంఛిత రోమాలను తొలగించడం చేయకూడదు. కనుబొమ్మలు మరీ ఎక్కువగా పెరిగాయనుకుంటే చుట్టూ ఉన్న కొన్ని వెంట్రుకలను మాత్రం తొలగించి, మిగిలిన వాటిని కన్సీలర్ సహాయంతో చర్మం రంగులో కలిసేలా చేయాలి. తద్వారా సహజసిద్ధంగా కనిపించే అవకాశం ఉంటుంది.



- ఒకవేళ కళ్ల కింద నలుపు ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తే చల్లని పాలలో దూదిని ముంచి కళ్లపై పెట్టుకుని కాసేపు కునుకు తీయండి. అదే సమయంలో అందుబాటులో ఉన్నఏదైనా ఒక పండు గుజ్జునో లేక టొమాటో రసాన్నో ముఖానికి, మెడకి ప్యాక్‌లా వేసుకుని ఇరవై నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేస్తే ఒకేసారి రెండు పనులూ పూర్తవుతాయి.

3. సరైన నిద్ర ముఖాన్ని మరింత కాంతివంతం చేస్తుందని మర్చిపోకండి. అందుకే ఎంత హడావిడిగా ఉన్నా నిద్ర సమయాన్ని ఆత్రం తగ్గించకండి.

- కాస్త ఉప్పు, చిటికెడు వంటసోడా కలిపి దంతాలను శుభ్రం చేసుకుంటే దంతాలు మిలమిలా మెరుస్తాయి.
- పెదాలను చక్కెరతో స్క్రబ్ చేసి, కడిగిన తర్వాత వెంటనే మాయిశ్చరైజర్ రాసుకోవాలి.



**కురులు కూడా ముఖ్యమే ...**

హెయిర్ ప్యాక్ వేసుకుని సమయం లేకపోతే నాలుగు విటమిన్-ఇ ట్యాబ్లెట్లను కత్తిరించి, అందులోని లిక్విడ్‌ని మీ వెంట్రుక లకు సరిపడేంత కొబ్బరినూనెలో కలిపి కుదుళ్ల నుంచి వెంట్రుకల చివర్ల వరకు పట్టించాలి. ఆపై ఒక ఐదు నిమిషాలు మర్దన చేసి ఇరవై నిమిషాల తర్వాత షాంపూ చేసుకోవాలి. '(కళ్లకు, ముఖానికి ప్యాక్ వేసుకున్న సమయంలోనే ఈ నూనెను కూడా ప్లై చేసుకోవడం వల్ల సమయం కలిసొస్తుంది)


**మృదువైన చేతులు, సున్నితమైన పాదాల కోసం....**

- . మెనిక్యూర్, పెడిక్యూర్ చేయించుకునే సమయం లేనప్పుడు చేతికి, కాలికి ఉన్న గోల్లని షేప్ చేసుకుని, హెయిర్ మాస్క్ కోసం తయారు చేసుకున్న కొబ్బరి నూనె మిశ్రమాన్ని పట్టించాలి.
- మడమలకి ఉన్న పగుళ్లని మృత చర్మాన్ని స్క్రబ్బర్‌తో తొలగించాలి.
- ఇందాక తయారు చేసుకున్న ఫేస్‌ప్యాక్‌ని గోల్ల భాగం వదిలి.. కాళ్లు, చేతులకు రాసుకుని ఆరిన తర్వాత కడిగేయాలి. కడిగిన వెంటనే మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ❑



# శివశక్తి స్వరూపం 'కార్తీకం'

జగత్తు యావత్తు భక్తి ప్రపత్తులతో కొలిచే దైవం పరమ శివుడు, ఓమ్ నమ శివాయ అన్న నామస్మరణతో శివం శంభో శివరూపం ప్రతి బింబించే ప్రతిరూపమే పరమ శివుడు. శివతత్వం ఓ జ్ఞాన స్వరూపం ఈ కార్తీకమాసం ఒక శివ శక్తి స్వరూపం భూలోకంలో శివ భక్తులకు దైవం కైలాస నాథుడు ఒక్కడే ఆయనకు ఎన్నో నామములు ఈశ్వరుడు. బోళా శంకరుడు, ఆది శంకరుడు, నిశా దరుడు, త్రినేత్రుడు, ముక్కంటి, జటా జూట దారి, పరమేశ్వ రుడు, జగానికి ఒక్కడే దైవం కైలాసగిరీసుడు త్రిమూర్తుల స్వరూపం శశశంకరుడు. మల్లికార్జున, కాశీ విశ్వేశ్వరుడు, మహిశ్వరుడు, జగదీశ్వరుడు, ఇలా ఎన్నో నామములు కలిగినటువంటి పరమశివుని ఆరాధన శైవ తత్వం నుండే ఆరంభం అవుతుంది. శివతత్వం నుండే జ్ఞానం అలవడుతుంది. స్మశానంలో నివసించే విభూతి ధరించిన శివం సకల మానవాళికి ఒక సందేశం. ఈ జీవితం శాశ్వతం కాదు. పరమాత్మ స్వరూపమే శాశ్వతం అన్న నగ్న సత్యం ఆత్మజ్ఞానం కాగలదు. అన్న విషయం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ఆత్మ జ్ఞానం ఒక దివ్యమైన శక్తి శివతత్వంతో కూడిన ప్రకాశం కల దివ్యజ్యోతి అట్టి దివ్యజ్ఞానం గురించి జీవుడు తెలుసుకోవాలి. అందుకు పరమాత్మ తత్వం గ్రహించాలి. మానవుడికి భక్తి మార్గం ప్రభోదించే శివతత్వం సకల మానవాళికీ సందేశం ఈశ్వరత్వం వల్ల ద్యానం జ్ఞానం అలవడుతాయి జ్ఞానం వలన వివేకం సిద్ధిస్తుంది. ఈ లోకంలో ఈశ్వరానుగ్రహం లేనిదే ఏదీ మన సొంతం కాదు. దేనికైనా సరే సర్వేశ్వరుని అనుగ్రహం ఉండాలి. శివతత్వం యొక్క పరమ ధర్మం గురించి అందరూ గ్రహించాలి. అది ఒక జ్ఞాన స్వరూపమని పరమ పవిత్రమైన కార్తీక మాసం పరమార్థం ఇదేనని అందరూ గ్రహించాలి. ❑



ఆధ్యాత్మికం




# సిద్దిపేట జిల్లాలో కారుదే జోరు


హారీశ్‌రావు - బిఆర్ఎస్


ప్రభాకర్‌రెడ్డి - బిఆర్ఎస్


పొన్నం ప్రభాకర్ - కాంగ్రెస్

## 3 స్థానాలను కైవసం చేసుకున్న బిఆర్ఎస్ అభ్యర్థులు

## హుస్నాబాద్‌ను కైవసం చేసుకున్న కాంగ్రెస్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల్లో కారు హవానే జోరుగా సాగింది. హుస్నాబాద్‌లో మాత్రం కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది.

సిద్దిపేట పట్టణ శివారు ఇందూరు ఇంజినీరింగ్ కాలేజీలో ఆదివారం నిర్వహించిన కౌంటింగ్‌లో ప్రతి రౌండ్‌లో హుస్నాబాద్ మిన హాయించి బిఆర్ఎస్ అభ్యర్థులు ఆధిక్యతను చాటుకుంటూ వచ్చారు. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ అభ్య ర్థులు ప్రత్యర్థులను మట్టికరిపించి విజయకేతనం ఎగురవేశారు. హు స్నాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ 18,472 మెజార్టీతో విజయం సాధించారు. సిద్దిపేట నుంచి హారీశ్‌రావు 81,620 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దుబ్బాకలో బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి 53,707 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. గజ్వేల్ కెసిఆర్ 45, 283 మెజార్టీతో గెలుపొందారు. సిద్దిపేటలో హరీశ్‌రావు 1,04,109 ఓట్లు సాధించి సమీప కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణపై 81,620 మెజార్టీతో గెలుపొందారు. అలాగే హుస్నాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ 99,769 ఓట్లు సాధించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సతీష్‌కుమార్‌పై 18,472 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

దుబ్బాకలో బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి 97,451 ఓట్లు సాధించి సమీప బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావుపై 53,707 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

గజ్వేల్‌లో సిఎం కెసిఆర్ లక్షా 11 వేల 244 ఓట్లు సాధించి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌పై 45,283 ఓట్ల మెజార్టీతో మూడోసారి ఘనవిజయం సాధించారు. మొత్తం మీద జిల్లాలో మూడుస్థానాల్లో కారు హవా జోరుగా సాగడంతో ప్రత్యర్థులు మట్టికరిచారు.

# డిజిపి అంజనీకుమార్‌పై సస్పెన్షన్ వేటు

## అదనపు డిజిలు సంజయ్‌కుమార్‌జైన్, మహేష్ భగవత్‌కు నోటీసులు

## ఇన్‌ఛార్జి డిజిపిగా రవిగుప్తా

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన వేళ ఆదివారం నాడు పోలీసు శాఖకు ఎన్నికల కమిషన్ పెద్ద ఝలక్ ఇచ్చింది. ఎన్నికల కోడ్ అమల్లో వుండగా పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డిని ఆయన ఇంటికి వెళ్లి కలిసినందుకు డిజిపి అంజనీ కుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు. డిజిపిపై సస్పెన్షన్ వెంటనే అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. ఆదివారం సాయంత్రం వెలువడిన ఈ ఆదేశాలు పోలీసు శాఖలో తీవ్ర కలకలం రేపాయి. ఓవైపు రాష్ట్రంలో కొత్త సర్కారు ఏర్పాటుకు సంబంధించి భద్రతాపరమైన ఏర్పాట్లలో డిజిపి అంజనీ కుమార్ ఆధ్వర్యంలో ఉన్నతాధికారులు నిమగ్న మై వున్న తరుణంలో ఎన్నికల కమిషన్ డిజిపిని సస్పెండ్ చేస్తూ జారీచేసిన ఆదేశాలు ఉన్నతాధికారులను షాక్‌కు గురిచేశాయి. రాష్ట్ర చరిత్రలో ఎన్నికల సంఘం పోలీ సు శాఖకు బాస్‌గా వున్న డిజిపిని సస్పెండ్ చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాగా డిజిపిని సస్పెండ్ చేసిన ఎన్నికల సంఘం ఇదే సమయంలో డిజిపితో పాటు రేవంత్ రెడ్డిని కలిసిన శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్‌లకు తాఖీదులు జారీ చేసింది. దీనిపై వెంటనే వివరణ ఇవ్వాలని ఆదేశించింది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు పలువురు పోలీసు అధికారులను ఎన్నికల సంఘం బదలీ చేయడం, కొందరి ని సస్పెండ్ చేయడం తెలిసిందే. ఇక ఉన్న పళంగా విధుల నుంచి తప్పించినవారిలో నాటి సిటీకొత్వాల్ ఆనంద్ వున్నారు. ఆయన తోపాటు పలు జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లు వున్నారు. ఇలా బదిలీ అయిన వారిలో ఆనంద్‌కు ఇప్పటి వరకు పోస్టింగ్ లభించ లేదు. ఇక పోలింగ్‌కు ఒక్క రోజు ముందు హైదరాబాద్ లోని సెంట్రల్ జోన్ డిసిపి వెంకటే శ్వర్లు నాయక్‌తో పాటు చిక్కడపల్లి ఎసిపి యాదగిరి, ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జహంగీర్ యాదవ్ లను ఎన్నికల సంఘం సస్పెండ్ చేయడం సంచలనం రే పింది.

**ఇన్‌ఛార్జి డిజిపిగా రవిగుప్తా బాధ్యతల స్వీకరణ**

ఇదిలా వుండగా రాష్ట్ర ఇన్‌ఛార్జి డిజిపిగా విజిలెన్స్, ఎసిబి విభాగాల డిజిగా వున్న రవిగుప్తా ఆదివారంరాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు డిజిపిగా వున్న అంజనీ కుమార్‌ను ఎన్నికల ప్రధాన కమిషనర్ వికాస్ రాజ్ సస్పెండ్ చేయడం తెలిసిందే. ఆదివారం సాయంత్రం డిజిపిగా వున్న అంజనీ కుమార్‌ను ఎన్నికల ప్రధాన కమిషనర్ సస్పెండ్ చేయడం సంచలన ం రేపగా ఆయన స్థానంలో సీనియర్లుగా వున్న వారి పేర్లను సూచించాలని ఎన్నికల సంఘం రాష్ట్ర సర్కారును కోరింది. ఎన్నిక ల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర సర్కా రు 1990 బ్యాచ్‌కు చెందిన విజిలెన్స్, ఎసిబి విభాగాల డిజి రవి గుప్తా, 1991 బ్యాచ్‌కు చెందిన పోలీసు హౌసింగ్ బోర్డు ఎండి రాజీవ్ రతన్, 1992 బ్యాచ్‌కు చెందిన హోం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్‌ల పేర్లను సూచిస్తూ ఎన్నికల సంఘానికి సిఫార్సు చేసింది. వీరిలో అందరికంటే సీ నియర్‌గా వున్న రవిగుప్తాను నియమించాలని ఎన్నికల సంఘం సూచించడంతో ఆ మేరకు చీఫ్ సెక్రటరీ శాంతికుమారి వెంటనే ఆదేశాలు జారీ చేశారు. ఇంఛార్జి డిజిపి గా నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే రవి గుప్తా డిజిపి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ అధికారులు వు న్నారు. రాష్ట్ర సర్కారు కొత్త డిజిపిని ఎంపిక చేసే వరకు రవి గుప్తా ఇంఛార్జి డిజిపిగా వుంటారు.

# సిరిసిల్ల నియోజకవర్గంలో కెటిఆర్ విజయం

## వేములవాడలో కాంగ్రెస్ అభ్యర్థి ఆదిశ్రీనివాస్ గెలుపు


కెటిఆర్ - బిఆర్ఎస్


ఆది శ్రీనివాస్ - కాంగ్రెస్

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబరు 3, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన ఓట్ల లెక్కిం పులో ఒకటి బిఆర్ఎస్ గెలుచుకోగా మరొకటి కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. సిరిసిల్ల నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి కల్వ కుంట్ల తారకరామరావు, వేములవాడ నియో జకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీని వాస్ గెలుపొందారు. సిరిసిల్లలో కెటిఆర్ 29,687 ఓట్లతో విజయం సాధించగా, వేములవాడలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీని వాస్ 14,581 ఓట్ల తో గెలు పొందారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ తన సమీప ప్రత్యర్థి చల్మెడ లక్ష్మి నర సింహారావుపై వి జయం సాధిం చారు. ఆది శ్రీనివాస్‌కు 71,451 ఓట్లు, బిఆర్ఎస్ లక్ష్మి నరసింహారావుకు 56,780, బిజెపి చెన్నమనేని వికాస్‌రావుకు 29,533 ఓట్లు వచ్చాయి.

సిరిసిల్లలో బిఆర్ఎస్ అభ్యర్థి కెటిఆర్ సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కెకె మహేందర్ రెడ్డిపై విజయం సాదించారు. బిఆర్ఎస్ అభ్యర్థి కెటిఆర్‌కు 89,244 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి 59,557, బిజెపి అభ్యర్థి రాణి రుద్రమకు 18,328 ఓట్లు, బిఎస్పీ పిట్టల భూమేష్‌కు 7585 ఓట్లు వచ్చాయి. సిరిసిల్లలో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి ఎన్నికల్లో ప్రబావం చూపిస్తాడని అనుకున్నప్పటికి కేవలం ఆయనకు 2536 ఓట్లు వచ్చాయి.


సీతక్క - కాంగ్రెస్

# ములుగులో సీతక్క ఘన విజయం

## 33,700 భారీ మెజార్టీతో గెలుపు

**ములుగు, డిసెంబరు 3, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క ఘనవిజయం సాధించారు. ప్రతిపక్షం హోదాలో నిత్యం ప్రజల్లో ఉండే ప్రజా సమస్యలపై పోరాటం చేసిన దనసరి అనసూయ అలియాస్ సీతక్కను నియోజకవర్గ ప్రజలు 33,700 ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించారు. సీతక్క గెలుపుతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ములుగుతో పాటు జిల్లాలోని పలు గ్రామాల్లో సంబరాలు జరుపుకున్నారు. ఎన్నికల కౌంటింగ్‌లో అన్ని రౌండ్లలో కలిపి మొత్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్కకు 1,00,909 ఓట్లు రాగా, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగజ్యోతికి 68,327 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్కకు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగజ్యోతి కంటే 33,700 మెజార్టీ వచ్చింది.

# బిఎస్‌పి ఓటమి నిరుత్సాహపరిచింది

## రేవంత్‌రెడ్డికి అభినందనలు: ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వచ్చిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నిరుత్సా హ పరిచాయని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఎన్నికల సమయంలో పార్టీకి ఎదురైన ఒడిదుడుకులను చక్కదిద్దుకుని రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతాయని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాల కోసం రాత్రింబవళ్లు శ్రమించిన బీఎస్పీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో బహుజనవాదాన్ని గడప గడపకు తీసుకొని వెళ్లి పేదలకు గొంతుకగా ఉండటమే పార్టీ ముందున్న ప్రధాన లక్ష్యమని ప్రవీణ్‌కుమార్ తెలిపారు. తెలంగాణలో చారిత్రక విజయం సాధించేందుకు కాంగ్రెసన పార్టీని ముందుండి నడిపించిన టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలుపుతూ సిర్పూరు ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ హరీష్ బాబుగారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# ఓరుగల్లులో కాంగ్రెస్ జోరు.. కారు బేజారు

## ఓటమిపాలైన రాజకీయ ఉద్దండులు

## కాంగ్రెస్‌కు పది స్థానాలు.. బిఆర్ఎస్‌కు రెండు

## తూర్పులో మూడో స్థానానికి పరిమితమైన బిఆర్ఎస్

## ఓటమిపాలైన పార్టీ ఫిరాయింపుదారుడు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ముచ్చటగా మూడోసారి జరిగిన రాష్ట్ర శాసన సభ ఎన్నికల ఫలితాల్లో ఉద్యమాల ఖిల్లా, పోరుగల్లు అయినా ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ జోరుకొనసాగగా కారు బేజారైంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 12 స్థానాలు ఉండగా పది నియోజకవర్గాలను కాంగ్రెస్ కైవసం చేసుకోగా బిఆర్ఎస్ కేవలం రెండు స్థానాలకే పరిమితమైంది. చారిత్రాత్మకమైన రాజకీయ చైతన్యం కలిగిన ఓరుగల్లులో అనూహ్య రీతిలో పూర్వ వైభవాన్ని హస్తం దక్కించుకొని హస్తగతమైంది. మంత్రి ఎర్రబెల్లితో సహా సీనియర్ ఎమ్మెల్యేలు, రాజకీయ ఉద్దండులు సైతం ఈ ఎన్నికల్లో ఓటమి పాలైనారు. శ్రీమతి సోనియాగాంధీ ప్రకటించిన కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో పాటు కాంగ్రెస్ మేనిఫేస్టోను ప్రజలు నమ్మి హామీలు నెరవేర్చని బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓరుగల్లు ప్రజలు ఓటమిని చవిచూపించారు. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో ఫలితాల సరళిని పరిశీలిస్తే మంత్రి ఎర్రబెల్లి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన పాలకుర్తిలో మామిడాల యశస్విని రెడ్డి మంత్రి ఎర్రబెల్లిపై 47132 ఓట్లతో భారీ మెజార్టీ సాధించి అతిచిన్న వయస్సులో రాజకీయ ఉద్దండుడైన ఎర్రబెల్లిపై ఘన విజయం సాధించి తెలంగాణ రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీ రికార్డు సృష్టించింది. అదేవిధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో గత నాలుగు పర్యాయాలు ఓటమి ఎరగని టీసీ నేతగా పేరున్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ బిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌పై కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి 15337 ఓట్లతో ఘన విజయం సాధించి మొట్టమొదటి సారిగా అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా అడుగుపెట్టబోతున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ మంత్రి వరంగల్ తూర్పు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి కొండా సురేఖ బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావుపై 15043 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించగా బిఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ మూడో స్థానానికి పరిమితమయ్యాడు.. అదేవిధంగా పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి ఇటీవలనే కాంగ్రెస్ పార్టీలో చేరి టిక్కెట్ దక్కించుకొని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిపై 7941 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అదేవిధంగా భూపాలపల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిపై 51975 ఓట్లతో ఘన విజయం సాధించి మొట్టమొదటి సారిగా అసెంబ్లీలో కాలుమోపపోతున్నారు. అదేవిధంగా ములుగు నియోజకవర్గం దనసరి సీతక్క బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిపై 33700 మెజార్టీతో విజయం సాధించి హ్యాట్రిక్ సొంతం చేసుకున్నారు. నర్సంపేట కాంగ్రెస్ అభ్యర్థి సీనియర్ నాయకులు దొంతి మాధవరెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై 18889 ఓట్లతో విజయం సాధించారు. వర్దన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్. నాగరాజు, బిఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్‌పై 20027 ఓట్లతో ఘన విజయం సాధించి మొట్టమొదటి సారిగా అసెంబ్లీలో అడుగు పెట్టబోతున్నారు. ఇతను విశ్రాంత ఐపీఎస్‌గా రిటైర్ అయి ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరి సీనియర్ ఎమ్మెల్యే అయిన ఆరూరి రమేష్‌ను ఓడించి రికార్డు సృష్టించి నూతనంగా అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నారు. అదేవిధంగా మహబూబా బాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి శంకర్‌నాయక్‌పై కాంగ్రెస్ అభ్యర్థి మురళినాయక్ 50171 ఓట్ల పైచిలుకుతో గెలుపొంది మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో అడుగు పెట్టబోతున్నారు. అదేవిధంగా సీనియర్ రాజకీయ ఉద్దండుడు ఓటమి ఎరుగని నేతగా పేరున్న డోర్నకల్ బిఆర్ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్‌పై కాంగ్రెస్ అభ్యర్థి రాంచంద్రునాయక్ 40438 ఓట్లతో గెలుపొంది కొత్తగా అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నారు. కాగా జనగామాలో బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై 16418 ఓట్లతో విజయం సాధించారు. సీనియర్ రాజకీయ నేత మాజీ డిప్యూటి సీఎం, స్టేషన్ ఘన్‌పూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరాపై 8233 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కాగా ఈ ఎన్నికల ఫలితాల్లో ఓరుగల్లు హస్తగతం కాగా కాంగ్రెస్ జోరు కొనసాగి కారు పార్టీ బేజారైంది. కాగా సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలతో పాటు కాంగ్రెస్ మేనిఫేస్టోను ప్రజలు గులాబీ పార్టీకి గుణపాఠం చెప్పారు. ఎందరో రాజకీయ ఉద్దండులుగా పేరొందిన వరుస విజయాలను నమోదు చేసిన నేతలు కాంగ్రెస్ అభ్యర్థుల చేతుల్లో అనూహ్యంగా ఓటమి పాలయ్యారు. కాగా 2018లో భూపాలపల్లి నుండి కాంగ్రెస్ పార్టీలో గెలిచి పార్టీ ఫిరాయించి బిఆర్ఎస్‌లో చేరిన వెంకట రమణా రెడ్డికి ఈ సారి భూపాలపల్లిజయశంకర్ జిల్లా ప్రజలు గట్టి గుణపాఠం చెప్పి చిత్తుగా ఓడించారు.

**కాంగ్రెస్ శ్రేణుల్లో కథనోత్సవం**

**బిఆర్ఎస్‌లో నైరాశ్యం..**

కాగా గత రెండు పర్యాయాలు ఓరుగల్లులో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ శ్రేణులుపది మంది బిఆర్ఎస్ అభ్యర్థులు ఓటమి పాలవ్వడంతో ఊహించని పరిణామాలకు బిఆర్ఎస్ అభ్యర్థులు కంగుతిన్నారు. కాగా గెలుపొందిన పది నియోజక వర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేల అనుచరులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

# ఈ విజయం అమరవీరులకు అంకితం

## టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పదేళ్ల నియంత పాలనకు చరమగీతం పాడారని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం అన్నారు. ఈ విజయం తెలంగాణ అమర వీరులకు అంకితమని పేర్కొన్నారు. ఆదివారం అసెంబ్లీ ఫలితాలు వెల్లడైన అనంతరం ఆయన గన్‌పార్క్ అమర వీరుల స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారనీ, ఇది ప్రజాస్వామ్య విజయమని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పాటయ్యే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందనీ, ప్రజాబద్ధంగా పాలన సాగిస్తుందన్న విశ్వాసాన్ని ఈ సందర్భంగా ఆయన వ్యక్తం చేశారు.


పరిగి ఎమ్మెల్యేగా ధ్రువీకరణ పత్రం తీసుకుంటున్న రామ్మోహన్‌రెడ్డి

# పరిగిలో కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి విజయం

**పరిగి, డిసెంబరు 3, ప్రభాతవార్త :** పరిగిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టి.రామ్మోహన్ రెడ్డి ఘనవిజయం సాధించారు.తమ సమీప బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డిపై 22వేల 481 మెజార్టీతో గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ్మోహన్ రెడ్డికి 96వేల 284 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి మహేష్‌రెడ్డికి 73వేల 803 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి మారుతి కిరణ్ భూనేటికి 16వేల 118 ఓట్లు వచ్చాయి.

# పిన్న వయసులో భారీ విజయాలు

## 30 యేళ్లలోపు వయసులోనే

## రోహిత్, యశస్విని, పర్ణిక జయకేతనం

## అతిఎక్కువ వయసున్న వ్యక్తిగా పోచారం

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** నిండా 30 యేళ్ల లేవు...అయినా ఎన్నికల బరిలోకి దిగిన తొలిసారే ప్రత్యర్థులను మట్టి కరిపించారు. ఆది వారం వెల్లడైన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో రాజకీయాలతో ప్రత్యక్షంగా ఎలాంటి సంబంధం లేకపోయినా తొలి ఎన్నికల్లోనే సత్తా చాటి విజయ దుందుభి మోగించారు. మెదక్‌లో మైనంపల్లి రోహిత్ రావు, పాలకుర్తిలో మామిడాల యశస్విని రెడ్డి, నారాయణపేటలో చిట్టెం పర్ణికారెడ్డి జయకేతనం ఎగుర వేశారు. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన 26 ఏళ్ల యశస్వినిరెడ్డి సమీప బీఆర్ఎస్ ప్రత్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుపై ఘన విజయం సాధించారు. 2018లో బీటెక్ పూర్తి చేసిన ఆమె వివాహానంతరం అమెరికాకు వెళ్లిపోయారు. అక్కడ కొంతకాలం స్థిరాస్థి వ్యాపారం చేసి ఎన్నికలకు కొద్ది రోజుల ముందు విదేశాల నుంచి తిరిగి వచ్చారు. అంతకు ముందు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించగా, ఆమె భారత పౌరసత్వం కోసం చేసిన దరఖాస్తు ముందుకు కదలకపోవడంతో పోటీ నుంచి తప్పుకున్నారు. దీంతో ఆమె స్థానంలో కోడలు యశస్విని రెడ్డికి అవకాశం దక్కింది. మెదక్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన 26 ఏళ్ల మైనంపల్లి రోహిత్ బీఆరెస్ అభ్యర్థి పద్మా దేవేందర్ రెడ్డిపై ఘన విజయం సాధించారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కుమారుడైన రోహిత్ రావు మేడ్చల్‌లోని మెడిసిటీ వైద్య కళాశాల నుంచి ఎంబీబీఎస్ పూర్తి చేసి రెండు గోల్డ్‌మెడల్స్ సైతం సాధించారు. హైదరా బాద్‌లో వైద్యుడిగా ఉంటూనే స్వచ్ఛంద సంస్థ పేరిట సేవలందించారు. మెదక్ నుంచి బీఆర్ఎస్ టికెట్ ఇప్పించాలని తండ్రి తీవ్రంగా ప్రయత్నించి చివరకు తండ్రీ కొడుకు లిద్దరూ కాంగ్రెస్‌లో చేరారు. కోరుకున్న విధంగా హన్మంతరావు మల్కాజ్‌గిరి నుంచి రోహిత్ మెదక్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీ చేయగా రోహిత్ 9 వేలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు. నారాయణపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగిన 30 ఏళ్ల చిట్టెం పర్ణికా రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి రాజేందర్ రెడ్డిపై 7950 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ప్రస్తుతం వైద్య విద్యలో పీజీ రేడియాలజిస్ట్ చేస్తున్న పర్ణికా రెడ్డి తాత చిట్టెం నర్సిరెడ్డి మక్తల్ ఎమ్మెల్యేగా, తండ్రి వెంకటేశ్వర్ రెడ్డి పిసిసి సభ్యుడిగా పని చేశారు. కాంగ్రెస్ అధిష్టానం ఈ ఎన్నికల్లో పర్ణికకు అవకాశం ఇచ్చింది. పర్ణిక తల్లి లక్ష్మి పౌరసరఫరాల శాఖలో అదనపు కార్యదర్శిగా ఉన్నారు. బీజేపీ నేత, మాజీ మంత్రి డీకే అరుణ పర్ణికకు మేనత్త కావడం విశేషం. కాగా ఈసారి విజయం సాధించిన వారిలో ఎక్కువ వయ సున్న వ్యక్తిగా ప్రస్తుత స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి నిలిచారు.

# ఖమ్మంలో 10కి 9 స్థానాలు కాంగ్రెస్ కైవసం

## పాలేరు, ఇల్లందులో భారీ మెజారిటీ

## భద్రాచలంలో బిఆర్ఎస్ విజయం

**ప్రభాతవార్త, ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించింది. 10కి 9 స్థానాల్లో విజయకేతనం ఎగురవేసింది. భద్రా చలం మినహా అన్ని స్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించారు. పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి 56 వేల మెజార్టీ రాగా, ఖమ్మంలో తుమ్మల నాగేశ్వరరావుకు 50 వేల ఓట్ల మెజార్టీ సాధించారు. మధిరలో మల్లు భట్టి విక్రమార్కకు 33 వేల మెజార్టీ రాగా, ఇల్లందులో 57 వేల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య ఘన విజయం సాధించారు. అశ్వారావుపేటలో జారె ఆది నారాయణకు 28వేల ఓట్ల మెజార్టీ రాగా, పినపాకలో పాయం వెంకటే శ్వర్లుకు 34 వేల ఓట్ల మెజార్టీ వచ్చింది. వైరాలో కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్ నాయక్ 33 వేల మెజార్టీ రాగా, కొత్తగూడెంలో కాంగ్రెస్ బలపరి చిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు 26 వేల మెజార్టీతో గెలుపొందారు.

గత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో కేవలం ఖమ్మం అసెంబ్లీ స్థానంలోనే బీఆర్ఎస్ విజయం సాధించగా, ప్రస్తుత ఎన్నికల్లోనూ భద్రాచలం మాత్రమే గెలచి గత ఫలితాలను పునరావృతం చేసుకున్నట్లయింది. కాగా ఉమ్మడి జిల్లాలో నాలుగైదు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు విజయవకాశాలు ఉంటాయని అందరూ భావించి నప్పటికీ సిట్టింగ్‌లకే తిరిగి సీట్లు కేటాయించిన ఫలితంగా ఇంతటి ఘోర పరజయాన్ని మూట గట్టుకుంది. కొత్తగూడెంలో బీఆర్ఎస్ భ్యర్థి వనమా వెంకటేశ్వరరావు మూడవ స్థానానికి పరిమితం కాగా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకట్రావు సిపిఐ అభ్యర్థి కూనంనేనికి గట్టి పోటీ ఇచ్చారు.

ప్రధానంగా ఖమ్మం నియోజకవర్గంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుల నడుమ పోటీ నువ్వా నేనా అన్నట్లు ఉంటుందని అందరూ భావించినప్పటికీ ఊహించని విధంగా తుమ్మల 50 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం హస్తం హవాకు అద్దం పడుతుంది. అదలా ఉండగా గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున గెలుపొంది బీఆర్ ఎస్‌లో చేరిన రేగా కాంతారావు, వనమా వెంకటేశ్వరరావు,బానోతు హరిప్రి య, కందాళ ఉపేందర్‌రెడ్డిను ఈ ఎన్నికల్లో ఓటమి చవిచూడటం సర్వత్రా చర్చానీయాంశం అయింది.

# అప్పన్న సన్నిధిలో చంద్రబాబు, అశోక్ గజపతిరాజు

విజయనగరం, డిసెంబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి





తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి ఆదివారం సింహాచలం అప్పన్న దర్శనం చేసుకున్నారు. చంద్రబాబు దంపతులకు ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. సతీ సమేతంగా అప్పన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చంద్రబాబు దంపతులు ఆలయంలో శిఖర దర్శనం చేసుకున్నారు. మాన్సాస్ ఛైర్మన్, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, ఆయన సతీమణి సునీలా గజపతి రాజు, కుమార్తె అదితి గజపతి రాజు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీ అండగా ఉంటుంది : మాజీ ఎమ్మెల్యే



శృంగవరపుకోట, డిసెంబర్ 3, ప్రభాతవార్త

టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తూ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఎస్.కోటకు చెందిన పార్టీ సీనియర్ కార్యకర్త గనివాడ చిన అప్పారావును ఆయన నివాసంలో ఆదివారం మాజ ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి పరామర్శించారు. వైద్య ఖర్చులు నిమిత్తం అప్పారావుకు కోళ్ళ ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. అలాగే ఎస్.కోటకు చెందిన మరోక టడీపీ సీనియర్ కార్యకర్త కాపు చినబాబు కూడా గత కొంత కాలంగా అనారోగ్య సమస్యల కారణంగా బాధపడుతుండటంతో ఈ విషయం తెలుసుకున్న కోళ్ళ చినబాబును నివాసంలో పరామర్శించారు. కుటుంబ ఎభ్యులకు ధైర్యం చెప్పారు. భవిష్యత్‌లో మీకు మెరుగైన వైద్యం అందించేందుకు నేను తోడుగా ఉంటానని కోళ్ళ లలితకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, మండల టీడీపీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, మాజీ ఎంపిటిసి గనివాడ లక్ష్మి, మాజీ వైస్ ఎంపిపి రమణాజీ, టీడీపీ నాయకులు కె.మల్లేశ్వరరావు, బి.అరుణ, ఎస్.రామకృష్ణ, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.కిరణ్, అనకాపల్లి చెల్లయ్య, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఓటర్లు జాబితాలు జనసేన పరిశీలన




గజపతినగరం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని పోలింగ్ బూత్‌లలో ఏర్పాటు చేసిన ఓటర్ల నమోదు ప్రత్యేక శిబిరాను మాజీ మంత్రి జనసేన పిఎసి సభ్యురాలు పడాల అరుణ ఆ పార్టీ మండల అధ్యక్షుడు మునకాల జగన్నాథరావు ఆదివారం సందర్శించి ఓటర్లు జాబితాలను పరిశీలించారు. గజపతినగరం బజార్‌సెంటర్ లో గల పోలింగ్ బూతు ముందుగా సందరిస్శంచి ఓటరు జాబితాను పరిశీలించారు. డబుల్ ఎంట్రీలను గుర్తించి వాటిని తొలగించమని బిఎల్ఒలకు సూచించారు. అలాగే కుమ్మర వీధికి చెందిన **20** మంది కొత్త ఓటర్ల నమోదు ఫారం **6** దరఖాస్తులను బిఎల్ఒకు అందజేశారు. ఆ తరువాత మరికొన్ని కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పడాల శరత్‌చంద్, తాళ్ళపూడి త్రివేది అరుణ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

మక్కువ, డిసెంబర్ 3, ప్రభాతవార్త



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని వెంకట భైరిపురం పాఠశాలలో నిర్వహించారు. ముఖన్య అతిథిగా వెంకట భైరవపురం సర్పంచ్ మరడ వెంకటరత్నం, ఎమ్మెసాసర్ ఫౌండేషన్ సంస్థ అధినేత మండ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగత్వం శారీరానికి తప్ప మసనుకు కాదని ఎంతో మంది దివ్యాంగులు అనేక రంగాల్లో ఇప్పటికే రాణిస్తురన్నారు. అటువంటి వారిని ఆదర్శంగా తీసుకుని వారిలాగే ఉన్నతమైన స్థానాల్లో రాణించాలని తెలియజేశారు. దివ్యాంగులకు ఇప్పటికే అధిక మొత్తంలో వారి సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడుతుందని చెప్పారు. దీనిలో భాగంగా ఎమ్మెస్సార్ ఫౌండేషన్ సహకారంతో **15** మందికి ప్రత్యేక అవసరాలు గత పిల్లలకు చలికాలంలో ఉపయోగించే చలి కోట్లు వితరణ చేయడం జరిగింది. దీనిలో భాగంగా వెంకటభైరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం మరపు రామకృష్ణ మాట్లాడుతూ దివ్యాంగులను అందరూ సామాన్య మానవుల్లాగే ప్రేమతో చూడాలన్నారు. సమాజంలో వారికి తగిన గుర్తింపును ప్రతీ ఒక్కరూ కల్పించాలని సూచించారు. చివరగా ప్రత్యేక ఉపాధ్యాయుడు రాయిడి శంకరరావు ప్రభుత్వం కల్పించిన సదుపాయాలు సౌకర్యాలు పథకాలు వారికి రావాల్సిన వివిధ మినహాయింపులు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యక అవసరాలు కలిగిన పిల్లలు తల్లిదండ్రులు పెద్దలు అందరూ కూడా పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

## గిరిజన గ్రామాల్లో బాబు ష్యూరిటీ .. భవిష్యత్‌కు గ్యారంటీ

మక్కువ, డిసెంబర్ 3, ప్రభాతవార్త



మక్కువ మండలం పనసభద్ర పంచాయతీలో ఎర్ర సామంతవలస, చిమిడివలస, చుక్కవలస గిరిజన గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజనులు వచ్చి కరెంటు బిల్లులు, గ్యాస్‌రేట్లు, నిత్యావసర వస్తువుల రేట్లు విపరీతంగా పెరిగిపోయాయని రోజు కూలీ చేసుకునే మాకు ఎలా బతకాలో తెలియడం లేదని పోలిట్‌బ్యూరో సభ్యురాలు సంధ్యారాణికు చెప్పుకున్నారు. కొంతమంది గిరిజన మహిళలు, వృద్ధులు వచ్చి మాకు అమ్మఒడి రాలేదని, పింఛన్లు లేవని, గర్భిణీ స్త్రీలకు వైటిసి ద్వారా మెరుగైన వైద్యం, పౌష్టిక ఆహారం అందించి తల్లి బిడ్డలను క్షేమంగా ఇంటికి పంపించే వారన్నారు. రానున్న రోజుల్లో టీడీపీ గెలిచిన వెంటనే నిత్యావసరాల వస్తువులు అందరికీ అందుబాటు ధరలలో ఉంటాయని, లబ్దిదారులు అందరికీ అన్ని పథకాలు ఇస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుళ్ళ వేణుగోపాలరావు, బొంగు వాసుదేవరావు, గొంగాడ భూషణ్, చింతల తవిటినాయుడు, బుడుపెట్టి శంకరరావు, మింది సింహాచలం, పెంట సత్యం, దాకేటి గౌరినాయుడు, వెంపడాపు స్వామి నాయుడు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగపరచుకోవాలి...

రామభద్రపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త




మండలంలో గల తారపురం, నాయుడువలస, ఎస్.చింతలవలస, కొండపాలవలస గ్రామంలో విఆర్‌వో బృందం ఆయా గ్రామంలో ఓటరు నమోదు కార్యక్రమం తహశీల్దార్ సులోచనరాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఓటరు రికార్డు పరిశీలించి మాట్లాడుతూ గ్రామాలలో పెద్దలను కలిసి ప్రతి వీధిలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని దీని విలువను పద్ధతిని వివరాలను ఆరా తీశారు. గ్రామంలో అర్హులైన ఏ ఒక్కరిని విడిచి పెట్టకుండా ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక విఆర్ఒ బృందం హాజరయ్యారు. ఈ కార్యక్రమంను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్నారన్నారు.

## అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

గజపతినగరం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల **8**వ తేదీ నుంచి అంగన్వాడీ సెంటర్లకు తాళాలు వేస్తున్నట్లు గజపతినగరం ప్రాజెక్టు సంఘం అద్యక్షుడు ఎం.సుభాషిణి, మరుపల్లి సెక్టార్ నాయకులు నారాయణమ్మ శనివారం తెలిపారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని తుమ్మకాపల్లి, మధుపాడ గ్రామంలో లబ్దిదారులతో సమావేశాలు నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. తాము చేపడుతున్న ఈ సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఒకటో తేదీ నుంచి ఐదో తేదీ వరకు నల్లబ్యాడ్జీలు ధరించి విధులు హాజరు కానున్నట్లు తెలిపారు. కనీస వేతనం **26** వేలు ఇవ్వాలని, తెలంగాణ కంటే జీతం పెంచాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ ప్రమోషన్లు ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గాడ్యుటీ అమలు చేయాలని వంటి డిమాండ్లతో సమ్మెకు వెళుతున్నట్లు పేర్కొన్నారు.

## ఎన్నికల బరిలో చిన్న శ్రీను....!



విజయనగరం, డిసెంబర్ 3, ప్రభాతవార్త, ప్రతినిధి

ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) రానున్న సార్వత్రిక ఎన్నికల బరిలో దిగనున్నారు. ఈమేరకు ఆయన ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఈ దిశగా ఆయన తొలి అడుగు కూడా వేశారు. జిల్లాలోని ఏదో ఒక శాసనసభా నియోజకవర్గం నుంచి తనకు పోటీ చేసే అవకాశం ఇవ్వాలని ఆయన ఇప్పటికే తన ఆలోచనను, కోరికను పార్టీ హై కమాండ్ ముందుంచారు. నిజానికి ఆయన గత ఎన్నికల్లోనే పోటీ చేయాలని భావించారు. ఆయన ఎస్.కోట శాసనసభా నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని అప్పట్లో బాగా ప్రచారం కూడా జరిగింది. కానీ అప్పటి పరిస్థితులు, రాజకీయ వాతావరణం, సామాజిక సమీకరణలు ఆయనకు అనుకూలించలేదు. సార్వత్రిక ఎన్నికల తదనంతరం జరిగిన ప్రాదేశిక ఎన్నికల్లో వైసీపీ జిల్లా అంతటా విజయకేతనం ఎగురవేసింది. ప్రతిపక్షం అనేది లేకుండా చేసింది. తదనుగుణంగానే చిన్న శ్రీనుని జెడ్పీ పీఠం వరించింది. దీంతో పాటు ఆ తర్వాత విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్ష పదవి కూడా వచ్చింది. అప్పటి నుంచి ఆయన వెనుదిరిగి చూడలేదు. జెడ్పీ ఛైర్మన్‌గా, పార్టీ అధ్యక్షుడిగా నిత్యం క్యాడర్‌తో పాటు ప్రజలతో మమేకమవుతూ పార్టీ అగ్ర నేతలతో పాటు సాక్షాత్తూ అధినేత జగన్ దగ్గరే మంచి మార్కులు కొట్టేశారు. ఇప్పుడు మళ్ళీ సార్వత్రిక ఎన్నికలు రానే వచ్చాయి. కానీ కొన్ని నియోజకవర్గాల్లో ప్రస్తుత ఎమ్మెల్యేల్యల మీద స్వంత పార్టీ క్యాడర్‌లోనే అసహనం, అసంతృప్తి వ్యక్తమవుతున్నాయి. ఈ తరుణంలో చిన్న శ్రీను తన మనుసులో మాటని అధిష్టానం ముందుంచారు. ఫలానా నియోజకవర్గం అని ఆయన చెప్పలేదు గానీ అవకాశం ఉన్న ఏదో ఒకన నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వమని మాత్రం ఆయన కోరారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి ఆయన పోటీ చేసే అవకాశం ఉందని వైసీపీ వర్గాల్లో ఆ మధ్య విస్తృతంగా ప్రచారం జరిగింది. ఇదే క్రమంలో విజయనగరం జిల్లాలోని ఒకటి రెండు నియోజకవర్గాల్లో ఆయా ఎమ్మెల్యేల పనితీరుపై బాహాటంగానే అసంతృప్తి వ్యక్తమవడం, ఇది జగన్ దాకా వెళ్ళడం కూడా అయిపోయింది. ఈ నేపథ్యంలోనే చిన్న శ్రీను తన కోరికను పార్టీ హై కమాండ్ ముందుంచారు. ఎన్నికల సమయం నాటికి రాజకీయ, ఆర్థిక, సామాజిక సమీకరణలు, బల బలాలను బేరీజు వేసుకుని ఖచ్చితంగా పార్టీకి ఇబ్బంది అనిపించిన చోట చిన్న శ్రీనుకి అవకాశం ఇచ్చే ఛాన్సెస్ అనేకానేకం ఉన్నాయనేది వైసీపీలోని చాలా మంది అనుకుంటున్న, చెప్పుకుంటున్న మాట. కేవలం వీళ్ళే కాదు...మైనస్ లిస్ట్‌లో ఉన్న సదరు నియోజకవర్గాన్ని సైతం ప్లస్ లిస్ట్‌లో జోడించగలిగే నేర్పు, ఓర్పుతో పాటు పోల్ మేనేజ్‌మెంట్‌లో ఆరితేరిన చిన్న శ్రీనుకి ఉన్నాయనేది పార్టీ అగ్ర నేతల ప్రగాఢ విశ్వాసం, అయితే ప్రస్తుతం అనుకుంటున్నట్టు అధిష్టానం ఆయనకు పోటీ చేసే అవకాశం ఇస్తుందో లేక గత ఎన్నికల కంటే ఈ ఎన్నికలు ఇంకా ముఖ్యం కాబట్టి గతంలో లాగానే ఇప్పుడు కూడా కీలక బాధ్యతలు అప్పగించి ట్రబుల్ షూటర్‌లా ఆయన సేవలు వినియోగించుకుంటుందో వేచి చూడాలి..!

## ఘనంగా అన్న సమారాధన



వేపాడ, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని నీలకంఠరాజపురం గ్రామంలో ఆదివారం నిర్వహించి అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ దేవత శ్రీముత్యాలమ్మ తల్లి ఆలయం ఆవరణలో గ్రామ పెద్దలు, స్థానిక యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్తీక మాస అన్న సమారాధన కార్యక్రమానికి రెండు వేల మంది వరకు భక్తులు హాజరై అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్లు యువజన సంఘం సభ్యులు తెలిపారు.

## ధాన్యం కొనుగోలుకు జాప్యం ఎందుకు?

గజపతినగరం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం జాప్యం చేయడం తగదని తక్షణమే రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ రైతుభరోసా కేంద్రాల్లో సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోవడం వల్ల రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. వాతావరణంలో అనుహ్య మార్పులు రైతులను మరింత కలవరానికి గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు తెచ్చి, అరుగాలం శ్రమించి పంట పండించిన అన్నదాతకు పంటను అమ్ముకోవడానికి మాత్రం తిప్పలు తప్పడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి కొనుగోలు చేయాలని లేని పక్షంలో తమకు ఆత్మహత్యలే శరణ్యమని అన్నదాతలు తమ ఎదుట వాపోయారన్నారు. సకాలంలో సంఉలు, రవాణా సౌకర్యాన్ని కల్పించి, చివరి గింజ వరకు రైతులు మంచి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు లెంక చిన్నంనాయుడు, లెంక సత్యనారాయణ, కర్రీ సత్యనారాయణ, తర్లాడ శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుపై అవగాహన


బొండపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త



ఓటర్ల నమోదుపై ప్రజలలో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉంది. గ్రామస్థాయిలో అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఇంటింటి ప్రచారం నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. బొండపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కార్యక్రమానికి స్థానికులు వెళ్ళి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఓటరు తన సందేహాన్ని బిఎల్ఒని అడుగుగా ఆమె చెప్పిన సమాధానంతో ఇరువురి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. నంతరం సందేహ నివృత్తి చేయడంతో సర్దుమణిగింది. ఈ కార్యక్రమంలో విఆర్ఒ రవి, బిఎల్ఒలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో సిరిసహస్ర

విజయనగరం అర్బన్, డిసెంబర్ 3, ప్రభాతవార్త



స్థానిక కనపాక యూత్‌హాస్టల్‌లో స్పందన దివ్యాంగ సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పరిషత్ ఛైర్మన్, జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అద్యక్షురాలు సిరిసహస్ర ముందుగా పట్టణంలో గల ఎం.వి.ఎన్ బ్లడ్ బ్యాంకు వారు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. దివ్యాంగులకు సేవలు అందిస్తున్న **15** స్వచ్ఛంద సేవా సంస్థలను గుర్తించి వారిని సత్కరించి ప్రోత్సహించారు. నైపుణ్యత కలిగిన పది మంది దివ్యాంగులకు సత్కరించి మెమోంటోలను అందజేశారు. అనంతరం వంద మంది దివ్యాంగులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె మాట్లాడుతూ నిత్యం తన తండ్రి అయిన చిన్నశ్రీను ప్రజలకు అందుబాటులో ఉంటున్నారన్నారు. అదేవిధంగా మీ సిరిసహస్ర కూడా ఇకపై దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు వచ్చిన చిన్నశ్రీను స్వగృహం నందు ఉన్న చిన్న సోల్జర్స్ సంస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం చేపట్టి ఆమె స్వతహగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పందన దివ్యాంగ సంస్థ అధ్యక్షుడు కంది వలస సురేష్, చిన్నశ్రీను సోలజ్జర్స్ ఉపాధ్యక్షుడు, తోటవాసు, జాకీర్‌హుస్సేన్, శ్రీనివాస్, జగదీష, అభిరాం తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త
25 Glorious years

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

### డీసీసీ అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్



విజయనగరం అర్బన్, డిసెంబర్ 3, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతీ ఒక్కరూ సైనికుడిలా పని చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరగడ రమేష్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం తోటపాలెంలో గల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విజయనగరం నియోజకవర్గ ఇన్‌చార్జి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి సతీష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజల ముందుకు ఎలా తీసుకెళ్ళాలి అన్న దానిపై కార్యకర్తలకు బూత్‌స్థాయి శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. దానికి సంబంధించినంతవరకు నియోజకవర్గస్థాయి నుంచి మండల స్థాయి వరకు కమిటీలను నియమించేందుకు పార్టీ ఆదేశాల మేరకు పని చేస్తున్నామన్నారు. భవిష్యత్‌లో రాహుల్‌గాంధీని ప్రధానిమంత్రిని చేయడమే లక్ష్యమన్నారు. ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త చిత్తశుద్ధితో పని చేసి దేశంలో కాంగ్రెస్ పార్టీని గద్దెనెక్కించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి డోల శ్రీనివాసరావు, మైనారిటీ సంఘం షరీఫ్, ఖలీల్, కరీం, కోట్ల మోహనరావు, నూర్జహన్ బేగం, మబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం వనభోజనాలకు ప్రతీక

విజయనగరం అర్బన్, డిసెంబర్ 3, ప్రభాతవార్త

కార్తీకమాసం వనభోజనాలకు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. వనం అంటే పలు రకాల వృక్షజాతుల సెలయేటి పాయలు. అందమైన పూల హరివిల్లులు. ప్రశాంతమైన వాతావరణం. ఇలా జీవనం సందడిగా గడిపే చోటు పచ్చటి తోటలు. అటువంటి ప్రాంతమైన సారిపల్లిలో పిక్నిక్‌ల సందడి ఊపందుకుంది. కార్తీకమాసం **3**వ వారం కావడంతో పలు కులసంఘాలు, కుటుంబాలతో సహా అలాగే కార్యాలయ సిబ్బంది వనమహోత్సవంతో కళకళలాడింది. సారిపల్లిలో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న పురాతనటువంటి ఆలయం దిబ్బేశ్వరుని సన్నిది. చంపావతి నదీ తీరం ప్రకృతి సోయగాల మధ్య వనభోజనాలు సందడిగా సాగాయి. చిన్నారుల ఆటపాటలు, మహిళల వంటల పోటీలు సారిపల్లి ప్రాంతం హోరెత్తింది. అందులో భాగంగా ఆదివారం జిల్లా శిష్టకరణ సంక్షేమ సంఘం వారి పిక్నిక్ అత్యంత వైభంగా సాగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ఈశ్వరరావు మాట్లాడుతూ శిష్ట కరణాల్లో నానాటికీ ఐక్యత పెరుగుతుందనడానికి ఆదివారం జరిగిన వనభోజన కార్యక్రమమే అన్నారు. ఒక్క పిక్నిక్ మాత్రమే కాక ప్రజలకు ఉపయోగపడే మెడికల్ క్యాంపు, వివాహ పరిచయ వేదిక వంటి అనేక ప్రజా ఉపయోగమైన పనులను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమానికి దాదాపుగా రెండు వేలకు పైగా సంఘ సభ్యులు పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులకు, మహిళలకు విలువైన బహుమతులను అందజేశామన్నారు.

## తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలి

### టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు

నెల్లిమర్ల, డిసెంబర్ 3, ప్రభాతవార్త



రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు కోరారు. మండలంలోని అలుగోలు గ్రామంలో శనివారం రాత్రి నిర్వహించిన 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి ఆయన గ్రామంలో పర్యటించారు. ప్రజలతో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లానఅధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్టీ నాయకులు కురిమినేని దివాకర్, ఆల్తి బాబూరావు, కెల్ల నారాయణప్పలనాయుడు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

**పబ్లిక్ నోటీసు**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యావరణ ప్రభావ మదింపు అథారిటీ (SEIAA), విజయనగరం జిల్లా, మెరకముడిదాం మండలం, భీమవరం గ్రామంలోని సర్వే నెం.127 లోని శ్రీ రుద్రరాజు సత్యనారాయణ రాజు గారికి ప్రతిపాదిత క్వార్ట్ జైట్ క్వారీకి పర్యావరణ అనుమతులు తేదీ. 29.11.2023 న మంజూరు చేసినది. సదరు అనుమతుల ఈ.సి ఐ.డి నెం. EC23B001AP139202 ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ వెబ్సైట్ "environmentclearance.nic.in" లో అందుబాటులో ఉంది.

**పబ్లిక్ నోటీసు**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యావరణ ప్రభావ మదింపు అథారిటీ (SEIAA), విజయనగరం జిల్లా, మెరకముడిదాం మండలం, భీమవరం గ్రామంలోని సర్వే నెం.127 లో శ్రీ ముదునూరి రామ రాజు గారికి ప్రతిపాదిత క్వార్ట్ జైట్ క్వారీకి పర్యావరణ అనుమతులు తేదీ. 29.11.2023 న మంజూరు చేసినది. సదరు అనుమతులు ఈ.సి ఐ.డి నెం. EC23B001AP155939 ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ వెబ్సైట్ "environmentclearance.nic.in" లో అందుబాటులో ఉంది.

**పబ్లిక్ నోటీసు**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యావరణ ప్రభావ మదింపు అథారిటీ (SEIAA), విజయనగరం జిల్లా, మెరకముడిదాం మండలం గరుగుబిల్లి గ్రామంలోని సర్వే నెం.1 లోని ముదునూరి ప్రదీప్ వర్మ గారికి ప్రతిపాదిత క్వార్ట్ జైట్ క్వారీకి పర్యావరణ అనుమతులు తేదీ. 29.11.2023 న మంజూరు చేసినది. సదరు అనుమతులు ఈ.సి ఐ.డి నెం. EC23B001 AP198188 ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ వెబ్సైట్ "environmentclearance.nic.in" లో అందుబాటులో ఉంది.

**పబ్లిక్ నోటీసు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యావరణ ప్రభావ మదింపు అథారిటీ (SEIAA), విజయనగరం జిల్లా, మెరకముడిదాం మండలం, భీమవరం గ్రామంలోని సర్వే నెం.127 లో శ్రీ రుద్రరాజు విజయ రాజు గారికి ప్రతిపాదిత క్వార్ట్ జైట్ క్వారీకి పర్యావరణ అనుమతులు తేదీ. 29.11.2023 న మంజూరు చేసినది. సదరు అనుమతులు ఈ.సి ఐ.డి నెం. EC23B001 AP156515 ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ వెబ్సైట్ "environmentclearance.nic.in" లో అందుబాటులోఉంది.

# 'గుంటూరు కారం' సెకండ్ సాంగ్‌పై థమన్ ట్వీట్



సూపర్‌స్టార్ మహేష్‌బాబు 'గుంటూరు కారం' మూవీ తాజాగా హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటోంది.. దీన్ని హారిక హాసిని క్రియేషన్స్ సంస్థ గ్రాండ్ లెవల్‌లో నిర్మిస్తోంది. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు.. శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఈ మూవీకి థమన్ సంగీతం అందిస్తున్నారు. రమ్యకృష్ణ, ప్రకాష్‌రాజ్, జగపతిబాబు , సునీల్, బ్రహ్మానందం, రఘుబాబు జయరామ్ వంటి వారు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవల ఈచిత్రం నుంచి రిలీజ్‌అయిన ఫస్ట్‌సాంగ్ ధమ్ మసాలా.. అందరి నుంచి సూపర్‌గా రెస్పాన్స్‌ను అందుకుంది. తాజాగా యూట్యూబ్‌లో 30 మిలియన్ వ్యూస్ కూడ అందుకుంది.. ఈసందర్భంగా సంగీత సంస్థ ఆదిత్య మ్యూజిక్ పెట్టి ట్విట్టర్ పోస్ట్ రీ ట్వీట్ చేసిన థమన్,, నెక్ట్స్‌సాంగ్ స్వీట్ స్పైస్ మాదిరిగా ఇన్‌స్టెంట్‌గా మరింత అదిరిపోనుందని పోస్ట్‌చేశారు.. ప్రస్తుతం ఆయన ట్వీట్ వైరల్ అవుతోంది... త్వరలో గుంటూరు కారం నుంచి సెకండ్ సింగిల్ సాంగ్‌ను మేకర్స్ రిలీజ్ చేయనున్నట్టు తెలుస్తోంది.. ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మురుగన్ తదుపరి ప్రాజెక్టుపై అప్‌డేట్



కోలీవుడ్ స్టార్ దర్శకుల్లో మురుగదాస్ ఒకరు.. తెలుగు ఆడియెన్స్‌కు కూడ ఆయన బాగా సుపరిచితులు.. ఆయన సినిమాలకు తెలుగులో కూడ మంచి మార్కెట్ ఉందనే సంగతి తెలిసందే.. అయితే ఆయన తన తదుపరి ప్రాజక్టుకు మాత్రం తాను బాగా టైంతీసుకోవవటంతో ఆ ప్రాజెక్టు కోసం మూవీ లవర్స్ ఎంతో ఎదురుచూస్తున్నారు.. ఇపుడు మురుగదాస్ కోలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో శివకార్తికేయన్‌తో ఓసినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంపై మురుగదాస్ ఫైనల్‌గా ఓ అప్‌డేట్‌ఇవ్వటంతో ఫ్యాన్స్‌లో వైరల్‌గా మారింది.. ఈసినిమా నుంచి వచ్చే ఏడాది జనవరి నుంచి స్టార్ట్‌చేయనున్నట్టుగా మురుగదాస్ కన్ఫర్మ్ చేశారు. దీంతో ఈ అప్‌డేట్ విషయంలో ఆయన ఫ్యాన్స్ సహా శివకార్తికేయన్ అభిమానులు కూడ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

# 'హాయ్ నాన్న' బ్లాక్‌బస్టర్ అవుతుంది

నాచురల్ స్టార్ నాని తాజా చిత్రం హాయ్ నాన్న. వైరా ఎంటర్‌టైన్‌మెంట్ తొలి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈచిత్రంతో శౌర్యన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. మృణాల్ ఠాగూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రుతిహాసన్ కీలకపాత్రలో కన్పించనున్నారు. మోహన్‌చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డితీగల భారీ ఎత్తున నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్,, పాటలకు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రం డిసెంబర్ 7న విడుదల కానుందఇ.. యూనిట్ తాజాగా మ్యూజికల్ నైట్ ఈవెంట్ నిర్వహించింది. హీరో నాని కమ్మని.. ఈ ప్రేమలేఖనే ..పాటను పాడి అభిమానులను అలరించారు. నాని మాట్లాడుతూ, అందరూ ప్రాణం పెట్టి సొంత సినిమాలా



పనిచేశారు. వాందరికీ పేరపేరునా థాంక్స్ అన్నారు.. గురువారం విడుదల చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి అద్భుతమైన కథలు పెద్దపెద్ద బ్లాక్ బస్టర్స్ కావాలన్నారు. ఇలాంటి మంచి కథలు రావాలని, నటులని, దర్శకులను మోటివేట్ చేయాలని, అది హాయ్ నాన్న చేస్తుందనే నమ్మకం ఉందన్నారు.. డిసెంబర్ 7న థియేటర్‌లో కలిసి హాయ్ నాన్న ఎంజాయ్ చేద్దామన్నారు. కార్యక్రమంలో మృణాల్ ఠాకూర్, దర్శకుడు శౌర్యన్, ప్రియదర్శి, విరాజ్ అశ్విన్ మాట్లాడారు.

# అభిరామ్ దగ్గుబాటి పెళ్లి ముచ్చట్లు!

టాలీవుడ్ సీనియర్‌నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు చిన్నకుమారుడు, నటుడు రానా దగ్గుబాటి సోదరుడు అభిరామ్ దగ్గుబాటి.. ఈ డిసెంబర్‌లో ఇవాహం చేసుకోబోతున్నట్టు వార్త వైరల్ అవుతోంది.. కాగా తాజా సమాచారం ప్రకారం డిసెంబర్ 6న రాత్రి 8.50 గంటలకు శ్రీలంకలోని సుందరమైన ఫైవ్‌స్టార్ రిసార్ట్స్ అనంత కలుతారాలో ప్రత్యూష చపరాలతో అభిరామ్ వివాహం



గ్రాండ్‌గా జరగనుంది.. దాదాపు 200 మంది వారి సన్నిహితుల, కుటుంబ సభ్యులు, సెలబ్రిటీల ఈ వివాహ వేడుకకు హాజరుకానున్నారు.. అయితే వివాహవేడుకలో పాలొనగనేందుకు అతిథులు సోమవారం శ్రీలంకలో అడుగు పెట్టనున్నారని తెలిసింది. మూడు రోజుల వివాహ వేడుకలు సోమ వారం రాత్రి 8.30 గంటలకు గ్రాండ్ డిన్నర్ పార్టీతో ప్రారంభం కానున్నాయి.. మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు మెహందీ వేడుక, అనంతరం విందు ఏర్పాటు జరగనుంది. బుధవారం ఉదయం 10.30 గంటలకు పెళ్లికూతురు వేడుక జరిపి సాయంత్రం 7 గంటలకు వివాహ వేడుకలు ప్రారంభం అవుతాయని తెలిసింది.. రాత్రి 8.50 గంటలకు సుముహూర్తం, వివాహం అనంతరం హైదరాబాద్‌కు తిరిగి వచ్చి దగ్గుబాటి ఫ్యామిలీ రిసెప్షన్‌ను ఘనంగా నిర్వహించనుంది. దీనికి పలువురు సినీ, వ్యాపార, రాజకీయవర్గాలవారు, అభిమానులు హాజరుకానున్నారని దగ్గుబాటి కుటుంబ సన్నిహితుల సమాచారం.

# రోషన్ కనకాల 'బబుల్ గమ్' విశేషాలు

రవి కాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్‌కనకాల తొలి చిత్రం బబుల్ గమ్. ఇప్పటికే హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది.. మేకర్స్ ఇప్పటి వరకు విడుదల చేసిన టీజర్, పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. శ్రీచరణ్ పాకాల సంగీతం అందించారు. తాజాగా ఈచిత్రం నుంచి థర్డ్‌సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు.. ఈచిత్రం నుంచి మూడో పాట జాను.. డిసెంబర్6న విడుదల చేయనున్నారు.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో లీడ్‌పెయిర్ కెమిస్ట్రీ చాలా ఎట్రాక్టివ్‌ఆ ఉంది.. జాను పాట మనసుని



కదిలించే మెలొడీగా ఉండబోతోంది.. మనసుని హత్తుకునే జెన్జీ ప్రేమకథతో ప్రేక్షకులను కట్టిపడేసేలా బబుల్‌గమ్‌ను దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించారు. మానస చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. సరికొత్త రొమాంటిక్ జర్నీతో ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. పీపుల్‌మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తోంది. ఈచిత్రం డిసెంబర్ 29న విడుదల కానుంది.




లేటెస్ట్ ఫొటో షూట్: రష్మిక మందన్న

# 'విక్టరీ' వెంకటేష్‌తో 'నాచురల్' స్టార్

సీనియర్ స్టార్ హీరోల్లో 'విక్టరీ' వెంకటేష్ ఒకరు.. ప్రస్తుతం ఆయన యువ దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వంలో సైంధవ్ అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీ వచ్చే ఏడాది జనవరి 13న రిలీజ్ కానుంది.. మరోవైపు యువ నటుడు నాచురల్‌స్టార్‌నాని హీరోగా శౌర్యన్ తెరకెక్కిస్తున్న తాజా చిత్రం హాయ్‌నాన్న అనే సంగతి తెలిసిందే.. ఈ మూవీలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా కన్పించనుంది.. ఈచిత్రం డిసెంబర్ 7న విడుదల చేయటానికి ప్లాన్ చేస్తు న్నారు. విషయం ఏంటంటే. ప్రస్తుతం హాయ్ నాన్న మూవీ ప్రమోషన్స్‌లో హీరో నాని బిజీగా పాల్గొం టున్నారు. అందులో భాగంగా వెంకటేష్‌తో కలిసి సరదాగా ఒక స్పెషల్ ఇంటర్వ్యూ నిర్వహిం చారు. ఈ ఇద్దరు హీరోలు కలిసి తమ తమ సినిమాల గురించిమాట్లాడారు. సరదాగా ఇంటర్వ్యూ, తాలూకూ ఫొటో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.. పూర్తి ఇంటర్వ్యూ అతి త్వరలో రిలీజ్ కానుందని తెలిసింది..




# 'అధర్వ'ను ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్: యూనిట్

క్రైమ్,సస్పెన్స్, థ్రిల్లర్ జానర్ సినిమాలోక్లూస్ టీం ప్రాధాన్యతను చూపిస్తూ తెరకెక్కినచిత్రం అధర్వ.. కార్తీక్‌రాజు, సిమ్రన్‌చౌదరి, ఐరాబు హీరోహీరోయిన్లుగా నటించారు.. మహేష్‌రెడ్డి తెరకెక్కించారు.. ఈ మూవీని నూతలపాటి నరసింహం,అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై సుభాష్ నూతలపాటి నిర్మించారు.. ఈచిత్రం డిసెంబర్ 1న



విడుదలై ప్రశంసలు అందుకుంది. సక్సెస్‌మీట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరోకార్తీక్ రాజు మాట్లాడుతూ, అధర్వ చిత్రానికి ఫుల్ పాజిటివ్ రిపోర్టులు వచ్చాయన్నారు.. మొదటిరోజే ఇంత మంచి ఆదరణ రావటం ఆనందంగా ఉందన్నారు. మేం పడ్డ కష్టాన్ని మర్చిపోయామని తెలిపారు. నిర్మాత సుభాష్ మాట్లాడుత,సినిమాకు ఇంత పెద్ద స్పందన వస్తుందని అనుకోలేదన్నారు. ఇంతపెద్ద విజయం అందిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో గగన్ విహారి,దర్శకుడు మహేష్ రెడ్డి, సిమ్రన్‌చౌదరి, కల్పికా గణేష్, విజయరామరాజు తదితరులు మాట్లాడారు.

# 'అఖండ'కు రెండేళ్లు పూర్తి



'నటసింహ' నందమూరి బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ మూవీ 'అఖండ'.. ఈ మూవీలో బాలయ్య రైతుగా , అఘోరాగా రెండు పాత్రలో మెప్పించారు.. తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.. ఈయాక్షన్ ఎమోషనల్ ఫ్యామిలీ మాస్ ఎంటర్‌టైనర్‌లో ప్రగ్యాజైస్వాల్ హీరోయిన్‌గా నటించి మెప్పించింది.. నెగెటివ్ పాత్రల్లో శ్రీకాంత్, నితిన్ మెహతా నటించారు.. ఈచిత్రానికి థమన్ సంగీతం అందించారు.. ఈచిత్రానికి సంబంధించి బీజీఎం ప్రధాన హైలెట్‌గా నిలిచింది.. ఈ చిత్రాన్ని అన్నివర్గాల ప్రేక్షకులను అలరించేలా అద్భుతంగా బోయపాటి తెరకెక్కించారు.. ద్వారక క్రియేషన్స్ సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్మించింది.. అఖండ మూవీ బ్లాక్ బస్టర్ సక్సెస్‌ను సొంతం చేసుకుని నిర్మాతలు, బయ్యర్లకు కాసుల వర్షం కురిపించింది.. ఈ మూవీ ఆదివారంతో సక్సెస్‌ఫుల్‌గా రెండేళ్లు పూర్తిచేసుకోవటంతో బాలయ్య అభిమానులు, ప్రేక్షకులు యూనిట్‌కు తమ సోషల్ మీడియా ప్రొఫైల్స్ ద్వారా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# 'గేమ్ ఛేంజర్' బ్యాలెన్స్ వర్క్



గ్లోబల్ మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా కియారా అద్వానీ హీరోయిన్‌గా తెరకెక్కుతున్న భారీ పాన్‌ఇండియా మూవీ గేమ్ చేంజర్.. ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో తెరకెక్కు తోంది.. ఈచిత్రం కోసం మెగా ఫ్యాన్స్ ఎప్పటి నుంచో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఈచిత్రం షూటింగ్ ఇపుడు కొనసాగుతూ ఉండగా, ఈసినిమాఎపుడు కంప్లీట్ అవుతుందా? ఎపుడు రిలీజ్ అవుతుందా? అనేది ఎప్పటి నుంచో సస్పెన్స్‌గా ఆసక్తి రేపుతోంది. తాజాగా నిర్మాత దిల్‌రాజు ఫైనల్‌గా ఓ క్లారిటీ ఇవ్వటం ఫ్యాన్స్‌కి కాస్త ఊరటనిచ్చింది. సినిమా షూటింగ్ ప్రస్తుతం 80శాతం కంప్లీట్ అయ్యిందని ఆయన కన్ఫర్మ్ చేశారు. దీంతో ఇంకా మిగిలిన 20శాతం కంప్లీట్ అయితే సినిమా పూర్తవుతుందనేది తెలిసిందే.. రిలీజ్ ఎపుడు అనేది షూట్ కంప్లీట్ అయిన తర్వాత వెల్లడిస్తామని దిల్‌రాజు ఒకింత కన్ఫర్మ్ చేసేశారు.

# రవితేజ 'ఈగిల్' ఆడియో హక్కులు

మాస్ మహారాజా రవితేజ హీరోగా యువ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కు తున్న తాజా థ్రిల్లింగ్ యాక్షన్ మూవీ ఈగిల్.. ఈ మూవీని పీపుల్స్‌మీడియా ఫ్యాక్టరీ సంస్థపై ప్రముఖ నిర్మాత టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో అనుపమ పరమశ్వరన్, కావ్యాథాపర్ హీరోయిన్లుగా నటిస్తునాననరు. ఈచిత్రానికి దవ్ జంద్ సంగీతం అందిస్తునాననరు. ఇప్పటికే పోస్టర్లు, ఫస్టలుక్ టీజర్‌తో అందరినీ ఆకట్టుకున్న 'ఈగిల్' మూవీ ఆడియో రైట్స్‌ను ప్రముఖ మ్యూజిక్ సంస్థ ఐకాన్ మ్యూజిక్ భారీ ధరకు సొంతం





చేసుకుంది.. అతి త్వరలో ఈగల్ ఫస్ట్‌సాంగ్ రిలీజ్‌కానుంది.. అన్ని కార్యక్రమాలు ముగించుకుని ఈచిత్రం వచ్చేఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల కానుంది..రవితేజ పవర్‌ఫుల్ రోల్‌లో కన్పించనున్నారు. ఈ మూవీలో మధుబాల, అవసరాల శ్రీనివాస్,నవదీప్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు.

# 100 మిలియన్‌కు పైగా...వ్యూస్

పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్‌తాజా చిత్రం 'సలార్'.. ఈచిత్రంపై తొలి నుంచి అందరిలో భారీ అంచనాలు ఏర్పడిన సంగతి తెలిసిందే. తాజాగా రిలీజ్ అయిన థియేట్రికల్ ట్రైలర్ ఒక్కసారిగా వాటిని మరింతగా పెంచేసింది.. ఈమూవీలో దేవా అనే పవర్‌ఫుల్ రోల్‌లోప్రభాస్ నటిస్తున్నారు.. ఈమేరకు ట్రైలర్‌ను బట్టి తెలుస్తోంది. ట్రైలర్‌లో ప్రభాస్‌లుక్స్, డైలాగులు సూపర్‌గా ఉన్నాయి.. పృధ్వీరాజ్ సుకుమారన్, జగపతి బాబు, రామచంద్రరాజు , ప్రియారెడ్డి, ఈశ్వరరావు, వంటివారు ట్రైలర్‌లో కన్పించారు. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈమూవీ ట్రైలర్‌లోమాస్ యాక్షన్ సన్నివేశాలతో పాటు విజువల్స్ బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా అదిరిపోయాయి... మొత్తంగా ఐదు భాషల ఆడియెన్స్ ముందుకు వచ్చిన సలార్ ట్రైలర్ ప్రస్తుతం 100 మిలియన్ వ్యూస్‌తో యూట్యూబ్‌లో దూసుకుపోతోంది.. సలార్ మూవీని హోంబలే ఫిల్మ్స్ నిర్మిస్తోంది... ఈచిత్రం డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా పలు భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.



## తలవరం కాంప్లెక్స్ సాంఘిక శాస్త్ర ఫోరం కార్యవర్గం ఎన్నిక



వీరఘట్టం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

సాంఘికశాస్త్ర సమున్నతికి విద్యార్థులకు గుణాత్మక విద్యాసాధనకు ఆంధ్రప్రదేశ్ సాంఘిక శాస్త్రోపాధ్యాయుల ఫోరం ఏర్పడింది. ఎపిఎస్ఎస్‌టిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తలవరం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో గల వీరఘట్టం, పాలకొండ మండలాలకు చెందిన సాంఘిక శాస్త్రోపాధ్యాయులంతా సమావేశమై ఈ ఫోరంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రస్థాయిలో ఉన్న ఈ సంఘానికి స్కూల్ కాంప్లెక్స్‌ల వారీగా అనుబంధ సంస్థలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో తలవరం స్కూల్ కాంప్లెక్స్ శాఖ ఎంపికైంది. ఎపిఎస్ఎస్‌టిఎఫ్ తలవరం పాఠశాల సముదాయం ఫోరం అధ్యక్షులుగా మాచర్ల రఘునాథదొర, ప్రధాన కార్యదర్శిగా రౌతు గౌరీశంకరరావు, గౌరవ అధ్యక్షులుగా గొడబ విజయభాస్కర్, మహిళా ప్రతినిధిగా పెయ్యల హేమలత, నిర్వాహక కార్యదర్శిగా ఎం.స్వర్ణలత, అసోసియేట్ అధ్యక్షులుగా పోతురాజు శంకరరావు, ఉపాధ్యక్షులుగా బౌరోతు మల్లేశ్వరరావు, ఎస్.నానిబాబు, సహకార్యదర్శిగా కుదమ తిరుమలరావు, కోశాధికారిగా పూలక రవిలు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

## 10న మండల సమావేశం

వీరఘట్టం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 10వ తేదీ ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు స్థానిక ఎంపీడీఓ వై.వెంకటరమణ విలేకర్లకు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా, మండల ప్రాదేశిక సభ్యులు, సర్పంచ్‌లు తప్పనిసరిగా హాజరు కావాలని అలాగే పూర్తి సమాచారంతో మండలస్థాయిలో ఉన్న అన్ని శాఖలకు చెందిన అందరు అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

## జంగిల్ తొలగించండి...



సంతబొమ్మాళి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

భోరుభద్ర-మేఘవరం రహదారిలో రోడ్డు కిరువైపులా జంగిల్ పేరుకుపోయి వాహన చోదకులకు ఇబ్బందిగా మారింది. అసలే మలుపులు ఎక్కువగా ఉన్న ఈ రహదారిలో ఏపుగా పెరిగిపోయిన జంగిల్ రోడ్డుపైకి రావడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు దగ్గరకు వచ్చే వరకు కనిపించే పరిస్థితి లేదు. దీంతో ఎదురు వాహనాలు సడన్‌గా ప్రత్యక్షం కావడంతో వాహన చోదకులు బేంబేలు ఎత్తి ప్రమాదాలకు గురవుతున్నారు. గత కొన్నేళ్లుగా మరమ్మతు పనులు లేని ఈ రోడ్డు అడుగుకో గుంత పడి అధ్వాన్నంగా ఉంది. దీనికి తోడు జంగిల్ పేరుకుపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. ముఖ్యంగా వివేకానంద పాఠశాల సమీపంలో రహదారికి ఇరువైపులా చెట్లు పేరుకుపోయాయి. నిత్యం ఈ రహదారి వెంబడి బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు తిరుగుతుంటాయి. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు స్పందించి రహదారి మరమ్మతులు చేసి జంగిల్ తొలగించాలని ఈ ప్రాంతీయులు, వాహన చోదకులు కోరుతున్నారు.

## గోవిందపురంలో ఆరంభమైన రెయ్యమ్మ సంబరాలు

సంతబొమ్మాళి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం గోవిందపురంలో రెయ్యమ్మతల్లి సంబరాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు రెయ్యమ్మ తల్లి కుటుంబ సభ్యులు స్థానిక సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ సంబరాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ప్రతి ఏటా అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో జరగనున్న ఈ సంబరాలలో మండలం నలుమూలల నుంచి కాకుండా కోటబొమ్మాళి, టెక్కలి, పోలాకి మండలాల నుంచి వేలాది మంది భక్తులు వచ్చి వారి మొక్కులు తీర్చుకుంటారు. చివరిరోజు మంగళవారం అమ్మవారి తిరువీధి, ఘటాల ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి.

## తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు



### ఆముదాలవలసలో సంబరాలు

ఆముదాలవలస, డిసెంబర్ 3, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతున్నందున ఆముదాలవలసలో టపాసులు కాల్చి మిఠాయిలు తినిపించి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమం బొడ్డేపల్లి సత్యవతి మాట్లాడుతూ ముందుగా తెలంగాణ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు పది సంవత్సరాలు ఈ దుర్మార్గపు కేసీఆర్ పాలన చూసి ఓర్వలేక భరించలేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి మరియు తమ అభివృద్ధి ఉంటుందని నేడు ఈ తీర్పు ఇచ్చారని తెలంగాణలో నాయకులందరూ కలిసి ఐకమత్యంతో నేడు గెలుపుని సొంతం చేసుకున్నారని తెలంగాణ రాష్ట్ర గెలుపుతో కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో కూడా బలోపేతం అవుతుందని అన్నారు. సనపల అన్నాజీరావు మాట్లాడుతూ తెలంగాణ నేతలు చాలా చాకచక్యంతో కృషితో పార్టీని బలోపేతం చేసి నేడు అధికారంలోకి తీసుకు వచ్చారని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభావం చూపుతుంది ఇక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ పంచుకుని పూర్వ వైభవం సంతరించుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆముదాలవలస మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డేపల్లి గోవింద గోపాల్, జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ లఖినేని నారాయణరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బసవ షన్ముఖరావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లఖినేని సాయిరాం, గురుగుబెల్లి కృష్ణమూర్తి, బొత్స రవణ, సనపల వాసుదేవరావు, ఊస రమణ, పప్పల అప్పారావు, దాలయ్య, శ్రీరాములు, పాల్గొన్నారు.

## కాకరగూడలో గిరిజన రైతులకు రాగి విత్తనాలు పంపిణీ



కొత్తూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని నూతనంగా ఏర్పాటైన మారుమూల గిరిజన పంచాయతీ కాకరగూడలో ఏపీసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ ఐసిఆర్‌పి ఎస్.వెంకటరావు ఆధ్వర్యంలో ఆదివారం గిరిజన రైతులకు రాగి విత్తనాలు పంపిణీ కార్యక్రమం స్థానిక సర్పంచ్ పెద్దింటి కృష్ణమూర్తి చేతుల మీదుగా జరిగింది. అనంతరం ఐసీఆర్‌పి వెంకటరావు స్థానిక సర్పంచ్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రాజెక్ట్ ఇచ్చిన రాగి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే అంతరించిపోతున్న రాగి పంటలను పునరుద్దరించి రాగి పంటలను వాడకం పెంచాలన్నారు. పంపిణీలో భాగంగా పన్నెండు మంది గిరిజన రైతులకు రాగి విత్తనాలు ఇవ్వడమైనది. రాగి విత్తనాలు పంపిణీపై రైతులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెద్దింటి కృష్ణమూర్తి, ఐసిఆర్‌పి వెంకటరావు, ధనలక్ష్మి పూర్ణమ్మలతో పాటు రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

## ఆక్టోపస్ కానిస్టేబుల్ సోమేశ్వరరావు మృతి



సంతకవిటి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మండలంలో వాల్తేరు గ్రామానికి చెందిన గురుగుబెల్లి సోమేశ్వరరావు (33) ఆక్టోపస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం మంగళగిరిలో ఏపీఎస్‌పి ఆవర బెటాలియన్ పోలీస్ పెరేడ్ మైదానంలో ఫిజికల్ యాక్టివ్ టెస్ట్‌లో పాల్గొని ఆకస్మాత్తుగా కుప్పకూలిపోయాడు. తోటి కానిస్టేబుళ్లు సోమేశ్వరరావును చికిత్స నిమిత్తం ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. ఈ వ్యక్తి చనిపోయిన వార్త విని వాల్తేరు గ్రామస్తులు శోకసముద్రంలో మునిగారు. గ్రామమంతా విషాదం చోటు చేసుకుంది. పోస్టుమార్టం అనంతరం బాడిని స్వగ్రామానికి తీసుకు రావడం జరిగింది.

## అమెజాన్‌లో ఆమని యర్రం విజయగాథ

సరుబుజ్జిలి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

అమెజాన్‌లోని ప్రైసింగ్ టీమ్‌తో కలిసి పని చేస్తున్న ఆమని యర్రం ఆమె తన వృత్తి జీవిత ప్రయాణంలో ఉత్పత్తి ధర, వినియోగదారులకు ఆయా ఉత్పత్తుల అందుబాటును పర్యవేక్షిస్తున్నారు. ఆమని సాధారణ తెలంగాణ కుటుంబానికి చెందిన మహిళ కాగా, ప్రస్తుతం ఆమె తన జీవిత భాగస్వామి, వారి ఏడేళ్ల కుమారునితో కలిసి నివశిస్తున్నారు. ఎర్బ్ పక్షవాతంతో ఆమె కుడి చేతిని ఉపయోగించలేక ప్రారంభ జీవితంలో సమస్యను ఎదుర్కొంటూ వచ్చారు. పలు సంవత్సరాలుగా ఆమె తన అవసరాలన్నింటికి ఒక చేతిని మాత్రమే ఉపయోగించి పూర్తి చేయడాన్ని నేర్చుకుంది. ఈ ప్రయాణంలో ఆమె కుటుంబం అన్ని సమయాల్లో ఆమెకు అండగా ఉంది. అమెజాన్ ప్రతిభను, నైపుణ్యాలను గుర్తించి నాకు ప్రొఫెషనల్‌గా సహకరించే అవకాశాన్ని కల్పించిందని, వైకల్యం కారణంగా అన్ని అవకాశాల నుంచి తిరస్కరించబడడంతో ఆశ కోల్పోయాను. అమెజాన్‌లో నా భయాలు, అడ్డంకులను అధిగమించే అవకాశాన్ని కూడా అందిపుచ్చుకున్నానని తెలిపారు.

## హిందూ ధార్మిక మహా సమ్మేళనంకు లోతుగెడ్డకు ఆహ్వానం

పాతపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



ఈ నెల 10న జరగబోయే 18వ వార్షికోత్సవ శుభ సందర్భంగా ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీఆనందాశ్రమ పీఠాధిపతి, పరమహంస పరివ్రాజాకాచార్య శ్రీశ్రీశ్రీ స్వామి శ్రీనివాస నందసరస్వతి సారథ్యంలో హిందూ ధార్మిక మహాసమ్మేళనం కార్యక్రమానికి లోతుగెడ్డ తులసి వరప్రసాదరావుకి ఆహ్వానించిన శ్రీశ్రీశ్రీస్వామి శ్రీనివాస నంద సరస్వతి. అనంతరం ఆయన రామాలయం మఠంలో రాముని గొప్పతనం గురించి వివరించారు. కార్యక్రమంలో లోతుగెడ్డ తాతబాబు, లోతుగెడ్డ భగవాన్‌దాస్‌నాయుడు, పొగిరి రవి, పొగిరి అర్జున, కోయిలాపు సంజీవరావు, పొట్నూరు మధు, గేదెల మన్మథ, లోతుగెడ్డ జనార్ధన అయ్యప్పస్వాములు, వడమ శ్రీను, టొంపల గోపి, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## రొంపివలసలో వై ఏపీ నీడ్స్ జగన్



పాతపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మండలం రొంపివలస, రొమదల పంచాయతీ సచివాలయ పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పాల్గొని మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డి ఎందుకు అవసరమంటే అనే అంశంపై కార్యకర్తలకు, సచివాలయ కన్వీనర్లకు, గృహసారధులు వాలంటీర్లుకు వివరించారు. అనంతరం వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, జెఎస్‌సి కన్వీనర్ ఏనుగుతల సూర్యం, ఎంజిపి గేదెల సూర్యం, సర్పంచ్ మిర్యాబెల్లి అప్పలనాయుడు, ఎంపిటిసి నడిమింటి అర్జునరావు, మాజీ సర్పంచ్ తిరుపతిరావు, వనుకు మోహనరావు, నీలమణి దుర్గా ఆలయ కమిటీ సభ్యులు పద్ద నేతాజీ, వాలంటీర్లు, గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ మెకానిక్ షాప్‌ను సందర్శించిన లోతుగెడ్డ



పాతపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం సీది గ్రామంలో ఇటీవల షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధమైన బైక్‌మెకానిక్ షాప్‌ను సందర్శించి ప్రమాదాలకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. పాతపట్నంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడం వల్ల ఇటువంటి అనర్థాలు జరుగుతున్నాయని తులసి వరప్రసాదరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పీడీ మాస్టర్, లోతుగెడ్డ తాతబాబు, ఇందిరామ్, రేగానా తిరుపతిరావు, రవ్వల మన్మోహన్ తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప పూజలో పాల్గొన్న సిరిపురం



పాతపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మండలంలో అచ్చుతాపురం అయ్యపన్నస్వాములు సన్నిదానంలో గురుస్వాముల ఆహ్వానం మేరకు ఆదివారం సిరిపురం తేజేశ్వరరావు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మజ్జిన జోగారావు, కుమ్మరి అప్పన్న, తాడేల మధు, సలానా దేగల స్వామి, సిరిపురం చందు, సిరిపురం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కరోనాలోను పేద ప్రజలను ఆదుకున్నది యుటిఎఫ్



కోటబొమ్మాళి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

కరోనా భయంతో అన్ని రాజకీయపార్టీలు తలుపులు మూసుకుంటే యుటిఎఫ్ నాయకులు తమ ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా సుమారు 3కోట్ల 10 లక్షల రూపాయలు వెచ్చించి 3లక్షల 10వేల మంది పేద ప్రజలకు కనీస అవసరాలైన నిత్యావసర వస్తువులు అందించి ఆదుకున్నారని, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో యుటిఎఫ్ 49 సంవత్సరాలు పూర్తి చేసుకుని 50 సంవత్సరాలు వచ్చిన సందర్భంగా జిల్లా యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తే కాకుండా సామాజిక సేవలో కూడా యుటిఎఫ్ తన సేవలను అందిస్తూ ముందు వరుసలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కనీసం పర్యవేక్షణ పదానికి అర్థం తెలియని ఉన్నతాధికారులు కూడా పాఠశాలల పర్యవేక్షణకు రావడం విచారకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థలపై అవలంభిస్తున్న వైఖరి సరి కాదని గడచిన నాలుగు నెలల్లో అధికారులు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులకు నోటీసులు జారీ చేస్తున్నారని బోధనేతర పనులను అప్పజెప్పి పని ఒత్తిడి పెంచుతున్నారని అలాగే ఉపాధ్యాయులకు మెమోలు, షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నారని దీనికి యుటిఎఫ్ 2024లో సరైన సమాధానం చెబుతుందని ఆయన హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రంలో 14,002 ప్రాథమిక పాఠశాలలు, 2800 ప్రాథమికోన్నత పాఠశాలలు, 505 ఉన్నత పాఠశాలలు ఎత్తి వేయడం జరిగిందని ఫలితంగా విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో చేరారన్నారు.పరోక్షంగా ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాలలకు లాభం సమకూరిందన్నారు. 5, 6, 7 తరగతులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం సబబు కాదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు అధికారం చేపట్టిన వెంటనే సిపిఎస్ రద్దు చేస్తామని ఓపిఎస్ అమలు చేస్తామన్న మాట నిలబెట్టుకోలేదన్నారు. ఉపాధ్యాయులు పని గంటలు కన్నా ఒక గంట అదనంగా విద్యార్థులకు విద్యాబోధన చేయాలన్నారు. అంతకు ముందు యుటిఎఫ్ నాయకులు మెండ గోవిందరావు, ఎం.వాగ్దేవి, సామ సంజీవరావు, ఆర్.రామేశ్వరం పట్నాయక్ లు జెండాను ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు, స్థానిక ఎంఈఓలు ఎస్.అప్పలరాజు, ఎల్.వి.ప్రతాప్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర, రెడ్డి మోహనరావు, గొంటి గిరిధర్, బొడ్డేపల్లి మోహనరావు, జిల్లా కార్యదర్శులు గొండు నారాయణరావు, వై.వాసుదేవరావు, కోరాడ వైకుంఠరావు, రాష్ట్ర కార్యదర్శి ఆర్.దమయంతి, స్థానిక నాయకులు బోడళ్ల ఆనందరావు, బి.శ్రీరామ్మూర్తి, ఎల్.బాబూరావు, పంగ సింహాచలం, షన్ముఖరావు, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## సీఎం కార్యక్రమం కోసం స్థల పరిశీలన

కంచిలి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కంచిలి మండలం మకరాంపురం వద్ద ఉద్దానం ప్రాజెక్టు ప్రారంభోత్సవం కోసం వస్తున్నారని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠ్కర్ స్థల పరిశీలన జరిపారు. మకరాంపురం పంచాయతీ పరిధిలో వైష్ణవి దాబా వద్ద హెలికాప్టర్ దిగేందుకు స్థలం అనుకూలమైనదా లేదా అని పరిశీలించారు. ఈ నెల 15వ తేదీన పలాసలో కిడ్నీ రిసెర్చ్ సెంటర్ ప్రారంభానికి వస్తున్నారు. అలాగే ఈ ప్రాజెక్టు కూడా పూర్తి కావడంతో ప్రారంభోత్సవం చేసేందుకు స్థల పరిశీలన చేశారు. కలెక్టర్‌తో పాటు ఎంపీపీ దేవదాసురెడ్డి, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, ఇప్పిలి కృష్ణారావు, మకరాంపురం సర్పంచ్ వజ్జ మృత్యుంజయం, ఆర్‌బికె అధ్యక్షులు లడ్డుకేశవపాత్రో, తహశీల్దార్ ఎస్.హైమావతి తదితరులు పాల్గొన్నారు.


## ప్రత్యేక ఓటరు పరిశీలన కేంద్రాలను సబ్‌కలెక్టర్ పర్యవేక్షణ



కోటబొమ్మాళి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు పరిశీలన కార్యక్రమాన్ని టెక్కలి సబ్‌కలెక్టర్ నూరల్ కమర్ ఆదివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కోటబొమ్మాళి, చిన్నబమ్మిడి గ్రామాల్లోని కేంద్రాలను పరిశీలించి తహశీల్దార్ జామి ఈశ్వరమ్మను, బిఎల్‌ఓలను సూచనలు, సలహాలు ఇచ్చారు. అలాగే కొత్తపేట పంచాయతీలో బూత్ నెంబరు 277, 278లో గ్రామంలోని ఓటర్లును మాత్రమే ఉండే విధంగా ఫోటోలు మార్పులు, అక్షరదోషాలు సవరించారు. ఈ కేంద్రంలో బిఎల్‌ఓతో పాటు మాజీ ఎంపీటీసీ మక్క లక్ష్మణరావు, ధర్మాన నాగరాజు, ఆర్.బాబూరావులు ఉన్నారు. కిష్టిపురం బూత్ నెంబరు 251, నీలంపేట బూత్ 269లో ఓటర్ల జాబితాను సమగ్రంగా పరిశీలించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి



కోటబొమ్మాళి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పలు పథకాలు పేద ప్రజలు వినియోగించుకోవాలని భారతీయ జనతాపార్టీ మండల శాఖ అధ్యక్షులు మెట్ట తిరుమలరావు కోరారు. ఆదివారం వికసిత్ సంకల్పనయాత్ర కార్యక్రమంలో మండలంలోని చిన్నబమ్మిడి, దుప్పలపాడు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన కార్డులను 2024 క్యాలెండర్ ఆవిష్కరణ, అర్హులకు ఉజ్వల పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుప్పలపాడు సర్పంచ్ గురువెల్లి భారతి, చిన్నబమ్మిడిలో ముఖ్యఅతిథులుగా వాన అప్పారావు, వాన ఆదినారాయణ, ఈఓపిఆర్‌డి బి.రామారావు, వైద్య ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ఇచ్ఛాపురం చేరుకున్న అయోధ్యరాముని అక్షింతలు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



అయోధ్య రామాలయం నుంచి పూజ అక్షింతలు ఇచ్ఛాపురం చేరుకున్నాయి. దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న అక్షింతల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం నుంచి భక్తులు ఇచ్ఛాపురం తీసుకు వచ్చారు. అయ్యాప్ప భక్తులు, రామభక్తులు, శివస్వాములు తిరువీధి నిర్వహించి ఆలయం వరకు అక్షింతలు చేర్చారు. జనవరి 1 నుంచి అయోధ్య రామమందిరం ప్రారంభం వరకు దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

శ్రీకాకుళం వార్త

## అలయన్స్ క్లబ్ సేవలు నిరుపమానం



ఇచ్ఛాపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

అలయన్స్ క్లబ్ సేవలు నిరుపమానమని జిల్లా గవర్నర్ విద్యాసాగర్ అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో క్లబ్ మొదటి వార్షికోత్సవం జరిగింది. జాతీయ స్థాయి వెటరన్ క్రీడాకారులు ఆశి తులసయ్యరెడ్డి, పిలక శివకుమార్‌లను మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, రాంప్రసాద్, కొనతాల మోహన్, ఎన్.సి.సాహు, అధ్యక్షులు నర్సింహమూర్తి, కార్యదర్శి లక్ష్మణరావు, టౌన్ హెచ్‌సి రామారావు, దక్కత గోపినాథ్‌రెడ్డి, ఉమాశంకర్, యోగి, బుజ్జి, నర్సింహమూర్తి, లోహిదాసు, వెంకటరమణ, రమణ, సత్యమయ్య, మధుబాల, అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్‌లో మహావృక్షాలు కూల్చివేత



ఇచ్ఛాపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో అభివృద్ధి పేరుతో విధ్వంసం సృష్టిస్తున్నారు. కాంప్లెక్స్ ఆవరణలో ఒక భాగం కళ్యాణమండపంనకు లీజుకు కేటాయించారు. ప్రహరీగోడ ముందువైపు రోడ్డు భాగంలో షాపింగ్ కాంప్లెక్స్‌కు అనుమతులిస్తూ లీజుకు ఇచ్చారు. గత మూడున్నర దశాబ్దాలుగా ఉన్న మహావృక్షాలను కూల్చి వేశారు. కళ్యాణమండపానికి షాపింగ్ కాంప్లెక్స్‌కు ఎటువంటి అడ్డు లేనప్పటికి గొడ్డలి వేటుతో పెకిలించారు. హుదూద్, ఫైలాన్, తిత్లీ వంటి ఎన్నో సూపర్ తుపాన్లు ఎదుర్కొని నిలబడ్డ భారీ వృక్షాలపై రంపం వేటు పడింది. కరెంటు తీగలకు కొమ్మలు తాకితేనే కొమ్మలు నరికేందుకు అటవీశాఖ అనుమతి తప్పనిసరి. వాల్టా చట్టం ప్రకారం చెట్లు నరకాలన్నా నిబంధనలకు లోబడి అనుమతి తీసుకోవాలి. ప్రభుత్వాలు ఒకవైపు నీరు చెట్టు, ప్రగతికి మెట్టు, మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి అంటూ నిత్యం తలమునకలవుతుంటే ఏమాత్రం అడ్డుగా లేని నీడనిచ్చే చెట్లను తొలగించడం పట్ల వృక్ష ప్రేమికులు ఆర్టీసీ అధికారుల తీరుపై నివ్వెరపోతున్నారు. దీనిపై ఆర్టీసీ అధికారులు అభివృద్ధి భాగంలో తొలగించామని, మళ్లీ మొక్కలు నాటుతామని చెప్పడం విశేషం. వృక్షో రక్షిత రక్షితః అంటారు. వృక్షాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుంది. చెట్టు నుంచి వచ్చే ఆక్సిజన్ మనం ప్రాణవాయువు పీల్చవచ్చు. అటువంటి చెట్టుకే ప్రాణాలు తీసేశారు.

## గుగ్గిలి, కవంజలలో ఓటరు లిస్టులు పరిశీలన



జలుమూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మండలంలో గుగ్గిలి, కరవంజి గ్రామాల ఓటర్ల జాబితాలను ఎమ్మార్వో బి.సత్యం ఆదివారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠ్కర్ ఆదేశాలు మేరకు కొత్త ఓటర్ల నమోదు అలాగే ఓటర్ల జాబితా మార్పులు, చేర్పులు, సవరణ కోసం డిసెంబర్ 9వ తేదీ లోగా ధరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. డిసెంబర్ 26తేదీలోగా ధరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామని జనవరి 5వ తేదీన కొత్త ఓటర్ల జాబితాను ప్రచురిస్తామని చెప్పారు. జనవరి నెల నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందాలని ఎమ్మార్వో బి.సత్యం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐ సతీష్, సర్పంచ్ నేతాజీ, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## కొండపేట పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జెసీ



బూర్జ, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని పెద్దపేట పంచాయతీ పరిధిలో గల కొండపేట గ్రామంలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ ఆదివారం సందర్శించారు. హోటల్‌కి సంబంధించిన రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఓటర్ల చేర్పులు, మార్పులు తొలగింపులు వంటి అంశాలపై ఆయన బిఎల్‌ఓలకు సూచనలు అందించారు. ఆయనతో పాటు తహశీల్దార్ ఎస్.రమణారావు, బిఎల్‌ఓలు సచివాలయం సిబ్బంది ఉన్నారు.

## మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం



సారవకోట, డిసెంబర్ 3, ప్రభాతవార్త

జలుమూరు, సారవకోట మండలాల మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పెరుమాళ్ల భారతమ్మ, ఉపాధ్యక్షులు బొంగు కొండయ్య, డైరెక్టర్లు వాన గోవిందరావు, కూన జగన్నాయకులు, దండుపాటి రమణమ్మ, మామిడి రాజకుమారి, పొన్నాన హరిప్రసాద్, యజ్జల నీలవేణి, కళ్యాణం సుశీల, అనంతపల్లిభాను, రావాడ ఉమా, షేక్ యాకూబ్, ధర్మాన పద్మావతి, పంచిరెడ్డి సత్యన్నారాయణ, వారణాశి కాంతారావులచే సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాసు, వ్యవసాయ శాఖ అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, డిసిసిబి మాజీ చైర్మన్ డోల జగన్, ఎంపీపీలు వాన గోపి, ఆరంగి మురళీధర్, వైస్ ఎంపీపీలు తంగి మురళీకృష్ణ, గునుపురం రామారావు, చింతల వెంకటరమణ, పిఎసిఎస్ అధ్యక్షులు పొన్నాన దాలినాయుడు, మొజ్జాడ శ్యామలరావు, గొల్లంగి వెంకటరావు, పాగోటి రాజప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, లుకలాపు రవి, వరుదు వంశీకృష్ణ, జెసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్, నక్క తులసీదాస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పతివాడ గిరీశ్వరరావు, బొబ్బాది ఈశ్వరరావు, సవర శైలజ, పుట్టా ఆదిలక్ష్మి, పైడి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లు పరిశీలన...



సీతంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని దేవనాపురం,పెదరామ గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్‌లను ఐటిడిఎ పీవో కల్పనకుమారి పరిశీలించారు. ఆదివారం పై రెండు గ్రామాలను సందర్శించి బిఎల్‌ఓల రిజిస్టర్‌ను పరిశీలించారు.ఒకే ఇంట్లో 10మంది కన్నా ఎక్కువ ఓట్లు ఉన్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. చనిపోయిన వారి ఓట్లపై విచారణ చేపట్టి తొలగించాలని విఆర్‌ఓ, బిఎల్‌ఓలకు సూచించారు. కొత్తగా ఓట్ల నమోదు పై అవగాహన కల్పించాలన్నారు.బిఎల్‌ఓ రిజిస్టర్‌ను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో పీవోతో పాటు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ విజయంపై సింహాద్రినాయుడు హర్షం...



రణస్థలం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

ఆదివారం వెలువడిన తెలంగాణ సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల ఆపార్టీ ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొత్తకోట్ల సింహాద్రినాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు పదేళ్ల కెసీఆర్ దుర్మార్గపు పాలనను భరించలేక కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతోందని విశ్వసించి నేడు ఈ తీర్పును ఇచ్చారన్నారు. తెలంగాణలో నాయకులందరూ కలిసి ఐకమత్యంతో నేడు విజయాన్ని సొంతం చేసుకున్నారని తెలంగాణ రాష్ట్ర గెలుపుతో కాంగ్రెస్‌పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో కూడా బలోపేతం అవుతోందన్నారు. తెలంగాణ నేతలు ఐక్యతతో పార్టీని బలోపేతం చేసి నేడు పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై చూపుతోందని ఇక్కడ కూడా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రానుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ కె లక్ష్మి, నాయకులు కె జోగినాయుడు, ఎ జగదీష్‌నాయుడు, ఎమ్ గణేష్, వై.సూర్యనారాయణ, ఎమ్ రమణ తదితరులు పాల్గొన్నారు.

4-12Pg10:Layout 1 1/1/02 5:53 AM Page 1





## గైక్వాడ్ నయా రికార్డ్!

**బెంగళూరు:** చిన్నస్వామి స్టేడియంలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదో టి20 మ్యాచ్‌లో టీమిండియా ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ రికార్డుసాధించాడు. ఈ సిరీస్‌లో అద్భుత ఫామ్‌లో దూసుకుపోతున్న రుతురాజ్ గైక్వాడ్ ఐదో టి20లో ఒక రికార్డును బ్రేక్‌చేసాడు. 12 బాల్స్ ఆడి పది పరుగులుచేసిన రుతురాజ్ టి20ల్లో ద్వైపాక్షిక సిరీస్‌లో ఆస్ట్రేలియా మీద అత్యధిక పరుగులుసాధించిన తొలిప్లేయర్‌గా రికార్డు సాధించాడు. సిరీస్‌లో ఐదుమ్యాచ్‌లు ఆడిన రుతురాజ్ గైక్వాడ్ మొత్తం 223 పరుగులుచేసాడు. కోహ్లీపేరిట ఉన్న రికార్డుకు రుతురాజ్ గైక్వాడ్ కేవలం ఎనిమిది పరుగుల దూరంలో నిలిచిపోయాడు. టి20లకు సంబంధించి ఒకద్వైపాక్షిక సిరీస్‌లో అత్యధిక పరుగులుసాధించిన ఇండియన్ బానయటర్‌గా కోహ్లీ ఉన్నాడు. 2021లో ఇంగ్లండ్‌లోజరిగిన టి20 సిరీస్‌లో విరాట్‌కోహ్లీ 231 పరుగులుచేసాడు. ఆసీస్‌తో ఐదో టి20లో మరో 19 పరుగులుచేసుంటేరుతురాజ్ గైక్వాడ్ కోహ్లీ రికార్డును బ్రేక్‌చేసేవాడు. కానీ పదిపరుగులకే ఔటైట్ అఅయ్యాడు. ఈజాబితాలో 224 పరుగులతో కెఎల్‌రాహుల్ రెండో ప్లేస్‌లో ఉన్నాడు. చివరి టి20 మానయచ్‌లో టీమిండియా ఒకే మార్పుతో బరిలోకి దిగింది.మొదట బానయటింగ్‌చేసిన టీమిండియా 160 పరుగులుచేసి ఆసీస్‌కు 161 టార్గెట్ విధించింది.

# వరల్డ్‌కప్ ఓటమికి పిచ్‌కూడా కారణమే



## బిసిసిఐకి వివరణ ఇచ్చుకున్న ద్రవిడ్, రోహిత్

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ ఫైనల్‌లో టీమిండియా ఓటమి నేపథ్యంలో కెప్టెన్ రోహిత్‌శర్మ, హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్ బిసిసిఐకి వివరణ ఇచ్చారు. ఇందులోభాగంగా ద్రవిడ్ అహనమదాబాద్ పిచ్ తయారుచేసిన విదానం తమ విజయాలను దెబ్బతీసినట్లు తెలిపారు. ఫైనల్‌లో పరాజయంతో రోహిత్‌సేనతోపాటు కోట్లాది అభిమానుల హృదయాలు ముక్కలయ్యాయి.లీగ్‌దశలో తొమ్మిదికి తొమ్మిది గెలిచి సెమీస్‌లోనూ సత్తాచాటిన భారతజట్టు తుదిపోరులోమాత్రం అంచనాలు అందుకోలేకపోయింది. నరేంద్రమోడీ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియా చేతిలో ఓడి టైటిల్‌కు అడుగుదూరంలో నిలిచిపోయింది. సొంతగడ్డపై పుష్కర కాలం తర్వాత ట్రోఫీ గెలుస్తుందని ధీమాగా ఉన్న రోహిత్‌సేనకు షాకిచ్చిన ఆసీస్ ఆరోసారి విజేతగా నిలిచింది. ఈనేపథ్యంలో ఓటమిపై బిసిసిఐకి వివరణ ఇస్తూ ద్రావిడ్ పిచ్‌కూడా ఒక కారణమని తెలిపారు. బిసిసిఐ కార్యదర్శి జైషా, ఉపాధనయక్షుడు రాజీవ్‌శుక్లాత, కోశాదికారి రాజీవ్‌శేఖర్ తదితరులు పాల్గొన్న సమావేశంలో టీమిండియా వైఫల్యంపై ద్రవిడ్‌రోహిత్‌లు వివరణ ఇచ్చారు. మోడీ స్టేడియంలో తయారయిన స్లోట్రాక్ తమ అవకాశాలను దెబ్బకొట్టిందని ద్రవిడ్‌చెప్పాడు. టీమ్ మేనేజ్‌మెంగట్ ఊహించినట్లుగా పిచ్‌నుంచి సహకారం లేదని, బంతి ఎకునకవగా టర్న్‌కాకపోవడం నష్టం తెచ్చిందన్నాడు. స్పిన్‌మాయాజాలంతో ఆసీస్‌ను తిప్పలు పెట్టాలన్న వ్యూహాలు ఫలించలేదన్నాడు. అందువల్లనే ఓటమికి కారణమని తెలిపారు.




## రిషబ్‌పంత్‌కు సిఎస్కే కెప్టెన్సీ?

**చెన్నై:** ఐపిఎల్ 2024 వేలానికి ముందు టీమిండియా మాజీ వికెట్‌కీపర్ దీప్‌దాస్‌గుప్తా సంచలన వ్యాఖ్యలుచేసాడు. ఐదుసార్లు ఛాంపియన్ అయిన చెన్నై సూపర్‌కింగ్స్ భవిష్యత్‌కెప్టెన్‌గా ఎవరూ అనుకోని పేరు చెప్పాడు. మహేంద్రసింగ్‌ధోని వారసుడు అయ్యే అవకాశం టీమిండియా స్టార్ కీపర్ బానయటర్ రిషబ్‌పంత్‌కు ఉందని అన్నాడు.కాదా వచ్చే ఐపిఎల్ ధోనికి చివరిసీజన్ అంటూ వార్తలు వస్తున్నాయి. 40 ఏళ్లవయసులో అనూహ్యరీతిలో చెన్నైకి ఐదోసారి ట్రోఫీ అందించిన ధోనీ రానున్న ఎడిషన్‌లో కూడా బరిలోకి దిగాడు. అయితే ఆతడు పూర్తిస్థాయి కెప్టెన్‌గా ఉంటాడా లేదంటే గతంలోలాగా రవీంద్రజడేజాకు అప్పగించినట్లే ఈసారి కూడా వేరే వాళ్లకు పగ్గాలు ఇస్తారా అనేది ఉత్కంఠగా మారింది. టీమిండియా ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్‌కు ఈ ఛాన్స్ రావచ్చున్న అంచనాలున్నాయి. అయితే దీప్‌దాస్ గుప్తా భిన్నంగా చెప్పాడు. ఐపిఎల్ 2025 నాటికి పంత్‌ను వాళ్ల జట్టులోకి తీసుకోవచ్చన్నాడు. ధోనీ పంత్‌లు అత్యంత సన్నిహిత మిత్రులు. ధోనీని పంత్ ఆరాధిస్తాడని, ఎంఎస్‌కు కూడా పంత్ అంటే ఇష్టమేనని ఇద్దరు గతంలో చాలాకాలం కలసి ఆడారని, ఇద్దరూ ఒకే ఆలోచనా విధానంతో ఉంటారన్నాడు. గెలవాలన్న ఏకైక దృక్పథంతో ఉంటారని అందుకే 2025 ఐపిఎల్‌నాటికి పంత్ సిఎస్కే కెప్టెన్ అయినా ఆశ్చర్యం లేదన్నాడు.



## వార్నర్‌కు ఘనవీడ్కోలు ఎందుకు?

### ప్రశ్నిలు సంధించిన మిచెల్‌జాన్సన్

**న్యూఢిల్లీ:** ఆసీస్ డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌కు ఘన వీడ్కోలు ఎందుకు అంటూ ఆజట్టు మాజీ పేసర్ మిచెల్ జాన్సన్ ప్రశ్నించాడు. ఆతడేమీ హీరోకాదని ఘనవీడ్కోలుఏ పొందేందుకు అతడు అర్హుడు కాదన్నాడు. సొంతగడ్డపై పాకిస్థాన్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ అనంతరం సుదీర్ఘ ఫారానమట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు డేవిడ్ వార్నర్‌ప్రకటించాడు. పెర్త్‌వేదికగా తొలి టెస్ట్‌కు ఆసీస్ ఎంపికచేసిన 14 మంది జట్టులో వార్నర్‌కూడా ఉన్నాడు. ఈక్రమంలోనే వార్నర్‌నుదేనదశించి మిచెల్‌జానన్సన్ ఈ వ్యాఖ్యలుచేసాడు. బాల్ ట్యాంపరింగ్‌కు ప్రయత్నించి ఆసీస్ పరువుతీసిన వార్నర్‌కు ఘనవీడ్కోలుఏ ఎందుకని అన్నాడబు. ఆతడికివీడ్కోలు పలికేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా సిద్ధం అవుతోంది. టెస్ట్ క్రికెట్‌లో ఓపెనర్‌గా దారుణంగా విఫలం అవుతున్న ఆతడికిరిటైర్మెంట్ డేట్‌ననుప్రకటించే ఛాన్స్ ఎందుకు ఇచ్చారని అన్నాడు. ఆసీస్ చరిత్రలో పెదనద కుంభకోణంలోనిలిచిన ఆటగాడిని హీరోగా వీడ్కోలు చెప్పడానికి ఎందుకు సిద్ధం అవుతున్నారని జాన్సన్ ప్రశ్నలు కుమ్మరించాడు. కాగా పెర్త్ జట్టులో ప్యాట్‌కమిన్స్, సానకట్ బోఎలాండ్, అలెకన్స కానయరీ, కామెరూన్‌గ్రీన్,జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుషేన్, నాథన్ లియోన్,మిచెల్ మార్ష్, లాన్స్‌మోరిస్, స్టీవ్‌సినమత్, మిచెల్‌స్టార్క్, డేవిడ్ వార్నర్‌లు ఉన్నారు

## సెలక్షన్ ప్యానెల్‌నుంచి 24 గంటల్లోనే తొలగింపు

### సల్మాన్‌భట్‌పై విరుచుకుపడ్డ నెటిజన్లు

**కరాచి:** పాకిస్తాన్ క్రికెట్‌లో మార్పులు తీసుకురావాలన్న నిర్ణయాన్ని 24 గంటల్లోపే పిసిబి వెనకినకతీసుకుంది. మాజీ దిగ్గజం సల్మాన్‌భట్‌ను సెలక్షన్‌ప్యానెల్‌లోకి తీసుకుంటున్నట్లు పాక్‌నయా చీఫ్‌సెలక్టర్ వాహబ్ రిజాయ్‌ప్రకటించిన కొన్ని గంటలకే ఉపసంహరించుకున్నాడు. బట్‌పై గతంలో మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు వచానచయి. దీనితో ఆతనిపై కొంతకాలం నిషేధం కూడా పడింది. ఇలాంటిప్లేయర్‌ను సెలక్షన్‌ప్యానెల్‌లోకి ఎలా తీసుకుంటారని నెటిజన్లు నిప్పులు చెరిగారు.దీనితోబట్‌ను ప్యానెల్ నుంచి తొలగించినట్లు రియాజ్ చెప్పాడు. ఆతనిస్థానంలో ఆసద్‌షఫీఖ్‌ను తీసుకున్నట్లు వెల్లడించాడు. బట్‌ను ప్యానెల్‌లోకి తీసుకోవడం వెనుక ఎవరి ఒత్తిడి లేదని చెప్పినరియాజ్ నాపై ఏంఒత్తిడిలేదు. భారత్‌లోకూడా మహనమద్ అజారుద్దీన్, అజయ్‌జడేజా వంటివాళ్లుకూడా పదవుల్లో ఉన్నాడు. అజహార్ క్రికెట్ ఆసోసియేషన్ అధ్యక్షుడుగాపనిచేసాడు. జడేజా తాజాగా వరల్డ్‌కప్‌లో ఆఫ్ఘన్‌కన్సలెనంట్‌గా ఉన్నాడని గుర్తుచేసాడు.



## మాలీగ్‌లో ఒక్కసారైనా కోహ్లీని ఆడిస్తా

### దక్షిణాఫ్రికాలీగ్ అంబాసిడర్ ఎబి డివిలియర్స్

**బెంగళూరు:** పొట్టిఫార్మాట్‌లోను, లీగ్‌ల్లోను మంచి ఫలితాలతో నిలిచే కోహ్లీ తమ లీగ్‌లలో కూడా ఆడాలని పలు దేశాలు కోరుకుంటాయి. కోహ్లీ మంచి మిత్రుడు దక్షిణాఫ్రికా లెజెండ్ ఎబిడివిలియర్స్‌కూడా ఇదేవిషయమై స్పందించాడు. తాజాగా ఆతడిని దక్షిణాఫ్రికా టి20 లీగ్ అంబాసిడర్‌గా నియమించారు. ఈ లీగ్‌లో కోహ్లీని ఆడించడంకోసం కచ్చితంగా ప్రయత్నిస్తానని చెప్పాడు. కచ్చితంగా కోహ్లీని ఆడించాలి, తన అంతర్జాతీయ కెరీర్ ఐపోగానే ఇక్కడకు ఎలాగైనా తీసుకువచ్చేందుకు కృషిచేస్తా. దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో ఒక్కసీజన్ ఆడినా చాలు ఆఫీలింగ్ చాలా అద్భుతంగా ఉంటుందని డివిలియర్స్ అన్నాడు. వీళ్లిద్దరూ కూడా ఐపిఎల్‌లో చాలాకాలం ఆర్సీబీకి ఆడారు. ఐపిఎల్‌లో అత్యధిక భాగస్వామ్యం తెచ్చిన జోడీగా వీరిద్దరూ ఉన్నారు. 2016లో గుజరాత్ లయన్స్‌పై ఏకంగా 229 పరుగులు సాధించారు. అంతేకాకుండా డివిలియర్స్ మాట్లాడుతూ ఆర్సీబీతోనే నా మనసంతా ఉంటుందని, అక్కడ కోచింగ్ పదవి వస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పాడు. ఆ టీమ్‌తో నేను చాలాకాలం ఆడానని, బెంగళూరు ఫానయన్స్‌తో నాకు చాలా మంచి బంధం ఉందని, ఇంతకాలం వాళ్లు అందించిన ప్రేమాభిమానాలుమరిచిపోలేనని,ఏ గ్యారంటీ ఇవ్వలేనని, ఆర్సీబీ కలర్స్‌లో మళ్లీ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంటానని డివిలియర్స్ చెప్పాడు.

# ఎఫ్‌డిల ఉపసంహారణలో నష్టాలు తెలిస్తే షాక్..

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** కష్టపడి సంపాదించిన సొమ్ముకు నమ్మకమైన రాబడి కోసం అందరూ ఎఫ్‌డిలను మంచి ఎంపికగా చూస్తారు. అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయంలో అందరినీ వేధించే ఒకే సమస్య ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తే అవసరం వచ్చినప్పుడు సొమ్ము చేతిలో ఉండదని చాలా మంది భావిస్తారు. అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్లలో




వచ్చే కొన్ని లాభాలు చాలా మందికి తెలియదు. ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఉపయోగించుకుని వ్యక్తిగత రుణాన్ని పొందవచ్చు. ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను వేగంగా ప్రాసెస్ చేయడం వల్ల అత్యవసర సమయాల్లో చాలా బాగా ఉపయోగపడుతుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను విచ్ఛిన్నం చేయడం అనేది ఎక్కువ సమయం తీసుకునే ప్రక్రియ. ముఖ్యంగా అనుబంధిత జరిమానాలు కాకుండా, వ్యక్తిగత రుణాలు తక్షణఎమే ఆమోదిస్తారు. ఈ తక్షణ చర్య అత్యవసరమైన వైద్య ఖర్చులు లేదా ఆకస్మిక ఆర్థిక అవసరాలు వంటి అత్యవసర ఆర్థిక పరిస్థితులలో ప్రయోజనకరంగా ఉంటుంది. ఇక్కడ సమయ సున్నితత్వం కీలకం. ముఖ్యంగా ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను విచ్ఛిన్నంచేయడం అనేది ప్రస్తుత పెట్టుబడులపై ప్రభావం చూపుతుంది. ఇది జరిమానాలు, వడ్డీ నష్టానికి దారితీయవచ్చు. దీనికి విరుద్ధంగా వ్యక్తిగతరుణాలు నిర్దిష్ట అవసరాల కోసం తీసుకున్న నిధులను ఉపయోగించుకుంటూ వ్యక్తులు తమ పెట్టుబడులను కొనసాగించేలా చేస్తాయి. వ్యక్తిగత రుణాలకు సంబంధించిన అసురక్షిత స్వభావం వాటిని వేరుచేస్తుంది. పొదుపు భద్రతలేకుండా డిపాజిట్‌ను ఆర్థిక వనరుగా మార్చే స్థిర డిపాజిట్‌ను విచ్ఛిన్నం చేయకూడదని నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే వ్యక్తిగత రుణాలకు తాకట్టు అవసరం లేదు. వారి ఫిక్స్‌డ్ డిపాజిట్‌తో అనుబంధించబడిన ప్రయోజనాలను ప్రమాదంలో పడకుండా ఉండాలనుకునే వ్యక్తులకు ఈఅంశం ప్రత్యేకంగా ప్రయోజనకంగా ఉంటుంది. వ్యక్తిగత రుణాలు పొందడం వల్ల విలువైన ద్రవ్య ఆస్తులు తాకట్టు పెట్టే అవకాశం ఉండదు. అలాగే అరువు తీసుకున్న నిధులను, ఆస్తులను ప్రమాదంలో పడకుండా వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చు. ఫండ్‌లకు త్వరితగతిన యాక్సెస్, ఆర్థిక సౌలభ్యం అవసరమయ్యే అత్యవసర పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు వ్యక్తిగత రుణం మరింత సరైన ఎంపికగా ఉంటుంది. కానీ ప్రతి వ్యక్తికి సంబంధించిన పరిస్థితి ప్రత్యేకంగా ఉంటుందని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అత్యవసర వివరాలను జాగ్రత్తగా పరిశీలించడం అవసరం. వ్యక్తిగత రుణాలకు సంబంధిచిశరతులు, వడ్డీరేట్లు, అదనపు ఖర్చులను సరిపోల్చడం, ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను రద్దు చేయడం ద్వారా విద్యావంతులైన ఎంపిక చేయడం సాధ్యపడుతుంది. ప్రత్యామ్నాయ ఎంపికలు వ్యక్తికి సంబంధించిన ఆర్థిక పరిస్థితులకు సరిగ్గా సరిపోతుందని నిర్ధారించుకోవడానికి ప్రస్తుత ఆర్థికబాధ్యతలు, క్రెడిట్ యోగ్యత, దీర్ఘకాలిక ఆర్థిక ఆకాంక్షలతో సహా అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. వ్యక్తిగత రుణం తీసుకోవాలా లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను విచ్ఛిన్నం చేయాలా అనే దానిపై అత్యవసర నిర్ణయాలు తీసుకునేటప్పుడు అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలి.

## ఎల్‌ఐసి నుంచి 'జీవన్ ఉత్సవ్'

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** దేశంలోని ప్రభుత్వ ఇన్సూరెన్స్ దిగ్గజం పెట్టుబడిదారుల అవసరాలకు అనుగుణంగా అనేక ఉత్పత్తులను లాంచ్ చేస్తోంది. ఇందులో భాగంగా కొత్తగా జీవన్ ఉత్సవ్ పేరుతో మరో పథకాన్ని ప్రవేశపెట్టింది. జీవన్ ఉత్సవ్ అనేది కొత్త నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్ మనీ బ్యాంక్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రొడక్ట్. ఇది పెట్టుబడిదారులకు 10 శాతం హామీతో ఆదాయ ప్రయోజనాలను అందిస్తుంది. పాలసీ కింద కనీస హామీ మొత్తం రూ.5 లక్షలుగా ఉంది. 5-16 యేళ్ల వరకు ప్రీమియం చెల్లించేందుకు వీలు ఉంటుంది. దీనికి కొనుగోలు చేసేందుకు కనీస వయస్సు 8యేళ్లు ఉండగా, గరిష్ట వయస్సు 65 యేళ్లని ఎల్‌ఐసి ప్రకటించింది. రెగ్యులర్ ఇన్‌కమ్ కింద పాలసీ 11వ యేదాది పాలసీ బేసిక్ సమ్ అస్యూర్డ్ కింద పాలసీ పూనేగా నేరుగా 10శాతం పెట్టుబడిదారులకు చెల్లించబడుతుంది. ఒకవేళ 10 యేళ్ల కాలాన్ని పెట్టుబడి కోసం ఎంచుకున్నట్లయితే పాలసీ 13వ యేటా ఈ మొత్తం చెల్లించబడుతుంది. అలాగే ఫ్లెక్సీ ఇన్‌కమ్ ప్లాన్ కింద నమోదైతే, పాలసీ ముగింపు సమయంలో 10శాతం బేసిక్ సమ్ అస్యూర్డ్ మొత్తాన్ని పాలసీదారులు పొందుతారు. మీరు ఈ చెల్లింపులను వాయిదా వేయడానికి, సేకరించిన బ్యాలెన్స్‌పై వడ్డీని పొందేందుకు సౌలభ్యాన్ని కలిగి ఉంటారు. ఎల్‌ఐసి వాయిదాపడిన ప్రయోజనాలపై యేడాదికి 5.5శాతం చొప్పున వడ్డీని చెల్లిస్తుంది. మీరు పాలసీ సంవత్సరంలో ఒకసారి వడ్డీతో సహా సేకరించిన ప్రయోజనాలలో 75శాతం వరకు ఉపసంహరించుకోవాలని రాతపూర్వక అభ్యర్థన చేయవచ్చు.




మిగిలిన మొత్తం సంవత్సరానికి 5.5శాతం వడ్డీని పొందుతూనే ఉంటుంది. అలాగే మరణం విషయంలో పాలసీదారులపై ఆధారపడిన వ్యక్తులు పాలసీ డాక్యుమెంట్‌లలో పేర్కొన్న డెత్ బెనిఫిట్‌ను అందుకుంటారు. ప్రీమియం చెల్లింపు వ్యవధిలో ప్రతి పాలసీ సంవత్సరం చివరిలో ప్రతి వెయ్యి ప్రాథమిక హామీ మొత్తంపై రూ.40 చొప్పున ఎల్‌ఐసి గ్యారంటీ జోడింపులను క్రెడిట్ చేస్తుంది.

## వాణిజ్యం

## చిల్డ్రన్ ఫండ్స్‌తో లాభాలెక్కువే!

**ముంబై, డిసెంబరు 3:** ప్రతి ఒక్కరూ పిల్లల భవిష్యత్తును భద్రపరచడం కోసం తగిన ఆర్థిక ఉత్పత్తుల కోసం వెతుకుతూ ఉంటారు. అయితే ఆర్థికంగా ప్రత్యేకంగా వారిని లక్ష్యంగా చేసుకునే మ్యూచువల్ ఫండ్‌ల గురించి ఎవరూ పట్టించుకోరు. మ్యూచువల్ ఫండ్స్‌లోని ఓ ప్రత్యేక వర్గం పిల్లల ఆర్థిక అవసరాలకు అనుగుణంగా పరిష్కార ఆధారిత పథకాల కింద వర్గీకరించారు. చిల్డ్రన్ ఫండ్‌లు ఎక్కువగా హైబ్రిడ్ ఫండ్స్‌గా నిర్వహిస్తూ ఉంటారు. ఇక్కడ ఫండ్ మేనేజర్ ఈక్విటీలో ఎక్కువ భాగాన్ని ఉంచుతారు. అలాగే ఈక్విటీ-సంబంధిత సెక్యూరిటీలు మిగిలిన రుణ పెట్టుబడులు పెడతారు. అయితే లాక్-ఇన్ పీరియడ్ మధ్యలో ఏదైనా ఆర్థిక ఒత్తిడి ఎదురైనప్పుడు ఫండ్‌ను రీడీమ్ చేయకుండా తల్లిదండ్రులను నిరుత్సాహపరుస్తుంది. మార్కెట్ అస్థిరత సంభవించినప్పుడు ఎమోషనల్ కోషెంట్ పెట్టుబడిదారులను రీడీమ్ చేయకుండా నిరోధిస్తుంది. ఈ నిధులను దీర్ఘకాలిక పెట్టుబడులుగా వీక్షించేలా వారిని ప్రోత్సహిస్తుంది. చిల్డ్రన్ ఫండ్‌కి కనీసం ఐదేళ్ల లాక్-ఇన్ పీరియడ్ ఉంటుంది. పిల్లవాడుపెరిగే వరకూ దీనికి కొంత సమయం వరకు పొడిగించవచ్చు. ఇది ఐదు సంవత్సరాల నుంచి ప్రారంభమయ్యే ఫ్లెక్సిబుల్ లాక్-ఇన్ పీరియడ్‌కు వెళ్లడం ద్వారా సమర్పణను అనుకూలీకరించే అవకాశాన్ని తల్లిదండ్రులకు అందిస్తుంది. ఇది దీర్ఘకాలిక పెట్టుబడి, మ్యూచువల్ ఫండ్‌ను మునుపటి తేదీలో రీడీమ్ చేయలేము. కొంతవరకు ఇది మార్కెట్‌అస్థిరత నుంచి రక్షిస్తుంది. డెట్,ఈక్విటీ రెండింటికీ నిధుల కేటాయింపు సమతుల్య మిశ్రమాన్ని అందిస్తుంది. తగ్గిననష్టాలతోపాటు అధిక రాబడి సంభావ్యతనుఅందిస్తుంది. అలాగే రిటర్న్ ప్రకారం వెళితే కేటగిరీకి చెందిన కొన్ని మ్యూచువల్ ఫండ్‌లు ఐదేళ్ల వ్యవధిలో వార్షిక ప్రాతిపదికన 16.66శాతం వరకు వార్షికరాబడిని అందించాయి. చైల్డ్ ఫండ్‌ల పనితీరు ఒకటి మినహా, ఇతర డైవర్సిఫైడ్‌ఫండ్‌లకు అనుగుణంగా లేదు. బెంచ్‌మార్క్‌లు, విభిన్నమైన సహచరులకు సంబంధించి అవి తక్కువ పనితీరు కనబరిచాయి. పెట్టుబడిదారులు ఉద్వేగభరితంగా లేకుంటే, వారి పెట్టుబడి చర్యలతో సహనం కలిగి ఉంటే వారు ప్యూర్ ఈక్విటీ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడాన్ని పరిగణించాలి. అక్కడ ఏదైనా ప్రతికూలత ఎదురైనప్పుడు వారెంట్ ఉంటే బయటకు వెళ్లే అవకాశం ఉంటుంది. మొత్తం రిస్క్‌లను నిర్వహించడానికి తల్లిదండ్రుల స్థాయిలో ఆస్తి కేటాయింపును గుర్తుంచుకోవాలి.

## రిక్రూట్‌మెంట్‌లో రూటు మార్చిన టెక్ కంపెనీలు

**ముంబై, డిసెంబరు 3:** చాలా కాలంగా దేశంలోని ఐటి రంగంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ రంగంలో వస్తున్న యువత సంఖ్యకు వాస్తవంగా ఉన్న ఉద్యోగ అవకాశాలకు మధ్య వ్యత్యాసం భారీగా పెరిగిపోయింది. పైగా కంపెనీలు నియామకాలను తాత్కాలికంగా నిలిపి వేసి నెలలు గడుస్తోంది. దేశంలోని అనేక టెక్ కంపెనీలు ప్రస్తుతం ఆదాయాలు తగ్గడంతో ఖర్చులను తగ్గించడాన్ని టార్గెట్ చేసుకున్నాయి. ఈ క్రమంలో ఐటి రంగం పూర్తి సమయం ఉద్యోగులకు బదులుగా ఎక్కువ మంది అప్రెంటీస్‌లను నియమించుకునే దిశగా కదులుతున్నట్లు అప్రెంటిస్‌ల సంఖ్య వార్షికంగా 250 శాతానికి పైగా పెరిగినట్లు తాజా నివేదిక వెల్లడించింది. ఐటి/ఐటిఇఎస్ పరిశ్రమల్లోని దాదాపు 79శాతం మంది యజమానులు రాబోయే నెలల్లో అప్రెంటిస్‌లను తీసుకోవడంలో పెరుగుదలను అంచనా వేస్తున్నారు. ప్రతిభావంతులైన పూల్‌ను సృష్టించడానికి, సిబ్బంది విధేయతను పెంపొందించడంలో భాగంగా అప్రెంటిస్‌షిప్ ఎంగేజ్‌మెంట్‌కు టెక్ కంపెనీలు ప్రాధాన్యత ఇస్తున్నాయి. గత సంవత్సరకాలంలో ఈ ట్రెండ్




మెట్రో, టైర్-2 నగరాల్లో ఈ నియామకాలు గణనీయంగా పెరిగాయి. బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగంలో సైతం ఇదే జోరు కొనసాగుతోంది. ఈ కంపెనీలు అప్రెంటిస్ పూర్తైన వారిలో 75శాతం మందిని పూర్తిస్థాయి ఉద్యోగులుగా మార్చాయి. 2023లో కోయంబత్తూర్, హైదరాబాద్, పుణె వంటి నగరాలు అప్రెంటిస్ నియామకానికి మార్గం సుగమం చేశాయి. టైర్-2 నగరంగా ఉన్న కోయంబత్తూర్ అంతటా అప్రెంటిస్‌షిప్ అడాప్షన్ పెరగడం చాలా ప్రోత్సాహకరంగా ఉంది. బెంగళూరు, చెన్నై, ఢిల్లీ ఎన్‌సిఆర్, ముంబై, అహ్మదాబాద్ వంటి ఇతర మెట్రోలు అప్రెంటీస్ నియామకంలో గణనీయమైన పెరుగుదలను చూస్తున్నాయి. రాష్ట్రాపరంగా, గుజరాత్, మహారాష్ట్ర, హర్యానా, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ అప్రెంటిస్‌షిప్ ఎంగేజ్‌మెంట్ చార్ట్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం అప్రెంటిస్‌లుగా ఉన్న 9 లక్షల మందికిపైగా యువత 23-26 యేళ్ల మధ్య వయస్కులే. వీరికి కంపెనీలు రూ.11 నుంచి రూ.75 వేల వరకు చెల్లిస్తున్నాయి.

## భరోసా ఇస్తున్న 'పిఎల్‌ఐ'

**ముంబై, డిసెంబరు 3:** బీమా అనేది ప్రస్తుత రోజుల్లో అందరికీ తప్పనిసరైంది. భారతదేశంలో బీమా అంటే అందరికీ గుర్తొచ్చేది ఎల్‌ఐసి. అయితే పోస్టాఫీసు పథకాల్లో కూడా జీవితబీమాపథకాల్లో కూడా జీవిత బీమా సౌకర్యం ఉంది. ఇది పురాతన జీవిత బీమా పథకం అయినప్పటికీ చాలా మందికి దీని గురించి తెలియదు. ఈ పథకాన్ని పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పిఎల్‌ఐ) అంటారు. ఇది బ్రిటిష్ కాలంలో 1884 ఫిబ్రవరి 1న ప్రారంభించారు. ఈ పథకం కింద ఆరు పథకాలు అమలుచేయబడతాయి. వాటిలో ఒకటి హూల్ లైఫ్ అస్సూరెన్స్-సురక్ష. ఈ పథకంలో రూ.50లక్షల వరకు హామీ ఇవ్వబడింది. 19 యేళ్ల నుంచి 55సంవత్సరం మధ్య వయస్సు గల ఎవరైనా హూల్‌లైఫ్ అస్యూరెన్స్-సురక్షా పాలసీని కొనుగోలు చేయవచ్చు. ఈ పథకం కింద పాలసీదారు బోనస్‌తో పాటు కనిష్టంగా రూ.20వేలు, గరిష్టంగా రూ.50 లక్షల హామీ మొత్తాన్ని పొందుతారు. ఒకవేళ పాలసీదారు మరణిస్తే, ఆ మొత్తం అతని వారసుడికి లేదా నామినీకి చేరుతుంది. నాలుగు సంవత్సరాల పాటు పాలసీని నిరంతరాయంగా అమలు చేసిన తర్వాత, పాలసీదారు దానిపై రుణం తీసుకునే వెసులుబాటు కూడా ఉంటుంది. మీరు ఎక్కువ కాలం పాలసీని అమలు చేయలేకపోతే 3 సంవత్సరాల తర్వాత మీరు దానిని సరెండర్ చేయవచ్చు. ఐదు సంవత్సరాల లోపు



సరెండర్ చేస్తే దానిపై బోనస్ ప్రయోజనం పొందలేరు. 5 సంవత్సరాల తర్వాత సరెండర్ చేసినప్పుడు, హామీ ఇవ్వబడిన మొత్తంపై దామాషా బోనస్ చెల్లించబడుతుంది. పిఎల్‌ఐ పాలసీదారునికి పన్ను మినహాయింపు కూడా లభిస్తుంది. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో చెల్లించిన ప్రీమాయం ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద మినహాయింపుగా పొందవచ్చు. ఈ ప్లాన్‌లో ప్రీమియం చెల్లింపు కోసం మీకు నెలవారీ, త్రైమాసిక, అర్ధ-వార్షిక, వార్షిక ఎంపిక ఇస్తారు. మీరు మీ సౌలభ్యం ప్రకారం ఎంపికను ఎంచుకోవచ్చు. మీరు ఈ పాలసీని 59 సంవత్సరాల వయస్సు వరకు ఎండోమెంట్‌అష్యూరెన్స్ పాలసీగా మార్చవచ్చు. అయితే మార్పిడి తేదీ చెల్లింపు చివరి తేదీ లేదా మెచ్యూరిటీ తేదీ నుంచి ఒక సంవత్సరం లోపు ఉండకూడదు. మీరు దేశంలోని ఏ ప్రాంతానికైనా పాలసీని బదిలీ చేసుకోవచ్చు. గతంలో ప్రభుత్వ,సెమీ-ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే ఈ పాలసీ ప్రయోజనాన్ని పొందేవారు. కానీ 2017తర్వాత వైద్యులు, ఇంజినీర్లు, లాయర్లు, మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌లు, చార్టర్డ అకౌంటెంట్‌లు, ఆర్కిటెక్ట్‌లు, బ్యాంకర్లు, ఉద్యోగులు మొదలైన వారు కూడా అన్ని ప్రయోజనాలను పొందవచ్చు. పిఎల్‌ఐ కింద అమలవుతున్న బీమా పాలసీలు. మీరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకుంటే పోస్టల్ వెబ్‌సైట్‌లో కొనుగోలు చేయవచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.